19-07Pg1exHMNWJQE:Layout 1  1/1/02  6:21 AM  Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com   WWW.VAARTHA.COM   శ్రీకాకుళం   fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

19-7-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 169, పేజీలు : 10+6 వెల : 6.50

కుమారుడి ఫీజు కోసం తల్లి ఆత్మహత్య 5లో

కేరళ మాజీ సిఎం ఊమెన్ చాందీ కన్నుమూత

26 పార్టీలతో సమైక్య కూటమి ఆవిర్భావం

పలువురు సిఎంలు, పార్టీ అధినేతలు సహా బెంగళూరు సమావేశానికి 50 మంది ప్రతినిధులు హాజరు

తదుపరి భేటీ ముంబయిలో..

వచ్చే సమావేశంలో ప్రధాని అభ్యర్థి ప్రకటన?




# విరిసిన 'ఇండియా'

**11 మందితో సమన్వయ కమిటీ ఏర్పాటు**

**'ఇండియా'కు ఎప్పుడూ విజయమే: రాహుల్**

ఎన్‌డిఎ ఇండియాను సవాల్ చేయగలదా?: మమత

**విపక్షాలను చూసి బెదురుతున్న మోడీ: ఖర్గే**

**బెంగళూరు, జులై 18:** సార్వత్రిక ఎన్నికల్లో బీజెపికి గుణపాఠం చెప్పేందుకు ఏకంకావాలని పిలుపునిస్తూ బెంగళూరులో సమావేశం అయిన విపక్ష కూటమికి ఇండియా అన్న పేరును ఖరారుచేసారు. భారతజాతీయప్రజాస్వామ్య సమ్మిళిత కూటమి (ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంట్ ఇన్‌క్లూసివ్ అలయెన్స్) అన్న పేరు వచ్చే విధంగా ఇండియా అన్న పేరును ఖరారుచేయడంతో ఇపుడు కూటమికి మరింత ఉత్తేజం వచ్చినట్లయింది. మొత్తం 26 పార్టీలకు చెందిన ≫2

**లోక్‌సభ ఎన్నికలకు అధికార, విపక్ష కూటములు శంఖారావం చేశాయి. 26 పార్టీలు ఒకచోట చేరి 'ఇండియా'గా ఏర్పడ్డాయి. అదే సమయంలో ఎన్డీయేలోకి జనసేన, అజిత్ ఎన్సీపి, షిండే శివసేనవంటి పార్టీలు చేరడంతో అధికార కూటమి మరింత బలపడింది. బిజెపి నాయకత్వంలో ఎన్డీయేను అధికారం నుంచి తొలగించాలన్నదే 'ఇండియా' లక్ష్యం కాగా, నిరంతరం దేశాభివృద్ధే తమ లక్ష్యమంటూ ప్రధాని మోడీ ఎన్డీయే సమావేశంలో ప్రకటించారు. అధికార కూటమికి దీటుగా విపక్ష కూటమి ఏర్పడడంతో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోరు హోరాహోరీగా సాగే అవకాశం ఉంది.**

కుట్రలతో వచ్చిన కూటములన్నీ కాలగర్భంలో కలిసాయి

2024లో ఎన్డీఎ ఓటుబ్యాంకు 50%పైగా ఉండాలన్నదే లక్ష్యంగా కదలాలి

దేశాభివృద్ధి ఏకైక అజెండా

# మెరిసిన ఎన్‌డిఎ

అవినీతి, కుటుంబ పాలన, బంధుప్రీతి విపక్షాల లక్ష్యం

కూటమిలోకి జనసేన, షిండే సేన, అజిత్ ఎన్సీపిలు కూడా..

పేదరికాన్ని పారద్రోలాలంటే ఎన్డీయేకు మాత్రమే సాధ్యం

ఎన్డీయే కూటమి పక్షాల సమావేశంలో ప్రధాని మోడీ

దాదాపు 38 పార్టీలు హాజరు

**న్యూఢిల్లీ,జులై 18:** ప్రతికూల దృక్పథాలతో ఏర్పడిన కూటములు భారత చరిత్రలో మనుగడ సాధించిన దాఖలాలు ఎక్కడా లేవని ప్రధాని నరేంద్రమోడీపే ర్కొన్నారు. ఇలాంటిప్రతికూల ఆలోచనలతో వచ్చిన కూటములు నిరంతరం విఫలం అయ్యాయన్నారు. బెంగళూరులో 26 విపక్ష పార్టీల సమావేశం పూర్తయిన వెనువెంటనే ఢిల్లీలో అందుకు ధీటుగా ఏర్పాటయిన జాతీయ ప్రజాస్వామ్యకూటమి(ఎన్డీయే) సమావేశంలో ప్రధాని పాల్గొని ప్రసంగించారు. బంధుప్రీతి, కుటుంబ పాలన, వంశపారంపర్య పాలనా వ్యవస్థలపై ఏర్పడిన పార్టీలపునాదులు కదిలిపోయాయని, భారత రాజకీయాల్లో అదే రుజువయిందని ప్రధానిపేర్కొన్నారు. ఈ వైఖరులు, ధోరణులు దేశానికి ≫2

## దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలి

బెంగళూరు భేటీలో 'ఇండియా' తీర్మానం

11లో

## కుటుంబ రాజకీయాలే విపక్ష కూటమి

ఎన్డీయే పక్షాల భేటీలో ప్రధాని మోడీ

## సిఎం జగన్ చెంతకు రామచంద్రాపురం పంచాయతీ


సీఎం జగన్‌తో ఎంపి పిల్లి సుభాష్ చంద్రబోస్

**విజయవాడ,జూలై18,ప్రభాతవార్తప్రతినిధి:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లా రామచంద్రాపురం నియోజకవర్గంలో అధికార వైకాంగ్రెస్ వర్గాల నడుమ చోటు చేసుకున్న అధిపత్య పోరు.పార్టీ అధిష్టానం దృష్టి తెలియకుండా ఏ వర్గానికి ఆ వర్గానికి ప్రత్యేకంగా శిబిరాలు, సమావేశాల నిర్వహణ వ్యవహారం సీఎం జగన్ దృష్టిలో పడింది.ఈ పంచాయతీ సీఎం జగన్ వద్దకు చేరింది.మాజీ మంత్రి,ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్‌ను తన కార్యాలయానికి పిలిపించారు.ఆయన ఈ సందర్భంలో వర్గపోరు తాను కారణం కాదని ఇందుకు బాధ్యుడు సమాచార శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్‌వేణుగోపాల్(వేణు) అని పిల్లి సుభాష్ చంద్రబోస్ సీఎం జగన్‌కు తెలిపారు.తన అనుచరుడు శివాజీపై మంత్రి అనుచరుడు దాడిపై సీఎం జగన్‌కు పిల్లి సుభాష్ చంద్రబోస్ వివరించారు.రామచంద్రాపురం నియోజకవర్గంలో వర్గ విబేధాలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి.ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ వర్గీయులు ఇటీవల ద్రాక్షారామలో సమావేశమయా్యరు.బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుపై తమ అసమ్మతిని తెలిపారు.బోస్ తనయుడు సూర్య ప్రకాశ్‌కు కాకుండా వేణుగు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే ఆయనను ఓడించి తీరతామని హెచ్చరించారు.ఈ ఘటనకు అనుసరణగా మంత్రి సమక్షంలోనే నిన్న ఆయన అనుచరుడు ఉదయ్, మున్సిపల్ చైర్మన్ శివాజీపై దాడికి పాల్పడ్డారు. రామచంద్రాపురం పట్టణ పరిధిలోని ముచ్చుమిల్లి సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రి వేణు పాల్గొన్నారు. కార్యక్రమం జరుగుతుండగానే మున్సిపల్ వైస్‌చైర్మన్ కోలమూరి శివాజీతో మంత్రి కీలకఅనుచరుడు జుత్తు ఉదయ్ కాంత్ వ్వాగ్వాదానికి దిగారు.వారి మధ్య వ్యవహారం ముదిరి శివాజీ కాలర్‌ను ఉదయ్‌కాంత్ నిలదీసాడు.మంత్రి నివారించే ప్రయత్నం చేసినా ఉదయ్‌కిరణ్ వెనక్కి తగ్గలేదు.ఇది జరిగిన కొద్ది సేపటికి శివాజీ అవమానంతో గామీక్సిన్ నీటిలో కలిపి తాగాడు.అతన్ని కార్య కర్తలు ఆస్పత్రికి తరలించారు.ఈ పరిణామాల నడుమ సీఎంజగన్ మాజీమంత్రి పిల్లిని పిలిపించి, వివరాలు ≫2

# ప్రతి పేదకుటుంబానికి అండ

కులమత రహితంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు

'జగనన్న తోడు' కార్యక్రమాన్ని ప్రారంభించిన సిఎం జగన్

లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ.560.73కోట్లు జమ


మంగళవారం జగనన్నతోడు పథకం లబ్దిదారులకు చెల్లిస్తున్న వడ్డీ మొత్తానికి సంబంధించిన భారీ చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ.జూలై18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కుల,మత రహితంగా ప్రతి కుటుంబం బాగుపడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటుందన్నారు.చిరు వ్యాపారులపై వడ్డీ భారం పడకుండా వాళ్ళకాళ్ళపై వారు నిలబడేందుకే జగనన్న తోడు కార్యక్రమం తీసుకొచ్చామని జగన్ అన్నారు. రాష్టవ్యాప_ంగా నాలుగేళ్ళుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.ఇప్పటి వరకు15,87,492 మంది లబ్దిదారులకు అందించిన వడ్డీలేని రుణాలు రూ.2,995,79 కోట్లు ఇచ్చామన్నారు.జగనన్నతోడు ద్వారా ఇప్పటి వరకు రుణాలు ఇచ్చిన వారిలో 13,29,011 రుణాలు చెల్లించి పలు మార్లు రుణం పొందిన వారు 13,29,011 మంది అన్నారు. సకాలంలో రుణాలు చెల్లించిన వారికి వడ్డీని విడుదల చేస్తున్నామన్నారు. ఏడాదిలో రెండు సార్లు ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించామన్నారు.మంగళవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన వ్యక్తిగత కార్యాలయంలో జగనన్నతోడుపై వర్చువల్ విధానంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన జిల్లా మంత్రులు, శాసనసభ్యులు,కలెక్టర్లు,ఎస్పీ,ఇతర ఉన్నతాధికారులు,లబ్దిదారులతో సమీక్షను నిర్వహించారు.అనంతరం వరుసగా నాలుగవ ఎడాది తొలి విడతగా 5,10,412మంది లబ్దిదారుల బ్యాంకుఖాతాల్లో రూ. 549.70కోట్లు వడ్డీలేని రుణాల మొత్తాన్ని జగనన్న తోడు కింద వారి,వారి ఖాతాల్లో జమచేసారు.ఇందులో రూ.11.03 కోట్లు వడ్డీ రీ ఎంబర్సు మొత్తంఉంది.మొత్తంగాలబ్దిదారులఖాతాలకు రూ. 560,73 కోట్లు జమఅయింది. జగనన్నతోడు లబ్దిదారులకు అందించేందుకు నిర్దే శించిన భారీ మొత్తానికి సంబంధించిన నకలు చెక్కును సీఎం జగన్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా సీఎం జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలైన చిరు వ్యాపారులు,తోపుడు బండ్ల వ్యాపారులు, కళా కారులు, సాంప్రదాయక చేతి వృత్తుల వారికి రూ.10వేలు వడ్డీలేని రుణం అందిస్తున్నామన్నారు.రుణం తీర్చిన తరువాత లబ్దిదారులు,వారి అభ్యర్థన మేరకు బ్యాంకుల నుంచి తిరిగి రూ.10వేలు వడ్డీలేని రుణం అందిస్తారన్నారు.గడువు మీరిన జగనన్నతోడు రుణాలకు ప్రభుత్వం ద్వారా వడ్డీ జమ సాధ్యం కాదన్నారు.అందువలన లబ్దిదారులు తీసు కున్న రుణాలు చెల్లించాలన్నారు.ఈ విషయంపై లబ్దిదారులకు అధికారులు,గ్రామసచివాలయ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు అవగాహన కలిగించాలన్నారు.తీసుకున్న రుణానికి ప్రతినెలవాయిదామొత్తం(ఈఎంఐ) ని చెల్లించాలన్నారు.ఇప్పటి వరకు జరిగిపోయింది,జరిగిపోయిందని,ఇక రుణాల గడువు మీరకూడదన్నారు,బ్యాంకులు దీనిపై సందేహాల నివృత్తికి,సహాయానికి సంబంధించి జగనన్నకు చెబుదాం 1902 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయవచ్చని,నేడు మనం వడ్డీ రీఎంబమర్సుమెంటు కింద,రూ.11,03 కోట్లు ఇస్తున్నాం,సకాలంలో రుణాలు చెల్లించిన 15.31లక్షలలబ్దిదారులకు ఇప్పటి వరకు మనప్రభుత్వం తిరిగి చెల్లిం చిన వడ్డీ రూ.74.69కోట్లు అన్నారు.ఏడాదికి ఆ ఏడాది ≫2

## 'సురక్ష' సృష్టించిన రికార్డు: సిఎం జగన్

**విజయవాడ,జూలై18,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు అవసరమైన కీలక సేవలను అందించే దిశలో జగనన్న సురక్ష సత్ఫలితాలను సాధిస్తుంది. మంగళవారం నాటికి ఈ కార్యక్రమం చారిత్రక ఘట్టాన్ని సృష్టించినందుకు సీఎం జగన్ అధికారులకు అభినందనలు తెలిపారు. ప్రజలకు రోజులు తరబడి యత్నించిన లభించని అనేక దృవీకరఫణ పత్రాలను జగనన్న సురక్ష శిబిరాల ద్వారా ఉచితంగా అందిస్తున్నారు.దీనికి ముందు గ్రామ వాలంటీర్లు దగ్గర నుంచి సచివాలయ సిబ్బంది అవసరమైన సమాచారాన్ని తీసుకుంటున్నారు.వాటిని నిర్దిష్ట వ్యవధి పరిష్కరించి దృవపత్రాలను అందజేస్తున్నారు.ఈ నేపథ్యంలో నేటికి 9725 సచివాలయాల వద్ద ప్రత్యేక క్యాంపులు నిర్వహించి 50లక్షల మందికి అవసరమైన ధ్రువ పత్రాలతో సాధికార కల్పించారని సీఎం జగన్ అధికారులు నివేదికలను అనుసరించి సీఎంవో కార్యాలయం ద్వారా విడుదలైన ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు. మొత్తం 1.13 కోట్లకుపైగా కుటుంబాలు సర్వే చెయబడ్డామని తెలిపారు.కేవలం 17 రోజుల వ్యవధిలో ఈ రికార్డు సాధించారు. ప్రతి పౌరుడికి సంక్షేమం పట్ల వైఎస్సార్సీ ప్రభుత్వానికి ఉన్న తిరుగులేని నిబద్ధతకు ఈ ఘన విజయం నిదర్శనమని తెలిపారు.ఈ అద్భుత ≫2

## బిజెపి, జనసేన, టిడిపి కలిసే పోటీ



**జగన్ సర్కార్‌ను అంతం చేయడమే లక్ష్యం: పవన్ కల్యాణ్**

**విజయవాడ,జూలై18, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సీఎం జగన్ ప్రభుత్వాన్ని అంతం చేయడమే తమ పార్టీలక్ష్యమని జనసేన పార్టీ(జెఎస్పీ) అధినేత పవన్ కల్యాణ్ కొణిదెల స్పష్టం చేసారు.ఈ క్రమంలో తాము వైకాంగ్రెస్ వ్యతిరేక ఓట్లు చీలకుండా ప్రయత్నంచేస్తున్నామన్నారు.ఇందులో భాగంగా వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ,బిజెపి, తెలుగుదేశంపార్టీ కలిసి పనిచేస్తాయని వెల్లడించారు. ఏన్డీఏ సమావేశంలో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చిన పవన మంగళవారం మీడియాతో మాట్లాడారు.జగన్ ప్రభుత్వాన్నిఅందరు కలిసి సాగనంపాల్సిన అవసరం ఉందన్నారు.తనకు ముఖ్యమంత్రి పదవి ముఖ్యం కాదన్నారు.ఎన్నికల ఫలితాలను బట్టి సీఎం ఎవరనే విషయం నిర్ణయిస్తామన్నారు.

తమకు నిలిచే వారు కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో రాష్టంలోని అన్ని ప్రాంతాల్లో జగన్‌రెడ్డి ప్రభుత్వం తుడిచి పెట్టుకుని పోతుందన్నారు. రాష్టంలో అవినీతి విచ్చలవిడిగా జరుగుతుం దన్నారు.1న ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. డేటాచోర్యం జరుగుతుందన్నారు.రోజుకి రూ.160 ఇచ్చిపెట్టుకున్న ప్రైవేటువ్యక్తుల ద్వారా ప్రజల డేటా అంతా చోర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఆధార్,వేలిముద్రలు, ఐరిష్ డేటా అంతా తెలంగాణలో నిక్షిప్తం చేస్తున్నారన్నారు. ప్రజావ్యతిరేకతను ఎదురించే వారుకావాలని ఏపీ ప్రజలు కోరుకుంటున్నారన్నారు.అందుకే జనసేనకు ఏపీలో మంచి మద్దతు లభిస్తోం దన్నారు.రాష్టంలో ప్రజలు తీవ్ర నిరాశ నిస్పృహాతో ఉన్నారన్నారు. మీడియాలో వాస్తవాలను ప్రజలకు తెలియజేయడంలేదన్నారు.జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్న వాస్తవపరిస్థితులను తెలియజేసే రీతిలో మీడియా లేదన్నారు. మీడియాలో వచ్చేకథనాలకు వాస్తవ పరిస్థితులకు పొంతనలేదన్నారు. రాష్టంలో కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించే పరిస్థితి లేదన్నారు.తనకు అనుకూల రీతిలో ఉన్న వారికిమాత్రమే 10శాతం వడ్డీతో రుణాలు తీసుకొచ్చి రాష్ట సొమ్ము నుధారదత్తం చేస్తున్నారన్నారు.తమకు బిజెపికి సత్సంబంధాలున్నాయన్నారు. తమ మధ్యమైత్రి ఉందన్నారు.కలిసి ఎన్నికలో ముందుకు వెళ్తామన్నారు.ఎన్‌డీఏ విధానాల పట్ల తమకు నమ్మకం ఉందన్నారు.అందుకే తమను ఈ సమావేశానికి ఎన్‌డిఏ ఆహ్వానించిందన్నారు.

టీడీపీ కూడా తమతోకలిసి పనిచేసే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయన్నారు. తాను అన్ని అంశాల్లోను అవగాహనతోనే మాట్లాడుతున్నానన్నారు.ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో జగన్‌ను సీఎంను కానివ్వనన్నారు. తాను కుల రాజకీయాలు చేయడం లేదన్నారు. తనతోనే సామాన్యులంతా ఉన్నారన్నారు.

## కేంద్రంపై ఒబిసిల సమరశంఖం

**ఆగస్టు 7న తిరుపతిలో జాతీయ ఒబిసి మహాసభ**


**మండల్ కమిషన్ నివేదికను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్**


మంగళవారం గుంటూరులో మీడియా సమావేశంలో కేసన తదితరులు

**అమరావతి,జూలై 18, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారంలోకి రావటానికి బిసిల మద్దతు కోరే రాజకీయ పార్టీలు వారి గెలుపు అనంతరం బిసిలను పట్టించుకోకుండా ఏరుదాటి తెప్పతగలేశారనే చందంగా ఉందని, కేంద్ర ప్రభుత్వం బిసిలపై కపట ప్రేమ చూపిస్తోందని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు తీవ్రంగా విమర్శించారు. మంగళవారం ఆయన గుంటూరులో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆయా ప్రభుత్వాలు అనుసరిస్తున్న బిసి వ్యతిరేక విధానాలను తాము ఖండిస్తున్నామని అన్నారు. బిసిల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆగస్టు 7న మండల్ డే సందర్భంగా తిరుపతి పట్టణంలో జాతీయ ఓబిసి మహాసభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు జాతీయ బిసి నాయకులు పాల్గొంటారని తెలిపారు.దశాబ్దంకొకసారి దేశవ్యాప్తంగా జనగణనలో కులజనగణన జర ≫2

19-07Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:24 AM Page 1





మంగళవారం లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్న సీఎం జగన్

# ప్రతి పేదకుటుంబానికి అండ

రుణాల మొత్తాన్ని ఒక్కొక్కరికి రూ.10వేల నుండి రూ.11వేలకు, రూ.11వేల నుంచి రూ.12వేలకు, రూ.12వేల నుండి రూ.13వేలకు పెంచుతూ బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు. ఈ రోజు గొప్ప కార్యక్రమానికి ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.చిరువ్యాపారులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవన్నారు,వారు ఆత్మగౌరవంతో నిర్వహించే మనకు సేవలు అందిస్తున్నారన్నారు.చిరువ్యాపారులకు రుణాలను అందించడంతో పాటుగా వారికి గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు వివరించారు.చిరువ్యాపారులకు పారదర్శక వ్యవస్థగా గురించి బ్యాంకర్లతో మాట్లాడి రుణాలు మంజూరు చేసే విధంగా ఒప్పించామన్నారు.ఈ రుణాలకు వడ్డీ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోందని సీఎం జగన్ స్పష్టం చేసారు.పల్లెల్లో, పట్టణాల్లో, వీధివీధికి చిన్న చిన్న వ్యాపారాలు చేసే వారి కోసమే జగనన్న తోడు పథకం ప్రారంభించినట్టు పేర్కొన్నారు. "పాదయాత్రలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ అవస్థలు పడుతున్నవారిని దగ్గరగా గమనించామన్నారు. టిఫిన్ అమ్ముకునేవారు, కూరగాయలు అమ్ముకునేవారు తెల్లవారుజామున 4 గంటలకే సేవలు అందిస్తారు. ఎండకు, వానకు, చలికి తట్టుకుని కూరగాయలు, పూలు అమ్మేవాళ్లు ఆత్మగౌరవంతో అమూల్యమైన సేవలు అందిస్తున్న వారికి ఈ స్కీం. మోపెడ్లపై దుస్తులు, సామాన్లు అమ్ముకునేవారు గాని, బుట్టలపై టిఫిన్లు అమ్ముకునే వారి సేవలు లేకపోతే అనేకమంది గ్రామాల్లో, పట్టణాల్లో కష్టమనిపించిన పరిస్థితి ఉంటుందన్నారు, అంతే ముందుకే వస్తువులు, సరుకులు వచ్చే పరిస్థితి ఉండదన్నారు. వారి బతుకు బండే కాదు, మన ఆర్థిక వ్యవస్థ కూడా నడవదన్నారు. అందుకే వీరిని మహనీయులుగా చూడాలన్నారు. గతంలో ఈ కార్యక్రమంలో భాగంగా జగనన్న తోడు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు, గతంలో వీరి చెయ్యి పట్టుకుని నడిపించే పరిస్థితి లేదు. వార్డుల్లో, గ్రామ సచివాలయాల్లో వాలంటీర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు వీరికి తోడుగా నిలబెడుతున్నారన్నారు.బ్యాంకులు దాదాపుగా 10 లక్షల మందికి రూ.1000 కోట్లు ఇస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం 60 నుంచి 100 కోట్ల రూపాయల వడ్డీ కింద ఏడాదికి చెల్లిస్తుంది. పదేళ్లలో 1000 కోట్లు చెల్లిస్తుందన్నారు.ఆర్థికంగా ఇబ్బందుల పాలవుతారని చిరు వ్యాపారులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పు తీసుకొచ్చి వారికి తోడుగా నిలిచే కార్యక్రమం చేసిందన్నారు.కొండపల్లి, ఏటికొప్పాక, బొబ్బిలి వీణ, బుడి ఇత్తడి, కలంకారీ, ఇతర హస్త కళలలో ఉన్నవారికి కూడా రూ.10వేలు చొప్పున వడ్డీలేని రుణాలు ఇస్తున్నామన్నారు,. గడువులోగా తిరిగి చెల్లిస్తే బ్యాంకులకు, చిన్నవ్యాపారులకు, హస్తకళాకారులకు ప్రతి మూడు నెలలకోసారి లబ్దిదారుల ఖాతాల్లో వడ్డీని ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు.ఒక్కసారి చెల్లించిన వారికి తిరిగి వడ్డీలేని రుణాలు పొందడానికి అర్హులు అవుతారన్నారు. ఏడాదిలోగా కట్టేసిన వారికి తిరిగి వడ్డీలేని రుణాలు వస్తాయి. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది" లబ్దిదారుల జాబితాను ఇదివరకే ప్రకటించామన్నారు.

జగనన్న తోడుకు సంబంధించి సమస్యలు ఉంటే 1902టోల్‌ఫ్రీ నెంబరు కాల్ చేయాలన్నారు.ఈ పథకంను మహా యజ్ఞంగా నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం వలన 80శాతం మహిళలకు ప్రయోజనం జరుగుతుందన్నారు.తన ఎసీ ,ఎస్టీ.బీసీ, మైనార్టీ వర్గాలకు మంచి జరుగుతుందన్నారు.జగనన్నతోడు కార్యక్రమంలో అంతర్భాగంగా తోపుడు బండ్లపైన,రోడ్లపక్కన స్థలాలపై వ్యాపారాలు చేసుకునేవారు సీఎం జగన్‌ను ఆయన కార్యాలయ ప్రాంగణంలోనే కలుసుకున్నారు,

# విరిసిన 'ఇండియా'

అధినేతలు, మాజీ సీఎంలు, ప్రస్తుత ముఖ్యమంత్రులు పార్టీ చీఫ్‌లు ఈసమావేశంలో పాల్గొన్నారు. సుమారు 50 మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్న సమావేశంలో కూటమి 'పేరును ఖరారుచేయడంద్వారా తొలి అడుగు పడింది. సార్వత్రిక ఎన్నికలేకాదు ఇక రానున్న ఎన్నికల నుంచి కూడా ఎన్‌డిఎ, ఇండియాలమధ్యనే ప్రధానపోటీ ఉంటుందని కూటమి నేతలుప్రకటించారు. ఇక జరిగే పోరాటం ఎన్డీయే, ఇండియా, నరేంద్ర మోడీ ఇండియాలమధ్యనే ఉంటుందని, ఆయన సిద్ధాంతాలపై ఇండియా పోరాటంచేస్తుందని, ఇండియా నిరంతర అన్ని పోరాటాల్లోను విజయం సాధిస్తుందని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. మాకుమేం ఈ సమావేశంలో ప్రశ్నించుకుని పునరాలోచన చేసుకున్నామని, ప్రస్తుతం జరిగే పోటీ ఎన్డీఏ, బిజెపి మధ్య కాదని, దేశంలో రెండు విభిన్న ఆలోచనలపైనే జరుగుతున్నదన్నారు. ఇపుడు నిర్మాణంపోరాటం దేశంకోసం మా వాణిని బలంగా వినిపిస్తామని, అందువల్లనే ఇండియా అన్న పేరును ఖరారు చేసినట్లు రాహుల్ వెల్లడించారు. ఈసందర్భంగా టిఎంసి ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ చక్‌దే ఇండియా అంటూ ట్వీట్‌చేశారు. ఎన్‌డిఏ నువ్వు ఇండియాను సవాల్‌చేయగలవా, బిజెపి నువ్వు ఇండియాను సవాల్‌చేయగలవా అంటూ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ట్వీట్‌చేసారు. రెండురోజులపాటు విస్తృతస్థాయి చర్చల అనంతరంనే ఇండియా' పేరును ఖరారుచేసారు. వామపక్ష పార్టీలు అలయన్స్ అన్న పదాన్ని ఫ్రంట్‌గా మార్చాలనిసూచించాయి. కొన్ని పార్టీలయితే ఎన్‌డిఎ పదాలు గురించి కూడా మార్చాలని సూచించాయి. శివసేన యుబిటి చీఫ్ ఉద్ధవ్‌థాకరే ఒకపేరును సూచించారు. ఈపేరులో ప్రతిపక్ష అన్న అర్థం కూడా స్ఫురిస్తుందని రాష్ట్రీయ లోక్‌దళ్ నాయకుడు జయంత్ చౌదరి చివరకు ఇండియా పేరును సూచించారు. ఆయన సృజనాత్మకతకు అందరూ జేజేలు పలికారు. ఎన్సీపీ నాయకుడు జితేంద్ర అహ్వద్ రాహుల్ కూటమిపేరును సూచించినట్లు ట్వీట్‌చేసారు. సమావేశం అనంతరం ఎఐసిసి అధ్యక్షుడు మల్లి ఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ బిజెపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తోందని, రాజ్యాంగాన్ని కాలరాస్తోందని, సిబిఐ, ఇడి, విజిలెన్స్ వంటి అన్ని స్వతంత్ర సంస్థలను తన చెప్పుచేతుల్లో ఉంచుకుని ప్రతిపక్ష నేతలపై ప్రయోగిస్తోందని ఆరోపించారు. ప్రస్తు తంప్రమాదకరపరిస్థితిలోప్రజాస్వామ్యం ఉందని, ఈపరిస్థితినుంచి భారతీయ రక్షించేందుకే అందరునేతలు ఒక్కటయ్యామని అన్నారు. ప్రస్తుతం దేశప్రజలను ఎలా రక్షించాలి, దేశాన్ని ఎలా కాపాడుకోవాలన్నదే మాముందున్న తక్షణ కర్తవ్యమని ఖర్గే అన్నారు. ఎవరు ఈ కూటమికి సారథ్యం వహిస్తారన్న అంశంపై ఖర్గే స్పందిస్తూ 11 మందితో సమన్వయకమిటీ ఏర్పాటుచేస్తున్నామని, ముంబయిలో జరిగే ఈసమావేశంలో 11 మంది బృందం ఇచ్చే సిఫారసుల ఆధారంగానే ఇండియా చీఫ్ ఎవరన్నది నిర్ణయిస్తామని ఇండియాకు కన్వీనర్‌ను కూడా నిర్ణయిస్తామని ఇకపై జరిగేవన్నీ చిన్నసమావేశాలే అయినా కీలక సమావేశాలుగా ఉంటాయన్నారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మాట్లాడుతూ మంగళవారం నాటి సమావేశం ఫలవంతంగాను, నిర్మాణాత్మకంగాను జరిగిందని, ముంబయిలో జరిగే సమావేశంలో కనీస ఉమ్మడి ప్రణాళికపైచర్చించనున్నామన్నారు. మొదటిరోజు విందు సమావేశంజరిగింది.ఇ కొన్ని అంశాలు మాత్రమే చర్చించగా రెండోరోజు సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభం అయి సాయంత్రం నాలుగు గంటలకు ముగిసింది. బిజెపి నిర్వహించేఎన్డీయే సమావేశంపై ఖర్గే మాట్లాడుతూ అంతకుముందు ఎప్పుడూ ఖాతరు చేసేవారుకాదని, ఎప్పుడూ విపక్షం అంటే బెదిరే ఉండేది కాదని, ఇపుడు ఎన్డీయే ముక్కలు చెక్కలు యింది, ఇపుడు ప్రధాని వారందరినీ ఒక్కటిచేసే దుకు తాపత్రయ పడుతున్నారని, దీన్నిబట్టిచూస్తే విపక్షాలంటే ప్రధానికి భయం పట్టుకుందని విమ ర్శించారని అన్నారు. ఎన్డీయే సమావేశానికి హాజర యిన పార్టీలపై స్పందిస్తూ ఆ పార్టీలు ఎక్కడ న్నాయో కూడా తెలియదని, రిజిస్టర్ అయ్యాయా అన్నది కూడా ఎవ్వరికీ తెలి యదని, భారతలో అనేక పార్టీలు కొనసాగుతు న్నాయన్న అంశం ఇపుడే ఎన్డీయే భేటీతో తెలిసిందని ఎద్దేవాచేసారు.



మంగళవారం బెంగళూరులో విపక్షకూటమి సమావేశానికి హాజరైన నేతలతో ముచ్చటిస్తున్న రాహుల్, సోనియా గాంధీ



మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన ఎన్‌డిఎ సమావేశానికి హాజరైన నేతలకు అభివాదం చేస్తున్న పిఎం మోడీ

# మెరిసిన ఎన్‌డిఎ

ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరమని వెల్లడించారు. సంకీర్ణ రాజకీయాలకు భారత్‌లో సుదీర్ఘ చరిత్ర ఉందని, అయితే అభివృద్ధి, అధికారపక్షంపై ప్రతికూలత ఆధారంగా ఏర్పడినవి విజయవంతం కాలేదని ప్రధాని వెల్లడి విపక్ష కూటమి సదస్సును ఆసరాగానేసుకుని ప్రసంగించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలను కూలదోసేందుకు కాంగ్రెస్ పార్టీ సంకీర్ణాలను సాకుగా తీసుకున్నదన్నారు. 1990 కాలంలో కాంగ్రెస్ పార్టీ దేశంలో అస్థిరతను పెంపొందించేందుకే సంకీర్ణాలను తెచ్చిందన్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఏర్పడేటట కూడా కాంగ్రెస్ కుట్రలుచేసిందని, ప్రాంతీయ సంకీర్ణాల తోప్రభుత్వాలను కూల్చివేసిందన్నారు. ఈసమయం లోనే 1998లో ఎన్డీఏ ఆవిర్భవించిందని మోడీ స్పష్టంచేసారు. అధికారంనుంచి ఎవరినో బహిష్కరిం చేందుకు లేదా నిస్సెంచేసేందుకు ఎన్డీయే ఆవిర్భ వించలేదని, దేశంలో సుస్థిర పాలన అందించే లక్ష్యంతోనే ఏర్పడిందన్నారు. ఏటర్మినల్‌కోసంమో ప్రతిపక్షంగా ఎన్డీయే రాలేదన్నారు. ఎన్డీయే ఆవిర్భావానికి లాల్‌కృష్ణ అద్వానీ, బాలాసాహెబ్, అటల్‌బిహారి వాజ్‌పేయి వంటివారి అవిరళ కృషివల్లనే ఆవిర్భవించిందన్నారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం, రాజ్యాంగ ఉల్లంఘనలకు తావులేని రీతిలో ఎన్‌డిఏ వ్యవహరిస్తున్నదన్నారు. ఎన్డీయేపరంగా నిరంతరం నిర్మాణాత్మక పాలనా వ్యవస్థలపైనే ఆధారపడిందని అన్నారు. ప్రజల సాధికారతకే ఎన్డీయే ముందు ప్రాధాన్యత ఇస్తుం దని అన్నారు. కొన్ని తప్పులు జరిగి ఉండవచ్చని, అయితే ఎన్డీయే పరంగా ఏనాడూ చెడు సకల్పం, దురాలోచనలతో లేదని ఆయన స్పష్టంచేసారు. ఇపుడు ఇంత హడావిడిగా ప్రతిపక్షాలన్నీ ఒకేచోట చేరడంలో ఆంతర్యం ఏమిటని అన్నారు. దేశంలో పేదరికం నిర్మూలించే లక్ష్యంతోనే ఎన్డీయే పనిచేస్తోందన్నారు. ఏ ఒక్క రాజకీయ పార్టీని కూడా చిన్నపార్టీగా పరిగణించలేమని చెప్పిన మోడీ అన్నివర్గాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకువెళ్లిం దన్నారు. 2014 ముందువరకూ వంశపారం పర్యపాలన, అవినీతిపాలనతో దేశం ఎంతో నష్టపో యిందన్నారు. ప్రతి ఒక్క పార్టీకి కూడా సొంత దూరాశ పెరిగిపోయిందని అందువల్లనే ఇపుడు కూటమి కడుతున్నాయన్నారు. ఎన్డీయే ఫోకస్ మొత్తం దేశం అభివృద్ధిపైనే ఉందని ఆదిశగానే ముందుకు కదిలామన్నారు. ఎన్డీయే పాలనలోనే కోట్లాదిమంది భారతీయులు పేదరికంనుంచి విముక్తిపొందారని అన్నారు. విపక్షాల తప్పులను ప్రశ్నిస్తే మమ్ముల్ని విమర్శిస్తారని మోడీ విపక్ష కూటమిని ధ్వజమెత్తారు. 2024 ఎన్నికల్లో ఎన్డీయే ఓటుషేరు వాటా 50శాతానికి పైబడి ఉండాలన్నదిశగా ముందుకు కదలాలని అన్నారు. ఎన్డీయే ఇప్పటికే నవభారతావని అభివృద్ధి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తు న్నారు. దేశంలో సుస్థిరపాలన అందించేందుకే తమకూటమి ఏర్పడిందన్నారు.ముందు దేశం అని, దేశభద్రత ముఖ్యమని, ప్రగతి తొలిప్రాధాన్యం అని, ప్రజల సాధికారతకే ముందు ప్రాధాన్యత ఇస్తామన్నారు.

అభివృద్ధికారక రాజకీయాలకే ఎన్డీయే కట్టుబడి ఉందనిసానుకూల రాజకీయాలు ఎన్డీయే ఆజెండా అని ఆయన అన్నారు. ప్రభుత్వాలను వ్యతిరేకించేందుకు తాము ఎప్పుడూ కూడా విదేశీ సహకారం తీసుకోలేదని దేశ అభివృ ద్ధికి ఎన్నడూ ప్రతిబంధకంకాలేదన్నారు. సుమారు 38కిపైగా రాజకీయ పార్టీలనుంచి హాజరయిన ప్రతినిధులతో జరిగిన ఎన్డీయే కూటమికి సుమారు వందమందివరకూ ప్రతినిధులు హాజరయ్యారు. ఈకూటమిలో ఈసారి జనసేన, ఏక్‌నాథ్‌షిండేవర్గం శివసేన, అజిత్‌పవార్ వర్గంఎన్సీపీలు హాజరుకా వడంతోపాటు రామ్‌విలాస్‌పాశ్వాన్ ఎల్జేపి, ఎస్‌బి ఎస్‌పి వంటి పార్టీలు కూడావచ్చాయి. బీహార్ మాజీ సిఎం జితన్‌రామ్ మాంఝీ కూడా హాజరయ్యారు. సమావేశానికి బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా, మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే,తమిళనాడు మాజీ సిఎంఎఐఎడిఎంకేనేత పళనిస్వామి, నాగాలాండ్ సిఎం నైఫ్యూరియోతదితరులు ప్రధాని మోడీకి స్వాగతం పలికారు.

## విస్తృతంగా సేంద్రీయ ఎరువులు ఇండియన్ బయోగ్యాస్ అసోసియేషన్

**హైదరాబాద్, జూలై 18, ప్రభాతవార్త:** సేంద్రీయ ఎరువులను విస్తృతంగా పెంచేందుకు కృషి చేస్తున్నట్లు ఇండియన్ బయోగ్యాస్ అసోసియేషన్ (ఐబిఏ) తెలిపింది. ఇందుకు అనుగుణంగా సేంద్రీయ ఎరువుల ఉత్పత్తిని పెంచేందుకు ఇప్పటికే కేంద్రం 1,51 కోట్ల రూపాయల విలువైన మార్కెట్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్ (ఎండీఏ) పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొంది. ఈ మేరకు అసోసియేషన్ ఒక ప్రకటనలో ఈ మార్కెట్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్ పథకం వల్ల బయో ఫెర్టిలైజర్ల ఉత్పత్తి సంవత్సరానికి 9.6 మిలియన్ మెట్రిక్ టన్నులు పెరుగుతుందని తెలిపింది. రసాయనిక ఎరువుల దిగుమతి 96 లక్షల టన్నులు తగ్గుతుందని వెల్లడించింది. ఈ విధంగా రసాయనిక ఎరువుల దిగుమతి తగ్గడం వల్ల 11 వేల కోట్ల రూపాయల మేర ప్రయోజనాలు కలుగుతాయని తెలియచేసింది. బయో ఫెర్టిలైజర్లను విని యోగించడం వల్ల పంటల దిగుబడి 10 నుండి 25 శాతం పెరురుగుతుందని స్పష్టం చేసింది. అంతే కాకుండా బయోఫెర్టిలైజర్‌కు 1,500 రూపాయల వరకూ రైతులకు ప్రోత్సాహం ఇవ్వనున్నట్లు వెల్లడించింది. ప్రధానంగా భూసార పునరుద్ధరణ, పోషణ, మెరుగుదల కోసం కీలకమైన సంస్కరణలు, విధానాలను అమలు చేయడం కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని వివరించింది

## 'సురక్ష' సృష్టించిన రికార్డు: సీఎం జగన్

మైన విజయాన్ని జరుపుకోడంలో మాతో చేరండి, జగనన్న సురక్షణ క్యాంపెయిన్ గురించి విస్తృత ప్రచారం చేయాలని సీఎం జగన్ కోరారు.ఇది జీవితాలను మారుస్తుంది, అందరికి ఉజ్వల భవిష్యతును భద్రపరుస్తుంది.సీఎం జగన్ో ు జగనన్న సురక్ష" విజయానికి సూచనగా ప్రభుత్వం హ్యాష్ ట్యాగ్‌లను షేర్ చేసింది. సీఎంవో కార్యాలయం,సమాచార పౌరసంబంధాల శాఖ నుంచి అందిన వివరాలను అనుసరించి 1,13,00,567 కుటుంబాలను సర్వే చేసి, 50,42,154 సమస్యలను పరిష్కరించారు.అనేక అవసర ధ్రువీ కరణ పత్రాలు అందించారు.వీటిలో కుల,ఆదాయ ధృవీకరణాలతో పాటు కీలక పత్రాలు అందించారు.9,720 శిబిరాలను నిర్వహించారు. వ్యక్తిగత ప్రజా వినతులను సైతం సంతృపి్త సా్థయిలో పరిష్కరించడమే లక్ష్యంగా అని్న గ్రామ/వార్డు సచివాలయాల వద్ద మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సురక్ష శిబిరాల్లో నిర్వహణ ఖర్చుకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రూ.25 కోట్లు విడుదల చేసింది,ప్రభుత్వ ఆఫీసుల్లో అవసరం పడే వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల జారీతో పాటు సంక్షేమ పథకాల అమలులో అర్హులైన వారు ఒక్కరు మిగిలిపోకూడదనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపిస్తోంది. వలంటీర్ల ద్వారా ఇంటింటా జల్లెడపడుతూ సర్వే నిర్వహింప చేస్తోంది.ఆయా సమస్యలకు సంబందించిన సమస్యలు పరిష్కారం చేస్తోంది.ఈ సందర్భంగా గ్రామ స్థాయిలో సచివాలయాల క్యాంపుల నిర్వహణకు రూ.15వేలు,వార్డు సచివాలయాల క్యాంపుల నిర్వహణకు రూ.25 వేలు కేటాయించారు. వీటికి తోడు అదనంగా ప్రతి జిల్లాకు అదనంగా రూ.మూడు లక్షలు చొప్పున కలెక్టర్లుకు విడుదల చేసారు.ఈ క్రమంలో జగనన్న సచివాలయాల క్యాంపులు లక్ష్యాలను సాధించి ముందుకు అడుగులు వేస్తున్నాయి.

## రామచంద్రాపురం పంచాయతీ

తెలుసుకున్నారు.మంత్రివేణుకు సీఎం జగన్ ఫోన్లో మాట్లాడంటున్నారు.ఈ వ్యవహారాన్ని ఆపాలని బోస్, వేణులకు సీఎంజగన్ ఆదేశాలు జారీచేసారు.ఎవ్వరు ఎక్కడ నిలబడాలనేది తాను చూసుకుం టానన్నారు. చిన్న.చిన్నవిషయాలకు బజారున పడటం ఎంతవరకు సమంజసమని సీఎం ప్రశ్నించినట్లు సమాచారం!

## కేంద్రంపై ఒబిసిల సమరశంఖం

గాలని బిసి సామాజిక వర్గం డిమాండ్ చేస్తున్నప్పటికీ దాన్ని పట్టించుకోకపోవటం గర్హనీయమని అన్నారు.. దశాబ్దం క్రితం ప్రతిపక్షంలో ఉన్న బిజెపి అధికారం చేపడితే 2021లో జనాభా లెక్కల సేకరణలో భాగంగా కుల జనగణన చేపడతామని అప్పట్లో బిజెపి నాయకులు పార్లమెంట్ సాక్షిగా హామీనిచ్చారని కేసన గుర్తుచేశారు.. కానీ ఆ దిశగా బిజెపి నాయకత్వం అడుగులు వేసిన దాఖలాలు లేకపోవటం శోచనీయమని అన్నారు. గతకొన్నేళ్లుగా ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోజాతీయ ఓబిసి నాయకులు అనేక పరా ్యయాలు నిరసనర్యాలీలు, మహా ధర్నాలతో పాటు పార్లమెంట్ ముట్టడి తదితర కార్యక్రమాలు చేపట్టినప్పటికీ నేడు అధికారంలో ఉన్న బిజెపి గతంలో తాము ఇచ్చిన హామీని విస్మరించటం బిసి సామాజిక వర్గాల వారిని మోసం చేయటంమే అని అన్నారు. జనాభా లెక్కల సేకరణలో భాగంగా బిసి కుల జనగణన కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని అందుకోసం జాతీయస్థాయిలోప్రధానిమోడీ నేతృత్వంలో అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారను. అదేవిధంగా కే ంద్రంలో ఓబిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు, మండల కమిషన్ నివేదికను వెలికి తీసి, అందులోని మిగిలిన అంశాలను పూర్తిగా అమలు చేస్తారని ఆశపడినా ఆయావర్గానికి నిరాశే మిగిలిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. దేశంలోని కలిసి వచ్చే పార్టీలన్నింటినీ కలుపుకుని బృహత్తర ఉద్యమం చేపట్టామని రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలతోపాటు అందుకోసం 26 పార్టీలు మద్దతు నిచ్చాయని తెలిపారు. ఇందులోకోసం భారీగా జనసమీకరణ చేస్తున్నట్టు వెల్లడించారు. సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్, రాష్ట్రప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్రఉపాధ్యక్షుడు మల్లె ఈశ్వర్‌రావు, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, రాష్ట్ర బిసి నాయకులు మట్లపూడి పూర్ణచంద్ర తదితరులు ప్రసంగించారు.

## వారం - వర్జ్యం

19-7-2023 బుధవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పునర్వసు

విదియ రా.01-52; పుష్యమి ఉ.06-46

వర్జ్యం రా.08-58 ల 10-44

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం మంచిది కాదు.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**మిథునం:** విలువైన వస్తువులు కొనుగోలు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** వాహన యోగం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**సింహం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు ఉంటాయి. ప్రశాంతత కరువవుతుంది.

**కన్య:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. ప్రముఖులను సందర్శిస్తారు.

**తుల:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి.

**వృశ్చికం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తిని స్తుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

**ధనస్సు:** విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**మకరం:** మొండి బకాయిలు వసూలవు తాయి. వ్యాపారులకు బాగుంటుంది.

**కుంభం:** వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది. రుణాలు తీరుస్తారు.

**మీనం:** వృథా కాలక్షేపం చేస్తారు. ఆదాయానికి తగిన ఖర్చులు ఉంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:18/07/23

DAY - SINGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 364597
2nd Prize Rs.7000/- 70973
3rd Prize Rs.3500/-
01902 11466 12286 30686 43022
49547 77459 79498 81042 98437
4th Prize Rs.200/-
0875 0982 2161 2923 3268 6431 6442
8112 8914 9100
5th Prize Rs.100/-
0658 0699 1354 2223 3053 5701 5743
5925 6176 6653
6th Prize Rs.50/-
0178 1493 3079 4699 6103 7200 8430
0188 1559 3359 4708 6114 7301 8640
0205 1684 3381 4886 6172 7329 8678
0215 1721 3401 5036 6210 7399 8734
0228 1904 3526 5117 6249 7485 8896
0377 1921 3576 5206 6399 7540 9067
0497 2141 3673 5221 6404 7608 9117
0952 2232 3928 5233 6602 7617 9249
0961 2358 3989 5320 6606 7825 9363
1205 2438 4086 5367 6661 8072 9824
1279 2458 4324 5538 6677 8093
1308 2467 4428 5586 6752 8180
1326 2495 4491 5601 6973 8196
1408 2567 4622 5659 6979 8271
1482 2599 4686 6024 7027 8392

DAY - KUIL SERIES Dr No:196
1st Prize Rs.100000/- 152739
2nd Prize Rs.7000/- 79152
3rd Prize Rs.3500/-
02065 03858 05374 13072 13078
22355 23618 27191 27497 53116
4th Prize Rs.200/-
1635 1652 2730 3071 3624 5618 5773
5929 6169 7436
5th Prize Rs.100/-
0513 1324 1747 2183 3661 4460 5500
8412 9054 9636
6th Prize Rs.50/-
0260 1951 3734 4726 6174 7845 8813
0501 1953 3764 4773 6194 7919 8883
0602 1963 3826 4885 6226 8088 8941
0687 2021 3861 5175 6411 8145 9107
0775 2094 3886 5222 6453 8153 9316
0821 2120 3939 5229 6614 8162 9523
0840 2160 4018 5243 6768 8239 9628
0875 2315 4080 5340 6798 8329 9688
0879 2416 4128 5459 7125 8372 9784
0895 2598 4145 5639 7284 8627 9940
1032 3019 4459 5659 7423 8673
1266 3027 4477 5800 7532 8693
1286 3094 4564 5877 7590 8745
1830 3125 4577 5908 7732 8773
1846 3716 4636 6037 7802 8779

## ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:18/07/23

DAY - ROSA SERIES Dr No:196
1st Prize Rs.100000/- 234708
2nd Prize Rs.7000/- 21095
3rd Prize Rs.3500/-
07574 20203 23947 29120 36710
40296 54037 63523 93035 94039
4th Prize Rs.200/-
0354 1191 1213 2057 4223 5366 5462
6341 7342 9390
5th Prize Rs.100/-
1292 1324 1823 1983 2905 4617 5310
5880 8285 8894
6th Prize Rs.50/-
0006 0882 2832 4199 5932 7777 9174
0061 1031 2899 4366 6051 7806 9291
0114 1305 2915 4420 6374 7949 9351
0288 1392 2989 4450 6556 8149 9412
0378 1466 3078 4534 6564 8154 9424
0383 1514 3291 4608 6672 8355 9439
0468 1535 3307 4640 6704 8386 9444
0469 1729 3384 4816 6791 8392 9473
0470 1832 3522 4838 6830 8461 9624
0571 1877 3546 5093 7182 8661 9803
0713 1882 3567 5156 7190 8711
0745 2001 3760 5197 7200 8751
0756 2314 3983 5274 7311 8803
0776 2464 4052 5625 7657 8804
0812 2775 4197 5630 7750 9131

DAY - DEAR SERIES Dr No:196
1st Prize Rs.100000/- 893992
2nd Prize Rs.7000/- 28331
3rd Prize Rs.3500/-
14059 15338 22251 48863 52759
69394 87640 89942 92189 98079
4th Prize Rs.200/-
1303 2726 3910 4658 5282 7133 7675
7750 8192 8714
5th Prize Rs.100/-
0015 1495 4506 4619 6371 6676 7484
8037 8128 9731
6th Prize Rs.50/-
0175 1695 3133 4696 5398 6631 8365
0272 1714 3273 4725 5407 6768 8646
0354 1773 3348 4731 5555 6819 8659
0390 1935 3548 4739 5579 6840 8665
0547 2322 3692 4825 5625 6901 8860
0572 2384 4049 4868 5668 7068 8933
0622 2405 4051 4909 5673 7279 8948
0712 2744 4114 4925 5681 7366 9377
1026 2770 4189 5038 6029 7534 9757
1188 2844 4321 5055 6112 7772 9794
1273 2969 4327 5189 6171 7825
1279 3017 4447 5206 6222 8036
1286 3046 4555 5260 6224 8051
1431 3048 4564 5305 6436 8056
1639 3075 4670 5384 6437 8171

## THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:18/07/23

DAY - THANGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 339523
2nd Prize Rs.7000/- 77541
3rd Prize Rs.3500/-
01915 05896 28685 42605 63052
65589 69403 80278 89046 99793
4th Prize Rs.200/-
0139 0423 0458 3334 4008 4585 4627
7830 8237 8814
5th Prize Rs.100/-
0154 1065 2494 2880 4703 4856 4917
5904 6309 6492
6th Prize Rs.50/-
0110 1144 2552 4496 5825 7058 8946
0204 1197 2686 4736 6019 7140 8993
0276 1270 3158 4879 6099 7197 9053
0400 1368 3240 4884 6228 7272 9136
0405 1456 3537 4919 6230 7567 9154
0523 1541 3566 4961 6375 7581 9217
0629 1660 3579 5062 6398 7724 9355
0630 1688 3636 5175 6554 7771 9564
0648 1694 3692 5240 6600 7800 9591
0678 1736 3834 5311 6646 7974 9599
0698 1745 3897 5371 6733 8347
0878 1747 4118 5437 6760 8481
1006 2153 4310 5512 6856 8634
1024 2244 4341 5716 6880 8879
1081 2403 4381 5802 6995 8887

DAY - VAIRAM SERIES Dr No:55
1st Prize Rs.50000/- 177885
2nd Prize Rs.7000/- 99713
3rd Prize Rs.3500/-
12792 26769 33853 34315 36816
50168 52970 57698 93262 95871
4th Prize Rs.200/-
1905 2253 2942 4125 5079 5397 7074
7694 9136 9715
5th Prize Rs.100/-
1086 1893 2081 5914 6691 7592 8725
8796 8816 9064
6th Prize Rs.50/-
0083 1202 2936 4303 5778 7911 8931
0092 1214 3140 4327 5835 8034 9316
0117 1512 3286 4416 5981 8155 9351
0147 1590 3313 4443 6029 8270 9605
0211 1636 3407 4636 6309 8391 9606
0243 1790 3596 4697 6493 8452 9629
0315 1792 3601 4852 6621 8453 9701
0323 2007 3670 4974 6705 8534 9861
0384 2018 3860 4986 6733 8642 9900
0412 2181 3877 5083 6827 8716 9901
0414 2342 3937 5181 6965 8724
0517 2649 3940 5339 7180 8750
0558 2684 4004 5369 7383 8823
1071 2696 4094 5408 7437 8842
1138 2917 4239 5686 7857 8909

## NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:18/07/23

DAY - NALLANERAM SERIES Dr No:196
1st Prize Rs.50000/- 425319
2nd Prize Rs.7000/- 05677
3rd Prize Rs.3500/-
17375 25668 35500 44648 63363
78611 79846 82173 82448 92645
4th Prize Rs.200/-
0174 1439 4040 4637 4808 5176 6485
8122 8568 8586
5th Prize Rs.100/-
1306 1995 2306 3194 3491 5883 7669
8362 8975 9909
6th Prize Rs.50/-
0079 1824 2960 4556 5917 7493 9014
0177 1836 2988 4557 6151 7632 9027
0379 1914 3323 4591 6225 7633 9231
0384 2030 3374 4682 6239 7790 9268
0426 2197 3419 4760 6306 7794 9329
0579 2210 3481 5022 6361 7821 9442
0621 2337 3668 5045 6605 7867 9471
0748 2353 3672 5051 6646 7878 9736
0938 2355 3985 5084 6662 7960 9752
1025 2647 3999 5224 6739 8113 9866
1118 2653 4220 5306 6787 8207
1147 2661 4284 5367 6799 8405
1162 2755 4314 5403 7101 8468
1699 2913 4339 5565 7322 8625
1801 2937 4520 5580 7469 9002

DAY - MANI SERIES Dr No:55
1st Prize Rs.50000/- 279854
2nd Prize Rs.7000/- 41864
3rd Prize Rs.3500/-
04665 11241 18969 47682 53793
60778 70354 81740 89007 89028
4th Prize Rs.200/-
0064 0417 2418 4662 4899 6050 6171
8147 8451 9610
5th Prize Rs.100/-
2066 4007 4394 5730 6118 6741 6988
7641 7878 9404
6th Prize Rs.50/-
0144 1722 3397 5530 6911 8296 9378
0197 1982 3536 5576 7255 8334 9390
0233 2004 3544 5843 7278 8593 9564
0256 2046 3580 5854 7457 8797 9566
0286 2079 3688 5867 7473 8884 9631
0363 2090 3931 6080 7480 8888 9686
0493 2153 4031 6133 7542 9021 9742
0737 2311 4097 6137 7600 9060 9777
1076 2639 4421 6419 7605 9107 9800
1327 2660 4550 6527 7662 9123 9985
1378 2920 4761 6545 7670 9150
1440 3151 5128 6606 7690 9168
1494 3171 5230 6820 7825 9195
1583 3177 5457 6867 7830 9215
1627 3235 5489 6868 8199 9290

## KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:18/07/23

DAY - KUMARAN SERIES Dr No:196
1st Prize Rs.50000/- 756576
2nd Prize Rs.7000/- 25320
3rd Prize Rs.3500/-
00035 06080 13453 23971 32994
38691 56735 72616 78298 99103
4th Prize Rs.200/-
0223 1709 3910 4334 5354 5664 6101
9105 9552 9620
5th Prize Rs.100/-
0486 3136 4592 6327 7201 7337 8108
8766 8859 9328
6th Prize Rs.50/-
0084 1204 2319 3994 5612 7255 8919
0104 1224 2468 4024 5622 7456 8920
0197 1334 2504 4063 5651 7551 9165
0286 1359 2566 4350 5740 7557 9224
0302 1389 2800 4460 5743 7715 9228
0333 1477 2864 4536 5746 7721 9247
0415 1487 3025 4666 5873 7848 9358
0424 1538 3063 4842 6055 7863 9414
0450 1548 3161 4931 6058 7892 9798
0619 1778 3446 5126 6328 8308 9891
0703 1998 3530 5132 6639 8336
0946 2032 3572 5223 6783 8544
0948 2099 3715 5355 7018 8767
0958 2164 3736 5393 7057 8884
1000 2235 3894 5480 7149 8898

DAY - VISHNU SERIES Dr No:196
1st Prize Rs.50000/- 643577
2nd Prize Rs.7000/- 38440
3rd Prize Rs.3500/-
01909 12243 23819 34489 36372
40826 46561 64497 85712 89199
4th Prize Rs.200/-
2091 2100 2108 2605 3952 5419 8035
8773 9064 9264
5th Prize Rs.100/-
0375 0614 0871 1895 2909 4114 5057
5544 6279 8667
6th Prize Rs.50/-
0052 1195 2470 4444 5754 6944 8833
0345 1203 2720 4633 5815 7069 8962
0368 1445 2730 4637 5904 7070 9081
0462 1543 2949 4732 6035 7276 9287
0508 1545 2968 4756 6040 7311 9293
0572 1613 3087 4956 6060 7543 9298
0590 1616 3269 4965 6296 7663 9323
0632 1737 3329 5102 6344 7691 9693
0882 1748 3343 5119 6423 7849 9708
0916 1840 3420 5165 6443 7884 9718
0960 2003 3529 5212 6497 7976
0967 2292 3629 5456 6514 8190
1014 2353 3767 5510 6743 8288
1172 2364 3933 5521 6760 8306
1178 2426 4354 5724 6925 8762

## SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:18/07/23

SWARNALAXMI SERIES Dr No:196
1st Prize Rs.50000/- 532815
2nd Prize Rs.7000/- 65284
3rd Prize Rs.3500/-
19456 21323 32246 43926 54101
54618 65704 76821 87345 98537
4th Prize Rs.200/-
0195 2090 3845 5535 6422 6679 7981
8354 8505 9012
5th Prize Rs.100/-
0919 3364 3771 7265 7654 7791 8854
9063 9656 9812
6th Prize Rs.50/-
0077 1768 3076 5180 6638 7772 9004
0109 1840 3153 5225 6796 7903 9055
0400 1864 3278 5312 6853 7938 9084
0584 1871 3327 5417 6907 8130 9330
0589 1875 3414 5450 6970 8183 9358
0693 2013 3697 5463 7138 8225 9558
0909 2072 3754 5478 7234 8239 9892
1125 2188 3795 5798 7251 8241 9893
1215 2254 3818 5817 7441 8366 9930
1568 2477 4071 6032 7470 8408 9939
1617 2506 4631 6148 7542 8450
1651 2510 4856 6222 7571 8754
1658 2619 5049 6375 7602 8849
1695 2844 5167 6458 7611 8900
1766 2848 5177 6567 7735 8970

DAY - LION SERIES Dr No:55
1st Prize Rs.50000/- 929219
2nd Prize Rs.7000/- 53160
3rd Prize Rs.3500/-
18217 29644 31253 42235 53600
64827 75197 75495 86672 97487
4th Prize Rs.200/-
0067 2283 3662 6497 6665 7005 8046
8363 8979 9739
5th Prize Rs.100/-
0230 2976 4131 5171 5489 5508 5827
7953 9715 9933
6th Prize Rs.50/-
0241 2256 3076 4520 6480 7209 9099
0257 2355 3086 4612 6574 7295 9103
0427 2396 3299 4737 6658 7306 9130
0528 2399 3340 4934 6719 7495 9132
0547 2430 3344 4941 6721 7696 9350
0829 2479 3380 5083 6753 8030 9405
0888 2500 3633 5377 6774 8056 9545
0945 2505 3675 5560 6776 8133 9747
1039 2568 3748 5655 6806 8269 9791
1044 2739 3783 5750 6839 8346 9807
1061 2810 4087 5833 6855 8368
1081 2844 4157 5866 6900 8565
1248 2878 4209 6114 6916 8589
1523 2916 4299 6164 6978 8590
2234 2964 4381 6473 7034 8928

# మూడునెలల్లో రికార్డుస్థాయి హుండీ ఆదాయం

# వెంకన్న ఒక్కరోజు రాబడి రూ.5.40కోట్లు



**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** ఆపదమొక్కుల వాడు.. అనాధరక్షకుడు.. వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని, కానుకల రూపంలో భక్తులు సమర్పించుకుంటున్న హుండీ ఆదాయం రోజురోజుకూ రెట్టింపవుతోంది. ఇప్పటికే ప్రతినెలా 110కోట్ల రూపాయలు ఆదాయం తగ్గకుండా చేకూరుతున్న హుండీ ఆదాయం గత మూడునెలల్లో సోమవారం ఒక్కరోజూ పరకామణి లెక్కింపులో 5.40కోట్ల రూపాయలు చేకూరింది. ఆదివారం రోజు ఏడుకొండలవాడిని 86,170మంది భక్తులు దర్శించుకోగా కానుకల రూపంలో హుండీకి సమర్పించిన నగదు,నగలు లెక్కింపు సోమవారం చేపట్టారు. ఈ లెక్కింపుల్లో అనూహ్యంగా 5.40కోట్ల రూపాయలు చేకూరింది. గత మూడునెలల కాలంలో హుండీ ఆదాయం 5.20కోట్లు దాటడం విశేషం. గత ఐదునెలల కాలంలో దేశవిదేశాల నుంచి వచ్చి తమ మొక్కుబడుల్లో భాగంగా పలు రకాలుగా ఇష్టదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరుని దర్శించుకున్న భక్తుల సంఖ్య అంతకంతకూ రెట్టింపయ్యారు. 2023జనవరి నెలలో 20.78లక్షలమంది భక్తులకు వెంకన్న దర్శనం చేయించగా కానుకల రూపంలో హుండీ ఆదాయం 123.07కోట్లు రూపాయలు లభించింది. ఫిబ్రవరి మాసంలో 28రోజులకుగాను 18.42లక్షలమంది భక్తులు గోవిందుని దర్శనం చేసుకోగా 114.29కోట్లు రూపాయలు హుండీ ఆదాయం చేకూరింది. ఇక మార్చినెలలో 20.57లక్షలమంది భక్తులు దర్శనం చేసుకోగా వీరిద్వారా హుండీ ఆదాయం120.29 కోట్లు రూపాయలు, ఏప్రిల్ నెలలో20.95లక్షలమంది భక్తులు దర్శనం చేసుకోగా 114.12కోట్లు హుండీ ఆదాయం, మేనెలకు సంబంధించి 23.38లక్షలమంది భక్తులకు వెంకన్న దర్శనం చేయించగా 109.99కోట్లు రూపాయలు కానుకల రూపంలో ఆదాయం చేకూరింది. ఇక తాజాగా జూన్‌నెలలో 23లక్షలమంది భక్తులు పలు రకాల దర్శనాల ద్వారా ఆలయంలోనికి చేరుకుని శ్రీనివాసుడిని దర్శించుకుని కానుకల రూపంలో హుండీకి సమర్పించిన ఆదాయం 116.14కోట్లు రూపాయలు లభించింది. ఇలా భక్తులు తమ మొక్కుబడుల చెల్లింపుల్లో తిరుమలకు చేరుకుని స్వామివారిని దర్శించుకుంటున్న సంఖ్య రెట్టింపవుతోంది. తాజాగా జులైనెలకు సంబంధించి గత 17రోజుల్లో స్వామివారిని దర్శించుకున్నభక్తుల సంఖ్య దాదాపు 13లక్షలమంది వరకు ఉండగా ,వడ్డీకాసులవానికి కానుకల రూపంలో హుండీకి సమర్పించిన ఆదాయం సోమవారం నాటికి 71.22కోట్లు రూపాయలు దాటింది. ఈ లెక్కన మరో 13రోజులకు సరాసరి మరో 70నుండి 80కోట్లురూపాయల వరకు హుండీ ఆదాయం లభించే సూచనలు కనిపిస్తున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల సంఖ్యకు తగ్గట్లు హుండీ ఆదాయం కూడా భారీగానే చేకూరుతోంది. ఏడుకొండలస్వామి ఆదాయం ఏ నెలకు ఆనెల రికార్డులు సృష్టిస్తోంది. గత ఏడాది జులై నెల ఆదాయం 139.45కోట్లు రూపాయలు ఒక్క హుండీ ఆదాయం చేకూరడం విశేషం. టిటిడి చరిత్ర కంటే గత ఆరునెలల ఆదాయం గమనిస్తే వడ్డీకాసులవాడి పట్ల దేశవిదేశాల్లో వున్న హిందూ భక్తుల విశ్వాసం ఏ పాటిదో అర్థమవుతుంది. ప్రస్తుతం జులై 16వతేదీ టిటిడి చరిత్రలో రికార్డుస్థాయిలో మరోసారి 5.39కోట్లు రూపాయలు కానుకల రూపంలో ఒక్కరోజే భారీ మొత్తంలో ఆదాయం రావడం టిటిడి వర్గాల్లో ఆనందం వ్యక్తమైంది. ఈనెలలో కానుకల ద్వారా హుండీ ఆదాయం పరిశీలిస్తే జులై 10వతేదీ ఒక్కరోజే 5.11కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది.జులై 4వతేదీ హుండీ ఆదాయం 4.90కోట్లు రూపాయలు, 6న 4.39కోట్లు రూపాయలు, 9న 4.89కోట్లు , జులై 1న 4.27కోట్లు, 2వతేదీ 4.20కోట్లు రూపాయలు, 3న 4.30కోట్లు రూపాయలు ఇలా వరుసగా భారీగానే హుండీ ఆదాయం రావడం విశేషం. మిగిలిన రోజుల్లో సరాసరి 3.30కోట్ల రూపాయలు పైమాటేగా చేకూరింది.

## జాబిలి కక్ష్యకు చేరువవుతున్న చంద్రయాన్-3



**శ్రీహరికోట (తడ), జూలై 18 ప్రభాతవార్త:** భారతఅంతరిక్ష పరిశోధనసంస్థ శ్రీహరి కోటనుంచి ఈ నెల 14న ప్రయోగించిన చంద్రయాన్-3 ఉపగ్రహం జాబిలి కక్ష్యకు మరింత చేరువఅవుతోంది. మంగళవారం మధ్యాహ్నం ఈఉపగ్రహం కక్ష్యను శాస్త్ర వేత్తలు భూకేంద్రాలనుంచి మూడోసారి పెంచారు. చంద్రయాన్-3కి సంబంధించి ఇప్పటికే రెండుఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్లు విజయవంతంగా పూర్తిచేశారు. తాజాగా మూడోసారి జరిగిన రైజింగ్ ఆపరేషన్ విజయవంతం కావడంతో ప్రస్తుతం భూమికి దగ్గరదూరం 224,భూమికి ఎక్కువదూరం 51,568కిలోమీటర్ల కక్ష్యలో పరిభ్రమి స్తోంది.ఉపగ్రహ కక్ష్యపెంపు కార్యక్రమాల అనంతరం చంద్రయాన్-3 భూమిచుట్టూ తిరగడం పూర్తిచేసి చంద్రునికక్ష్యకు వెళుతుందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. బెంగళూరులోని ఇస్రోప్రధాన కార్యాలయం సమీపంలో ఉన్న ఇస్ట్రాక్ కేంద్రం నుంచి శాస్త్రవేత్త లు ఈఉపగ్రహాన్ని నియంత్రిస్తున్నారు.అంతాసజావుగా జరిగితే ఆగస్టు 23నసాయం త్రం చంద్రయాన్-3లోని ల్యాండర్ జాబిలిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగాల్సి ఉంది.

## యువకుడి ఆచూకీ తెలపండి



**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లానుండి కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చిన ఓ యువకుడు నాలుగురోజుల క్రిందట స్వామి వారి దర్శనానంతరం తప్పిపోయాడు. మతిస్థిమితం లేని ఈ యువకుడు ఆ చూకీ తెలిస్తే తిరుమలలోని 1టౌన్ పోలీసులకు 0877-2289027, 944079 6771 నంబర్‌కు తెలియజేయాలని తిరుమల పోలీసులు కోరారు. శ్రీకాకుళంజిల్లా సరుబుజ్జిలి గోసాపాడుకు చెందిన కంచరాజ కామరాజు(19) కుటుంబంతో ఈనెల 13న తిరుపతికి వచ్చారు. శ్రీవారి మెట్టు మార్గంలో కాలినడకన తిరుమలకు 14వతేదీ చేరారు. స్వామి వారిని దర్శించుకుని ఆలయం వెలుపలకు వచ్చారు. అన్నప్రసాద భవనంలో అన్న ప్రసాదం స్వీకరించి వెలుపల నిద్రించారు. ఆ తరువాత యువకుడు ఎటు వెళ్లాడో కనబడలేదు. దీనిపై కుటుంబసభ్యులు తిరుమల పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు.



## మీతో ఆనంద్ యాప్ ఆవిష్కరించిన సిఎం జగన్

### విశాఖ వెస్ట్‌పై వరాల జల్లు

**విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త:** సీఎం క్యాంపు ఆఫీసులో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో విశాఖ వెస్ట్ సమన్వయకర్త ఏపిఎంఎస్ఎంఈ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ భేటీ అయ్యారు. ప్రజల సౌకర్యార్థం వారి సమస్యల పరిష్కారం కోసం మీతో ఆనంద్‌యాప్‌ను సీఎం జగన్మోహన్‌రెడ్డి మంగళవారం ఉదయం ఆవిష్కరించారు. ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఆడారి ఆనంద్‌కుమార్ చేసిన ఈ చిరు ప్రయత్నాన్ని ప్రశంసించారు. ఈ రోజుల్లో స్మార్ట్ ఫోన్ లేనివారు లేరని..మీతో ఆనంద్ యాప్ డౌన్లోడ్ చేసుకుంటే ఆనంద్ మీతో ఉన్నట్లేనని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను అప్లోడ్ చెయ్యడం నుంచి అవి పరిష్కారమయ్యేవరకు ట్రాక్ చెయ్యొచ్చని ఆనంద్ ఈ సం దర్భంగా సీఎంకి వివరించారు. నలభైయ్యేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఏకెసి కాలనీ గ్రూప్ హౌస్‌లను శాంక్షన్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 92వ వార్డులో కాపు కళ్యాణ మండపం, 89వ వార్డులో గవర కళ్యాణ మండపం నిర్మాణానికి నిధులను కేటాయించారు. ఒక్కో కళ్యాణమండపానికి రెండు కోట్ల రూపాయలు చొప్పున మంజూరయ్యాయి. వీలైనంత త్వరలో శంకుస్థాపన చేసి 2024 ఎన్నికలకు ముందే వీటిని వినియోగంలోకి తీసుకురానున్నారు. నియోజకవర్గంలోని మిగతా కులాలకు సైతం కళ్యాణమం డపాలు నిర్మించి ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆడారి ఆనంద్ కుమార్ హామీ ఇచ్చారు. ఆరోగ్యరంగానికి సీఎం ఇస్తున్న ప్రాధాన్యత అందరికీ తెలిసిందే. ఆడారి ఆనంద్ సీఎం దృష్టికి తెచ్చినవెంటనే 52, 57, 62వ వార్డుల్లో మొత్తం మూడు ప్రైమరీ హెల్త్‌కేర్ సెంటర్లు (ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు) మంజూరు చేశారు.విశాఖవెస్ట్ నియోజవర్గంలోని 14వార్డులోనూ రోడ్స్ మురుగుకాల్వల నుంచి అన్ని సమస్యలు పరిష్కరిస్తానని ఆడారి ఆనంద్‌కు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. సీఎంను కలవడంతో పాటు నియోజ కవర్గంలోని సమస్యలు పరిష్కరించినందుకుఆనంద్‌పై కార్పొరేటర్లు, నాయకులు, ప్రజలు ప్రశంసలుజల్లు కురిపించారు.

## తొలిదశలోనే కేన్సర్ గుర్తింపునకు గ్రామగ్రామాన స్క్రీనింగ్ టెస్టులు

### అన్ని రకాల కేన్సర్లకు స్విమ్స్‌లో అత్యుత్తమచికిత్స

**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** వైద్యహబ్‌గా రూపుదిద్దు కుంటున్న తిరుపతినగరంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఏర్పాటు చేస్తున్న బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ (క్యాన్సర్ ఆస్పత్రి) లో అన్ని రకాల క్యాన్సర్లకు అత్యుత్తమ వైద్యచికిత్సలు అందించే ఏర్పాట్లుచేస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. ముఖ్యంగాతొలిదశలోనే క్యాన్సర్‌వ్యాధి గుర్తింపుకు గ్రామగ్రా మాల్లో స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించేలా వైద్యశిబిరాలు నిర్వహిం చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ వ్యాధికి సంబంధించి ప్రధానంగా గ్రామీణ ప్రాంతంలోని మహిళలు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నప్పటికీ దాన్ని గుర్తిం చలేక స్క్రీనింగ్ పరీక్షలకు రావడానికి ఇష్టపడటం లేదన్నారు. అలాంటి వారికి అవగాహన కల్పించేలా సిహెచ్‌ఒలు, వాలంటీర్లు కృషి చేయాలన్నారు. మంగళవారం తిరుపతి స్విమ్స్ విశ్వవిద్యా లయం అనుబంధంగా ఉన్న పద్మావతి మహిళ వైద్యకళాశాలలో క్యాన్సర్ అవగాహన,స్క్రీనింగ్ పరీక్షలపై శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. 22వతేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని టిటిడి ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. మంగళవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి, టిటిడి జెఇఒ, స్విమ్స్ డైరెక్టర్ సదాభార్గవి, పద్మావతి మహిళ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చరణ్ బిసింగ్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ నాగరాజు, బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ప్రత్యేక అధికారి డాక్టర్ జయచంద్రారెడ్డి ,తిరుపతి జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీహరితో కలసి ఇఒ ధర్మారెడ్డి ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. క్యాన్సర్‌కు అత్యుత్తమ వైద్యచికిత్సలు అందించేందుక అత్యాధునిక వైద్య వ్యవస్థను అందుబాటులోకి తెచ్చే ఏర్పాట్లు జరుగుతు న్నాయన్నారు. క్యాన్సర్ వల్ల దేశంలో ప్రతి సంవత్సరం 7లక్షల మంది చనిపోతున్నారన్నారు. క్యాన్సర్ ను తొలిదశలోనే గుర్తిం చడం, సరైన చికిత్స అందించడం ఈ సమస్యను అధిగమించడానికి మార్గాలన్నారు. నేటి పరిస్థితుల్లో మానవాళి తీసుకుం టున్న ఆహారం, జీవన విధానంలో అనేక మార్పులు చోటుచేసుకోవడం కూడా క్యాన్సర్ వ్యాధి అంతకంతకు పెరగడానికి ఒక కారణమని చెప్పారు. మానవులు రోగాల బారిన పడకుండా ఎలాంటి ఆహారం తీసుకోవాలి, ఏ రకమైన జీవనవిధానం అల వర్చుకోవాలనే విషయాలు పతంజలి యోగ శాస్త్రంలో వివరిం చారన్నారు.యోగా ద్వారా మెదడును బలోపేతం చేసుకుంటే శరీరాన్ని నియంత్రించుకోవచ్చన్నారు. ప్రాణాయామం, యోగాకు సంబంధించి ఎస్వీ వేదవిశ్వ విద్యాలయం ఆచార్యుల చేత మరో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, టిటిడి జెఇఒ సదాభార్గవి, పలువురు వైద్యులు పాల్గొని తమతమ సలహాలు, సూచనలు చేశారు.

## 30న నారాయణగిరి పాదాలకు ఛత్రస్థాపనం



**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలగిరుల్లో అత్యంత ఎత్తయిన నారాయణగిరి శిఖరంపై కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి తొలుత కాలుమోపిన సందర్భంగా పాదాలకు ఛత్రస్థాపనం చేపడతారు. ప్రతి ఏడాది శ్రావణ శుద్ధ ద్వాదశిరోజు ఈ కార్యక్రమం ఆగమోక్తంగా నిర్వహిస్తారు. సాధారణంగా శ్రావణమాసంలో గాలులు ఎక్కువగా వీస్తాయి. నారాయణగిరి శిఖరం ఎక్కువ ఎత్తులో ఉండటంతో మరింత ఎక్కువగా గాలులు వీస్తాయి. గాలుల నుంచి ఉపశమనం కోసం వాయుదేవుని ప్రార్థిస్తూ ఇక్కడ గొడుగును ప్రతిష్టిస్తారు. కొన్ని వందల సంవత్సరాల క్రిందట నుంచి శ్రీవారి పాదాలకు తిరుమంజనానికి ఆలయంలోని బంగారుబావినుండి తీర్థాన్ని తీసుకుని ఆలయ అర్చకులు ఆ రోజు నారాయణగిరికి చేరుకుంటారు. అక్కడ మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా వేదోక్తంగా శ్రీవారి పాదాలకు ప్రత్యేక అభిషేకాలు చేసి అనంతరం ఛత్రస్థాపన చేస్తారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ జరుగుతుంది.

## జగ్గయ్యపేటలో విద్యుదాఘాతంతో యువకుడు మృతి

**జగ్గయ్యపేట, జూలై 18, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని చెరువుబజార్‌లో మంగళవారం జరిగిన విద్యుత్ ప్రమాదంలో ఉప్పుతోళ్ళ మణికంఠ (17) మృతి చెందాడు. పట్టణ ఎస్ఐ బి వెంకటరామారావు తెలిపిన వివరాల ప్రకారం తలిదండ్రులు మృతి చెందగా అమ్మమ్మ వద్ద ఉంటూ తాపీ పనిచేస్తూ మణికంఠ జీవిస్తున్నాడు. మంగళవారం ఉదయం అదే చెరువు బజార్‌లోని బత్తుల రాంబాబు ఇంటిలో పనిచేస్తుండగా వెలుగు కోసం ట్యూబ్‌లైట్ ఏర్పాటు చేసుకుంటుండగా కరెంటు ప్రసరించి షాక్ తగిలింది. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. అప్పటికే మణికంఠ ప్రాణం విడిచినట్లు వైద్యాధికారులు ధృవీకరించారు. దీంతో సిఆర్‌పిసి సెక్షన్ 174 ప్రకారం మృతుని అమ్మమ్మ ఓర్సు చినతిరుపతమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదుచేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వేర్వేరుగా ప్రభుత్వాసుపత్రికి వెళ్ళి యువకుని పార్థివ శరీరాన్ని చూసి కుటుంబ సభ్యులు, బంధువులను పరామర్శించి తమ సంతాపం, సానుభూతి తెలిపారు.

## జగన్ పరిపాలనలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి లబ్ధి: సామినేని

**జగ్గయ్యపేట, జూలై 18, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలనలో ప్రతి ఇంటికి లబ్ధిచేకూరుతోందని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలోని జగ్గయ్యపేట పట్టణం, జగ్గయ్యపేట మండలంలోని తక్కెళ్ళపాడు, పెనుగంచిప్రోలు మండలంలోని వెంకటాపురం గ్రామాల్లోని సచివాలయాల్లో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఉదయభాను పాల్గొని అర్జీదారులకు మంజూరైన ధృవీకరణ పత్రాలను పంపిణీచేశారు. పట్టణంలోని 15, 18 వార్డులకు 7వ సచివాలయంలో, 7, 8 వార్డులకు 15వ సచివాలయంలో జరిగిన సభల్లో పాల్గొన్న ఉదయభాను ఆయాప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను వెల్లడిస్తూ ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం నిధులు ఏవిధంగా వెచ్చిస్తుందో వివరించారు. అందరికీ మేలుచేసే ప్రభుత్వాన్ని గుర్తించి రాబోవు రోజుల్లో తమ సంపూర్ణ మద్దతునివ్వాలని ఆయన ఆకాంక్షించారు. చంద్రబాబు పాలనకు జగన్మోహనరెడ్డి పరిపాలనకు ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించాలని ఎప్పుడూ జరుగనన్ని అభివృద్ధి కార్యక్రమాలు నేడు జరుగుతున్నాయని, వాస్తవాలు గమనించి తమకు మద్దతునివ్వాలని కోరారు. నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి యువనేత, మున్సిపల్ కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పాలనలో జన్మభూమి కమిటీల వారు తమకు నచ్చిన వారికి మాత్రమే సిఫార్స్ చేసి ప్రభుత్వ పథకాలను అమలుచేయటంలో వివక్షత ప్రదర్శించారని ఆరోపించారు. నేడు పార్టీలకు అతీతంగా అందరి అభివృద్ధి లక్ష్యంగా పథకాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. పట్టణం, నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధిపథంలో నడిపించే పనులు ప్రభుత్వవిప్ ఉదయభాను ఆధ్వర్యంలో జరుగుతున్నాయన్నారు. కార్యక్రమాల్లో కెడిసిసి బ్యాంక్ మాజీచైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మార్కెట్ యార్డు చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్రరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, పఠాన్ హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, విజయవాడ దుర్గమ్మ దేవాలయ ధర్మకర్త నంబూరి రవి, మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు, నాయకులు గోలి రామేశ్వరి శ్రీనివాస్, పూసల సీతరావమ్మ పుల్లారావు, గింజుపల్లి వెంకట్రామయ్య, తన్నీరు నాగేంద్ర, కాశీ కిషోర్, ముసిని రాజ్యలక్ష్మి, షేక్ మొహిద్దిన్, లాహోరి బద్దూనాయక్, గోగుల వెంకయ్య, కుంచపు నారాయణ, జాన్‌బాషా, బాలస్వామి, సుబ్బారావు, పాటి సాంబ, అనిల్, మునిహెర తదితరులు పాల్గొన్నారు.

## దేశం సుభిక్షంగా, రాష్ట్ర ప్రజలు ప్రశాంతంగా ఉండాలి

### రాజ్యసభ సభ్యుడు వి.లక్ష్మణ్

**శ్రీకాళహస్తి,జూలై 18 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం రాహుకాల సమయంలో భారతీయజనతాపార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు వి.లక్ష్మణ్ కుటుంబసభ్యులతో కలసి రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు.వారికి రాష్ట్ర మీడియా ప్రతినిధి,శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కోలా ఆనంద్‌కుమార్ సారధ్యంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ దేశం సుభిక్షంగా ఉండాలని అలాగే రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ప్రశాంతంగా ఉండాలని' ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని మోకరిల్లి మొక్కుకున్నట్లు వివరించారు.

**9యేళ్ళ పాలనలో విప్లవాత్మక నిర్ణయాలు:** భారత దేశాన్ని 9 యేళ్ళ పాటు సమర్థవంతంగా పరిపాలించిన ప్రధాని నరేంద్రమోడీ పాలనలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారన్నారు.దాంతో ప్రపంచదేశాల్లో భారత ఖ్యాతి మిక్కిలి ఇనుమడింపజేసారని లక్ష్మణ్ వివరించారు.ఇక భారత దేశంలోని రాష్ట్రాలను అభివృద్ధి పరచుటకు నిధులు కేటాయించటంలో సహాకరించటం అభినందనీయం అన్నారు. పార్టీలతో ప్రమేయం లేకుండా భారతదేశం ఒకే కుటుంబం ఒకే ప్రాంతం అని అభివృద్ధి పరుస్తున్నారని వివరించారు.గత పాలన కుంభకోణాల మయం కాగా 9ఏళ్ళ మోదీ పాలన జవాబుదారి తనంతో సాగిందన్నారు. నేడు ప్రపంచ దేశాల్లో భారత దేశం నిర్ణయం శిరోధార్యంగా మారిందని వివరించారు.ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధియే లక్ష్యంగా నిధులు విడుదల చేస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు.కానీ రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రజలు కూడా గుర్తిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు కేంద్రానికి, నిరుపేదలకుగూడు సదుపాయం కేంద్రందే.పోలవరానికి నిధులు కేంద్రం విడుదల చేస్తుంది. కానీ ఏం జరుగుతుంది? కేంద్రపథకాలకు రాష్ట్రం తన స్టిక్కర్లను అంటించుకొని పబ్బం గడుపుకకుంటుందన్నారు.అమరావతి రాజధానికి కేంద్రం కట్టుబడి ఉందని అయితే రాష్ట్ర పాలకులు ఎందుకో యూ టర్న్ తీసుకొని రాజధాని లేని రాష్ట్రంగా మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేసారు.రాబోవు ఎన్నికల్లో బిజెపి తాము చేసిన అభివృద్ధి అమలు చేస్తున్న సంక్షేమపథకాలను జనాలకు వివరిస్తూ ఓట్లు అడుగుతామన్నారు. ప్రాంతీయ పార్టీలకు అవకాశం కల్పించారు.ఒక్క సారి జాతీయ బిజెపికి అవకాశం ఇవ్వమని కోరనున్నట్లు డాక్టర్ వి.లక్ష్మణ్ వివరించారు.ఈ మేరకు వరాలిచ్చే వాయులింగేశ్వరుని మొక్కుకున్నానని తెలిపారు.

**సన్మానం:** రాజ్యసభ సభ్యుడు డాక్టర్ వి.లక్ష్మణ్ శ్రీకాళహస్తికి వచ్చిన సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ సారధ్యంలో సన్మానం ఏర్పాటు చేసారు. లక్ష్మణ్‌ను దుశ్శాలువతో సత్కరించారు. స్వామి అమ్మవార్ల ప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కార్యదర్శి కంద్రిగ ఉమ జిల్లా కార్యదర్శి వరప్రసాద్, నియోజకవర్గ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి, చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి చిటిబాబు, పట్టణ అధ్యక్షుడు గరికపాటి రమేష్‌బాబు,చిత్తూరుజిల్లా ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు గురుగణేష్ తదితరులు పాల్గొన్నారు.




డాక్టర్ వి. లక్ష్మణ్‌ను సత్కరిస్తున్న కోలా ఆనంద్

## కుమారస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు

### విశేషసంఖ్యలో హాజరైన భక్తులు

**శ్రీకాళహస్తి, జూలై 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లివిరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది.స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాల జిల్లుతుంది.మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిటకిట లాడుతున్నాయి.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం,శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది, గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టె ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**కుమారస్వామి ఆలయాలకు పోటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరిణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.



షణ్ముఖస్వామికి ప్రత్యేక అలంకారాలు


CSB Bank
PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 27th July 2023 at 12 noon. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 17-07-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | RAJAM | PANDURI HARI BABU | 4538552 | 1 | 53061.32 | 12.57 |
| 2 | RAJAM | SINGIREDDI POLINAIDU | 4446596 | 3 | 161141.47 | 37.64 |
| 3 | SRIKAKULAM | BANGARI LAKSHMANARAO | 4479520 | 1 | 113241.24 | 34.32 |
| 4 | SRIKAKULAM | CHALLA CHANDRA SHAKAR | 4430928 | 1 | 133420.93 | 34.6 |
| 5 | SRIKAKULAM | CHEVVURI RANGARAO | 4569890 | 2 | 203019.14 | 56.24 |
| 6 | SRIKAKULAM | KALLEPALLI RAJARAO | 4542493 | 2 | 179282.3 | 42.34 |
| 7 | SRIKAKULAM | KOTA BUJJI | 4543964 | 2 | 240382.62 | 57.12 |
| 8 | SRIKAKULAM | KOTCHERLA SANTOSH KUMAR | 4543074 | 3 | 358098.58 | 105.59 |
| 9 | SRIKAKULAM | LAKHINANA PRABHAKARA RAO | 4537991 | 1 | 22097.94 | 5.77 |
| 10 | SRIKAKULAM | MENDA RAMARAO | 7583006 | 2 | 782345.5 | 194.81 |
| 11 | SRIKAKULAM | TATHAPUDI RAJESH | 7648400 | 1 | 206338.5 | 56.75 |
| 12 | AMADAVALSALA | CHIPURU MUKUNDARAO | 4531335 | 2 | 116395.99 | 27.92 |
| 13 | AMADAVALSALA | GUJJALA SRINIVASARAO | 4535446 | 1 | 11221.8 | 2.8 |
| 14 | AMADAVALSALA | PENTA DURGARAO | 7611516 | 1 | 136256.15 | 34 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

SRIKAKULAM | 19July 2023

19-7Pg4 :Layout 1 1/1/02 6:24 AM Page 1



వార్త

మాటకేగాని
మౌనానికి సొత్తులుండరు.

-ఆల్డస్ హక్స్‌లీ

# నిరాశానిస్పృహల్లో యువత!


యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి యువతీయువకులే రేపటి దేశ భవిత నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలు' అంటూ స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి ఉపన్యాసాలిస్తూ దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు యువజన సంక్షేమం కోసం వెచ్చించినా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువతీయువకుల్లో రోజురోజుకు నిరుత్సాహం, నిస్పృహలు పెరిగిపోతున్నాయి. నిరక్షరాస్యులైన యువకులే కాదు ఉన్నత విద్యను అభ్యసించిన వారు కూడా నిరాశా నిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాల్లో, నగరాల్లో ఉన్న యువజనుల పరిస్థితి ఇందుకు మినహాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి అత్యంత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలికి వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో కూలికి వెళ్లినా అలవాటులేని ఆ పని చేయలేక లక్షలాది మంది యువకులు ఇబ్బందులు పడుతున్నారు. పనిచేసే శక్తిఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే తపన ఉంది. సంఘంలో తమకో స్థానం సంపాదించుకోవాలనే కోరిక ఉంది. అయినా ఏ ఆధారంలేక నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ చేసి మెరికల్లాంటి యువతీయువకులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో తాము చదువుకున్నామనేది వారికి కూడాతెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడే సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్లుతున్నవారిలో మనదేశం అగ్రస్థానంలో ఉంది. ఇలా వీరంతా ఎందుకు వెళ్లుతున్నారనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఒకవేళ వీరంతా ఇక్కడే సేవలు అందించాలనుకున్నా వారికి తగిన వసతులు, వేతనాలు చెల్లించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావనేది తెలిసిందే. ఇక నిరక్షరాస్యులైన యువతీయువకుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. అంతోఇంతో చదువుకున్నా అది జీవనానికి ఏమాత్రం ఉపయోగపడడం లేదనే బాధపడే వారిసంఖ్య కోట్లల్లోనే ఉండొచ్చు. భారత్‌లో గ్రామీణ ప్రాంతంలో నిపుణత లేని వారు, నిరక్షరాస్యులు, నిరుద్యోగులు అంతకంతకు పెరిగిపోతున్నారు. మానవ వనరుల సద్వినియోగానికి సరైన ప్రణాళిక రూపొందించకపోవడంవల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఎంతో కీలకమైన ముఖ్యమైన ఈ సమస్యపై ఎందుకోఏమో ప్రభుత్వాలు అంతగా శ్రద్ధచూపలేకపోతున్నాయి. అయితే గ్రామీణ భారతంలో లక్షలాది మంది నిపుణత లేని శ్రామికులకు మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి పథకాల ద్వారా ఉపాధి కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నా అవి పూర్తిగా లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నాయి. వ్యవసాయరంగంలో ఉపాధి కోల్పోతున్నవారి సంఖ్య గణనీయంగా పెరిగిపోవడం ఆందోళనకరం. కోట్లాదిమంది శ్రామికులు వ్యవసాయరంగాన్ని వదిలివేస్తున్నారు. దీంతో ఆ రంగానికి అవసరమైన కూలీల సంఖ్య కూడా మరొకపక్క తగ్గిపోతున్నది. ఉపాధి హామీ పథకం ఏ మేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపింది, చూపుతున్నది. కూలీల రేట్లతోపాటు ఇతర పెట్టుబడికి అవసరమైన ఎరువులు, క్రిమిసంహారక మందులు, ట్రాక్టర్ కిరాయిలతోసహా అన్ని పెరగడంతో వ్యవసాయం గిట్టుబాటు కాకుండాపోయింది. ఫలితంగా లక్షలాదిమంది వ్యవసాయానికి తిలోదకాలిచ్చి నగరాల బాటపడుతున్నారు. మరొకపక్క స్వయం ఉపాధి పథకాల పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతూ యువజన అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని పాలకులు ఎంతగా చెప్తున్నా నిరాశానిస్పృహల నుంచి యువత బయటపడలేకపోతున్నది. అటు గ్రామాల్లో యువత, ఇటు నగరాల్లోని యువత కుల, మత, వర్గ, బేధాలని లేకుండా అందరిలోనూ ఇవి వ్యక్తమవుతున్నాయి. కాగితాల్లోకాక వాస్తవాల్లోకి వస్తే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తాయి. అవి పాలకులకు తెలియనివి కావు. శాంతిభద్రత సమస్యల దృష్ట్యాఅయినా యువజన సంక్షేమం కోసంచేస్తున్న కార్యక్రమాల్లో రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రితపక్షపాతం లాంటివి నిరోధించడంలో పాలకపెద్దలు విఫలమవుతున్నారు. అందుకే ఆ ఫలితాలు, ఆపథకాలు నిజమైన లబ్ధిదారుల చెంతకు చేరక డబ్బు, పలుకుబడి ఉన్న వారికో, లేక రాజకీయ నాయకుల అండదండలున్న వారికో చేరడంతో యువజనుల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది. దీనికితోడు రుణాలు ఇప్పిస్తామని, ఉద్యోగాలు కల్పిస్తామంటూ యువతను మోసం చేసేవారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా యేటా లక్షలాది మంది యువజనులు ఇలా ఆర్థికంగా మోసపోతున్నారు. పాలకులు చర్యలు తీసుకుంటున్నా మోసం చేసినవారిని జైళ్లకు పంపుతున్నా ఇవి మాత్రం ఆగడం లేదు. ఇదంతా ఆ లేత మనస్సులపై చెరగని ముద్రవేస్తున్నాయి. సమాజంపై ప్రేమ, అభిమానం, నమ్మకం ఉన్న యువకులే పగ, ద్వేషంతో రగలిపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. జీవనోపాధికి అవసరమైన అవకాశాలు కల్పించాలి.

ప్రజల భాషలో మాట్లాడాలి,
మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.



అరిస్టాటిల్

మంచి ధానుష్కుడు వదిలిన
బాణం ఒకర్ని చంపుతుంది. కాని
ఆరాచక రూపంలో ఉన్న మేధావి
ఆలోచన దేశాన్నంతటిని
నాశనం చేస్తుంది.



చాణక్యుడు

# జీవన ప్రమాణాలస్థాయి పెంచడమే అభివృద్ధి!

*గత రెండు దశాబ్దాల కాలంగా దేశంలో విచిత్రమైన రాజకీయ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రాజకీయ వాతావరణం అభివృద్ధిపై తీవ్రమైన ప్రభావం చూపెడుతున్నది. ఎన్నికలు ముగిసిన తర్వాత సమసిపోవలసిన రాజకీయాలు రాబోయేకాలం కోసం, రాజకీయ భవిష్యత్తుకోసం అధికారమే పరమావధిగా సాగుతున్నాయి. రాజకీయాల్లో ఒకప్పటి విలువలు, స్నేహపూరిత వాతావరణం వర్తమానంలో మచ్చుకైనా కానరావడంలేదు. యువశక్తికి దేశాభివృద్ధిలో కీలకభాగస్వామ్యం కల్పించాలి. దేశ ప్రజల తలసరిఆదాయం వాస్తవంగా ఉన్నతస్థితికి తీసుకురావాలి. నాణ్యమైన జీవన*



సుంకవల్లి సత్తిరాజు

భారతదేశం ప్రకృతి సిద్ధమైన వనరులకు పుట్టినిల్లు. సహజ సంపదతోపాటు మానవ వనరులు కూడా విరివిగా ఉండడంతో దేశ ఆర్థికాభివృద్ధికి అత్యంత అనుకూలమైన పరిస్థితులు భారత్‌లో ఉన్నాయి. యువతరం దేశానికి అత్యంత విలువైన సంపద. నదులు, అడువులు, వ్యవసాయ భూములతోపాటు భూగర్భజల, ఖనిజ వనరులతో భారతదేశం సిరిసంపదలతో తులతూగే పరిస్థితులున్నాయి. అయితే మనం ఆశించిన కలలు కేవలం కల్లలుగానే మిగిలిపోతున్నాయి. దీనికి గల కారణాలు విశ్లేషించుకుని దేశాభివృద్ధికి తగిన ప్రణాళికలు రూపొందించుకుని కనీసం రాబోవు తరాలకైనా పేదరికం లేని భారతదేశాన్ని అందించాలి. భారతదేశ ఆర్థిక స్థితిగతులను విశ్లేషణచేసే ముందు స్వాతంత్య్రానికి ముందు-స్వాతంత్య్రం తర్వాత భారతదేశం' అనే అంశం ఆధారంగా దేశ ఆర్థిక అభివృద్ధిని అంచనా వేయాలి. స్వాతంత్య్రం వచ్చే నాటికి 34 కోట్ల జనాభా గల భారతదేశం నేడు 142 కోట్లకు పెరిగి, జనాభాలో ప్రపంచంలో ప్రథమ స్థానం ఆక్రమించింది. అయితే మనం ఆశించిన స్థాయిలో ప్రజల జీవన ప్రమాణాలు ఇంకా పెరగలేదు. ప్రపంచంలో ఐదవ ఆర్థికవ్యవస్థగా భారతదేశం ఎదిగినట్టు గణాంకాలు చెబుతున్నాయి. అమెరికా, చైనా, జపాన్, జర్మనీల తర్వాత భారత్ ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా రూపాంతరం చెందింది. మరోవైపు ప్రపంచ బ్యాంకు భారత జిడిపి వృద్ధిని 6.6 శాతం నుండి 6.3 శాతానికి పరిమితం చేయడం గమనార్హం. జిడిపి పెరుగుదల కోసం ప్రభుత్వాలు తీవ్ర శ్రమ చేయాలి. అభివృద్ధి అంకెల్లో కాకుండా ప్రజల జీవన ప్రమాణాల స్థాయిలోను, ప్రజల వాస్తవ తలసరి ఆదాయంలోను అగుపించాలి. ఏదిఏమైనప్పటికీ భారతదేశంలో పెరిగిన జనాభాకు కావలసిన కనీస అవసరాలు తీర్చడం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల భుజస్కంధాలపై ఉంది. ప్రభుత్వాలు ప్రజల సంపద ప్రజలకు ఖర్చు చేయడం ప్రభుత్వాల విధి. స్వాతంత్య్రం వచ్చిన రోజుల్లో భారతదేశంలో ప్రజలకు కనీసం కొద్దిపాటి వారికి కూడా ఉద్యోగావకాశాలు కల్పించడం గగనకుసుమంలా ఉండేది. నిరక్షరాస్యత, నిరుద్యోగం, పేదరికం, ఆహార సమస్యతో దేశ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉండేది. స్వాతంత్య్రం తర్వాత దేశంలో పరిస్థితులు చాలా వరకుమారిపోయాయి. విద్యారంగం కొంత పుంతలు తొక్కింది. అక్షరాస్యత పెరిగింది. వ్యవసాయ ఉత్పత్తులు పెరగడంతో దేశం ఆహారసమస్యను అధిగమించింది. విద్యావంతులకు ఉద్యోగ అవకాశాలు పెరిగాయి. ఉపాధికి అనేక మార్గాలు ఏర్పడ్డాయి. అరకొరగా ఉన్న ఆర్థిక పరిస్థితుల మధ్య కూడా నీటి పారుదల ప్రాజెక్టులను నిర్మించి అభివృద్ధికి బాటలు వేయడం జరిగింది. స్వాతంత్య్రానంతరం అధికారంలోకి వచ్చిన ప్రతి కేంద్ర ప్రభుత్వం తమ ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి చేయడానికి పరితపిస్తూనే ఉన్నాయి. ఇందులో ఏ ఒక్కరినీ తప్పుపట్టలేం. ఒక మొదటి అడుగు అనేక అడుగులకు మార్గం వేసి నిర్దేశిత గమ్యానికి నిచ్చెన వేస్తుంది. అయితే ఒక్కోసారి కొన్ని తప్పటడుగులు పడుతూనే ఉంటాయి. అవి తప్పటడుగులుగా మారి ప్రగతిని కుంటుపడేలా చేస్తాయి. ఏ ప్రభుత్వానికి అయినా ఇది సహజం. గెలుపోటములు కూడా ప్రజల ఆలోచనలను ప్రతిబింబిస్తాయి. ప్రతి రాజకీయపార్టీ అపజయాల నుండి పాఠాలు నేర్చుకుని విజయాలుగా మలచుకుని తిరిగి అధికారంలోకి వచ్చిన సందర్భాలెన్నో ఉన్నాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా దేశ అభివృద్ధి ముఖ్యం. దేశం ముందున్నసవాళ్లను సమస్యలను అధిగమించడానికి కేంద్రం, రాష్ట్రాలు కలసి పనిచేయాలి. అయితే రానురాను అలాంటి భావన అడుగంటుతున్నది. రాజకీయ లక్ష్యాలకోసం జరిగే పోరాటంలో ప్రజలు పరాజితులవుతున్నారు. రాజకీయ వైరం అభివృద్ధికి శరాఘాతంలా మారుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి పరిణామాలు దేశాభివృద్ధికి అవరోధం కలిగిస్తాయి. దేశంలో ఫెడరల్ వ్యవస్థ మనుగడలో ఉంది. రాష్ట్రాలు చెల్లించే పన్నులతో కేంద్రం వివిధ రాష్ట్రాలకు నిధులు కేటాయిస్తూ దేశ భద్రత దృష్ట్యా కొన్ని విశిష్ట అధికారాలను రాజ్యాంగబద్ధంగా తన వద్ద కేంద్రీకరించుకోవడం జరిగింది. ఒక్కోసారి ఈ అపరిమితమైన అధికారాలు రాష్ట్రాలకు శాపంగా మారుతున్న సందర్భాలున్నాయి. కొన్ని రాష్ట్రాలు నిధుల కొరతతో అలమటిస్తూ అభివృద్ధికి దూరంగా ఉంటున్నాయి. రాష్ట్రాలు అభివృద్ధి చెందకపోతే దేశం కూడా అభివృద్ధి సాధించలేదు. అందుకే ఫెడరల్ వ్యవస్థ పటిష్టంగా ఉండాలి. సమాఖ్యస్ఫూర్తి దెబ్బతినకుండా కేంద్ర, రాష్ట్రాల మధ్య సత్సంబంధాలుండాలి. తమకు నచ్చిన ప్రభుత్వాల పట్ల ఒక విధంగా, తమకు నచ్చని రాష్ట్ర ప్రభుత్వాల పట్ల మరోవిధంగా ప్రవర్తించడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం. కేంద్రంలో ప్రభుత్వాలు ఎలా ఏర్పడుతున్నాయో, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అదే పద్ధతిలో ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడుతున్న మాట వాస్తవం. రాష్ట్రాల పట్ల సవతి తల్లి ప్రేమ చూపడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడం, గవర్నర్ల వ్యవస్థను దుర్వినియోగం చేయడం సరికాదని సమాఖ్య స్ఫూర్తిని కాపాడడం కోసం అప్పట్లో ఎన్టీరామారావు ఎంతో కృషి చేశారు. కేంద్రాన్ని మిథ్యగా పేర్కొన్నారు. ప్రజలు చెల్లించే పన్నులతో నడుస్తున్న ప్రభుత్వాలు ప్రజలకుజవాబుదారీ తనంతో కూడిన బాధ్యతను నిర్వర్తించాలి. ఇటీవలికాలంలో కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలను చులకనగా చూస్తున్నదని, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుండి అధిక పన్నులు రాబడుతూ ఈ రాష్ట్రాల పట్ల నిర్లక్ష్యధోరణి ప్రదర్శిస్తున్నదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏ ప్రభుత్వం అభివృద్ధికి దోహదం చేసినా అలాంటి ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో పనిచేసిన వారందరినీ పార్టీలకతీతంగా ప్రశంసించడం మన కనీసకర్తవ్యం. దురదృష్టవశాత్తు వర్తమానంలో అలాంటి పరిస్థితులు కానరావడం లేదు. విమర్శలు, ప్రతివిమర్శలతో గత చరిత్రను, గత పాలకుల గొప్పతనాన్ని చెరిపేసే తీవ్రమైన రాజకీయ విరోధాలు, వైరుధ్య వాతావరణం నెలకొనడం క్షంతవ్యం కాదు. రాజకీయ సైద్ధాంతిక విభేదాల వలన దేశ అభివృద్ధి కుంటుపడకూడదు. దేశ అభివృద్ధిలో అన్ని రాజకీయ పక్షాలు కీలక భూమిక పోషించాలి. హుందాగా రాజకీయాలు నడిపే క్రమశిక్షణ, సంస్కారవంతమైన వాతావరణం నెలకొల్పడానికి నిస్వార్థమైన మేధావి వర్గం కృషి చేయాలి. అయితే రాజకీయ భావజాలం, సైద్ధాంతిక వైరుధ్యాల వలన ఒక రాజకీయపార్టీపై మరొక రాజకీయ పార్టీ, ఒక వ్యక్తిపై మరో వ్యక్తి దుమ్మెత్తిపోసుకుంటున్న నేపథ్యంలో నేటి రాజకీయ వ్యవస్థను సమూల ప్రక్షాళన చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రపంచంతోపాటు భారతదేశం కూడా భవిష్యత్తులో అనేక సంక్షోభ పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది. ఏ ఒక్క దేశం అన్ని రంగాల్లో స్వయం స్వావలంబన సాధించలేదు. కొన్ని దేశాలు ఎన్ని వనరులున్నా ఏదోఒక విషయంలో వెనుకబడే ఉన్నాయి. అది అగ్రరాజ్యమైనా, అభివృద్ధి చెందుతున్న దేశమైనా, పేద దేశమైనా, ఆయిల్ నిక్షేపాలు అధికంగా ఉన్న దేశాలు కూడా కేవలం చమురు ద్వారా భవిష్యత్తులో ప్రజల అవసరాలు తీర్చే పరిస్థితులు ఉండకపోవచ్చు. రాబోయే పరిణామాలను ఊహించి ప్రతీ ఒక్కదేశం వైజ్ఞానిక, సాంకేతిక రంగాలతోపాటు ప్రజలకు నిత్యావసరమైన ఆహారాన్ని సమకూర్చుకోవడంలో విశేష కృషి చేయాలి. పంటలకు అనుకూలంగా లేని భూములపై పరిశోధనలు జరగాలి. భారతదేశం కూడా భవిష్య అవసరాల దృష్ట్యా శాస్త్ర, సాంకేతిక, అంతరిక్ష రంగాలతోపాటు ఆహార భద్రతకు వీలుకల్పించే వ్యవసాయాన్ని ఇతోధికంగా ప్రోత్సహించాలి. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక సంక్షోభ పరిస్థితులు నేపథ్యంలో వ్యవసాయానికి వ్యవసాయ ఆధారిత రంగాలకు పెద్దపీట వేయాలి. వాతావరణంలో ఏర్పడుతున్న మార్పుల దృష్ట్యా పటిష్టమైన జలప్రణాళికలు సిద్ధంచేయాలి. ఒకవైపు అధికవర్షాలు, మరోవైపు వర్షాభావపరిస్థితులు నెలకొంటున్నాయి. అంతరించిపోతున్న జలవనరులపై ప్రత్యేక దృష్టిసారించాలి. దేశంలోని నదులను అనుసంధానించి వ్యవసాయంతోపాటు విద్యుత్, పారిశ్రామిక రంగాలను, ఇతర ప్రాధాన్యతగల రంగాలను అభివృద్ధి చేయాలి. దేశ జడిపిలో వ్యవసాయరంగం వాటా 19 శాతమే అయినప్పటికీ, వ్యవసాయం మీద ఆధారపడి అనధికారికంగా 50 నుంచి 60శాతం మంది ప్రజలు జీవిస్తున్న విషయం విదితమే. దేశ ప్రజల తలసరి ఆదాయం 1.97 లక్షలకు పెరిగినట్లు అంచనా. వాస్తవ పరిస్థితులు మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 1.33 లక్షల కోట్లు కేటాయిస్తే వర్తమానంలో ఈ మొత్తాన్ని 1.25లక్షల కోట్లకు కుదించడం వ్యవసాయరంగ ప్రాధాన్యతను తగ్గించినట్లుగానే భావించాలి. దేశ అభివృద్ధిలో అన్ని రంగాలు కీలకమే. ఏ రంగాన్ని చిన్నచూపు చూడడం తగదు. ఇక ఇంధన రంగంలో భారతదేశం సముచిత నిర్ణయాలు తీసుకోవాలి. సౌరశక్తిని వినియోగంలోకి తీసుకురావాలి. పునరుత్పాదక ఇంధన వనరులపై దృష్టి సారించాలి. రాజకీయాలు అభివృద్ధికి ఆటంకంకారాదు. దేశహితమే అన్ని రాజకీయపక్షాల అంతిమ లక్ష్యం కావాలి. గత రెండు దశాబ్దాల కాలంగా దేశంలో విచిత్రమైన రాజకీయ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రాజకీయ వాతావరణం అభివృద్ధిపై తీవ్రమైన ప్రభావం చూపెడుతున్నది. ఎన్నికలు ముగిసిన తర్వాత సమసిపోవలసిన రాజకీయాలు రాబోయే కాలం కోసం, రాజకీయ భవిష్యత్తు కోసం అధికారమే పరమావధిగా సాగుతున్నాయి. రాజకీయాల్లో ఒకప్పటి విలువలు, స్నేహపూరిత వాతావరణం వర్తమానంలో మచ్చుకైనా కానరావడం లేదు. యువశక్తికి దేశాభివృద్ధిలో కీలక భాగస్వామ్యం కల్పించాలి. దేశ ప్రజల తలసరి ఆదాయం వాస్తవంగా ఉన్నతస్థితికి తీసుకురావాలి. నాణ్యమైన జీవన ప్రమాణాలు నెలకొల్పాలి. ●

# కులవృత్తులకు పూర్వవైభవం కల్పించలేరా?

దండ్రు కుమారస్వామి

కుల వృత్తులకు పూర్వవైభవం కల్పించాలనే లక్ష్యంగా సిఎం కెసిఆర్ అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. ఉమ్మడి పాలనలో దశాబ్దాలుగా నిరాదరణకు గురైన కులవృత్తులకు తెలంగాణ సర్కార్ చర్యలతో ఓ వెలుగు వెలుగుతున్నాయి. స్వరాష్ట్రంలో బిసి కులస్తులు ఆర్థిక స్వావలంబన సాధించేలా కెసిఆర్‌సర్కారు బిసిల సంక్షేమానికి రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించడం శుభపరిణామం. చరిత్రలో ఎక్కడా లేని విధంగా గొల్ల కురుమలకు సబ్సిడీలో గొర్రెల పంపిణీ, మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లల పంపిణీ వంటి ఎన్నోబృహత్తర సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ ప్రభుత్వం తాజాగా మరో కొత్త పథకంతో కుల వృత్తులకు మరింత ఆదరణ తెచ్చే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బిసిల ఆర్థిక స్వావలంబనకు అద్భుత అవకాశం బిసి కులవృత్తిదారులు. చేతి వృత్తిదారులకు రూ. లక్ష ఆర్థికసాయం అందించేందుకు రూ. 500 కోట్లు ఇంత పెద్ద మొత్తం కేటాయించడంతో నిరాధారణతో, నిరాశానిస్పృహతో కొనఊపిరితో, కొట్టుమిట్టాడుతున్న కులవృత్తులకు తిరిగి ప్రాణం పోసినట్లు అవుతుంది. కులవృత్తులపై ఆధారపడే కుటుంబాలు ఇకపై వలస కూలీలుగా మారకుండా ఉన్న ఊరిలోనే స్వశక్తితో గర్వంగా తలెత్తుకుని బతుకుతారు. ఈ యేడాది బడ్జెట్‌లో రూ.300 కోట్లను కేటాయించిన ప్రభుత్వం అదనంగా మరో రూ.200కోట్లు కేటాయించింది. రూ.లక్ష ఆర్థికసాయం బిసి కులవృత్తిదారులు, చేతివృత్తిదారుల అభ్యున్నతికి ఎంతో దోహదపడుతుంది. తెలంగాణలో సిఎం కెసిఆర్ నాయకత్వంలో కులవృత్తులకు తగిన గుర్తింపు ఇస్తూ గౌరవాన్ని పెంచుతున్నారు. కెసిఆర్ తీసుకుంటున్న చర్యలతో రాష్ట్రంలోని యువత ప్రభుత్వఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా తమ కులవృత్తులను ఆశ్రయిస్తున్నారు. స్వశక్తితో ఎదిగేందుకు రూ. లక్ష ఆర్థిక సహాయం ఎంతగానో ఉపయోగపడుతుంది. తాజాగా ప్రభుత్వం ఇస్తున్న రూ.లక్ష ఆర్థిక సహాయం కులవృత్తులు చేపట్టిన యువకులకు ఎంతో బాసటగా నిలుస్తుంది. కెసిఆర్ బిసిల ఆర్థిక, సామాజిక అభ్యున్నతే లక్ష్యంగా అనేక కార్యక్రమాలను పథకాలను అమలుచేస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక అవకాశాలను కల్పిస్తున్నారు. కులవృత్తులనే జీవనోపాధిగా చేసుకుని బతుకుతున్న గ్రామాలలోని యువతకు రూ.లక్ష ఆర్థిక సహాయం ఎంతగానో తోడ్పాటును అందిస్తుంది. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నారు. యువత తమలోని ప్రతిభకు పదునుపెట్టి మరింత ఉన్నత స్థితికి చేరేందుకు ఇది ఒక సువర్ణ అవకాశం. ఈ ఆర్థిక చేయూతతో బిసి యువత ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలి. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమాజంలో గర్వంగా జీవించాలి. సిఎం కెసిఆర్ తీసుకుంటున్న నిర్ణయాలతో తెలంగాణలో కుల వృత్తులకు తిరిగి పూర్వవైభవం దిశగా అడుగులు వేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో గతపాలకుల నిర్లక్ష్య ధోరణితో కుల వృత్తులు కుంటుపడ్డాయి. కులవృత్తుల మీద ఆధారపడ్డ వారు దుర్భర జీవితాన్ని గడిపారు. జీవనోపాధి కష్టమై పొట్ట చేతపట్టి వలస వెళ్లారు. కనుమరుగైన కులవృత్తులకు బిఆర్‌ఎస్ ప్రభుత్వం జీవనంపోస్తూ ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తుంది. కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు రూ. లక్ష ఆర్థికసాయం చేయాలనే ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం. ఇది కులవృత్తిదారులకు ఎంతో లబ్ధి కలిగిస్తుంది. అంపశయ్యపై ఉన్నటువంటి కులవృత్తులకు కెసిఆర్ తిరిగి పునరుజ్జీవం కల్పించడం, బిసిల ఆకాంక్షకు అనుగుణంగా తెలంగాణ సర్కార్ నిర్ణయాలు తీసుకోవడం శుభపరిణామం. ●

# ప్రజావాక్కు



## ప్లాస్టిక్‌ని పూర్తిగా నిషేధించాలి

విధ్వంసకర అభివృద్ధి ఈ ధరిత్రికి ఎంతో చేటు తెచ్చిపెడుతోంది అనడానికి విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం ఒక మంచి ఉదాహరణ. ఇష్టానుసారంగా వాడే పలుచని ప్లాస్టిక్ క్యారీ బ్యాగులుపర్యావరణానికి చాలా హానికరం. ఇవి నీరు, భూమి, వాయుకాలుష్యానికి దోహదకారిగా పనిచేస్తున్నాయి. ప్రతిరోజు ఇంట్లో వాడే చెత్త, చెదారం, తిని మిగిలిపోయిన పదార్థాలు ప్లాస్టిక్ సంచుల్లో మూటగట్టి పారవేయడం ఒక అలవాటుగా మారింది. దీనివల్ల మురికికాలువల్లో చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. మూగజీవులు తమ ఆకలి తీర్చుకోనేందుకు మూటగట్టిన ప్లాస్టిక్ సంచులను తినడంవల్ల వాటి జీర్ణకోశంచెడిపోయి మరణిస్తున్నాయి. పర్యావరణ కాలుష్యంతో పాటుప్రాణాంతక వ్యాధులకు కారకమవుతున్నప్లాస్టిక్ వినియోగంఏమాత్రం తగ్గడంలేదు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి ప్రత్యామ్నాయపద్ధతులద్వారా అవసరాలను తీర్చుకోవాలని, ప్రాణాంతకంగా మారుతున్న ప్లాస్టిక్ భూతంతో రాబోయే రోజుల్లో పర్యావరణం మరింత దెబ్బతింటుందని పర్యావరణ వేత్తలు, మేధావులు చేస్తున్న హెచ్చరికలను ప్రజలు పట్టించుకోవడం లేదు. నిషేధిత ప్లాస్టిక్‌పై మరింత కఠినంగా వ్యవహరించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## సాగునీటి వ్యవస్థను మెరుగుపరచాలి

రాష్ట్రంలో పెద్ద జలాశయాల నుంచి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక శిథిలావస్థకు చేరుకున్నాయి. వరదల్లో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 17నెలలు గడిచినా పాలకులు నిర్మాణం పనులు చేపట్టకపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల నిర్వహణ, అజమాయిషీ లేక మూతపడుతున్నాయి. రిజార్వయర్ల నుంచి పంట కాలువల వరకు గేట్లు, షట్టర్లు, లాకులు తుప్పుపట్టి పనిచేయని స్థితిలోఉన్నాయి. అధిక వర్షాలకు ముందుగానే మరమ్మతు, నిర్వహణ పనులు మొదలు పెట్టాలి.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## ప్రశ్నించేవారే లేరా?

ప్రజావ్యతిరేక నిర్ణయాల గురించి ప్రశ్నిస్తుంటే తిట్టడమనుకోకూడదు. కాని ప్రధాని మోడీ అలానే అనుకుంటున్నారు. తానేమీ చేసినా ఎవరూ అగడకూడదంటున్నారు. తననెవరూ ఏమీ అనకూడదంటున్నారు. అటుగుతుంటే తిడుతున్నారని వాపోతున్నారు. ఇదెక్కడి చోద్యం. మనం ఉన్నది ప్రజాస్వామ్య దేశంలోనేనా! లేక ఇతర దేశాల్లో ఉన్నామా?

-రాశి, హైదరాబాద్

## పెండింగ్‌లో బిల్లులు

ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన బిల్లులు తప్ప మరేరకమైన సప్లిమెంటరీ బిల్లులు, జిపిఎఫ్, టిఎస్‌జిఎల్, సరెండర్‌లీవ్, మెడికల్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఉపాధ్యాయులు, ఉద్యోగులు వైద్యఅవసరాలకోసం, గృహ నిర్మాణం కొరకు పిల్లల చదువుకు, వివాహాలకు, ఇతరత్రా అవసరాలకు పొదుపు చేసుకునే జిపిఎఫ్, టిఎస్‌జిఎల్‌ఐ నుండి లోన్లు తీసుకోవాలనుకున్నా నెలల తరబడి జాప్యం జరిగి సరైన సమయంలో సొమ్ము అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్‌కార్డులు సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## నకిలీ వైద్యుల ఆటకట్టించాలి

వైద్యులు అందరూ కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న జాతీయ వైద్య కమిషన్ వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా వారి పేరు, తండ్రి పేరు, వైద్యునిగా నమోదు తేదీ, వైద్య విద్యార్హతలు మొదలగు సమాచారం నమోదు చేసుకోవాలని, ప్రతీ ఐదేళ్లకోసారి రెన్యువల్ చేసుకోవాలని, అంతేకాక ఈ వెబ్‌సైట్‌ని ప్రతీ ఒక్కరూ చూసుకోవచ్చని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు జారీ చేయడం హర్షణీయం. ఇది దేశ ప్రజలందరికీ చాలా ఉపయోగకరం. ఇలా చేయడం వలన నకిలీ వైద్యులను, ఆస్పత్రులను గుర్తించడం సులభమవుతుంది. ప్రజలకు మరిన్ని నాణ్యమైన వైద్య సేవలు లభ్యమవుతాయి.

-డి.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

## ప్రజాధనం వృథా!

రాష్ట్ర రాజధానిలో ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటిల ఆలోచనలతో ప్రజాధనం వృధా తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. రాజధాని విశాఖ అంటారు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు డబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడంవలన ఎటువంటి ఉపయోగం ఉండదు. నాలుగు సంవత్సరాలుగా దురాలోచనలతోపాలన సాగిస్తున్నారు. ప్రజావేదిక కూలగొట్టారు. కనీసం ఆవ్యర్థాలను కూడా తొలగించలేదు. పాలకుల విధ్వంసాన్ని ప్రజలంతా అసహ్యించుకుంటున్నారు. పాలకులతీరుమారాలి. ప్రజల ఉపయోగపడేపథకాలు చేపట్టాలి.

- కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

# తీరు మారని తెలంగాణ కాంగ్రెస్!

డాక్టర్ కందగట్ల శ్రవణ్‌కుమార్

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ కర్ణాటక ఎలక్షన్ల తర్వాత కొత్త ఉత్సాహంతో పనిచేస్తుందని జనాల్లోకి వెళ్లింది. కానీ జరుగుతున్నటువంటి పరిణామాలు చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ అందులో ఉన్నటువంటి ముఖ్య నాయకుల మధ్య ఐక్యత సమన్వయ లోపంలాంటి అంశాలు తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగిస్తాయని తెలుస్తుంది. కర్ణాటక ఇచ్చినటువంటి తీర్పుతో తెలంగాణలో కూడా అదేస్ఫూర్తితో కాంగ్రెస్‌పార్టీ పని చేస్తుందని కార్యకర్తలు ఆశిస్తున్నారు. అందులో భాగంగా ప్రధానమైనటువంటి కీలక హామీలు, పలు రకాల డిక్లరేషన్లను కాంగ్రెస్ పార్టీ ప్రకటిస్తుంది. ఇంకా కొన్ని ప్రతిపాదనల దశలో ఉన్నాయి. అయితే ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఐక్యత పూర్తిగా లేదనే చెప్పవచ్చు. ఎందుకంటే తెలంగాణ అధ్యక్షుని స్థానంలో ఉన్నటువంటి వ్యక్తిఏదైనా స్టేట్‌మెంట్ ఇస్తే దానికి ప్రతిగా వెంటనే ఆ పార్టీ రాష్ట్రనాయకులు స్పందిస్తున్నారు. అలాసంపాదించడంలో ఎటువంటి సంకోచం లేకుండా బాహాటంగానే అధ్యక్షుని మాటలను తిరస్కరిస్తూ వాళ్ల అభిప్రాయాన్ని స్వేచ్ఛగా ప్రకటిస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీలో పార్టీలైన్‌కు లోబడి రాష్ట్ర నాయకులు పనిచేయట్లేదని చెప్పాలి. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి, గ్రూపు రాజకీయాలు ఇవన్నీ కొన్ని సంవత్సరాల నుంచి ఉందని చెప్పుకోవచ్చు. కొన్ని నెలలోవచ్చే ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ కర్ణాటక లాగా విజయాన్ని సాధించాలని ధీమాతో ఉన్నప్పటికీ కాంగ్రెస్‌పార్టీలో ఉన్నటువంటి పలు అంతర్గత సమస్యలు కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టాన్ని కలిగించే అవకాశం ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తల్లో ఉన్నటువంటి జోష్ రాష్ట్రనాయకుల్లో, ద్వితీయ శ్రేణి నాయకుల్లో అంతగా కనపడడం లేదు. ఎందుకంటేకొన్ని ప్రాంతాల్లో కార్యకర్తలు కేడర్ బలంగా ఉన్నప్పటికీ కూడా అక్కడ ఉండేటువంటి నాయకత్వం పటిష్టంగాలేకపోవడం కూడా కాంగ్రెస్‌కి ప్రధాన సమస్య. ముఖ్యంగా యువ నాయకులపై సీనియర్ నాయకుల ఆధిపత్యం గాని, డామినేషన్ ఇంకా తగ్గలేదు. ఇది కూడా ఒక సమస్యగా చెప్పవచ్చు. 2018ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పలు పార్టీలతో కూటమిగా ఏర్పడి చివరి నిమిషంలో అభ్యర్థుల ఎంపికలో విఫలమైందని చెప్పుకోవచ్చు. చాలా తక్కువ సమయంలోనే అభ్యర్థులను ప్రకటించడం పూర్తిస్థాయిలో ప్రచారం చేసుకోలేకపోవడం అదేవిధంగా కూటమిలోఉన్నటువంటి పొత్తులకు అనుకూలంగా బలమైన అసెంబ్లీ స్థానాల్లో పెద్దగా ప్రభావం లేని అభ్యర్థులను నిలబెట్టడం లాంటి అంశాలు కాంగ్రెస్‌పార్టీ అపజయానికి కారణాలుగా పేర్కొనవచ్చు. అయితే ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీఅభ్యర్థుల ఎంపికలు గాని, నియోజకవర్గాల ఫోకస్‌పై పెద్దగా దృష్టి పెట్టడం లేదా? లేకపోతే గత ఎన్నికల్లో మాదిరిగానే చివరి నిమిషంలో అభ్యర్థులను ఎంపిక చేద్దామని ఉన్నారా అనే విషయం అర్థంకావడం లేదు. కానీ గత ఎన్నికల మాదిరిగా అభ్య



ర్థులను తక్కువ సమయంలో ప్రకటిస్తే మళ్లీ కాంగ్రెస్ 2018 ఫలితాలని చూడవలసి వస్తుంది. ఈ విషయంలో అధికార పార్టీ చాలా ముందస్తుగా పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతోపాటు పార్టీ సంబంధించినటువంటి ఇన్‌డైరెక్ట్‌గా ప్రచారం కూడా చేసుకుంటుంది. మరోపక్క బిజెపి కూడా పలు కార్యక్రమాల ద్వారా ప్రజల్లో వెళ్లాలని తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఏదిఏమైనా కర్ణాటక ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమాతో మాజీ మంత్రులు, లోక్‌సభ మాజీ నాయకులు, రాష్ట్రస్థాయి వివిధ పార్టీలకు సంబంధించిన బలమైన లీడర్లు కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నప్పటికీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాళ్లని పూర్తిస్థాయిలో మనస్ఫూర్తిగా అంగీకరించట్లేదా లేకపోతే వారికి పోటీ వస్తున్నారనే అయోమయంలో ఉన్నారా అనే సందేహాలు వస్తున్నాయి. గ్రూపు రాజకీయాలు, ఐక్యంగా ఉండేలా, పార్టీలైన్ దాటి మాట్లాడకుండా ఉండడం లాంటి చిన్న పనులు చేస్తే కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లను సాధించడానికి ఆస్కారం ఉంటుంది. అయితే టికాంగ్రెస్ పార్టీలో జరుగుతున్నటువంటి పరిణామాల దృశ్య కాంగ్రెస్ పార్టీకి శత్రువు కాంగ్రెస్ పార్టీనా అనే భావన కలుగుతుంది. అదే విధంగా కాంగ్రెస్‌పార్టీలో ఉన్నటువంటి రాష్ట్ర నాయకులు మేమంటే మేము ముఖ్యమంత్రి అభ్యర్థి అని పలువేదికల ద్వారా పలు ఇంటర్వ్యూలలో లేకపోతే అనధికార చర్చాగోష్టుల్లో ప్రకటించుకుంటున్నారు. కానీ అలా ప్రకటించుకునే రాష్ట్రస్థాయి నేతలు కూడా నేడు అసెంబ్లీ ఎన్నికల్లో లేదా లోక్‌సభ ఎన్నికల్లో కూడా గెలవలేని స్థానంలో ఉన్నారని ప్రజలవాదన. అయితే ఈ గ్రూపు రాజకీయాలు ఐక్యత లాంటిఅంశాలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి చాలాఅవసరం. ఇటీవల కాంగ్రెస్ అధ్యక్షుడు ముఖ్యమంత్రిపై వ్యవసాయంపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా బయట, కాంగ్రెస్‌లో అంతర్గత దుమారానికి దారి తీశాయని తెలుస్తుంది. కర్ణాటకలో ప్రవేశపెట్టిన అటువంటి ఐదు గ్యారంటీలు, ఇక్కడ ప్రకటించేటువంటి హామీలు, డిక్లరేషన్లు మాత్రమే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి పని చేయవు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి అంతర్గత కుమ్ములాట , గ్రూపు రాజకీయాలు విచ్చలవిడిగా పార్టీలైన్ దాటి ఆరోపణలు చేసుకునేటువంటి పద్ధతి ఎప్పుడైతే మారుతుందో అప్పుడు మాత్రమే కాంగ్రెస్‌పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉంటుంది. లేకపోతే మళ్లీ గత ఎన్నికల ఫలితాలే కాంగ్రెస్ పార్టీ చవి చూస్తుంది. ఏదిఏమైనప్పటికీ కూడా ఈసారి వచ్చే ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి చాలా ముఖ్యమైనవిగా పేర్కొనవచ్చు. ఎందుకంటే ఈసారి గనుక కాంగ్రెస్‌పార్టీ గెలిచి అధికారంలోకి రాకపోతే ఇప్పుడుఉన్నటువంటి యువతకు కాంగ్రెస్‌పార్టీ ఒకప్పుడు అధికారంలో ఉన్నదని చెప్పుకోవడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. కర్ణాటకలో అక్కడి కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలే కాకుండా వారి ఐక్యతకూడా కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ విజయానికి ఒక కారణంగా దోహదపడింది. కాబట్టి తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కూడా అదే ఐక్యతతో అదే రకమైనటువంటి స్ఫూర్తితో పనిచేస్తేతప్ప, ఎక్కువ సీట్లని గెలవలేరు. అదేవిధంగా ఎంతసేపు రాష్ట్ర నాయకుల గొడవలు, అసమ్మతి, గ్రూపు రాజకీయాలు తప్ప కార్యకర్తలను, గ్రామాల్లో ఉన్న నాయకులని పట్టించుకోవడం లేదని, యువ నాయకులని పూర్తిస్థాయిలో తయారు చేయడంలో కాంగ్రెప్‌పార్టీ ఫోకస్ చేయట్లే దని విమర్శలు వస్తున్నాయి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మూడేళ్ల చిన్నారి చేతిలో పేలిన తుపాకి యేడాది వయసున్న చెల్లి మృతి

**వాషింగ్టన్, జులై 18:** అమెరికాలోని కాలిఫోర్నియాలో దారుణం చోటు చేసుకుంది. సోమవారం ఓ చిన్నారి పొరపాటున తన సోదరిని చంపుకుంది. ఇంట్లో గన్‌తో ఆటలాడుతూ పొరపాటున ట్రిగ్గర్ నొక్కింది. దీంతో అక్కడే ఆడుకుంటున్న చెల్లి తలలో నుంచి బుల్లెట్ దూసుకెళ్లింది. రక్తపుమడుగులో పడిపోయిన సోదరిని చూసి ఎమర్జెన్సీకి ఫోన్ చేసింది. దీంతో ఫైర్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. బుల్లెట్ గాయంతో రక్తపు మడుగులో పడి ఉన్న యేడాది చిన్నారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే పాప అప్పటికే చనిపోయిందని వైద్యులు ప్రకటించారు. కాలిఫోర్నియాలోని శాన్ డియాగో కౌంటీ ఫాల్ బ్రూక్‌లో అమెరికా కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7.30 గంటలకు ఈ ఘోరం జరిగింది. మూడేళ్ల చిన్నారి తన యేడాది వయసున్న చెల్లితో కలిసి ఆడుకుంటూ తుపాకీ ట్రిగ్గర్ నొక్కింది. దీంతో ఎదురుగా కూర్చున్న పాప తలలోకి బుల్లెట్ దూసుకెళ్లింది. సమాచారం అందడంతో వెంటనే అక్కడకి చేరుకున్నామని పోలీసులు తెలిపారు. పాప ప్రాణాలు కాపాడేందుకు శాయశక్తులా ప్రయత్నించామని, అయితే ఆసుపత్రికి తరలించేలోగా చనిపోయిందని వివరించారు. అయితే ఇంట్లో పెద్దవాళ్లు ఏమయ్యారు. చిన్నారి చేతికి గన్ ఎలా వచ్చిందని దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.



## కేరళ మాజీ సిఎం ఊమెన్ చాందీ కన్నుమూత

**తిరువనంతపురం, జులై 18:** కేరళ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ దిగ్గజ నేత ఊమన్ చాందీ(79) మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బెంగళూరులో చికిత్స పొందుతూ మంగళవారం వేకువ ఝామున తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన తనయుడు చాందీ ఊమెన్ తన ఫేస్‌బుక్ ద్వారా ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఊమన్ చాందీ రెండుసార్లు కేరళకు సిఎంగా పనిచేశారు. కేరళ అసెంబ్లీకి 12 సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఏకైక రికార్డు కూడా ఈయన సొంతం. ఆయన పార్థివ దేహాన్ని తిరువనంతపురానికి ప్రజా సందర్శనార్థం తరలించారు. స్వస్థలం కొట్టాయంలోనే ఆయన అంత్యక్రియలు జరుగనున్నట్లు తెలిసింది. కేరళ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కే. సుధాకరన్‌తో పాటు జాతీయ స్థాయిలోనే కాంగ్రెస్ నేతలు పలువురు ఊమెన్ చాందీ మృతికి సంతాపం ప్రకటించారు. విపక్షాల భేటీ నేపథ్యంలో బెంగళూరులోనే ఉన్న కాంగ్రెస్ అగ్రనేతలు ఉన్నారు. దీంతో అంత్యక్రియలకు హాజరయ్యే అవకాశాలూ కనిపిస్తున్నాయి. 1943 అక్టోబర్ 31వ తేదీన ఊమెన్ చాందీ కొట్టాయం జిల్లా పుతుప్పల్లిలో జన్మించారు. విద్యార్థి దశ నుంచే ఆయన రాజకీయాల్లో అడుగుపెట్టారు. కాంగ్రెస్ యువ విభాగం కేరళ స్టూడెంట్స్, యూనియన్‌లో క్రియాశీలక సభ్యుడిగా వ్యవహరించారు. కొట్టాయం, చంగనసెర్రీలో ఆయన ఉన్నత విద్యను అభ్యసించారు. ఎర్నాకులం ప్రభుత్వ న్యాయ కళాశాలలో న్యాయవిద్యను పూర్తిచేశారు. కెఎస్‌యు ప్రెసిడెంట్‌గా పనిచేసిన అనంతరం నేరుగా ఆయన ఎమ్మెల్యేగా పుతుప్పల్లి స్థానం నుంచి పోటీ చేసి నెగ్గారు. 1970 నుంచి పుతుప్పల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి ఆయనే ఎమ్మెల్యే. 1970, 1977, 1998, 1982, 1987, 1991, 1996, 2001, 2006, 2011, 2016, 2021లో 12 సార్లు ఎమ్మెల్యేగా నెగ్గారు. 2004-2006 మధ్య, ఆపై 2011-16 మధ్య రెండు పర్యాయాలు ఆయన కేరళకు ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2006-11 మధ్య కేరళ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. సిఎంగానే కాదు, మంత్రిగా, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గానూ ఆయన పనిచేశారు. కరుణాకరణ్, ఏకే ఆంటోనీ ముఖ్యమంత్రులుగా ఉన్న సమయంలో, లేబర్, హోం, ఆర్థిక శాఖ మంత్రిగా ఊమెన్ చాందీ పనిచేశారు. కేరళ అసెంబ్లీకి సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి మాత్రమే కాదు, ఐక్యరాజ్యసమితి నుంచి ప్రజా సేవలకుగానూ అవార్డు అందుకున్న వ్యక్తి కూడా ఊమెన్ చాందీ కావడం విశేషం. చివరి రోజుల్లో ఆయన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మెంబర్‌గా ఉన్నారు. ఊమెన్ చాందీ భార్య పేరు మరియమ్మా, ముగ్గురు సంతానం ఉన్నారు వీళ్లకు.

**గొప్ప నేతను కోల్పోయాం.. ఊమెన్ చాందీ మృతిపై ప్రధాని సంతాపం**

కేరళ మాజీ సిఎం, కాంగ్రెస్ సీనియర్ నేత ఊమెన్ చాందీ మృతిపై ప్రధాని నరేంద్ర మోడీ సంతాపం వ్యక్తం చేశారు.' ఊమెన్ చాందీ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. కేరళ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఆయన నిరాడంబరమైన వ్యక్తి. ఒక గొప్ప వ్యక్తిని మనం కోల్పోయాం. ఇది చాలా బాధాకరం. మేమిద్దరం ఆయా రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా కొనసాగుతున్న సమయంలో మా మధ్య ఎన్నో చర్చలు జరిగాయి. ఆ తర్వాత నేను ఢిల్లీకి వెళ్లిపోయాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను' అని ప్రధాని సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గతంలో ఆయనతో దిగిన ఫోటోలను ప్రధాని ట్విట్టర్‌లో షేర్ చేశారు.

## బ్రిజ్‌భూషణ్‌కు మధ్యంతర బెయిల్



**న్యూఢిల్లీ,జులై 18:** మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకేసులో జాతీయ రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌కు ఢిల్లీ రౌస్ అవెన్యూకోర్టు మధ్యంతర బెయిల్‌మంజూరు చేసింది. 25 వేల వ్యక్తిగత పూచీకత్తుతో రెండురోజుల బెయిల్ ఇచ్చింది. ఆతడి సన్నిహితుడు సమాఖ్య కార్యదర్శి వినోద్ తోమర్‌కకు కూడా మధ్యంతర బెయిల్ వచ్చింది. బ్రిజ్‌భూషణ్ తమను లైంగికంగా వేధించాడని ఆరోపిస్తూ వినేశ్‌ఫోగట్, సాక్షి మాలిక్‌సహా పలువురు మహిళా రెజ్లర్లు ఆందోళన చేపట్టారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఢిల్లీపోలీసులు ఆతడిపై కేసులునమోదుచేసారు. వినోద్ తోమర్‌పైనా వివిద సెక్షన్లకింద కేసులుపెట్టారు. వాటిపై దర్యాప్తుచేపట్టి జులై 15న కోర్టులో ఛార్జిషీటు దాఖలుచేసారు. ఈ క్రమంలోనే ఈకేసులో నిందితుడుపై విచారణ జరిపేందుకు తగిన సాక్ష్యాలున్నాయని కోర్టు వెల్లడించింది. జులై 18న కోర్టుముందు హాజరుకావాలని బ్రిజ్‌భూషణ్‌తోపాటు వినోద తోమర్‌కు కూడాకోర్టు సమన్లు జారీచేసింది.

## కుమారుడి ఫీజు కోసం ఆత్మహత్య చేసుకున్న తల్లి!

**చెన్నై, జులై18:** ప్రభుత్వం నుంచి పరిహారం పొందడానికి ఓ మహిళ వేగంగా వస్తున్న బస్సుకు ఎదురెల్లి ఆత్మహత్య కేసుకుంది. కుమారుడి కాలేజీ ఫీజు కట్టేందుకు డబ్బు అవసరం పడడమే అందుకు కారణం. ఈ ఘటన తమిళనాడులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సేలం జిల్లాకు చెందిన పాపతి (39) తన కుమార్తె, కుమారుడుతో నివాసముంటోంది. స్థానిక కలెక్టర్ ఆఫీసులో పారిశుద్య కార్మికురాలిగా పనిచేస్తోంది. అతికష్టం మీద కుటుంబాన్ని నెట్టుకొస్తోంది పాపతి. భర్త లేకపోవడంతో 15 ఏళ్లుగా ఒంటరిగా పిల్లల్ని పోషిస్తోంది. పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని వారిని ఉన్నత చదువులు చదివిస్తోంది. కుమార్తె ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతోంది. కుమారుడు పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్నాడు. కుమారుడికి కాలేజీ ఫీజు కట్టేందుకు డబ్బు తన దగ్గర లేకపోవడంతో తెలిసిన వారిని సహాయం అడిగినా ఎక్కడా అప్పు పుట్టలేదు. తాను చనిపోతే ప్రభుత్వం కొంత డబ్బును పరిహారంగా కుటుంబానికి పరిహారంగా అందిస్తుందని, కుమారుడిని ప్రభుత్వమే చదివిస్తుందని ఆమెను ఒకరు తప్పుదోవ పట్టించారు. ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న పాపతి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది. వేగంగా వస్తున్న బస్సుకు ఎదురెల్లి ఢీకొంది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దీన్ని ముందుగా ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంగా పరిగణించారు. కానీ ఇదంతా అక్కడున్న సిసి కెమెరాల్లో రికార్డు అవడంతో అసలు నిజం బయటకొచ్చింది. తన తల్లిపై వస్తున్న వార్తలను కుమారుడు కొట్టిపారేసాడు. తన ఫీజు కట్టేందుకు తన బంధువులు సాయం చేశారని తెలిపాడు.

## వర్షాకాల సమావేశాలకోసం ప్రభుత్వం నేడు అఖిలపక్ష సమాశం

**న్యూఢిల్లీ, జులై 18:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈనెల 20వ తేదీ ప్రారంభం అవుతుండటంతో ప్రభుత్వం అఃలపక్ష సమావేశం బుధవారం నిర్వహించనున్నది. పార్లమెంటు సమావేశాలకు ముందు అన్ని రాజకీయ పక్షాలతోను సమావేశం కావడం సాంప్రదాయంగా వస్తోంది. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టే బిల్లులు, చర్చించే అంశాలపై ఈ సమావేశంలో అధికారపక్షం ప్రస్తావనకు తెస్తుంది. సమావేశాలు సజావుగా సాగేందుకువీలుగా ప్రభుత్వం అన్ని విపక్షాల సహకారం కోరడం రివాజు. మణిపూర్ హింసపై నిరసనలు, ఢిల్లీ ఆర్డినెన్స్ ఇతర అంశాలు కాంగ్రెస్ ఆధ్వర్యంలోని విపక్షం ప్రస్తావనకు తీసుకురానున్నది. అదే విధంగా రాజ్యసభ ఛైర్మన్ జగదీప్‌ధంకర్‌కూడా అన్ని రాజకీయ పక్షాల సమావేశం నిర్వహించనున్నారు. అయితే అనేక మంది నాయకులు అందుబాటులో లేకపోవడంతో సమావేశం వాయిదాపడింది.

## సౌదీ ప్రధానితో భారతీయ కుటుంబం లిఫ్ట్‌లో కలవడంతో ప్రధానితో సెల్ఫీలు

**దుబాయ్, జులై 18:** సాధారణంగా దేశాన్ని పాలించే పాలకులు కట్టుదిట్టమైన భద్రతా సిబ్బంది మధ్య బయటకు వస్తారు. సామాన్య ప్రజలు వారిని కలవాలంటే ఎన్నో అపాయింట్‌మెంట్లు కావాలి. చెకింగ్‌లను దాటుకుని వెళ్లాలి. కానీ ఇవేవీ లేకుండా దుబాయ్‌లో ఓ భారతీయ వ్యాపారవేత్త



కుటుంబానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రధానితో మాట్లాడే అవకాశం లభించింది. దీంతో ఆ కుటుంబం సంభ్రమాశ్చర్యాలకు గురైంది. ముంబయికి చెందిన భారతీయ వ్యాపారవేత్త వెల్త్ రీసెర్చ్ ఏజెన్సీ హురున్ ఇండియా వ్యవస్థాపకుడు అనాస్ రెహమాన్ జునైద్. అతని కుటుంబం ఇటీవల దుబాయ్‌ను సందర్శించడానికి వెళ్లింది. స్థానిక అట్లాంటిస్ ది రాయల్ హోటల్‌కు వెళ్లారు. అక్కడ 22వ అంతస్తుకు వెళ్లేందుకు ఎలివేటర్ ఎక్కగా ఉన్నట్లుండి యుఎఇ ప్రధాని షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ అక్కడకు వచ్చారు. సాధారణంగా ప్రధానులు మాల్స్, హోటల్స్‌కు వస్తే అక్కడ సెక్యూరిటీని పెంచుతారు కదా! కానీ అవేమీ లేకుండానే మక్తూమ్ ఓ సామాన్య పౌరుడిలా వచ్చారు. లిఫ్ట్‌లో జునైద్ కుటుంబం ఉన్నా వారిని బయటకు పంపకుండా ప్రధాని కూడా లోపలికి వెళ్లారు. దేశ పాలకుడు తమ పక్కన లిఫ్ట్‌లో ఉండేసరికి జునైద్ కుటుంబం ఆశ్చర్యపోయింది. ఈ ఫొటోలను జునైద్ తన ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ తన ఆనందాన్ని పంచుకున్నాడు. అంత గొప్ప వ్యక్తి మాతో కలిసి లిఫ్ట్‌లో రావడం మా జీవితంలో మరిచిపోలేనిది. ఆయన చాలా నిరాడంబరమైన వ్యక్తి. మాతో సరదాగా మాట్లాడారు. మా పిల్లలతో నేను ఎవరో మీకు తెలుసా? అని అడిగారు. స్నేహపూర్వకంగా దగ్గరకు తీసుకుని ముచ్చటించారు. నా భార్య సెల్ఫీ అడగగానే నో చెప్పకుండా మాతో కలిసి ఫొటోలకు ఫోజులిచ్చారు. మా కుటుంబ వివరాలు అడిగారు. అసలు ఆయనను కలిసి మాట్లాడిన విషయం ఇప్పటికీ నమ్మలేకపోతున్నాం. ఆయన ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటారని విన్నాం కానీ మేము దాన్ని స్వయంగా చూశాం. ఈ పర్యటన మా జీవితంలో మరిచిపోలేని మధురమైన జ్ఞాపకం అని జునైద్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## యజమాని కోసం పెంపుడు జాగిలం ఎదురుచూపులు

**యానాం, జులై 18:** పెంపుడు జాగిలాలు ఎంత విశ్వాసపాత్రంగా ఉంటాయో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. విశ్వాసానికి మారుపేరుగా నిలుస్తాయి. యజమానులతో వాటి అనుబంధం ఎంత బలంగా ఉంటుందో ఒక ఘటన రుజువుచేసింది. యానాంలో ఇటీవల ఒక యువతి ఆత్మహత్యకు పాల్పడింది. గోదావరి నది బ్రిడ్జిపైకి వెళ్లిన ఆ యువతి చెప్పులు విడిచి నదిలో దూకి బలవన్మరణానికి పాల్పడింది. ఆ సమయంలో యువతి పెంపుడు కుక్కకూడా అక్కడే ఉంది. అయితే యువతి ఆత్మహత్యకు పాల్పడిందన్న విషయం తెలియని ఆ మూగజీవి ఆ చెప్పులవద్దనే కూర్చుని ఎదురుచూస్తోంది. రాత్రిపగలు ఆశునకం చెప్పులవద్దే కూర్చుని ఉండటం చూసినవారు ఎంతోచలించిపోయారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు రెండు జరిగాయి. డబ్బులకోసం, ఆస్తికోసం కుటుంబసభ్యులే ఒకరినొకరు హత్యచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో ప్రేమ విశ్వాసమే శ్వాసగా తన యజమానికోసం ఎదురుచూసిన ఆశునకం మానవాళికి ఎన్నో పాఠాలు నేర్పుతోంది. ఈఘటనలో ఆ యువతి విడిచిన చెప్పులదగ్గరే ఉండి జాగిలం ఆరుస్తుండటంతో స్థానికులు అప్రమత్తం అయ్యారు. పోలీసులతో కలిసి గోదావరిలో గాలింపుచర్యలుచేపట్టి మృతదేహం వెలికితీసారు. యువతి కుటుంబసభ్యులు వచ్చి ఆ శునకాన్ని తీసుకువెళ్లేవరకూ అది అక్కడే ఉండిపోయింది. ఇంతకూ చనిపోయిన యువతిపేరు మందాగికాంచన అని పోలీసులు గుర్తించారు. ఆమె యానాంరేవు రోడ్డులో నివసిస్తోంది. ఏం సమస్యలు వచ్చాయో తెలియదు కానీ ఆమె బాలయోగి వారధిపైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది.



## అసోం వరదల్లో లక్షకుపైగా నిరాశ్రయులు 17 జిల్లాల్లో 441 గ్రామాల్లో వరద భీభత్సం

**గువాహతి, జులై 18:** అస్సాం వరదల్లో ఇప్పటివరకూ ఎనిమిది మంది మృతిచెందినట్లు ప్రభుత్వంప్రకటించింది. సోనిత్‌పూర్‌జిల్లాలో వరదనీటిలో మరొక వ్యక్తి కొట్టుకునిపోయినట్లు ప్రభుత్వంప్రకటించింది. ఇప్పటివరకూ వరదల కారణంగా లక్ష మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.



అస్సాం రాష్ట్ర ఉపద్రవ నివారణ ప్రాధికార సంస్థ వివరాలప్రకారం ఇప్పటివరకూ 1,11, 258 మంది నిరా శ్రయుల యమ్యారు. బార్‌పేట, బిశ్వనాథ్, బొంగై గాంవ్, చిరాంగ్, దారంగ్, ధేమాజి, దిబ్రూఘర్, గోలాఘాట్; కామ్‌రూప్, కామ్‌రూప్(ఎం), లఃంపూర్, మజౌలి, మోరిగాంవ్, నాగాంవ్, నాల్‌బరి, శివసాగర్,సోనిత్‌పూర్ ప్రాంతాలు ఇప్పటికీ వరదప్రభావానికి గురై ప్రజలు అల్లాడుతున్నారు. గోల్‌ఘాట్ జిల్లా, శివసాగర్, ధెమాజి జిల్లాలు పూర్తిగా దెబ్బతిన్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దిఖోవు నది శివసాగర్‌లో ప్రమాదస్థాయికి మించి ప్రవహిస్తోంది. దిసాంగ్, బ్రహ్మపుత్ర నదులు కూడా ప్రమాదస్థాయిని అధిగమించినట్లు ప్రభ్తువం ప్రకటించింది. నాజిరాలో కూడా మృతులు మరింతగా ఉన్నారు. మొత్తం 91,797 పశువులు వరదనీటిలోనే చిక్కుకునిపోయాయి. మౌలికవనరులు దెబ్బతిన్నాయి. రోడ్లు, వంతెనలు, నదీఒడ్డున ఉన్న గట్లు, తొమ్మిదిజిల్లాల్లో దెబ్బతిన్నాయి. మరో ఎనిమిది ప్రాంతాల్లో కోతకు గురయ్యాయి. 441 గ్రామాల్లో వరద ప్రభావం ఎక్కువగా ఉంది. మొత్తం 32 రెవెన్యూసర్కిళ్లు, 17 జిల్లాల్లో ఈ ప్రకృతి విలయం తాండవించింది. మొత్తం 85 పునరావాస శిబిరాలను ఏర్పాటుచేసి 3152 మందిని ఆ శిబిరాలకు తరలించారు.

## జి20 ఆర్థికమంత్రుల సదస్సులో భారత్‌-చైనా ఆర్థిక మంత్రుల భేటీ

**గాంధీనగర్,జులై 18:** భారత్‌లో జరగనున్న జి20 సమావేశాల్లో భాగంగా జరిగిన మూడో జి20 ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంకు గవర్నర్ల సమావేశలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చైనా ఆర్థిక మంత్రి లియూకున్‌తో చర్చలుజరిపారు. వివిధ ప్రభుత్వాల ఆర్థికవ్యవస్థలు, ద్రవ్యోల్బణం, వాణిజ్యం,



మంచి వాణిజ్యవాతావరణం, ఆర్థికవృద్ధి, సమగ్ర అభివృద్ధి అంశాలుగా ఆర్థికమంత్రులు సదస్సులో చర్చించారు. జి20 దేశాల సదస్సుకు అధ్యక్షత వహిస్తున్న భారత్‌ను ఈసందర్భంగా చైనా ఆర్థిక మంత్రి ప్రశంసించారు. ఇప్పటికే అనేక ఫలితాలను భారత్ సాధించిందన్నారు. ఇరువురు మంత్రులు జి20 ఆర్థికవిభాగం అజెండా అంశాలను చర్చించారు. అంతర్జాతీయ స్థాయిలోప్రపంచస్థాయి బ్యాంకులను అభివృద్ధిచేయడం, అంతర్జాతీయ స్థాయిలో రుణబలహీనతలు, ఆర్థిక సమ్మిళితంకోసం ప్రపంచ భాగస్వామ్యం వంటి అంశాలను కీలకంగా చర్చించారు. అలాగే ఈ సదస్సులోనే లీకున్ జి20 స్వతంత్ర నిపుణుల బృందం కృషిని ప్రశంసించారు. భారత అధ్యక్షతన జరుగుతున్న జి20 సదస్సులోనే ఈ అంతర్జాతీయ బ్యాంకుల ఏర్పాటుపై కసరత్తులుజరగడం సంతోషకరమని అన్నారు. అలాగేచైనా జి20 గ్రూపులో సుస్థిర ఆర్థిక లక్ష్యాల కార్యనిర్వాహక గ్రూపుకు సహఛైర్మన్‌గా వ్యవహరించడం ముదావహమని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో మూడో జి20 దేశాల ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంకు గవర్నర్ల సమావేశంనిర్వహించారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థ, సుస్థిర ఆర్తిక వనరులు, మౌలికవనరులు, అంతర్జాతీయ పన్నుల వ్యవస్థ వాటిపై ఈ సమావేశంలో చర్చించారు.

## జమ్మూకాశ్మీర్‌లో ఆపరేషన్ త్రినేత్ర-2, నలుగురు ఉగ్రవాదుల హతం

**శ్రీనగర్, జులై 18:** జమ్మూకశ్మీర్‌లో భద్రతా దళాలు చేపట్టిన ఆపరేషన్ త్రినేత్ర-2 సత్ఫలితాలను ఇస్తోంది. ఇప్పటి వరకు నలుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు అధికారులు వెల్లడించారు. సోమవారం రాత్రి 11.30 సమయంలో భద్రతా దళాలు సింధార ప్రాంతంలో డ్రోన్లను ఎగురవేసి గస్తీ చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదుల కదలికలను గుర్తించడంతో ఎన్‌కౌంటర్ మొదలైంది. మంగళవారం ఉదయం వరకు భారీగా కాల్పులు చోటు చేసుకొన్నాయి. ఈ ఆపరేషన్‌ను భారత సైన్యం ప్రత్యేక దళాలు, రాష్ట్రీయ రైఫిల్స్, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా చేపట్టాయి. పూంఛ్‌లోని సురాన్ కోట్ సమీపంలో సింధార, మైదాన గ్రామాల్లో నలుగురు ఉగ్రవాదులను హతమార్చినట్లు సైన్యం పేర్కొంది. వీరి వద్ద ఎకే-47 తుపాకులు, పలు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకొన్నారరు. వీరు రాజౌరీ, పూంఛ్ ప్రాంతాల్లో భారీగా దాడులు చేయడానికి వచ్చినట్లు వెల్లడించారు. మృతి చెందిన ఉగ్రవాదుల్లో విదేశీయులున్నట్లు సైన్యం తెలిపింది. వీరి స్థావరంలో గ్రనేడ్లు కూడా ఉన్నట్లు వెల్లడించింది. తాజాగా ప్రత్యేక దళం, సైన్యం కాలార్ఝూలా అటవీ ప్రాంతంలో గాలింపు చేపట్టింది. దీంతోపాటు పూంఛ్ ప్రాంతంలో ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు.

## రాహుల్ గాంధీ పిటిషన్ జులై 21న సుప్రీం విచారణ

**న్యూఢిల్లీ, జులై 18:** మోడీ ఇంటి పేరుపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వేసిన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. దీనిపై జులై 21న విచారణ చేపడుతామని సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. ఈ కేసులో సెషన్స్ కోర్టు విధించిన రెండేళ్ల శిక్షను నిలిపివేయాలంటూ రాహుల్ వేసిన స్టే పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు ఇటీవల కొట్టేసింది. దీంతో ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా కర్ణాటకలోని కోలార్‌లో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై ఈ పరువు నష్టం కేసు నమోదైన విషయం విదితమే. దీనిపై విచారణ చేపట్టిన ట్రయల్ కోర్టు, ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ ఈ యేడాది మార్చిలో తీర్పు వెలువరించింది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం, పార్లమెంటు సభ్యులు ఏదైనా కేసులో దోషిగా తేలి, కనీసం రెండేళ్ల శిక్ష పడితే అనర్హత వేటు పడుతుంది. దీంతో ట్రయల్ కోర్టు తీర్పు వెలువడిన 24 గంటల్లోనే రాహుల్‌పై అనర్హత వేటు వేస్తూ లోక్‌సభ సచివాలయం నిర్ణయం తీసుకుంది. దీంతో ఆయన లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. దీంతో సెషన్స్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆయన గుజరాత్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ కేసులో రాహుల్ గాంధీకి కిందికోర్టు శిక్ష విధించడం సరైనదేనని హైకోర్టు తెలిపింది. కింది కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ రాహుల్ పిటిషన్‌ను కొట్టేసింది.

## అమెరికా రహస్యాలన్నీ రష్యా మిత్రదేశానికి లీక్!

**వాషింగ్టన్, జులై 18:** అమెరికాకు చెందిన సైనిక రహస్యాలు, మ్యాప్‌లు, పాస్‌వర్డ్‌లు ఉన్న లక్షలకొద్దీ ఈ మెయిల్స్ రష్యా మిత్రదేశమైన మాలి చేతికి దక్కాయి. దీనంతటికి ఒక టైపింగ్ తప్పు కారణమైంది. సాధారణంగా అమెరికా సైన్యం తమ బృందాలతో కమ్యూనికేషన్ల కోసం ఎంఐఎల్ అనే ఎక్స్‌టెన్షన్ ఉన్న డొమైన్ వాడుతుంది. కానీ చాలా సందర్భాల్లో అమెరికా సైన్యంలోని మారు మెయిల్ చేసే సమయంలో పొరపాటున ఎంఎల్ అని టైపు చేసేవారు. దీంతో ఆ మెయిల్స్ మొత్తం మాలి డొమైన్‌కు వెళ్లాయి. వీటిల్లో అమెరికా ఆర్మీ చీఫ్ పర్యటనలో బసచేసే హోటల్ గది నంబర్ల వంటివి కూడా ఉన్నాయి. ఈ విషయాన్ని జోహన్నస్ జూర్బిర్ అనే డచ్ వ్యాపారవేత్త గుర్తించారు. అతడు మాలి డొమైన్ నిర్వహణ బాధ్యతలు చూస్తున్నాడు. దాదాపు పదేళ్ల నుంచి లక్షల సంఖ్యలో మెయిల్స్ వచ్చినట్లు అతడు వివరించాడు. తొలుత తమ డొమైన్‌లో లేని మెయిల్స్ అడ్రస్‌లకు కూడా ఎంఎల్ ఎక్స్‌టెన్షన్‌తో మెయిల్స్ రావడాన్ని గమనించాడు. ఆ తర్వాత ఇవి పొరపాటున వస్తున్నట్లు గమనించాడు. దీంతో ఇటువంటి మెయిల్స్‌ను ఓ చోటకు చేర్చడానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశాడు. ఈ ఏడాది జనవరి నుంచి ఇటువంటివి 1,17,000 ఈమెయిల్స్ వచ్చాయి. వీటిల్లో అమెరికా సైన్యానికి చెందిన మ్యాప్‌లు, పాస్‌వర్డ్‌లు, సైనికుల మెడికల్ రికార్డులు, స్థావరాల ఫొటోలు, స్థావరాల్లో సిబ్బంది సంఖ్య, నౌకాదళ కదలికలు, నౌకల్లో సిబ్బంది వివరాలు, పన్ను వివరాలు వంటి సున్నితమైన సమాచారం ఉంది. మెయిల్స్ దారి మళ్లుతున్న విషయంపై అతడు చాలాసార్లు అమెరికా ప్రభుత్వాన్ని హెచ్చరించాడు. వీటిల్లో అమెరికా సైనిక సిబ్బంది, సైన్యంతో కలిసి పనిచేసే ట్రావెల్ ఏజెంట్లు, ఇంటెలిజెన్స్ సిబ్బంది, ప్రైవేటు కాంట్రాక్టర్లు, ఇతరులు పంపిన మెయిల్స్ అధికంగా ఉన్నాయి.

**CSB Bank** PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 27th July 2023 at 12 noon. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 17-07-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | VIZIANAGARAM | BANDI PRASAD | 7592174 | 1 | 105407.03 | 28.8 |
| 2 | VIZIANAGARAM | CHINTALAPUDI VINODH KUMAR | 7537037 | 1 | 373522.7 | 91.4 |
| 3 | VIZIANAGARAM | DANALAKOTI SHANMUKHAGANAPATIACHARI | 4539168 | 1 | 33211.43 | 12.1 |
| 4 | VIZIANAGARAM | GOLLU RAMUNAIDU | 4537066 | 2 | 182589 | 46.02 |
| 5 | VIZIANAGARAM | GOLLU SATYAVATHI | 4537041 | 1 | 200983.5 | 53.67 |
| 6 | VIZIANAGARAM | KADAGALA GOVINDA | 7612449 | 2 | 265441.29 | 66.1 |
| 7 | VIZIANAGARAM | KARUTURI VEERA VENKATA NARESH | 7573254 | 4 | 1224706.4 | 277.3 |
| 8 | VIZIANAGARAM | KOMPALLI RUPA | 7614924 | 2 | 276367.67 | 71.7 |
| 9 | VIZIANAGARAM | Pilla Rajamma | 4541851 | 1 | 91094.38 | 23 |
| 10 | VIZIANAGARAM | PILLA SYAMBABU | 4451866 | 3 | 310244.15 | 84.9 |
| 11 | VIZIANAGARAM | RALAPETA LALITA BAI | 4407243 | 3 | 532394.81 | 130.9 |
| 12 | VIZIANAGARAM | TUMMAGANTHI VENKATA RAO | 7375540 | 1 | 138435.2 | 36.3 |
| 13 | VIZIANAGARAM | V JAYA PRASAD | 4407252 | 2 | 240468.03 | 59.9 |
| 14 | VIZIANAGARAM | VENKATA RAMANA PALIVILA | 4433241 | 5 | 501049.4 | 119 |
| 15 | SALUR | ARASADA SATYA KUMAR PATNAIK | 4544028 | 2 | 277270.75 | 64.8 |
| 16 | SALUR | BARLA GOWTHAMI | 4453368 | 3 | 206987.74 | 47.2 |
| 17 | SALUR | BEHARA VENKATA NAGA SATYANARAYANA | 4455858 | 1 | 135056.67 | 31.8 |
| 18 | SALUR | DHUMPA SANTHOSH KUMAR | 4447987 | 2 | 188596.7 | 44.1 |
| 19 | SALUR | DONTHALA VENKATA LAXMI | 4542709 | 1 | 93424.18 | 22 |
| 20 | SALUR | Gadasana Devaraju | 4543761 | 1 | 111752.73 | 31.8 |
| 21 | SALUR | GEDDA SUSEELA | 4536992 | 1 | 42804.8 | 10.6 |
| 22 | SALUR | GIRIDIBILLI APPALASWAMY | 4539228 | 1 | 72186.08 | 18.2 |
| 23 | SALUR | KONAVALASA ABHIMANYU | 4535510 | 1 | 11676.3 | 3.6 |
| 24 | SALUR | NAKKA HYMA GOWRI | 4532975 | 1 | 214986.89 | 49.8 |
| 25 | SALUR | PANTAPU MANI | 4441140 | 1 | 13856.45 | 3.3 |
| 26 | SALUR | PITTA VASUDEVARAO | 4480576 | 2 | 256805.81 | 64 |
| 27 | SALUR | POLUBOTHU MADHUSUDHANA RAO | 7606922 | 1 | 765320.56 | 178.3 |
| 28 | SALUR | Potnuru Siva | 4540638 | 1 | 20973.44 | 6 |
| 29 | SALUR | PUDI RAVANAMMA | 4532951 | 1 | 22340 | 5.5 |
| 30 | SALUR | SEERAPU SOWJANYA LAXMI | 4540616 | 1 | 65401.7 | 16.8 |
| 31 | SALUR | SMEENU RANI | 7473620 | 2 | 292577.52 | 66.5 |
| 32 | SALUR | Yadala Eswaramma | 4542507 | 1 | 34252.8 | 8.3 |
| 33 | S KOTA | CHANDRA SEKHAR PAMPANA | 4460641 | 2 | 729118.51 | 178.18 |
| 34 | S KOTA | DADI APPARAO | 7610769 | 1 | 784539.04 | 191 |
| 35 | S KOTA | KADIYALA SRINIVASARAO | 4396950 | 3 | 161500.18 | 39.84 |
| 36 | S KOTA | KOLUSU KIRAN KUMAR | 7581179 | 5 | 617793.04 | 143.9 |
| 37 | KOTHAVALASA | ADATA VARALAKSHMI | 4540272 | 1 | 114141.46 | 28.2 |
| 38 | KOTHAVALASA | AKULA NIHARIKA | 4540009 | 1 | 49776.42 | 11.6 |
| 39 | KOTHAVALASA | BADIREDDY APPALANAIDU | 7433222 | 1 | 76974.43 | 20.1 |
| 40 | KOTHAVALASA | BARLA ROHINI | 4435775 | 2 | 49633.01 | 11.4 |
| 41 | KOTHAVALASA | BODDU TEJA | 4372825 | 4 | 147007.3 | 37.3 |
| 42 | KOTHAVALASA | GADI PADMAVATHI | 7437406 | 3 | 286491.58 | 76.9 |
| 43 | KOTHAVALASA | GANDI DEVI RAMESH NAIDU | 4537024 | 1 | 32213.8 | 7.5 |
| 44 | KOTHAVALASA | Gorapalli Eswar Rao | 4541651 | 1 | 192575.22 | 45.5 |
| 45 | KOTHAVALASA | JETTI NAGARAJU | 7648066 | 3 | 800885.47 | 208.8 |
| 46 | KOTHAVALASA | MUMMANA YERRI NAIDU | 4537845 | 2 | 290143.25 | 72.1 |
| 47 | KOTHAVALASA | PATARAPALLI ESWARRAO | 7522635 | 4 | 219915.64 | 55.6 |
| 48 | KOTHAVALASA | SHAIK MURTAZAWALI | 7367587 | 7 | 442739.6 | 103.9 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

VIZIANAGARAM | 19July 2023

## సత్యా కళాశాల విద్యార్థిని ఎస్.పల్లవికి కామన్వెల్ వెయిట్ లిఫ్టింగ్‌లో గోల్డ్, సిల్వర్ మెడల్స్

### 30వేల నగదు ప్రోత్సాహం అందజేత



మాధవధార, జూలై 18, ప్రభాతవార్త

సత్యా కళాశాల విద్యార్థిని ఎస్.పల్లవి ఉత్తరప్రదేశ్‌లో నోయిడాలో జరిగిన కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో 64 కేజీల జూనియర్ విభాగంలో గోల్డ్ మెడల్, 64 కేజీల సీనియర్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించింది. ఈ పోటీలో కుమారి పల్లవి స్నాచ్‌లో 86 కేజీలు, జర్క్‌లో 107 కేజీలు, మొత్తం 193 కేజీలు ఎత్తి బంగారు, వెండి పథకాలను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మీ, కళాశాల సంచాలకులు డా.ఎం.శశిభూషణరావు విద్యార్థిని అభినందిస్తూ ధీర, సత్య విద్యాసంస్థల తరపున పల్లవికి పౌష్టికాహారం నిమిత్తం గత ఆరు నెలలుగా నెలకు రూ.30వేల నగదు సహాయం చేస్తున్నట్టు ఈనెల కూడా రూ.30 వేల నగదును పల్లవి బ్యాంక్ అకౌంట్‌కు జమ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీ లక్ష్మీ మాట్లాడుతూ పల్లవికి మంచి భవిష్యత్తు ఉన్నదని, ఈనెల 29 నుంచి భారతదేశంలో జరగబోయే ఏషియన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో కూడా బాగా రాణించి దేశానికి రాష్ట్రానికి అలాగే విజయనగరం జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని ఆకాంక్షించారు. శశి భూషణ్ రావు మాట్లాడుతూ పల్లవి జిల్లా స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి, జాతీయస్థాయి, అంత ర్జాతీయ స్థాయిలో బాగా రాణిస్తున్నందుకు ఆ అమ్మాయిని ప్రోత్సహిస్తూ ఈ నగదు బహుమతిని ఇవ్వడం జరిగిందని భవిష్యత్తులో జరగబోయే పోటీలలో ఎన్నో పతకాలు సాధించాలని ఆశించారు. కోచ్ చల్లా రాము మాట్లాడుతూ పల్లవి ఈ అంతర్జాతీయ పథకాలు సాధించడంలో సత్య విద్యాసంస్థల సహాయం ఎంతగానో తోడ్పడిందని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సాయి దేవమణి, వైస్ ప్రిన్సిపల్ కెప్టెన్ సత్యవేని అధ్యాపక, అధ్యాపకేతర బృందం పల్లవిని అభినందిస్తూ అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించి భారతదేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేయాలని ఆకాంక్షించారు.

## సీజనల్ వ్యాధులపై సమీక్ష



పీఎం పాలెం, జూలై 18, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి సమావేశ మంది రంలో గ్రామీణ ప్రాంత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పర్య వేక్షకులకు, సబ్ యూనిట్ అధికారులకు మలేరియా, డెంగ్యు, ఫీవర్ సర్వే, సీజనల్ వ్యాధులపై సమీక్ష నిర్వ హించారు. అంతేకాకుండా ఆరోగ్య సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని ఎఫ్ఆర్ఎస్ హాజరు విధిగా వేయాలని, ఈ సమీక్షలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్య పెంచాలని, కుటుంబ నియంత్రణ పాటించాలని, హైరిస్క్ గర్భిణులను గుర్తించి డాక్టర్ సలహా పొందాలని తెలియచేశారు. డా.రమారెడ్డి, ఎన్‌హెచ్ఎం డిపిఎం వారు మాట్లాడుతూ కుటుంబ డాక్టర్ విధానం అన్ని వైఎస్సార్ క్లినిక్స్‌లోను షెడ్యూల్ ప్రకారం జరగాలని, ఎన్‌సిడి సిడి సర్వే త్వరితగతిన చేయించాలని తెలియచేశారు. జిల్లా మలేరియా అధికారి వారు మాట్లాడుతూ ఫీవర్ సర్వే, మలేరియా, డెంగ్యు కేసులను గుర్తించి వెంటనే తెలియచేయాలని తెలియచేశారు. డా.జగదీశ్వర ప్రసాద్, జిల్లా సర్వేలన్స్ అధికారి వారు మాట్లాడుతూ జిల్లాలో ఎపిడిమిక్స్ రాకుండా చూసుకో వాలని, సీజనల్ వ్యాధులు రావడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వేలు చేస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలియచేశారు. ఈ సమీక్షలో ప్రోగ్రాం అధికారులు, ఆరోగ్య కేంద్ర పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాలకి హై సెక్యురిటి ప్లేట్లు తప్పని సరి



మాధవధార, జూలై 18, ప్రభాతవార్త

జిల్లాలో తిరిగే ప్రతి వాహనానికి తప్పనిసరిగా హై సెక్యూరిటీ ప్లేటు కలిగియుం డాలని, ఎవరైనా ఫ్యాన్సీ నెంబర్ ప్లేటు గాని లేదా ప్లేట్లు కేంద్ర మోటారు వాహనాల నియమాలలో రూలు 50, 51 కాకుండా వేరే ఏ విధమైన నెంబరు ప్లేటును వాహనానికి అమర్చిన గాని ఆ వాహనంపై కేసు నమోదు చేసి రూ.1000లు వరకు జరిమానా విధించడం జరుగుతుంది. కాబట్టి, వాహన దారులందరూ దీనిని గమనించి తమ వాహనం నెంబరు ప్లేట్లని వెంటనే హై సెక్యూరిటీ ప్లేట్లుగా మార్చు కోవాలని తెలియజేయడమైనది. అంతేకాకుండా ఫ్యాన్సీ నెంబరు ప్లేట్లు ఇష్టానుసారంగా వాహనానికి అమర్చినట్లయితే అటువంటి వాహనాలను సీజు చేస్తామని మరల వాటికి హైసెక్యూరిటి ప్లేట్లను అమర్చిన తర్వాతనే వాహనాలను రిలీజ్ చేయబడతాయని తెలియజేస్తున్నామని ఈ నెల 20వ తేదీ నుండి వాహన రిజిస్ట్రేషన్ ప్లేట్లపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రత్యేక తనిఖీలను నిర్వహించి ఫ్యాన్సీ నెంబరు ప్లేట్లు కలిగిన వాహనాలపై కేసులు నమోదు చేసి సీజు చేస్తామని తెలియజేయడమైనదని ఉప రవాణా కమిషనర్ జి.సి.రాజారత్నం తెలిపారు.

## భారీ వర్షాలకు నేలకూలిన ఇల్లు



హుకుంపేట, జూలై 18, ప్రభాతవార్త

గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కొట్నాపల్లి పంచా యితీ బి.సాయి పుట్టు గ్రామానికి చెందిన సూకురు మోహనరావు సుబ్బలక్ష్మ దంపతులకు చెందిన పెంకుటిల్లు మంగళవారం ఉదయం నేల కూలింది. ఈ ప్రమాదం జరిగే సమయంలో మోహన్‌రావు పొలం పని నిమిత్తం పొలానికి వెళ్లగా మిగిలిన సభ్యులు ఎవరి పనుల్లోవారు బయట ఉన్నారు. ఇంతలో పెద్ద శబ్దంతో ఇల్లు కూలడంతో ఒకసారిగా భయాందోళనతో పరుగులు తీశారు. ఈ సంఘటనలో ప్రాణాపాయం జరగలేదు కానీ నాలుగు బస్తాలు రాగులు రెండు బస్తాలు వంట సామాగ్రి నిత్యవసర సరుకులు బట్టలు తడిసి ముద్దయినట్లు తెలిపారు. 60 వేల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. ఇల్లు కూలి దిక్కుతోచని స్థితిలో ఉన్న కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఆదుకోవాలని మోహన్‌రావు కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## మంచినీటి సౌకర్యార్థం నిధులు మంజూరు



హుకుంపేట, జూలై 18, ప్రభాతవార్త

హుకుంపేట మండలం అండిబ పంచాయితీ తాడేవీధి గ్రామంలో మంచినీటి సౌకర్యం లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిసి తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ టీడీపీ రాజ్యసభ సభ్యులు ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్‌ను ఎంపీ నిధులతో తాడేవీధి గ్రామంలో ప్రజల దాహర్తి తీర్చాలని కోరడంతో వెంటనే స్పందించిన ఎంపీ మంచినీటి సౌకర్యార్థం నిధులు మంజూరు చేశారని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తెలిపారు. తాడేవీధి గ్రామంలో వెంటనే మంచినీటి సౌకర్యం కల్పించేలా నిధులు మంజూరు చేయడంతో అండిబ సర్పంచ్, వైస్ సర్పంచ్ మంచినీటి పనులకు శంకుస్థాపన చేసి త్వరితగతిన మంచినీటి సౌకర్యం కల్పించాలని కాంట్రాక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా తాడేవీధి ప్రజలు ఎంపీ రవీంద్ర కుమార్, అరకు ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌కు సర్పంచ్ తామర్ల సత్య నారాయణ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ పాడి మత్యకొండమ్మ, చిట్టాపుల్లి రవీంద్ర పడాల్, సీకరి విశ్వనాథం టీడీపీ యువ నాయకులు, ఈశ్వరమ్మ పాడి, సంధ్యారాణి చిట్టాపల్లి, నాగేశ్వరావు, శివ, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం



యలమంచిలి, జూలై 18, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సత్వరంగా ధృవపత్రాలను మంజూరుకు మంచి అవకాశం అని ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అన్నారు. యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో 12,13 వార్డుల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వి.రమణ మూర్తి రాజు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల కోసం జగనన్న సురక్ష కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కార్యాలయం చుట్టూ తిరిగి అవసరం లేకుండా వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారని ఈ వ్యవస్థ ద్వారా 90 శాతం మంది మహిళలకు ఉపాధి లభించిందని అలాంటిది వాలంటీర్ వ్యవస్థపై అవగాహన లేకుండా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. అనంతరం లబ్ధిదారులకు పూర్తయిన ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని మున్సి పల్ వైస్ చైర్మన్ గుప్తా అధ్యక్షతన వహించగా ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్‌చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు తహశీల్దార్ రాణి అమ్మాజీ కమిషనర్ వీరయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, యలమంచిలి వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు ఎర్రయ్య దొర, మల్ల కొండబాబు కౌన్సిలర్ పిల్ల కనకమహాలక్ష్మి వైసిపి నాయకులు త్రినాథ్ గొర్ల వెంకట్, కొటారు కొండబాబు,బాలిక ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ గంధం శివ శేఖర్ గోపి సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## రేగుపాలెం హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశం



యలమంచిలి, జూలై 18, ప్రభాతవార్త

యలమంచిలి మండలం రేగుపాలెం హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ సమా వేశం మంగళ వారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ గోవింద్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఆస్పత్రిలో గదులు సరిపోక పోవడం వల్ల ఆస్పటల్ మేడ మీద గదుల నిర్మించడానికి ఎమ్మెల్యే విధుల నుండి నిర్మించుటకు నిర్ణయించారు. అనంతరం హాస్పిటల్‌లోని పరిసరాలను పరిశీలించారు. ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్ ధనలక్ష్మి పీహెచ్సీ డాక్టర్లు సిబ్బంది ఎంపీడీవో ప్రెసిడెంట్ మర్రి రాజు వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు కొల్లు త్రినాథ్ హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెదేపా ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ప్రోగ్రాం



యలమంచిలి, జూలై 18, ప్రభాతవార్త

యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం విజయ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ కార్యక్రమంలో జూలై 21 నుండి జరగ బోయే వాటర్ వెరిఫికేషన్ పైన ఏ విధంగా చేయాలో వారి విధి విధానాలను క్లుప్తంగా వివరించారు. అధికార పార్టీ చేస్తున్నటువంటి గ్రామాల్లో మండలాల్లో జరుగుతున్న అక్రమాలను తెలుగుదేశం పార్టీ దృష్టికి వచ్చి మా దృష్టికి ఎందుకు తీసుకురావడం లేదని మాట్లాడటం జరిగింది సమస్య ఏదైనా గానీ నేను స్పందించడానికి సిద్ధంగా ఉన్నానని ప్రవీణ్ నాగేశ్వరరావు తెలిపారు. ఆర్టిఎస్ గ్రూపుల పైన టిడిపి యాప్ గురించి ఐటీడీపీ గురించి వివరించారు. హౌస్ మ్యాపింగ్, వాటర్ వెరిఫికేషన్ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కొలుకులూరు విజయబాబు పట్టణ అధ్యక్షుడు గొర్ల నానాజీ సెక్రెటరీ రమణబాబు యలమంచిలి మండల పార్టీ అధ్యక్షులు ఇత్తంశెట్టి రాజు, క్లస్టర్ ఇంచార్జిలు ఆడారి ఆదిమూర్తి వద్దకు రమణ నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కొటారు సాంబశివరావు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కాండ్రుకోట చిరంజీవి కౌన్సిలర్ మజ్జిరామకృష్ణ జంపాలం సర్పంచ్ నాయుడు ఊడి రామకృష్ణ పందూరు శీను గొర్ల బాబురావు కరణం రవి గుర్రాల రాము పిల్ల గంగాధర్ ఎల్లపు శ్రీను దంట్ల వెంకటస్వామి యూనిట్ ఇన్‌చార్జులు బూత్ ఇన్‌చార్జిలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీడికాడ దుర్గాదేవి ఆలయ నిర్మాణానికి రూ.50 వేలు విరాళం అందించిన పైలా



మాడుగుల, జూలై 18, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడలోని గంగాదేవి కోనేరులో నిర్మించ తలపెట్టిన శ్రీ దుర్గాదేవి ఆలయ నిర్మాణానికి గాను మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు రూ.50 వేల 116లను విరాళంగా అందజేశారు. ఈ మేరకు మంగళవారం తనను కలిసిన దుర్గాదేవి ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులకు విరాళం అందజేసి చేపట్టిన శుభకార్యం సత్వరం పూర్తి కావాలని ఆకాంక్షించారు. పైలాను కలిసిని వారిలో చీడికాడ మండల మాజీ ఎంపిపి పోతల రమణమ్మ, శ్రీ దుర్గాదేవి ఆలయ నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షులు కామిరెడ్డి ఎరుకునాయుడు, అధ్యక్షులు బి.కృష్ణ, ఉపాధ్యక్షులు నడుపూరి నాగరాజు, మేడిశెట్టి నాగభూషణం, బత్తుల దొర, పోతల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీని సత్కరించిన ఫైర్ సిబ్బంది



మాడుగుల, జూలై 18, ప్రభాతవార్త

మాడుగుల ఎంపిపి రామధర్మజాను మంగళవారం మాడుగుల అగ్నిమాపక సిబ్బంది ఘనంగా సత్కరిం చారు. తాము కోరిన వెంటనే ఫైర్ స్టేషన్‌కు రోడ్డుతో పాటు బోరు కూడా నిర్మించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ సాధించిన చోడవరం



చోడవరం, జూలై 18, ప్రభాతవార్త

చోడవరంకి చెందిన పలువురు చిన్నారులు ఉమ్మడి విశాఖపట్నం తరపున ఈనెల 15,16,17 తేదీలలో శ్రీకాకుళంలో నిర్వహించిన 10వ రాష్ట్రస్థాయి ఉషు సబ్ జూనియర్ పోటీల్లో పలు పథకాలు సాధించారు వీరందరూ కూడా స్థానిక గణేష్ డిఫెన్స్ అకాడమీలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ఉచిత శిక్షణలో పాల్గొని శిక్షణ పొందారు. విజేతల వివరాలు పరిశీలిస్తే 8 నుండి 12సం.ల వయసులో 21 కేజీల విభాగంలో షేక్ హజిక్ గోల్డ్ మెడల్ సాధించగా 27 కేజీల విభాగంలో గూటాల వరుణ్ బ్రాంజ్ మెడల్ సాధించాడు 12 నుండి 14 సంవత్సరాల విభాగంలో నేమాల హరీష్ 39 కేజీల విభాగంలో బ్రాంచ్ మెడల్స్ సాధించగా, 45 కేజీల విభాగంలో తాలపరెడ్డి గణేష్ బ్రాంజ్ మెడల్ సాధించాడు. 52 కేజీల విభాగంలో కొల్లి గోపీచంద్ బ్రాంచ్ మెడల్ సాధించారు. పథకాలు సాధించిన విజేతలను రాష్ట్ర ఉషూ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాపిరాజుగారు, జనరల్ సెక్రెటరీ మోహన్ ముత్యాలరావు, వైస్ ప్రెసిడెంట్ నరసింహారావు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు, చోడవరం సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు, విశాఖ పట్నం కోచ్ ఆర్ వెంకటేష్ గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ తదితరులు అభినందించారు.

## మాడుగులలో తెలుగుదేశం ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం



మాడుగుల, జూలై 18, ప్రభాతవార్త

మాడుగుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శు లకు, క్లస్టర్, టివి యూనిట్, బూత్ ఇన్‌చార్జిలకు మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పివిజి కుమార్, అనకాపల్లి పార్లమెంట్ ఎలక్షన్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ వంటాకు సురేష్ అవగాహన కలిగించారు. జూలై 21 నుంచి జరగ బోయే ఓటర్ వెరిఫికేషన్ ఏ విధంగా చేయాలో వారి విధి విధానాలను క్లుప్తంగా వివరించారు. ఓటర్ల జాబితా పరిశీలన తగు జాగ్రత్తగా చేపట్టాలని సూచించారు. తదుపరి ఆర్టిఎస్ గ్రూపులపైన, టీడీపీ యాప్ గురించి వివరించారు. అలాగే హౌస్ మ్యాపింగ్, ఓటర్ వెరిఫికేషన్, కుటుంబ సాధికార సారథు లను ఎలా నియమించుకోవాలో అన్న విషయాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పల రాజు, మండల పార్టీ అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు, మండల పార్టీ సెక్రటరీ ఉండూరు దేముడు, పోల్ మేనేజ్మెంట్ ఇన్‌చార్జ్ జురెడ్డి రాము, క్లస్టర్ ఇన్‌ఛార్జి గొల్లవెల్లి శ్రీరామమూర్తి, పుప్పాల రమేష్, యూనిట్ ఇన్‌ఛార్జిలు, బూత్ ఇన్‌ఛార్జిలు నాయకులు పాల్గొన్నారు.

## ఈ శ్రమ్ పోర్టల్ అసాంఘిక కార్మికులందరూ పేర్లు నమోదు చేసుకోవాలి

### ప్రతి కార్మికుడుకి ఈ శ్రమ్ కార్డ్ తప్పనిసరి : సహాయ కార్మిక అధికారి పి.సూర్యనారాయణ



పాడేరు, జూలై 18, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా సహాయ కార్మిక అధికారి చోడవరం పరిధిలో గల పాడేరు, హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు, అరకు జి.మాడుగుల, అనంతగిరి, మండలంలో గల అసాంఘిక కార్మికులందరూ సామాజిక భద్రత కల్పించే దిశగా ఈ శ్రమ్ పోర్టల్ నందు మీ పేరును నమోదు చేసుకోవాలన్నారు. 18 సం.లు నుండి 59 సం.లు వయసు గల వారందరూ అర్హులు. ఈ శ్రమ్ కార్డ్ పొందిన వారు ప్రమాదంలో మరణిస్తే రూ.2 లక్షలు బీమా, శాశ్వత అంగ వైక్యం పొందినవారు 2 లక్షలు పాక్షిక అంగవైకల్యం కలిగిన వారికి రూ.1 లక్ష కేంద్ర ప్రభుత్వం చెలిస్తుందని సహాయ కార్మిక అధికారి పి.సూర్యనారాయణ తెలిపారు. ఈ కార్డ్ మీ దగ్గర ఉంటూ, ప్రభుత్వం అందించే అన్ని రకాలు పథకాలుకు వర్తిస్తాయని తెలిపారు. ఈ కార్డ్ కావలనుకున్నవారు మీ దగ్గరలో నున్న సిఎస్.సి సెంటర్, మీ సేవ సెంటర్లు, గ్రామ సచివాలయంలో, మీ ఆధార్ కార్డ్, బ్యాంకు పాస్ బుక్, ఆధార్ లింక్ కలిగిన సెల్‌ఫోన్ తీసుకోని వెళ్లవలెనని తెలిపారు.

## ప్రభుత్వ హాస్టల్స్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారించాలి

### కలక్టర్ కార్యాలయం వద్ద ధర్నా : ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలక్టర్‌ని కలిసి వినతిపత్రం




పాడేరు, జూలై 18, ప్రభాతవార్త

విద్యార్థినీ, విద్యార్థులు హాస్టల్స్‌లో ఎదు ర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయా లనీ మంగళవారం పాడేరు కలక్టర్ కార్యా లయం వద్ద ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వ ర్యంలో ధర్నా చేసి, అనంతరం కలేక్టర్ కలేక్టర్ వారికి వినతిపత్రాన్ని విద్యార్థులు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ కె.రాజశేఖర్, ఏఐవై ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.లక్ష్మణ్ మాట్లా డుతూ ఎంతో మంది ఆర్థిక స్తోమతలేని విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను అభ్యసించాలని ఆశతో ప్రీమెట్రిక్స్, పోస్ట్ మెట్రిక్స్ హాస్టల్లో ఉండి చదువుకుంటున్నారన్నారు. కాని ప్రస్తుతం హాస్టల్స్‌లో మౌలిక వసతి సదుపాయాలు సౌకర్యం లేక విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నరన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు అనుగుణంగా హాస్టల్స్‌లో మెస్‌చార్జీలు పెంచి పూర్తిస్థాయిలో మెనూ సక్రమంగా అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మెస్‌చార్జీ బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నా రు. ప్రతి హాస్టల్లో త్రాగునీరు సమస్యలు అధికంగా ఉండి కాబట్టి అర్‌ఓ వాటర్ ప్లాంట్ ప్రతి హాస్టల్స్‌లో ఏర్పాటు చేయలన్నారు. గిరిజన సంక్షేమ ఆధ్వర్యంలో హైస్కూల్, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు పంపిణీ చేసేవారన్నారు. కాని ఇప్పుడు విద్యశాఖ ఆధ్వర్యంలో హైస్కూల్ విద్యార్థులకు 9 నోటు పుస్తకాలు మాత్రమే ఇస్తూన్నారన్నారు. ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు పంపిణీ చేయడం ఆపేయడం వల్ల అర్థిక స్తోమత లేని విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నరన్నారు. కాబట్టి వారి బాధలను ప్రభుత్వం అర్థం చేసుకుని పంపిణీ చేయలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించాలన్నారు. ప్రతి హాస్టల్స్‌లో పూర్తిస్థాయి వార్డెన్‌ను నియమించాలన్నారు. ప్రీ మెట్రిక్స్ హాస్టల్స్‌లో ట్యూటర్ ద్వారా స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలన్నారు. న్యూస్ పేపర్ అందజేయాలన్నారు. వీటితోపాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించింది పరిష్కారించి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు జి.అనిల్, ఎం.ఆమోష్, కె.మల్లేష్, శివ, విద్యార్థులు పాల్గొన్నారు.


## ఏబీవీపీ పాడేరు జిల్లా కన్వీనర్‌గా పూజారి ఉపేంద్ర



పాడేరు, జూలై18, ప్రభాతవార్త

ఈనెల 13 నుంచి 16 తేదీలలో రాజమండ్రిలో జరిగిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ప్రాంత అభ్యసవర్గ (శిక్షణ తరగతులు)లో అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన జిల్లా కన్వీనర్ గా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన పూజారి ఉపేంద్రను ఎన్నుకొన్నట్లు ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కన్వీనర్ పూజారి ఉపేంద్ర మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పిన ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న విద్య రంగ సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా ప్రముఖ్ ఎం.ఎం.ఎల్. పాత్రుడు, పాడేరు నగర అధ్యక్షులు కిరసాని కామరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, అల్లంగి మహేష్ బాబు, గెమ్మెలి కళ్యాణ్, పాడేరు నగర కార్యదర్శి గిర్లియ నాగార్జున, మోహన్, రామ్ కుమార్, వంశీ కృష్ణ, పరమేష్, తోటి విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## చిరు వ్యాపారులకు చేయూత జగనన్న తోడు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, జూలై 18, ప్రభాతవార్త

జగనన్న తోడు చిరువ్యాపారులకు చేయూతగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. జగనన్న తోడు 7వవిడత కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి తాడేపల్లి సిఎం క్యాంపు కార్యాలయం నుండి మంగ ళవారం ప్రారంభించారు. జగనన్న తోడు ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా కలెక్టర్, ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, డిఆర్ఓ, పి.అంబేద్కర్, డి.ఆర్.డి.ఏ, పి.డి వి.మురళి, పలువురు లబ్ధిదారులు కలెక్టర్ కార్యాలయం నుండి వీక్షించారు. జిల్లా వ్యాప్తంగా 7వ, 6వ విడతకు సంబంధించిన 10 వేల 159 మంది లబ్దిదారులకు రూ.10 కోట్ల 94 లక్షల 10వేల చెక్కును పంపిణీ చేశారు. 6వ విడత జగనన్న తోడు రుణాలు పొంది సకాలంలో రుణాలు తిరిగి చెల్లించిన 2396 మంది లబ్ధిదారులకు రూ.5 లక్షల 27 వేల 330లు వడ్డీ చెల్లింపు చెక్కును లబ్దిదారులకు అందజేశారు. జిల్లా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ జగనన్న తోడు రుణాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిరువ్యాపారాలలో పెట్టుబడికి వినియోగించుకుని ఆర్టికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు డిపిఎం ఎస్.వైకుంఠరావు, వెలుగు సిబ్బంది, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యతా భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేయండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, జూలై 18, ప్రభాతవార్త

ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాల భవన నిర్మాణాల పురోగతి పై పాడేరు డివిజన్ అధికారులతో భౌతికంగాను, రంపచోడ పరం, చింతూరు డివిజన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లోను సమీక్షించారు. రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయ భవన నిర్మాణాల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణాల కు రూ.2 కోట్ల 330లక్ష 68 వేల బిల్లులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఎక్కడా పెండింగ్ బిల్లులు లేకుండా పూర్తిచేసిన పనులకు వెంటనే బిల్లులు పెట్టి కాంట్రాక్టర్లకు చెల్లించాలని స్పష్టం చేశారు. నిర్మాణాలు తుది దశకు చేరిన భవనాలను వచ్చే నెలాఖరు నాటికి త్వరితగతిన పూర్తి చేసి భవనాలు సంబంధిత అధికారులకు అప్పగించాలని సూచించారు. కాంట్రాక్టర్లకు ఫైనల్ బిల్లు చెల్లింపులకు అవసరమైన ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. పాడేరు మండలం దేవాపురం రైతు భరోసా కేంద్రం పనులు జాప్యంపై సంబంధిత అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లకు రెండు భవనాలకు మించి పనులు అప్పగించవద్దన్నారు. అడ్వాన్సులు తీసుకుని పనులు చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవన నిర్మాణాలకు రెండు వందల సిమెంటు బస్తాలు వరకు బయట కొనుగోలు చేయడానికి అనుమతించారు. ఈ సమావేశంలో పాడేరు ఐటిడిఏ పిఓ, వి.అభిషేక్, రంప చోడవరం పి.ఓ, సూరజ్ గనోరే, పంచాయితీ రాజ్ పి.ఐ. యు, ఇఇ, కె.లావణ్య కుమార్, పంచాయతీ రాజ్ ఇఇ, టి.కొండయ్య పడాల్, డిఇలు, ఎ.ఈలు తదితరులు పాల్గొన్నారు.

## పెదకొడపల్లి నుండి బంట్రోతుపుట్టు వరకు తారురోడ్డు సౌకర్యం కల్పించాలి

### ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్



పాడేరు, జూలై18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, పెదబయలు రెండు మండలాలుకు అనుకొని మూడు పంచాయితీ ప్రజలు ప్రయాణించే తారు రోడ్డు బంట్రోతుపుట్టు నుండి పెదకొడ పల్లి తారురోడ్డు బాగోలేక మూడు పంచాయితీల ప్రజలు నరకయాతన పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటన డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ నిత్యం గిరిజనులు నిత్యావ సరల పనుల కోరకు వందలాదిమంది గిరిజనులు ఇదే రోడ్డుపై తిరుగుతూ ఉంటారు. పెదకొడపల్లి, కించురు కుంతుర్ల, మూడు పంచాయితీలు కలిపి సుమారు 40 గ్రామలు ఉన్నాయి. వీరందరూ ఇదే రోడ్డు మీద ప్రయాణం చేస్తూ ఉంటారు. అయితే రోడ్డు వేసే ముందు నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడం వల్ల వర్షలు పడుతున్నప్పుడల్లా రోడ్ అంతా కొట్టుకు పోతుంది. దీనివలన వాహనాలు తిరగ లన్నా అత్యవసర సమయాల్లో అంబులెన్స్ రావాలన్నా నిత్యావసర సరుకులు గ్రామాల్లో తీసుకెళ్లాలన్నా ప్రజలు త్రీవ ఇబ్బందులకు గురి అవుతున్నారు. రోడ్డు సమస్యపై అనేక సార్లు అధికారులకు విన్నవించిన ప్రయోజనం లేదని, రోడ్డు బాగాలేని కారణంగా మూడు పంచాయితీల ప్రజలు నరకయాతన పడుతున్న పరిస్థితి ఉంది. పాడేరు మండలం పెదబయలు మండలం కనెక్టివిటీ తారు రోడ్డు మరమ్మత్తులు వెంటనే చేయాలని, లేని పక్షంలో మూడు పంచాయితీల గ్రామ ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు.

## అరాచకాలకు అడ్డాగా ఆంధ్రప్రదేశ్ : టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, జూలై 18, ప్రభాతవార్త

రాష్ట్రాన్ని రావణకాష్టగా, ఆరాచకాలకు అడ్డాగా మారుస్తూ ప్రశాంత ఆంధ్రప్రదేశ్‌కు ఉండే మంచి పేరు ప్రతిష్టలను వైకాపా ప్రభుత్వం సర్వనాశనం చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. మంగళ వారం భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గంటా నూకరాజు మాట్లా డారు. దేశంలోనే ప్రశాంతమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌కు మంచి పేరుందని అన్నారు. అలాంటి రాష్ట్రా న్ని జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఆరాచకాలకు అడ్డాగా మార్చారని అన్నారు. మైనర్ బాలికలపై, మహిళలపై హత్యా ప్రయత్నాలు ఎక్కువయ్యాయని అన్నారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే ప్రభుత్వ ఉపాధ్యాయుడుని వైకాపా నాయకులు హత్య చేసిన ఉదాంతం నా మనసుని కలసివేసిందని అన్నారు. శాంతి భద్రతలను కంటికి రెప్పలా కాపాడుతున్న ఎస్సైపై వైసిపీ రౌడీలు చేయి చేసుకొని కొట్టడం దేనికి సంకేతమని అన్నారు. ఇంత దారుణాలు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించక పోవడం ఏంటని నిలదీశారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉందా? ప్రజా భక్షక ప్రభుత్వం ఉందా? అనే అనుమానం వ్యక్తం అవుతుందని అన్నారు. ఇంతకూ ముఖ్యమంత్రి, హోంమంత్రి రాష్ట్రం లో ఉన్నారా, లేదా? అని నిలదీశారు. ఇన్ని ఆరాచకాలు జరుగుతుంటే సమాజ శ్రేయస్సు కోసం, పౌరుల కు ధైర్యం చెప్పడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి హోమ్ మినిస్టర్ ఒక్క మీడియా సమావేశం కూడా పెట్టకపోవడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేక యువత డ్రగ్స్‌కు బానిసలుగా అవుతున్నారని, వారి భవిష్యత్ అంధకారంలో పడిందని అన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా మత్తు పదార్థా లకు బానిసలు అవుతున్నా రాష్ట్రంలో జరుగుతున్న ఎక్కువ కేసుల్లో యువత ఉండడం బాధాకరం కంట్రోల్ కోసం కనీస చర్యలు చేపట్టక పోవడం రాష్ట్ర ప్రభుత్వం నిరంకుసత్వానికి నిదర్శనమని అన్నారు. ఎప్పుడూ లేనివిధంగా బీసీలు దళితులపై అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని చెప్పారు. ఇంత విపత్కర పరిస్తుతుల నుండి రాష్ట్రాన్ని కాపాడాలని, శాంతిభద్రతలను అదుపులో పెట్టేవిధంగా తగిన చర్యలు చేపట్టాలని గంటా నూకరాజు హితవు పలికారు.

## నెల్సన్ మండేలా అంతర్జాతీయ దినోత్సవం



భీమునిపట్నం, జూలై 18, ప్రభాతవార్త

ఒకటవ వార్డు జివిఎంసి ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట నందు ప్రధానో పాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో నెల్సన్ మండేలా అంత ర్జాతీయ దినోత్సవం నిర్వహిం చారు. ప్రతి ఏటా జూలై 18న ప్రపంచ వ్యాప్తంగా ఈ దినోత్సవం నిర్వహించ బడుతుందని వర్ణ వివక్షకు వ్యతిరేకంగా, ప్రపంచ శాంతికి కృషి చేసిన నెల్సన్ మండేలా జయంతి సందర్భంగా ఈ దినోత్సవంను జరుపుకుంటున్నారని విద్యార్థులకు తెలియజేశారు. నెల్సన్ మండేలా దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడని, ఆ దేశానికి పూర్తి స్థాయి ప్రజాస్వామ్యంలో ఎన్నికైన మొట్టమొదటి నాయకుడని, ఆయన గౌరవార్థం ఆయన పుట్టినరోజున వేడుకలు నిర్వహించాలని 2009, నవంబరు 10న ఐక్యరాజ్య సమితిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న 192మంది సభ్యులు ఆమోదించగా, ప్రతి సంవత్సరం జూలై 18న నెల్సన్ మండేలా అంతర్జాతీయ దినోత్సవంగా పాటించాలని జనరల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ అలీ ట్రెకి తీర్మానించారని 2009, ఏప్రిల్ 27న నెల్సన్ మండేలా ఫౌండేషన్ వారు మండేలా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంకోసం ప్రపంచ దేశాల మద్దతును ఆహ్వానించిందని రెడ్డిపల్లి అప్పలరాజు తెలియజేశారు. 20వ శతాబ్దపు అత్యంత ప్రసిద్ధులైన ప్రపంచ నాయకులలో నెల్సన్ మం డేలా ఒకరని నల్లజాతి సూరీడు అని పలువురు ఈయన గురించి వర్ణించారని జాతి వివక్షకు వ్యతి రేకంగా జరిపే పోరాటాలకు, వర్ణ సమానతకు నెల్సన్ మండేలా సంకేతంగా నిలిచారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త



## జగన్ పాలనలో అవినీతి ఆరోపణకు తావులేదు

### ఎంపీ విజయిసాయిరెడ్డి



విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

నాలుగేళ్ళ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఒక అవినీతి ఆరోపణ కూడా రాలేదని రాజ్యసభ సభ్యులు వైఎస్సార్ సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన సోషల్ మీడియా పలు అంశాలపై స్పందించారు. జగన్ పాలనలో నిధులు అత్యంత పారదర్శకంగా మిగతా 9లో

## మహిళా కమిటీ సభ్యుల పేర్లు ఖరారు చేసి నగర అధ్యక్షుడికి అందజేసిన ఈర్లె అనురాధ




## అనిత అనుచిత వ్యాఖ్యలపై వైసీపీ మహిళల ఆందోళన




## మీతో ఆనంద్ యాప్ ఆవిష్కరించిన సీఎం జగన్మోహన్‌రెడ్డి





### విశాఖ వెస్ట్‌పై వరాల జల్లు

విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

సీఎం క్యాంపు ఆఫీసులో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో విశాఖ వెస్ట్ సమన్వయకర్త ఏపిఎంఎస్‌ఎంఈ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ భేటీ అయ్యారు. నియోజకవర్గంలోని ప్రజల సౌకర్యార్థం వారి సమస్యల పరిష్కారం కోసం మీతో ఆనంద్ యాప్ ను సీఎం ప్రారంభించారు. ప్రజల సౌకర్యార్థం వారి సమస్యల పరిష్కారం కోసం మీతో ఆనంద్‌యాప్‌ను సీఎం జగన్మోహన్‌రెడ్డి మంగళవారం ఉదయం ఆవిష్కరించారు. ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఆడారి ఆనంద్‌కుమార్ చేసిన ఈ చిరు ప్రయత్నాన్ని ప్రశంసించారు. ఈ రోజుల్లో స్మార్ట్ ఫోన్ లేనివారు లేరని.. మీతో ఆనంద్ యాప్ డౌన్లోడ్ చేసకుంటే ఆనంద్‌యాప్ డౌన్లోడ్ చేసుకుంటే ఆనంద్ మీతో ఉన్నట్లేనని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను అప్లోడ్ చెయ్యడం నుంచి అవి పరిష్కరమయ్యేవరకు ట్రాక్ మిగతా 9లో

## అచ్యుతాపురం మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమం

### యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు





విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

అచ్యుతాపురం మండలం ఆవసోవరం, మడుతురు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో అర్హులైన వారందరికీ 11 రకాలైన క్యాస్ట్ రెసిడెన్సి ఇన్కమ్, బర్త్ డెత్, మ్యారేజ్ మ్యుటేషన్ ఫ్యామిలి మెంబర్స్ ఆధార్ మొబైల్ ఫోన్ నెంబర్ లింక్ సిసిఆర్‌సి పంట సాగు హక్కు నూతన రైస్ కార్డులు హౌస్ హోల్డ్స్ ఫ్యామిలి మెంబర్స్ స్ప్లిట్ మొత్తం 11 రకాల ధ్రువీకరణ పత్రాలను అర్హులైన వారికి ఈ కార్యక్రమంలో సర్టిఫికేట్స్ యలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యువి రమణమూర్తిరాజు (కన్నబాబు) మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) చేతుల మీదుగా అందజేయడమైనది. ఇంకా ఎవరైనా అప్లయ్ చేసుకోవాలని మిగతా 9లో

## సిఎం వైఎస్ జగన్ నాలుగేళ్ళ పాలనలో ఒక్క అవినీతి లేదు

### ఎంపి విజయసాయిరెడ్డి



జగదాంబ, జూలై 18, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నాలుగేళ్ళ పాలనలో ఒక్క అవినీతి ఆరోపణ లేదని, నిధులు పక్కదోవ పట్టిన ఉదంతం లేదని ఎంపి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. రైతులు ఎన్నడూ లేనంత ధీమాగాను, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, ఆసరా లేని వారంతా ఇటువంటి ముఖ్యమంత్రి ఎప్పటికీ ఇలాగే ఉండాలని గుండె నిబ్బరంతో ఉన్నారన్నారు. 'స్పేస్' లేకుండా ఏదో ఒకటి కెలకాలనే టిడిపి వారు వీధుల్లో ప్రదర్శనలు ఇస్తున్నారని విజయసాయిరెడ్డి ఆవేశం వ్యక్తం చేశారు.

## దత్తయిలాండ్ కూడళిని ఆకర్షించే విధంగా తీర్చిదిద్దండి

### జివిఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ



విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

సిరిపురం జంక్షన్ దత్తయిలాండ్ ప్రాంతంలో లైటింగ్ కీస్క్రైక్లింగ్ మెటీరియల్‌తో తయారుచేసిన కుర్చీలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జివిఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి మిగతా 9లో

## 20న జనసేనలో చేరిక, భారీ ర్యాలీగా విజయవాడకు..

### -పెందుర్తి టికెట్‌పై హామీ అవలేదు - రాబోయే రోజుల్లో చాలా చేరికలుంటాయ్ -వైసీపీలో వ్యక్తిగత లబ్ధి కోసం ఏరోజు అడగలేదు - కార్యకర్తల సమస్యలను చాలాసార్లు సుబ్బారెడ్డి దృష్టికి తీసుకువెళ్లా - ఏ పార్టీలో ఉన్నా వ్యక్తిగత విమర్శలు చేయడానికి నేను దూరం : మాజీ ఎమ్మెల్యే పంచకర్ల



విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

వైసీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు ఈనెల 20వ తేదీ సాయంత్రం 4 గంటలకు విజయవాడలో పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరనున్నట్టు ప్రకటించారు. మంగళవారం సీతమ్మధారలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశలో ఆయన మాట్లాడుతూ మంగళవారం సీతమ్మధారలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆ రోజు ఉదయం 6గంటలకు విశాఖపట్నం నుంచి 400 కార్లు 25 బస్సుల్లో తన మద్దతుదారులతో ర్యాలీగా విజయవాడ బయలుదేరుతానని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారికి పవన్ కళ్యాణ్ లా సొంత డబ్బు పంచే రాజకీయ నాయకులు ఎవరూ లేరు ఆర్థికంగా ఎంతో పరిపుష్టంగా ఉండి, ఎంతగానో రాజకీయ లబ్ధిపొందిన నాయకులు కూడా ఇలా సొంత డబ్బు ఖర్చు చేయరు. నేనెక్కడ ఫిట్ అవుతానో అక్కడ నా సేవలు వాడుకోమని వవన్ కళ్యాణ్‌కు చెప్పా అని అన్నారు. పెందుర్తి జనసేన టికెట్ పై ఎలాంటి పెందుర్తి నుంచే పోటీ చేస్తానని చెప్పానప్పుడు ఏ పార్టీలో లేను ఈరోజు నుంచి పార్టీ నిర్ణయానికి కట్టుబడి మాట్లాడాలి ఏ పార్టీలో ఉన్నా చిత్తశుద్ధి అంకితభావంతో పనిచేస్తా అని అన్నారు. రాబోయే రోజుల్లో జనసేనలో చాలామంది చేరుతారు చేరికల గురించి అధ్యక్షుడు చెబుతారు నేను చెప్పేదికాదు. జనసేనలో చేరాలని నిర్ణయం తీసుకుని పవన్‌ను కలిసిన తర్వాత చిరంజీవికి చెప్పాలని ప్రయత్నించా ఆయన అమెరికాలో ఉన్నారరి వ్యక్తిగత సిబ్బంది మిగతా 9లో

## ఆదాని పోర్టు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### 78వ వార్డు సీపీఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు




విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

ఆదానీ గంగవరం పోర్టు యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసికోవాలని 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు స్టీల్‌ప్లాంట్‌కు సంబంధించిన కోకింగ్ కోల్ షిప్పులను ఆదాని పోర్టు యాజమాన్యం ఆన్లోడ్ చేయకపోవడాన్ని నిరసిస్తూ మంగళవారం సిపిఎం పెదగంట్యాడ గాంధీ జంక్షన్‌లో నిరసన చేపట్టింది ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాని యాజమాన్యం బరితెగించి వ్యవహరిస్తుందన్నారు. వారం రోజుల క్రితం రష్యా నుంచి ఆస్ట్రేలియా నుంచి వచ్చిన రష్యా నుంచి ఆస్ట్రేలియా నుంచి వచ్చిన రెండు షిప్పులను రెండు లక్షల 20వేలు టన్నులు కోకింగ్ కోల్‌ని ఆన్లోడ్ చేయకుండా నిలుపుదల చేసి స్టీల్ ప్లాంట్ ఉత్పత్తికి ఆధాని యాజమాన్యం ఆటంకం కల్పించిందన్నారు. స్టీల్‌ప్లాంట్ ఎగుమతులు దిగుమతులు కోసం పోర్టుతో 2026 వరకు ఒప్పందం జరిగిందని ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించిన ఆదానీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే స్టీల్ ప్లాంట్ కోకింగ్ కోల్ షిప్పులను ఆదానీ యాజమాన్యం ఆన్లోడ్ చేయకపోతే మేమే పోర్టు లోపల కొచ్చి అన్లోడ్ చేయవలసి వస్తుందని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు ఉత్పన్నం అయితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆదాని యాజమాన్యాన్ని హెచ్చరించారు. సీపిఎం పార్టీ స్టీల్ జోన్ కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తికి ఆటంకం కల్పించాలన్న దురుద్దేశం తోనే ఆదాని యాజమాన్యం కోకింగ్ కోల్ షిప్పులను అన్లోడ్ చేయలేదన్నారు. ఆదాని యాజమాన్యం పోలీసులతో పోర్టును నడుపుతుందని విమర్శించారు. వెంటనే కోకింగ్ కోల్ షిప్‌లను ఆన్లోడ్ చేయాలని గంగవరం పోర్టులో స్టీల్‌ప్లాంట్ బర్త్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ స్టీల్ జోన్ నాయకులు రామస్వామి కొవిరి అప్పలరాజు పాల అప్పల రెడ్డి పేర్ల మసేను సిహెచ్ రాముడు, బి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మను కలిసిన కె కె రాజు



విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మను విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్పొరేటర్లు అందరితో కలిసి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు స్టాండింగ్ కమిటీ మెంబర్లు సారిపిల్లి గోవింద్ బర్కత్ ఆలి, కార్పొరేటర్లు సాడి పద్మరెడ్డి, ఆళ్ళ లీలావతి శ్రీనివాస్ పి ఉషశ్రీ, కంటిపాము కామేశ్వరి, వావిలపల్లి ప్రసాద్ రెయ్యి వెంకటరమణ, చల్లా రజని ఈశ్వరరావు కె వి యన్ శశికళ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం డిసిసిబి చైర్మన్‌గా నియమితులైన కోలా గురువులు



విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

విశాఖపట్నం కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డిసిసిబి చైర్మన్‌గా కోలా గురువులు నియమితులయ్యారు రాష్ట్రంలో కొత్తగా నాలుగు జిల్లాలకు డిసిసిబి చైర్మన్‌లను పాలకవర్గాలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నలుగురిలో కోలా గురువులు ఒకరు దక్షిణ నియోజకవర్గానికి చెందిన కోలా గురువులు వైసీపీ ఆవర్భావం నుంచి ఆ పార్టీలో ఉన్నారు. 2014 ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థిగా దక్షిణ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. అయినప్పటికీ ఆయన నిరాశ చెందకుండా పార్టీలో కొనసాగారు రెండేళ్లక్రితం రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్‌గా గురువులు నియమితులయ్యారు ఈ నేపథ్యంలో రెండు మాసాల క్రితం శాసనసభ్యులు ద్వారా శాసన మండలికి జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్సీగా వైసీపీ తరపున పోటీ చేసిన ఆయన ఒక్క ఓటు తేడాతో ఓటమి చెందారు. ఈ పూర్వరంగంలో గురువులను డిసిసిబి చైర్మన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## జోన్ 2 సచివాలయం 67లో అక్రమ బడ్డీల ఏర్పాటు కథనంపై కదిలిన యంత్రాంగం

### అక్రమ బడ్డీలను తొలగించిన జోన్ ప్లానింగ్ అధికారులు

వార్త ప్రభావం






# సారా బట్టీపై దాడి

## 50 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం
## 30 లీటర్లు సారాతో వ్యక్తి అరెస్టు : ఎస్ఐ కె.షరీఫ్



రాజవొమ్మంగి, జూలై 18, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ మంగంపాడు గ్రామశివారున అటవీప్రాంతంలో సారా బట్టీపై బుధవారం ఉదయం జెడ్డంగి ఎస్ఐ కె.షరీఫ్ సిబ్బందితో దాడి చేసారు. 50 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి 30 లీటర్లు సారాతో ఒవ్యక్తిని పట్టుకుని అరెస్టు చేసి అడ్డతీగల కోర్టులో హాజరుపర్చినట్లు జెడ్డంగి ఎస్ఐ కె.షరీఫ్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ కేశవ్, కానిస్టేబుల్ రామిరెడ్డి పాల్గొన్నారు.

# నేటితో ముగుస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాలు

## ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, జూలై 18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో 19 తేదీ బుధవారం చెరుకుంపాలెం, అమీనాబాద్ సచివాలయాల వద్ద జగన్నన సురక్ష కార్యక్రమాలు జరుగుతాయని యంపిడిఓ యల్. యాదగిరేశ్వరరావు తెలిపారు. జగన్నన సురక్ష కార్యక్రమాలు బుధవారంతో ముగుస్తాయని యంపిడిఓ వెల్లడించారు.

# ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత



## ఉన్నత పాఠశాలల్లో ఇదే స్థితి
## శిథిలాస్థితికి చేరిన పాఠశాలల భవనాలు
## లూథరన్ ఎయిడెడ్‌లో అసలు ఉపాధ్యాయులు ఏరీ

రాజవొమ్మంగి, జూలై 18, ప్రభాతవార్త

2023.24 విద్యాసంవత్సరం ప్రారంభమై నెలరోజులు అవుతున్నా ఉపాధ్యాయులు భర్తీ పూర్తి కాలేదు. అల్లూరి సీతారామరాజుజిల్లా రంపచోడవరం డివిజన్ రాజఒమ్మంగి మండలంలో 10 యంపిపి స్కూల్స్‌లో ఒక్కో పాఠశాలలో ఒక్కో ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. ఆరు జిపియస్ స్కూల్స్‌లో ఇదే పరిస్థితి ఉంది. జెడ్డంగి, వట్టిగడ్డ, లబ్బర్తి లూథరన్ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలల్లో కనీసం ఉపాధ్యాయులు లేరు. జెడ్డంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 170 మంది విద్యార్థినీ, విద్యార్థులు విద్యాబాసం చేస్తున్నారు. ఎస్.యస్, పి.యస్, హిందీ పాఠ్యాంశాలు బోధించడానికి ఉపాధ్యాయులు లేరు. అమీనాబాద్ పంచాయతీ అమీనాబాద్ కాలనీ గ్రామంలో యంపియుపి స్కూల్‌లో 109 మంది విద్యార్థినీ, విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. లెక్కలు, ఇంగ్లీషు, హిందీ బోధించడానికి ఉపాధ్యాయులు లేరు.

### శిథిలస్థితికి చేరిన పాఠశాలల భవనాలు



మండలంలో కరుదేవపాలెం గ్రామంలో ఉన్న యంపిపి స్కూల్‌లో 34 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. పాఠశాల భవనం పడిపోయేస్థితికి చేరింది. కొత్తవీధి, అప్పలరాజుపేట, కొండపల్లి, పాకవెల్తి జిపియస్ భవనాలు శిథిలస్థితికి చేరాయి. లక్కవరప్పాడు గ్రామంలో స్కూల్‌కు కనీసం భవనం లేదు. ఈసమస్యలపై మండల విద్యాధికారి కె.తాతబ్బాయిదొరను ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు భర్తీకి ఉన్నతస్థాయి అధికారులు నుండి ఆదేశాలు రావాలన్నారు. లూథరన్ ఎయిడెడ్ స్కూల్స్‌లో ఉపాధ్యాయులు భర్తీకి సంబందిత కరస్పాడెంట్ మైదాన ప్రాంతంలో ఉన్న ఉపాధ్యాయులుతో భర్తీ చేయాలన్నారు. సమస్యలను ఉన్నతస్థాయి అధికారులు దృష్టికి తీసుకుని వెళ్తానన్నారు. ఏజెన్సీ డిఇఓ మల్లేశ్వరరావును ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

# క్రైస్తవ సమాధి స్థలం ప్రారంభించిన ఎమ్మెల్యే గొల్ల

పాయకరావుపేట, జూలై 18 ప్రభాతవార్త



క్రైస్తవుల కోసం స్థానిక శ్మశాన వాటికలో కేటాయించిన క్రైస్తవ సమాధి స్థలాన్ని ఎమ్మెల్యే గొల్లబాబూరావు మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రైస్తవులంతా ఎమ్మెల్యే గొల్ల బాబూరావును బరియల్ బోర్డుచైర్మన్ దయానందంచర్చి వద్ద పలువురు క్రైస్తవులను సన్మానించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ క్రైస్తవుల అభివృది కోసం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎంతో కృషిచేస్తుందన్నారు.శ్మశానవాటిక అభివృద్ధికి క్రైస్తవబరియల్ బోర్డు చెప్పిన కార్యక్రమాలు చేపట్టేందుకు కృషిచేస్తామన్నారు. శ్మశానవాటికలో ప్రత్యేకబోర్ ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపినాయకులు ధనిశెట్టిబాబూరావు, గారా ప్రసాద్, దగ్గుపల్లి సాయిబాబా, గూటూరుశ్రీనివాస్, క్రైస్తవబోర్డుకు చెందిన బిషఫ్‌దానియేలు, బండిఅనిల్, నెలపర్తి సాల్మన్‌రాజు. ప్రకాష్, సువార్తరాజు, నెలపర్తిఅర్జున్, పల్లా విలియంకేరి, పీటర్,40మంది ఫాస్టర్లు పాల్గొన్నారు.


# విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

చోడవరం, జూలై 18, ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొని చోడవరంలో అదనపు విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం డిమాండ్ చేయాలంటూ రైతు కూలి సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ నెల 21వ తేదీన చోడవరం ఏపీఈపీడీసీఎల్ కార్యాలయంలో జరగబోయే విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. తాము ఎదుర్కొంటున్న లోవోల్టేజీ, హై వోల్టేజీ ఇతర కరెంట్ సమస్యలపై అలాగే పెండింగ్‌లో వున్న అదనపు విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం అధికారులను డిమాండ్ చేయాలని ఇప్పటికే అదనపు విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం ఈ నెల 3వ తేదీన రైతు కూలి సంఘం: జిల్లా కార్యదర్శి కె మోహన్ రావు ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చోడవరం పట్టణంలో 500వంది వర్తక, వాణిజ్య వర్గాల ప్రజల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని స్పందన కార్యక్రమంలో, విశాఖ ఏపీఈపీడీసీఎల్ చైర్మన్ ఆ ఎండ్ మేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇప్పటికే విద్యుత్ అధికారులు ప్రజా ప్రతినిధులు దీనిపై స్పందించకపోవడం ప్రజల సమస్యలపై నిర్లక్ష్యంగా వున్నారని కావున 21వ తేదీన జరగబోయే విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ రిటైర్డ్ జడ్జి బి.సత్యనారాయణ సర్వపట్నం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దృష్టిలోకి ఈ సమస్యను ప్రజలంతా తీసుకువెళ్లాలని రైతుకూలి సంఘం విజ్ఞప్తి చేసారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో చోడవరం విజేతలు

చోడవరం, జూలై 18, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా స్థానిక చోడవరం కి చెందిన పలువురు చిన్నారులు ఉమ్మడి విశాఖ తరుపున ఈ నెల 15, 16, 17తేదీలలో శ్రీకాకుళంలో నిర్వహించిన 10వ రాష్ట్రస్థాయి ఉషు సబ్ జూనియర్ పోటీల్లో పలు పతకాలు సాధించారు. వీరందరూ కూడా స్థానిక గణేష్ డిఫెన్స్ అకాడమీలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ఉచిత శిక్షణలో పాల్గొని శిక్షణ పొందారు. 8=12సంవత్సరాల బయసులో 21కేజీల విభాగంలో షేక్ హాజీక్ బంగారు పతకం, 27కేజీల విభాగంలో గూటాల వరుణ్ బ్రాంజ్ మెడల్ సాధించారు. 12-14సంవత్సరాల విభాగంలో నేమాల హరిష్ 39కేజీల విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించారు. 45కేజీల విభాగంలో తాలపు రెడ్డి గణేష్ బ్రాంజ్ మెడల్ సాధించారు. 52కేజీల విభాగంలో కొల్లి గోపీచంద్ బ్రాంజ్ మెడల్ సాధించారు. పతకాలు సాధించిన విజేతలను రాష్ట్ర ఉషు అసోసియేషన్ ప్రెసిడెంట్ బాపిరాజు, జనరల్ సెక్రటరీ మోహన మున్యాలరావు, వైస్ ప్రెసిడెంట్ నరసింహారావు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు, చోడవరం ఎస్ఐ అప్పలనాయుడు, విశాఖ కోచ్ ఆర్ వెంకటేష్, గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ పలువురు అభినందించారు.


# నేడు స్వరార్చన, స్వర మాధుర్యం సినీ సంగీత విభావరి

జగదాంబ, జూలై 17,ప్రభాతవార్త

స్వరార్చన, స్వరమాధుర్యం సంగీతసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ సాయంత్రం 5.45 గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంధాలయం కాన్ఫరెన్స్ హాల్లో 'సత్యం'కోదండపాణి'ల స్వరబాణి తీయని అమృతవాణి ఆ బాణీలకు ఈరెండు సంస్థల గాయనీ, గాయకులు వారి మధుర గాత్రంతో వర్షించి సినీ గీతాలను ఆలపించనున్నారని, సంస్థల అధినేతలు దేవరకొండ భూపతిరావు, ఎంవిఆర్ నాగేశ్వరరావు తెలిపారు. ఈకార్య క్రమానికి సంగీతాభిమానులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# గోదావరి-శబరి ఎగువ ప్రాంతాల్లో కుంభవృష్టి

## ఈ ఏడాది కూడా వరదల వేంటాడుతాయా?
## దశాబ్దాలుగా 21 కిలోమీటర్ల ప్రత్యాన్మయ రహదారిపై చిన్నచూపు
## వరదల సమయంలో మాత్రమే తెరపైకి రహదారి సమస్య
## కోతులగుట్ట-ఇడిపల్లి రహదారికి మోక్షం కలిగేనా?



చింతూరు జూలై 18 ప్రభాతవార్త

గోదావరి-శబరి ఎగువ ప్రాంతాల్లో కుంభవృష్టి కురుస్తుంది. ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, తెలంగాణా, ఎపి, ఒడిశాలకు భారీ వర్ష సూచనతో పాటు బంగాళాఖాతంలో తుఫాను కారణంగా గత రెండు రోజులుగా ఎడతెరపిలేకుండా వర్షం కురుస్తుంది. గత ఏడాది జూలై 1 నాటికే వరదలు చుట్టుముట్టగా ఈ ఏడాది కాస్త వర్షాలు ఆలస్యం కావడంతో ముంపు ప్రాంతాల ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. అయినా తుఫానులు, ఎగువ ప్రాంతాల్లో వర్షాల కారణంగా ఈ ఏడాది కూడా వరద ముప్ప తప్పదేమో అనే భయం ఇక్కడ ప్రజలను వెంటాడుతూనే ఉంది. దాంతో ప్రజలు సైతం వరదలు వస్తె ఎలా బయటపడాలా అనే ముందస్తు ప్రణాళికలు రచించుకుంటున్నారు. ప్రత్యాన్మయ మార్గాల అన్వేషణ మొదలైంది. ఒక వేళ ఈ ఏడాది కూడా శబరి-గోదావరి నదులకు వరదలు సంభవిస్తె కూనవరం-వి.ఆర్.పురం మండలంలోని దాదాపు 50కి పైగా గ్రామాలు నీటమునుగుతాయి. ఆయా గ్రామాల ప్రజలు కొండలు,గుట్టలు ఎక్కి తలదాచుకున్నా వారికి కనీసం మంచినీళ్ళు, మందులు ఆహారం అందిచటానికి ఎటువంటి సౌకర్యం లేకుండా పోతుంది. దాంతో ఆయా గ్రామాలకు కనీసం లాంచీలు,పడవల్లో అయినా నిత్యవసరాలు అందించాలంటే నీటమునగకుండా కాస్త కొండప్రాంతం ఉండి, అక్కడే ఆసుపత్రి, ఆశ్రమ పాఠశాల వివిధ కార్యాలయాలు, ఫ్లడ్ షల్టర్‌గా ఉపయోగపడే పాత అవేర్ ఆసుపత్రి భవనం ఉన్న ఏకైక ప్రాంతం కోతుల గుట్ట.ఈ కోతులగుట్ట మాత్రమే రెండు మండలాల్లో నీటమునిగిన గ్రామాలకు వెళ్ళటానికి ఆయువుపట్టు. చింతూరు నుంచి లేదా మరే ఇతర ప్రాంతాల నుండి ఎటువంటి రహదారి సౌకర్యం లేకుండా సుమారు 50 నుంచి 60 కిలోమీటర్ల మేర రహదారులన్ని నీటమునిగి ఉంటాయి. దాంతో అక్కడి ప్రజలకు రేషన్ అందించడం అనేది కత్తిమీద సాములాంటిది. దాంతో 1986 వరదల తరువాత గతంలో అడవిలో నుంచి ఎదురును తరలించే రహదారి సౌకర్యం ఉన్న అటవిమార్గం తెరపైకి వచ్చింది. అదే చింతూరు మండలం ఏడుగురాళ్ళపల్లి నుంచి తాటిలంకమీదుగా బోదునూరు, కొతులగుట్ట వరకు రహదారి. ఏడుగురాళ్ళపల్లి అటవిశాఖ కార్యాలయం ముందు నుంచి తాటిలంక వరకు సుమారు 5కిలోమీటర్ల మెటల్ రోడ్డు ఉంది.అక్కడి నుండి బోదునూరు వరకు దాదాపు 2006వ సంవత్సరములో పనికి ఆహారం పథకం కింద తాటిలంక నుంచి బోదునూరు వరకు రోడ్డు ఫార్మేషన్ చేశారు.రిజర్వు ఫారెస్టు కావటంతో అది కాస్త మధ్యలోనే ఆగిపోయింది. వేసవి కాలంలో ఆమార్గంలో ట్రాక్టర్లు, లారీలు వంటి, ద్విచక్రవాహనాలు సునాయసంగా తిరిగినా వర్షాకాలంలో మాత్రం నల్లరేగడి మట్టి కావటంతో వాహనాల రకపోకలు అనేది అసాధ్యం.



మొత్తం ఈ రహదారి పొడవు సుమారు 21 కిలోమీటర్లు ఉంటె ఏడుగురాళ్ళపల్లి నుంచి తాటిలంక వరకు 5 కిలోమీటర్లు మెటల్ రోడ్డు రాళ్ళు తేలిపోయి ఉంది. ఇక కోతులగుట్ట నుండి బోదువరకు 7కిలోమీటర్లు బిటిరోడ్డు ఉంది.అక్కడి నుండి ఇడిపల్లి వెళ్ళాలంటె మరో 14 కిలోమీటర్లు ప్రయాణించాలి. అంటె తాటిలంక వరకు 9 కిలోమీటర్లు కచ్చ మట్టిరోడ్డు ఉంది. వర్షాకాలంలో వాహనం వెళ్ళిందా ఇరుక్కోని పోవటమే. రిజర్వు ఫారెస్టు పేరుతో ఈ 9 కిలోమీటర్ల రహదారికి మోక్షం కలగక వరదల సమయంలో కోతులగుట్టకు ప్రత్యన్మయ రహదారి సౌకర్యం లేకుండా పోతుంది. దాంతో వరద సహాయక చర్యల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందితో పాటు వరదలకు మునిగిపోయిన ప్రజలు నరకం అనుభవించాల్సి వస్తుంది.2006 నుంచి ఇప్పటి వరకు ఈ రహదారి నిర్మాణానికి అనుమతులు సాధించటంలో అధికారులు అట్టర్ ఫ్లాప్‌కావటంతో సమస్య పరిష్కారం కాలేదు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు 2006లో ఈ రోడ్డు గురించిన ప్రస్తావన తెరమీదకు రాగా ఆ తరువాత 2013లో వచ్చింది.తరువాత రాష్ట్ర విభజన వచ్చింది.వరదలు వచ్చాయి.ప్రజలు నరకం చూశారు. 2022లో భారీ స్థాయిలో వరదలు వచ్చాయి.అయినా రోడ్డు నిర్మాణానికి మాత్రం మోక్షం రాలేదు. 2023లో కూడా వరదలు వస్తాయన్న భయం ఇక్కడి అధికారులను, ప్రజలు పీడిస్తుంటె ఈనెల 15న చింతూరు ఐటిడిఎలో జరిగిన వరద సమీక్షా సమావేశంలో మాత్రమే ఈ రహదారి గురించి మళ్ళి ప్రస్తావన వచ్చింది. అసలు ఈ రోడ్డు నిర్మాణం చేస్తె వరదల సమయంలో ఎంతలా ఉపయోగ పడుతుందో చెప్పనక్కర లేదు. ఇక్కడ పనిచేసే అధికారులకు ఆ రహదారి నిర్మాణం మంజూరు చేయటంతో పాటు అటవిశాఖ అనుమతులు పొందటం గొప్ప విషయం ఏమికాదు. ఎన్ఆర్ఇజియస్‌లో కొన్ని వందల కిలోమీటర్ల రహదారులు మంజూరు అవుతుంటె ఈ 9 కిలోమీటర్ల రహదారి పెద్ద గొప్పేమి కాదు. మనకెందుకులే అనే దోరణి తప్ప.చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకోవటం కంటె వరదలను దృష్టిలో పెట్టుకొని ఈ రహదారి నిర్మాణాన్ని పూర్తి చేస్తె కూనవరం, వి.ఆర్.పురం మండలాల్లోని అనేక గ్రామాలకు వరదల సమయంలో కోతులగుట్ట నుంచి ఆపరేషన్ చేపట్టి విజయవంతంగా అన్ని గ్రామాలకు లాంచిల ద్వారా రేషన్‌తో పాటు వైద్య సౌకర్యం కల్పించి తిరిగిరావచ్చు. భద్రాచలం నుంచి ఏడుగురాళ్ళపల్లి మీదుగా కోతులగుట్టకు లారీల్లో రేషన్‌తో పాటు అన్ని వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది ఉండదు.సో ఇప్పటికైన అధికారులు స్పందించి ఏడుగురాళ్ళపల్లి నుండి కోతులగుట్ట వరకు రహదారి సౌకర్యాన్ని ఏర్పాటుచేసుకోగలిగితె రేపు పోలవరం ప్రాజెక్టు పూర్తి అయినా ఈ ప్రత్యన్మయ రహదారి సౌకర్యం మాత్రం లక్షణంగా ఉంటుంది. ఆ దిశగా అధికారులు దృష్టి సారించి కేవలం 9 కిలోమీటర్ల రహదారికి అనుమతి సాధించగలిగితె చాలు.గత ఏడాది కేంద్ర బృందం వరదల తరువాత వచ్చినప్పుడు కూడా కేంద్ర బృందం దృష్టికి ప్రత్యన్మయ రహదారి ప్రస్తావన వచ్చింది.కాని ఆచరణలోకి మాత్రం రాలేదు.దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించగలిగితె ఈ రహదారి నిర్మాణం పూర్తి అయితె సమీప భవిష్యత్తులో అయినా ఇబ్బందులు తప్పుతాయన్న యదార్థాన్ని ఉన్నతాధికారులు గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ చింతూరు నుంచి ప్రభాతవార్త అందిస్తున్న ఈ కథనం.

# వికసించిన 'బ్రహ్మకమలం'..పులకరించిన 'హృదయం'

కొయ్యూరు, జూలై18, ప్రభాతవార్త



'ఏ దివిలో విరిసిన పారిజాతమో? ఓ కవిలో మెరిసిన ప్రేమగీతమో?' అనే సినీగీతాన్ని గుర్తుకుతెచ్చేలా ఉన్నాయి ఆ అరుదైన బ్రహ్మకమల పుష్పాలు. మండలంలోని చీడిపాలెం పంచాయితీ, శింగవరంలో నివాసముంటున్న షన్ముఖి సత్యనారాయణరాజు ఇంట్లో ఒకటికాదు, రెండుకాదు ఏకంగా ఐదు అరుదైన బ్రహ్మకమల పుష్పాలు ఒకేసారి విరియడంతో చూపరులు ఎంతో ఆసక్తిగా, ఆనందంగా తిలకిస్తున్నారు. ఎక్కడో హిమాలయపర్వతాల్లో ఎక్కువగా ఉంటాయని ఆ నోటా, ఈ నోటా వింటూ ఆనందంతో పులకరించిపోవడానికి కారణమయ్యే బ్రహ్మకమలాలు ఏకంగా కళ్లముందు విరబూయడంతో చూపరులు హృదయానందంతో ఉప్పొంగిపోతున్నారు. బ్రహ్మకమల పుష్పం ఇంట్లో విరబూయడం ఎంతో శుభసూచకమంటూ పలువురు చూపరులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

# నిగర్వి..మృధుస్వభావి..దివంగత 'ఎంవివి'



## ఘనంగా 16 వర్ధంతి-మహిళలకు చీరల పంపిణీ

కొయ్యూరు, జూలై18, ప్రభాతవార్త

నిగర్వి, మృధుస్వభావి దివంగత మాజీ ఎమ్మెల్యే ఎంవివి సత్యనారాయణ అంటూ పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. టిడిపినేత, మాజీఎమ్మెల్యే దివంగత ఎంవివి సత్యనారాయణ 16వర్ధంతి వేడుకలను మంగళవారం ఎంవివి స్వగ్రామమైన కొయ్యూరులో అతని తనయుడు టిడిపినేత, జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా వృద్ధులకు చీరలు పంపిణీచేశారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన ఎంవివి స్మారకసభలో పలువురు వక్తలు మాట్లాడుతూ రాజకీయాల్లో మాజీఎమ్మెల్యే ఎంవివి సత్యనారాయణ అజాతశత్రువుగా నిలిచారన్నారు. పార్టీకి, ప్రజలకు అయనచేసిన సేవలు మరవలేనివన్నారు. చింతపల్లి, గూడెంకొత్తవీధి, కొయ్యూరు మండలాల్లో టిడిపి నేటికీ చెక్కుచెదరకుండా ఉందంటే అది దివంగతనేత ఎంవివి సత్యనారాయణ వేసిన పునాదులేనన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు, రేవళ్లు, రాజేంద్రపాలెం, రావణాపల్లి సర్పంచులు మాకాడబాలరాజు, జలుమూరి వెంకటలక్ష్మి, పీటాసింహాచలం, కాకూరు లక్ష్మి, టిడిపి నేతలు మాకాడబూర్గులయ్య, మట్టపర్తిరాజుబాబు, మేడిబోయిన చక్రరావు, ఎం.చెన్నారెడ్డి, శ్రీరాములు, కాకూరు చంద్రరావు, వాసంరాంబాబు, ఎంవివి తనయులు మొట్టడం అశోక్, మొట్టడంరాజశేఖర్ తదితర అబిమానులు, టిడిపికార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర దేవాలయ పాలన సంస్థ ఆధ్వర్యంలో చైర్మన్లకు, పాలకమండలి సభ్యులకు శిక్షణ

సింహాచలం, ప్రభాతవార



శ్రీశ్రీశ్రీ వరహాలక్ష్మి నృసింహస్వామివారి దేవస్థానం రాష్ట్రదేవాలయ పాలనా సంస్థ (సీతా) ఆధ్వర్యంలో ఆలయాల పాలకమండలి సభ్యులు, చైర్మన్లుకు సింహచలం గోశాలలో శిక్షణా కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సీతా డైరెక్టర్ రామచంద్రరావు మాట్లాడుతూ పాలకమండలి సభ్యులకు, ఆలయ ఈవోలకు సమన్వయం అవసరం అని చెప్పారు. దేవాలయాలు అభివృద్దిలో పాలకమండలి సభ్యులది కీలక పాత్ర అని ఆయన అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో దేవాదాయ శాఖ రిటైర్డ్ ఉద్యోగి టిపిఎన్ మూర్తి మాట్లడుతూ పాలకమండలి సభ్యులు విధులు, బాధ్యతలు గురించి వివరించారు. పాలకమండలి సభ్యులు తమ పదవీకాలంలో మత పేరు చిరస్థాయిగా ఉండే రీతిలో ధార్మిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ విశాఖపట్నం జోన్ డిప్యూటి కమిషనర్ సుజాత, పాలకమండలి సభ్యులు గంట్ల .శ్రీనుబాబు ,దినేష్‌రాజ్, శ్రీదేవి, రాజేశ్వరి తదితరలు పాల్గొన్నారు.

# ఎడతెరిపిలేని వర్షంలో సమస్యల సాధన కోసం ఆశాల ఆందోళన

చింతూరు జూలై18 ప్రభాతవార్త



ఆశావర్కర్ల యూనియన్ రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం చింతూరు, కూనవరం, ఎటపాక, వి.ఆర్.పురం మండలాలకు చెందిన ఆశా వర్కర్లు డిప్యూడి డియంఅడ్‌హెచ్‌ఓ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు.సుమారు నాలుగు గంటల పాటు ఆందోళన చేపట్టినా అధికారులు స్పందించకపోవటంతో రాస్తారోకోకు దిగారు.రాస్తారోకో ప్రదేశానికి చింతూరు ఐటిడిఎ ఎపిఓ వచ్చి వినతి పత్రాన్ని స్వీకరించిన తరువాత ఆందోళన విరమించారు.ఆందోన కార్యక్రమానికి సంబంధించి సిఐటియు నాయకులు అధికారులతో ఆశాల సమస్యలపై చర్చించారు.వాటిలో ముఖ్యంగా ఆశావర్కర్లపై పనిభారం తగ్గించాలని,నాణ్యమైన మోబైల్ ఫోన్లు అందించాలని,ప్రభుత్వ సెలవులు,మెడికల్ లీవులు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ,రూ॥10లక్షల గ్రూప్ ఇన్సు రెన్స్ సౌకర్యం కల్పించాలని,పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు.అంతేగాక ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 14 యాప్‌లు,26 రిజిస్టర్‌లు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారని,ఆశాతో సంభంధం లేని పనులు చేపిస్తున్నారని,సచివాలం,సబ్‌సెంటర్లలో ఉదయం 9గం॥ నుండి సాయంత్రం 5గం॥ఉండాలని వత్తి చేస్తున్నారని,రాష్ట్ర వ్యాప్తంగా ఆశాలు రోగులను తీసుకొని ఆసుపత్రికి వెళ్ళుతున్న సందర్భంలో ప్రమాదలు జరిగిన సందర్భాలు ఉన్నాయని,ఇన్యూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో నాయకులు పల్లపు వెంకట్,ఎర్రంశెట్టి శ్రీనివాస్,కొమరం పెంటయ్య,పూనెం సత్యనారాయణ,ఆశాలు దారేశ్వరీ,ముత్తమ్మ,శ్రీదేవి,సుజాత,నూతన,శారద తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవారి పండుగను నిర్వహించిన మేజర్ పంచాయితీ ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు

పాడేరు,జూలై 18,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్యప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పండుగను అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు ఘనంగా నిర్వహించారు.పాడేరు మెయిన్ రోడ్డు జిల్లా ఆస్పత్రి సమీపంలో ఉన్న తన స్వగృహం నుంచి



డప్పువాయిధ్యాలతో,నేల వేషాలతో మందు గుండు సామాగ్రి కాల్చుతూ అమ్మవారి ఘటాలను శిరస్సు పై పెట్టుకుని ఊరేగింపుగా అమ్మవారి ఆలయం వరకూ తీసుకువచ్చారు.అనంతరం బూరెడ్డి రామునాయుడు కుటుంబ సభ్యులు అమ్మవారికి ఘటాలను చూపించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పాడేరు కాఫీ హౌస్‌లో పట్టణంలో ఉన్న వ్యాపారులకు,ప్రముఖులను ఆహ్వానించి భోజనాలను ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వ్యాపారులు,పట్టణ ప్రముఖులు,వివిద రాజకీయ పార్టీల నాయకుడు పాల్గొన్నారు.

# 23న సినీ సంగీతదర్శకుడు ఆర్‌పి పట్నాయక్‌తో ముఖాముఖి పోస్టర్ ఆవిష్కరణ

జగదాంబ, జూలై 18,ప్రభాతవార్త



ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఆర్‌పి పట్నాయక్‌తో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 23న ఆదివారం మద్యాహ్నం 2.30 గంటలకు విశాఖ పౌరగ్రంధాలయం కాన్ఫరెన్స్ హాల్లో జరగనున్న ముఖాముఖి కార ్యక్రమంను నిర్వహించనున్నట్టు వైజాగ్ ఫిల్మ్ సొసైటీ వ్యవస్థాపక కార్యదర్శి నరవప్రకాశరావు తెలిపారు.కోవిడ్ తర్వాత ప్రపంచ సినిమా పరిస్థితిపై ప్రసంగం, ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఎల్‌బి కాలేజ్ ప్రాంగణంలో గల గాంధీ సెంటర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యదర్శి నరవ ప్రకాశరావు మాట్లాడుతూ కోవిడ్ తర్వాత సినిమా ప్రేక్షకులలో మార్పులు చోటుచేసుకున్నాయన్నారు.ఈ అంశాలపై పట్నాయక్ ప్రసంగిస్తారన్నారు.ప్రవేశం ఉచితమని సినీ ్రియులు ఈ సదవకవృాలన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షు/లు ఆచార్య ఎన్ఎడిపాల్,బి.చిన్నారావు, డాక్టర్ బాబ్జీ డాక్టర్ అ్చన, డాక్ట్ గాయత్రి, కాశీ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్రభారతిలో ఇన్వెస్టిట్యూటర్ సెర్‌మోనీ

గాజువాక, జులై18, ప్రభాతవార్త.



చైతన్యనగర్ రవీంద్రభారతి స్కూల్‌లో మంగళవారం ఇన్వెస్టిట్యూటర్ సెరమోనీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎస్సై రవికుమార్, అనకాపల్లి ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు విచ్చేశారు. విద్యార్థులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలును పెంపొందిచే ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో జరగాలని విద్యార్థులకు విద్యతో పాటూ క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం అవసరమని వాటితోనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని చెప్పారు. కార్యక్రమంలో జీఎం రమ్య, ఏజీఎం వంశీ, డీజీఎం మాధవిపాత్రో, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 20న జనసేనలోకి గోపిశెట్టి గోపి



గాజువాక, జులై18, ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెంకు చెందిన గోపిశెట్టి గోపి ఈనెల 20వ తేదీన పంచకర్ల రమేష్‌బాబు ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు మంగళవారం పంచకర్లను మర్యాదపూర్వకంగా కలిశారు. పవన్‌కళ్యాణ్ సిద్దాంతాలు నచ్చి పార్టీలో చేరుతున్నానని గోపి తెలిపారు.

# కూర్మన్నపాలెం రవీంద్రభారతిలో ఇన్వెస్టిట్యూటర్ సెరిమోనీ

గాజువాక, జులై18, ప్రభాతవార్త.



కూర్మన్నపాలెం రవీంద్ర భారతిలో మంగళవారం ఇన్వెస్టిట్యూటర్ సెరిమోని కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దువ్వాడ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై కాళిదాసు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ ప్రతిభను కనపరచడానికి ముందు నాయకుడు అనే వాడు క్రమశిక్షణతో ఉండి, మీ తోటి విద్యార్థులను కూడా క్రమశిక్షణగా ఉండేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంధ్యరాణి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ పెంటమాంబ అమ్మవారి 30వ వార్షికోత్సవం



గాజువాక, జులై18, ప్రభాతవార్త.

జీవీఎంసీ 74వ వార్డు దయాల్‌నగర్ లోవలో వెలిసియున్న శ్రీశ్రీశ్రీ పెంటమాంభ అమ్మవారు 30వ వార్షికోత్సవ వేడుకలు మూడు రోజుల పాటూ ఆలయ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మూడు రోజులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు భక్తిశ్రద్దలతో ఘనంగా చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనుపుమహోత్సవంలో ముఖ్య అతిథులుగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా దయాల్‌నగర్ లోవలో వెలసి ఉన్న పెంటమాంభ పండగను అత్యంత భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీని ప్రజలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో రాజన్‌నాయుడు, బొడ్డు గోవింద్, లోకేష్, లారం చినబాబు, సత్యం, ఆటోమెకానిక్ శివరెడ్డి, అప్పలరెడ్డి, గురుకునాయుడు, పాపారావు, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# ఊమ్మెన్ చండీ మరణం తీరని లోటు

గాజువాక, జులై18, ప్రభాతవార్త

రాజకీయ దురంధరుడు, కేరళ మాజీ ముఖ్యమంత్రి, ఏపీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఊమ్మెన్ చండీ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, విలువలతో కూడిన రాజకీయాలను చేసిన మహోన్నతమైన వ్యక్తి ఊమ్మెన్ చండీ అని 12సార్లు ఎమ్మెల్యేగా గెలిచి చరిత్ర సృష్టించారని ఆయన మరణం తనను బాధించిందని గాజువాక కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త జెర్రిపోతుల ముత్యాలు అన్నారు. గాజువాక పర్యటనలో ఆయన్ను కలిశానని చెప్పారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతునిని కోరుకుంటున్నానన్నారు.

## 21న అల్లూరి వాస్తవ చరిత్ర ఒక్కడే వీరుడు చిత్రం విడుదల



విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు చరిత్రను ఒక్కడే వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రాన్ని రూపొందించడం జరిగిందని ఆ చిత్రం ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ స్థాయిలో విడుదలవుతున్నదని చిత్ర నిర్మాత జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక సభ్యులు రాజాసాగి సత్యనారాయణరాజు (కురపల్లి బాబు) అన్నారు. మంగళవారం స్థానిక డాబాగార్డెన్స్‌లోని విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అనగాదేవి మూవీస్ పేరున చిత్ర నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి తొలిగా ఒక్కడే వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రాన్ని నిర్మించడం జరిగిందని ముందుగా అల్లూరి పేరున సినిమా తీయడానికి ఒక కారణం ఉందని అల్లూరి నివాసం ఉంటున్నానని అందువల్ల తొలుతగా అల్లూరి చరిత్రను చిత్రంగా తీయడం జరిగిందన్నారు. నిర్మాత రాజాసాగి సత్యనారాయణ అన్నారు. యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు మాట్లాడుతూ అల్లూరి చరిత్రపై పూర్తిగా పరిశోధన జరగవలసి ఉందని అన్నారు. చిత్ర నిర్వాహకులు రాజాసాగి విక్రాంత్ వర్మ మాట్లాడుతూ చిత్రం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ, కర్ణాటక, ఒడిశా అండమాన్ తదితర రాష్ట్రాల్లో యూఎస్ఏలో ఈనెల 21వ తేదీన విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చిత్రం పోస్టర్ సీతారామరాజు యువజన సంఘం గౌరవ అధ్యక్షులు దంతులూరు సుబ్బరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యదర్శులుగా ఎలీషా ప్రసాద్ శివంగి నాగేశ్వరరావులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కోశాధికారి బళ్ల శ్రీనివాస్, సమాయ కార్యదర్శులు వెల్లాల నాగర్జున లక్కాకుల బాబ్జి కార్యనిర్వాహక కార్యదర్శి శ్యామల వరలక్ష్మి, ఆడారి నాగ సత్యనారాయణ, సీతారామరాజు చిత్రంలో తల్లి పాత్రధారి మంతెన మాధవి, కల్లేపల్లి సంతోష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న తోడు ఆర్థికసాయం అందజేత



అనకాపల్లి, జూలై 18, ప్రభాతవార్త

తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి మంగళవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న తోడు పథకం కింద చిరు వ్యాపారులు, సంప్రదాయ వృత్తిదారులకు 7వ విడతలో భాగంగా రూ. 10వేల చొప్పున ఆర్థిక సహాయం పంపిణీ, గతంలో పథకం ద్వారా రుణాలు పొంది సకాలంలో చెల్లించిన వారికి కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో వడ్డీ జయ చేసే కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనకాపల్లి కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డా.బి సత్యవతి, నర్సీపట్నం శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ తిలకించారు అనకాపల్లి జిల్లాకు సంబంధించి లబ్ధిదారులకు జగనన్న తోడు ఆర్థికసాయం చెక్‌ను ఎంపి బి.సత్యవతితో పాటు కలెక్టర్ రవిపట్టన్ శెట్టి నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అందజేశారు. జిల్లాలో 7వ విడతలో 17,314 మందికి 16.64 కోట్ల ఆర్థిక సాయాన్ని చెక్ రూపంలో అందజేశారు. జిల్లాలో ఇంతవరకు ఒకటి నుంచి ఆరు విడతల వరకు 1,07,787 మందికి రూ. 110.20 కోట్లు ఆర్థికసాయాన్ని అందజేయగా మొత్తంగా 7విడతల్లో 1, 25,101మందికి రూ. 12.88 కోట్ల ఆర్థిక సాయాన్ని అందజేసినట్టు అధికారులు తెలియజేశారు. దీనితోపాటు వడ్డీ రాయితీ క్రింద అనకాపల్లి జిల్లాలో 6,998 మందికి రూ. 16.64 లోలు లబ్ధిదారుల అకౌంట్ల జమ చేస్తున్నట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో జెడ్‌పి వైస్ చైర్మన్ వరాహ సత్యవతి, డిఆర్డీఏ పిడి లక్ష్మీపతి, మెప్మ పీడి సరోజిని శంకరం సర్పంచ్ మొల్లి లక్ష్మి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఏపీ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ వాసు చాంపియన్షిప్ పోటీలు

### మల్ల సురేంద్ర ఆధ్వర్యంలో...



విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణం మల్ల సురేంద్ర స్వగృహంలో ఇటీవలే 15, 16తేదీలలో శ్రీకాకుళంలో వాపంగి ఐ ఈ టీ స్ కన్వెన్షన్ హాలులో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ వాసు చాంపియన్ షిప్ 2023 10త్ సభ్ జూనియర్స్ , 9త్ జూనియర్ స పోటీలలో అనకాపల్లి జిల్లా మారేడుపూడి కాలనీకి చెందిన ఏడుగురు క్రీడాకారులు పాల్గొనగా అందులో 5గురు మెడల్స్ సాధించారు. వారిలో ముగ్గురు ఆగస్టు 6నుంచి 11వరకు బీహార్‌లోని పట్నాలో జరిగే నేషనల్ కి ఎంపికయ్యారు ఎంపికైన వారిలో నార పిన్ని తులసిరామ్, 42డబ్ల్యు కేజీస్ మాటూరి సన్నీకుమార్ 52డబ్ల్యు కేజీస్ మడిశా చరణ్ తేజ 70డబ్ల్యు కేజీస్ నేషనల్ కాంపిటేషను క ఎంపికయ ఆ్యరు. వీరిని అనకాపల్లి జిల్లా బాక్సింగ్ సంఘం అధ్యక్షులు మల్ల సురేంద్ర అభినందించారు. ఈ సందర్భంగా మల్ల సురేంద్ర మాట్లాడుతూ ఆగస్టులో జరిగే నేషనల్ కాపంఇటీసన్స్‌లో గెలిచి అనకాలపల్లి జిల్లాకు బాక్సింగ్ రంగంలో పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో కోచ్ దువ్వాడ హారీష్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డి ఆశయాలను నిర్వీరం చేస్తున్న రెవెన్యూ అధికారులు

### సర్టిఫికెట్లకు నూట్రి తప్పనిసరి అంటూ నిబంధన

అగనంపూడి, జూలై 18, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష అనే కార్యక్రమం ద్వారా సచివాలయం నుంచి 11 సర్టిఫికేట్లు ఉచితంగా ఇవ్వాలని అర్భాటంగా ప్రారంభిస్తే గాజువాక నియోజకవర్గం అగనంపూడి లో అన్ని సచివాలయాల్లో గతంలో సర్టిఫికేట్లుకు నేడు తీసుకునేందుకు నోటరీ తప్పనిసరి అని చెబుతున్నారు. నేడు నోటరీకి 500రూపాయలు అవుతుంది ప్రభుత్వం ఉచితంగా ఇస్తామంటే నోటరీగా 500రూపాయలు పెట్టుకోవడం ఏమిటి అనిసామాన్యులు ఆవేదన చెందుతున్నారు. సచివాలయం సిబ్బందికి రెవెన్యూ అధికారులకు సమన్వయ లోపం సామాన్య ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారు. సచివాలయం సిబ్బంది వ్యవహార శైలి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని జగనన్న సురక్ష పథకాన్ని ప్రజల్లో చులకన చేయకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు ప్రజా సంఘాలు కొరుతున్నాయి.

## రసాయనాల వినియోగం, విక్రయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహణ

### జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ



అనకాపల్లి, జూలై 18, ప్రభాతవార్త

యాసిడ దాడులు నివారణకు తీసుకునే చర్యలలో భాగంగా వివిధ అవసరాలు నిమిత్తం యాసిడ్స్ విక్రయం, వినియోగం జరిపే వారిపై పూర్తి నిఘా కొనసాగుతుంది అనకాపల్లి జిల్లాలో రసాయనాలు (యాసిడ్స్) విక్రయం, వినియోగంలో దుర్వినియోగం కాకుండా అధిక మెత్తంలో రసాయనాలను భద్రపరచడం వలన కలిగే అనర్ధాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ కె వి మురళికృష్ణ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం లో బంగారం షాపు వర్తకులు, స్వర్ణకారులు, కాలేజీలను సంబంధించిన లేబొరేటరీ నిర్వాహకులు రసాయన విక్రయదారులు పాల్గొన్నారు. ఈసమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ స్వర్ణకారుల రసాయనాల విక్రయదారులకు ది పాయిజన్ యాక్ట 1919 , ఏపి పాయిజన్స్ రూల్స్ 2016లోని నియమనిబంధనలు గురించి అధిక మొత్తంలో రసాయనాలను భద్రపరచడం వలన కలిగే అనర్ధాల గురించి , రసాయనాల విక్రయం వినియోగంలో దుర్వినియోగం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి క్షుణంగా వివరించారు. ఆ రసాయనాలను అమ్ముటకు కొనుటకు కలిగి ఉండుటకు సంబంధించిన నియమనిబంధనలు లైసెన్స సంబంధించిన విషయాలపై అతిక్రమించిన వారిపై తీసుకోను చట్టపరమైన చర్యల గూర్చి అవగాహన కల్పించడం జరిగింది ఈ రసాయనాలు విక్రయం, వినియోగంపై జిల్లా పోలీసులు పూర్తి నిఘా కొనసాగిస్తారని చెప్పడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆదనపు ఎస్పీ బి విజయభాస్కర్ అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పి వి సుబ్బారాజు, ఎన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, ఇలియాష్ అహ్మద్, మోహనరావు, గణేష్ అధికారుల బంగారం వర్తకులు రసాయనాలు అమ్మె వ్యాపారులు కాలేజీల లేబోరేటరీలు నిర్వహించే ప్రతినిధులు బ్యాటరీలలో ఏసీడ్ వాడే వినియోగదారుల తదితరులు పాల్గొన్నారు.

## 20న జనసేనలో చేరిక, భారీ ర్యాలీగా విజయవాడకు..

7వ పేజీ తరువాయి

చెప్పారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు కార్యకర్త కోసం పార్టీ ఇంచార్జి సుబ్బారెడ్డిని టీటీడీ సిఫార్సు లేఖలు అడిగాను తప్ప వ్యక్తిగత లాభం కోసం ఈరోజు అడగలేదు. సుబ్బారెడ్డి అంటే నాకు అపారమైన గౌరవముంది ఏ నియోజకవర్గానికి వెళ్ళినా అక్కడ ఎమ్మెల్యే లేదా ఇంచార్జిని గెలిపించాలని చెప్పడం సుబ్బారెడ్డి అలవాటు అని చాలాసార్లు పార్టీ కార్యకర్తల సమస్యలు ఆయన దృష్టికి తీసుకువెళ్లా తనతో ఆ విషయాలేవీ మాట్లాడలేదని సుబ్బారెడ్డి అనడం తప్పు దురదృష్టకరం అని ఆత్మగౌరవం దెబ్బ తిన్నప్పుడే బయటకు వచ్చా రాజీనామా చేశాక మళ్లీ వైసీపీలోకి వెళ్లాలని ప్రత్నించలేదు. ఆలోచించలేదు. అది కేవలం దుష్ప్రచారం రాజకీయ విధానాల గురించి తప్ప ఎవరిపైనా వ్యక్తి గత విమర్శలు చేయడానికి నేను ఇష్టపడను పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన కార్యకర్తలు గుర్తింపు కోసమే వైసీపీలో ఉన్నప్పుడు ప్రయత్నించా ఇప్పుడు అక్కడ తమకు గౌరవం పెరిగిందని ఆ పార్టీ కార్యకర్తలు చాలామంది నాతో చెబుతున్నారు.

## ఆర్థికంగా వెనుకబడిన వారికోసం రూ.550 కోట్లు డిపాజిట్ చేసిన సిఎం జగన్

### ఎంపి విజయసాయిరెడ్డి



జగదాంబ, జూలై 18,ప్రభాతవార్త

ఎవరూ వెనుకబడి ఉండకూడదన్న మంచి ఉద్దేశ్యంతో సంక్షేమ ఆంధ్రప్రదేశ్ ముఖ్యోద్దేశ్యంగా ఉందని, ఎవరు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నవారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పలు సంక్షేమ పథకాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు, ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారి కోసం రూ.550 కోట్లు వడ్డీ లేని రుణాలను చిన్నతరహా వ్యాపారులకు, చేతివృత్తుల వారికి ఆర్థికసహాయంగా ఉండడానికి వారి వ్యాపారాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

### నిబద్ధతతో నిలబడే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారు

ప్రతిపక్షం ప్రజల కోసం, ప్రజల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు ఉద్యమిస్తాయి. నిబద్ధతతో నిలబడే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారు. ఆంధ్ర టిడిపిలోమాత్రం విచిత్రమైన వాతావరణం కనిపిస్తుంది. ఒక విఫలనేత కోసం అంతా పోగవుతారు. ఆయన ఊ అనగానే ఉత్తుత్తి ఉద్యమాలు, హాస్యాస్పద ప్రదర్శనలు జరుగుతుంటాయని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

### నూతన ఎంపిలకు విజయసాయిరెడ్డి శుభాకాంక్షలు

నూతనంగా ఎంపిలుగా ఎంపికకాబడిన రాజ్యసభ ఎంపిలకు,మరోసారి తిరిగి ఎంపిగా ఎన్నికైన డాక్టర్ ఎస్.జయశంకర్ అట్‌ది రేటాఫ్ దిరేకో్బ్రియన్ ఎంపిజీ లను అభినందించారు. ఆగస్టు నెలలో జరగనున్న రాజ్యసభ కార్యక్రమాల్లో జరిగే ప్రతి డిబేట్‌లో మీ ప్రాతినిధ్యం వహించి పలు అంశాలను లేవనెత్తాలని ఎంపి విజయసాయిరెడ్డి ఎంపిలకు సూచించారు.జాతీయస్థాయిలో జరుగుతున్న పలు సంఘటనలను మీ అందరి సహకారంతో నిర్వహిస్తామని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

### ఎన్డీయే కూటమికి టిడిపికి ఆహ్వానం లేకపోవడంతో చంద్రబాబు కుమిలిపోతున్నాడు

అయ్యో పాపం,ఎన్ని లాబీయింగులు చేసినా ఎన్డీయే కూటమి సమావేశానికి టిడిపికి ఆహ్వానం రాకపోవడంతో బిజెపిలోకి పంపించిన కోవర్టులు శతవిధాలా ప్రయత్నించి చంద్రబాబునాయుడు భంగపడ్డారని విమర్శించారు. తాను ఏ గట్టున ఉన్నాడో తెలియని పరిస్థితిలో చంద్రబాబు కుమిలిపోతున్నాడన్నారు. అవకాశవాద రాజకీయాలకు ఎప్పటికైనా మూల్యం చెల్లించకతప్పదని ఎంపి విజయసాయిరెడ్డి హెచ్చరించారు.

## చంద్రబాబునాయుడు పాలనను కోరుకుంటున్న ప్రజలు

### ప్రజల ఓటు హక్కును కాలరాస్తున్న జగన్‌రెడ్డి

### కశింకోట మండల టీడీపీ శ్రేణుల ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం : మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ



అనకాపల్లి, జూలై 18, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబు నాయుడు పాలన కోరుకుంటు న్నారు. అని మాజీ శాసనసభ్యులు నియోజక వర్గం టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ పిలువు నిచ్చారు. గెలుపే ధ్యేయంగా టీడీపీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 21నుంచి బూత్ ఏజెంట్లు తప్పకుండా బిఎల్‌లతో కలిసి ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియలో పాల్గొన్నాలని కోరారు. మంగళవారం అనకాపల్లి పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన టీడీపీ కశింకోట మండల ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ నియోజకవర్గం పరిశీలకులు బొర్రా నాగరాజు పాల్గొన్నారు.ఈసందర్భంగా కశింకోట మండలంలోని బూత్ యూనిట్ క్లస్టర్ ఇంచార్జిలకు టెలిగ్రామ్ బాట్, మన టీడీపీ యాప్ ఐటిడిపి, ఆర్‌టిఎస్ ఓటర్ వెరిఫికేషన్‌లపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కశింకోట మండల పార్టీ అధ్యక్షుడు కాయల మురళి, ఉగ్గిన రమణమూర్తి, సిద్దిరెడ్డి శ్రీనివాసరావు రత్నకుమారి, నైనంశెట్టి రమణరావు, ఎంపీటీసీ అప్పడు గంగయ్య, సతీష్, కుమార్ అక్కా నాయుడు, బూత్ యూనిట్ క్లస్టర ఇంచార్జిలు టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా 116వ వ్యవస్థాపక దినోత్సవం

### ఈనెల 20వ తారీఖున రీజియన్ ఏర్పాట్లు



విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

బ్యాంక్ ఆఫ్ బరోడా 116వ వ్యవస్థాపక దినోత్సవం ఈనెల 20వ తేదీఖున ఘనంగా నిర్వహించుటకు విశాఖపట్నం రీజియన్ ఏర్పాట్లు చేస్తుంది ఈ సందర్భంగా బ్యాంక్ ఆఫ్ రీజినల్ ఆఫీసు నందు మంగళవారం సుమారు 45మంది వి ఎస్ రాజా బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంను బ్యాంక్ రీజినల్ మేనేజర్ పి ఎమ్ పదాన్ ప్రారంభించారు. ఈసందర్భంగా తమ రీజియన్ పరిధిలోని అన్ని బ్రాంచిల మందు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. వ్యవస్థాపక దినోత్సవాన్ని పురష్కరించుకొని 20వ తారీఖు ఉదయం బీచ్ నందు క్లీనింగ్, వాక్‌థాన్ నిర్వహిస్తామని తెలిపారు.

## అనిత అనుచిత వ్యాఖ్యలపై వైసీపీ మహిళల ఆందోళన

విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సతీమణి భారతిపై తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు అనిత చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం గాంధీ బొమ్మ వద్ద వైఎస్సార్సీపీ మహిళలు నగర మేయర్ గొలగాని హరివెంటకుమారి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నగర మేయర్ గొలగాని మాట్లాడుతూ ఎటువంటి రాజకీయాలకు సంబంధం లేని రాష్ట్ర ముఖ్యమంత్రి సతీమణి భారతిపైన, వాలంటీర్లపైన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనిత అనుచిత వా ్యఖ్యలు చేయడం సబబు కాదని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో మహిళలే కీలక పాత్ర పోషించి తెలుగుదేశంపార్టీ కి బుద్ది చెప్తారని తెలిపారు. వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి పరిషత్ చైర్మన్ జల్లపల్లి సుభద్ర, శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, రాష్ట్ర జిల్లా వివిధ కార్పరేషన్ మహిళ చైర్మన్లు మహిళా డైరెక్టర్లు జివిఎంసి మహిళా విభాగ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మీతో ఆనంద్ యాప్ ఆవిష్కరించిన సీఎం జగన్మోహన్‌రెడ్డి

7వ పేజీ తరువాయి

చెయ్యొచ్చని ఆనంద్ ఈ సందర్భంగా సీఎంకి వివరించారు. నలభైయ్యేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఏకేసి కాలనీ గ్రూప్ హౌస్ లను శాంక్షన్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 92వ వార్డులో కాపు కళ్యాణమండపం, 89వ వార్డులో గవర కళ్యాణమండపం నిర్మాణానికి నిధులను కేటాయించారు. ఒక్కో కళ్యాణ మండపానికి రెండు కోట్ల రూపాయలు చొప్పున మంజూరయ్యాయి. వీలైనంత త్వరలో శంకుస్థాపన చేసి 2024 ఎన్నికలకు ముందే వీటిని వినియోగంలోకి తీసుకురానున్నారు. నియోజకవర్గంలోని మిగతా కులాలకు సైతం కళ్యాణమండపాలు నిర్మించి ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారనని ఆడారి ఆనంద్ కుమార్ హామీ ఇచ్చారు. ఆరోగ్యరంగానికి సీఎం ఇస్తున్న ప్రాధాన్యత అందరికీ తెలిసిందే ఆడారి ఆనంద్ సీఎం దృష్టికి తెచ్చినవెంటనే 52, 57, 62వ వార్డుల్లో మొత్తం మూడు ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లు (ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు) మంజూరి చేశారు. విశాఖ వెస్ట్ నియోజవర్గంలోని 14 వార్డులోనూ రోడ్స్ మురుగుకాల్వల నుంచి అన్ని సమస్యలు పరిష్కరిస్తానని ఆడారి ఆనంద్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. సీఎంను కలవడంతో పాటు నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కరించినందుకు ఆనంద్‌పై కార్పొరేటర్లు, నాయకులు, ప్రజలు ప్రశంసలు జల్లు కురిపించారు.

## దత్తయిలాండ్ కూడళిని ఆకర్షించే విధంగా తీర్చిదిద్దండి

7వ పేజీ తరువాయి

పర్యటనలో భాగంగా మూడవ జోన్ పరిధిలోని దత్తయిలాండ్ ఆర్కే బీచ్‌లోని జివిఎంసీ స్విమ్మింగ్ పూల్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎంతో సుందరమైన విశాఖ నగరాన్ని మరింత ఆకర్షణీయ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని సందర్శకులు పర్యాటకులు ఆకర్షించే విధంగా జంక్షన్ ల అభివృద్ధి చేయడం జరుగుతుందని ప్రపంచంలోనే విశాఖ నగరానికి ఎంతో గుర్తింపు ఉందని అలాగే స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో విశాఖ నగరాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు నగర ప్రజల సహకారంతో అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని అందులో భాగంగా విశాఖ నడిబోడ్డున దత్తయిలాండ ప్రాంతంలో అందరినీ ఆకర్షించుకునే విధంగా తీర్చిదిద్దడం జరుగుతుందని ముఖ్యంగా లైటింగ్ రీసైక్లింగ్ మెటీరియల్‌ను ఉపయోగించి కూర్చోనేందుకు వీలుగా కుర్చీలను అమర్చాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆర్కే బీచ్‌లోని స్విమ్మింగ్ పూల్‌ను సందర్శించి పనులు పరిశీలించారు. వాల్ పెయింటింగ్ స్విమ్మింగ్ పూల్ ముందు ఉన్న రోడ్డు దీపాల అలంకరణలాంటి పనులు 15 రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు ఈ పర్యటనలో పర్యవేక్షకు ఇంజనీర్లు వినయ్ కుమార్, వేణుగోపాల్ కార్యనిర్వాహక ఇంజనీర్లు (స్మార్ట్ సిటీ) సుధాకర్ (త్రాగునీటి విభాగం) టియల్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## త్రైమాస కాలానికి కేవీబీ ఆర్థిక ఫలితాలు

విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

త్రైమాస కాలానికి ఆర్థిక ఫలితాలను ప్రకటించిన కరూర్ వైశ్యాబ్యాంక్ ప్రకటించింది. కరూర్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ జూన్ 30, 2023తో ముగిసిన మొదటి త్రైమాసికంలో వృద్ధి లాభదాయకత ఆస్తి నాణ్యత పరంగా స్థిరమైన పనితీరును ప్రదర్శించవచడం కొనసాగించగలిగామన్నారు. మొత్తం వ్యాపారం రూ. 1, 47, 671కోట్లు దాటిందని అన్ని వ్యాపార విభాగాల సమ్మిళిత వృద్ధి త్రైమాసికానికి రూ. 359కోట్ల నికర లాభాన్ని చేరుకున్నామన్నారు. మొత్తం వ్యాపారం ఇయర్ ఆన్ ఇయర్ 13.72శాతం వృద్ధి గత త్రైమాసంతో పోలిస్తే 4.88శాతం వృద్ధి సాధించిందన్నారు. డిపాజిట్లు 13.75 శాతం వృద్ధి గత త్రైమాసంతో పోలిస్తే 5.32 శాతం వృద్ధి నమోదయిందన్నారు. లోన్‌బుక్ ఇయర్ ఆన్ ఇయర్ 16.55శాతం వృద్ధి కాసా ఇయర్ ఆన్ ఇయర్ 16.55 శాతం వృద్ధి కసా రేషియో 32.89శాతంగా ఉందన్నారు. పీపీఓపీ ఇయర్ ఆన్ ఇయర్ 36.42 శాతం వృద్ధి ఎన్ఐఎం 4.19 శాతంగా ఉందన్నారు. ఇయర్‌ఆన్ ఇయర్ 34 బీపీఎస్ వృద్ధి ఇతర ఆదాయం ఇయర్ ఆన్ ఇయర్ 67.34శాతం వృద్ధి కాస్ట్ టు ఇన్‌కమ్ రేషియో ఈ త్రైమాసానికి 47.29 శాతంగా ఉందన్నారు.

## జోన్-2 సచివాలయం 67లో అక్రమ బడ్డీల ఏర్పాటు కథనంపై కదిలిన యంత్రాంగం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జోన్-2లో అక్రమంగా బడ్డీలను ఏర్పాటు చేసే మాఫియా వాళ్ళు ఎక్కువైయ్యారని సంబంధిత శాఖా అధికారులకు తెలియజేస్తూ ప్రభాతవార్త మంగళవారం జోన్-2 సచివాలయం 67లో అక్రమ బడ్డీల ఏర్పాటు పేరిట కథనం ప్రచురించడం జరిగింది. ముఖ్యంగా బడ్డీల మాఫియా జోన్-2, 67వ సచివాలయం, మధురవాడ, డాక్‌యార్డ్ కోలనీలో పెట్రేగిపోతున్నారని కథనంలో తెలియజేసారు. బాధితులు స్పందనలో ఫిర్యాదు చేసి అక్రమ బడ్డీను తొలగించాలని అధికారులను వేడుకొన్నట్టు కథనం ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి ప్రభాతవార్త తీసుకెళ్లింది. జీవీఎంసీ, జోన్-2, టౌన్ ప్లానింగ్ అధికార యంత్రాంగం కదిలింది. 67వ సచివాలయంలో అక్రమంగా నెలకొల్పి న బడ్డీని మంగళవారం తొలగించారు. అధికారులు స్పందించిన తీరుకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## మహిళా కమిటీ సభ్యుల పేర్లు ఖరారు చేసి నగర అధ్యక్షుడికి అందచేసిన ఈర్లె అనూరాధ

అనకాపల్లి, జూలై 17,ప్రభాతవార్త

అనకాపల్లి పార్టీ కార్యాలయంలో మహిళా కమిటి సభ్యుల పేర్లను ఖరారు చేసి అనకాపల్లి వైఎస్సార్‌సిపి జిల్లా అధ్యక్షుడికి ఖరారు చేసిన జాబితాను అనకాపల్లి వైసిపి జడ్పీటిసి ఈర్లె అనూరాధ అందచేసినట్టు తెలిపారు. ఇదిలా ఉండగా ఇటీవల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనిత సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డిని, వైఎస్ భారతమ్మపై చేసిన వ్యాఖ్యలపై విలేకరుల సమావేశంను నిర్వహించనున్నట్టు తెలిపారు.

## జగన్ పాలనలో అవినీతి ఆరోపణకు తావులేదు

7వ పేజీ తరువాయి

వినియోగం జరుగుతోందని ఎక్కడా ఎటువంటి ఆరోపణలకు ఆస్కారం లేకుండా సాగుతుందని అన్నారు రైతులు ఎన్నడూ లేనంత ధీమాగా మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, ఆసరాలేని వారంతా జగన్ ఎప్పటికీ సీఎం గానే ఉండాలని కోరుకుంటున్నారని చెప్పారు.

### టీడీపీని ఉత్పత్తి ఉద్యమాలు, హాస్యాస్పద ప్రదర్శనలు

ప్రతిపక్షం ప్రజల కోసం రపజల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు ఉద్యమిస్తాయని నిబద్ధతతో నిలబడే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని చెప్పారు. ఆంధ్ర టీడీపీలో మాత్రం విచిత్రమైన వాతావరనం కనిపిస్తోందని విఫలనేత చంద్రబాబు కోసం అంత్తఅ పోగవుతారని ఆయన ఊ అనగానే ఉత్పత్తిఉద్యమాలు, హాస్సాస్పద ప్రదర్శనలు చేస్తారని ఎద్దేవా చేశారు.

### అవకాశవాద రాజకీయాలకు మూల్యం చెల్లించక తప్పదు

ఢీల్లిలో తెలుగుదేశ పార్టీ నాయకులు ఎన్ని లాబీయింగులు చేసినా ఎన్డీయే కూటమి సమావేశానికి టీడీపీకి ఆహ్వానం రాలేదన్నారు. ఈ విషయంలోబిజెపీ లోకి పంపించిన కోవర్టులు శతవిధాల ప్రయత్నించి భంగపడ్డారని చెప్పారు. చంద్రబాబు తాను ఏ గట్టున ఉన్నాడో తెలియని పరిస్థితిలో కుమిలిపోతున్నారని ఏద్దేవా చేశారు తెలుగుదేశం పార్టీ అవకాశవాద రాజకీయాలకు ఎప్పటికైనా మూల్యం చెల్లించక తప్పదని చెప్పారు.

### విద్యుత్ విధానాలపై కేంద్ర ప్రశంస:

ఖజానాకు ఏటా 1500 కోట్లు నష్టం వాటిల్లేలా టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుడు చేసుకున్న విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సమీక్షించి తక్కువ ధరకు ఒప్పించినప్పుడు టీడీపీ నానా యాగీ చేసిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రా విధానాలను ప్రశంసిస్తూ మిగిలిన రాష్ట్రాలూ వాటిని అమలు చేయాలని తాజాగా కేంద్రం సూచించడం జగన్ ముందు చూపును మరోసారి తెలియజేప్పిందని విజయసాయిరెడ్డి అన్నారు.

## అచ్యుతాపురం మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమం

7వ పేజీ తరువాయి

అనుకుంటే మీ వలంటీర్ సచివాలయం సిబ్బందిని సంప్రదించి మంగళవారం సాయంత్రం 4 గంటలలోపు అప్లయ్ చేసుకోవాలని ఈ జగన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే, తేజ సమావేశంలో సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.


ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
మధురవాడ బ్రాంచి, గోదావరి కుంజ్, ఇ.నెం.2-100/8, ప్లాట్ నెం.HIG-282, మిథిలాపురి ఉడా కాలనీ, మధురవాడ, విశాఖపట్నం, ఆం.ప్ర-530041. ఫోన్: 0891-2560055. ఇ-మెయిల్: iob2196@iob.in

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నందలి రూల్ 8(6) / రూల్ 9(1) నిబంధనల ప్రకారం)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) / 9(1) లలోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తి అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారికి ఋణగ్రహీత : శ్రీ రమణ చంద, తండ్రి. శ్రీనివాస రావు చంద, ఫ్లాట్ నెం.జిఎఫ్-2, మంజునాథ్ టవర్స్, NGGO's లే-అవుట్, మిధిలాపురి ఉడా కాలనీ, మధురవాడ, విశాఖపట్నం-530048 వారు తేది.18.07.2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.12,77,710.83 పై (అక్షరాల పన్నెండు లక్షల డెబ్బై ఏడు వేల ఏడు వందల పది రూపాయల ఎనభై మూడు పైసలు మాత్రమే) కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి వారిచే లాంఛనాత్మక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/ఆధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై తేది.22.08.2023 న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

స్థిరాస్తి వివరములు

(దస్తావేజు నెం.2043/2013, తేది.30.03.2013 మధురవాడ ఎస్.ఆర్.ఓ ప్రకారం శ్రీ రమణ చంద, తండ్రి. శ్రీనివాస రావు చంద గారికి చెందిన ఆస్తి)

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ వారి పరిధిలోని, ఎస్.ఆర్.ఓ-మధురవాడ, మధురవాడ, NGGO's లే-అవుట్, మంజునాథ్ టవర్స్ వద్ద గల మొత్తం విస్తీర్ణం 765 చ॥గ॥లు లేదా 639.29 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న 37 చ॥గ॥లు విస్తీర్ణంతో గల గ్రౌండ్ ఫ్లోర్‌లోని 990 చ॥అ॥లు విస్తీర్ణం నందు ఫ్లాట్ నెం.జిఎఫ్-2 మరియు కామన్ ఏరియాతో కలిపి 80 చ॥అ॥లు కార్ పార్కింగ్‌తో కలదు. ఫ్లాట్ నెం.జి.ఎఫ్-2 యొక్క హద్దులు : తూర్పు : ఓపెన్ స్పేస్, దక్షిణం : ఓపెన్ స్పేస్, పడమర : కారిడార్ & ఫ్లాట్ నెం.జి.ఎఫ్-3, ఉత్తరం : ఫ్లాట్ నెం.జి.ఎఫ్-1. మంజునాథ్ టవర్స్ యొక్క హద్దులు : తూర్పు : 40 అ॥ల రోడ్డు, దక్షిణం : 30 అ॥ల రోడ్డు, పడమర : ఎ. ఉమా మహేశ్వర రావు & ఇతరులకు చెందిన ఖాళీ స్థలం, ఉత్తరం : 24 అ॥ల రోడ్డు.

రిజర్వు ధర రూ.37,40,000/- ధరావత్తు : రూ.3,74,000/-

1) స్థానిక ప్రభుత్వ సంస్థలకు చెల్లించవలసిన బకాయిలు (ఆస్తి పన్ను, నీటి పన్ను, విద్యుత్ బిల్లులు మొదలగునవి) బ్యాంకు వారికి తెలియదు.
2) ధరావత్తు జమచేయు విధానము : E-Auction SARFAESI "ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, మధురవాడ బ్రాంచ్," అకౌంట్ నెం.219602000002222. IFSC కోడ్ : IOBA0002196 బ్యాంకు యొక్క ఖాతానకు బదిలీ చేయగలరు.
3) "చట్టబద్ధ బకాయిల కన్నా బ్యాంకు వారి యొక్క బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది. బిడ్ పెంపుదల : రూ.50,000/-, ఆస్తుల తనిఖీ కొరకు తేది.19.07.2023 నుండి 21.08.2023 వరకు (ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు) ఇ.ఎమ్.డి.తో పాటు బిడ్‌ను ఆన్‌లైన్‌లో సమర్పించుటకు తేది.19.07.2023, ఉ॥10 గం॥ల నుండి ప్రారంభమవుతుంది. ఇ.ఎమ్.డి తో పాటు బిడ్ కొరకు ఆన్‌లైన్ దరఖాస్తును సమర్పించడానికి చివరి తేది : 21.08.2023. ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం : తేది.22.08.2023 న ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు అమ్మకం https://www.mstcecommerce.com/auctionhome/ibapi ప్లాట్ ఫారం వద్ద వేలం ముగించునంతవరకు చివరి వరకు చివరి 10 నిమిషాలు అపరిమిత పొడిగింపుతో.
4) విక్రయానికి సంబంధించిన పూర్తి వివరములు, నిబంధనలు మరియు షరతుల కొరకు దయచేసి సర్వీస్ ప్రొవైడర్ వెబ్ సైట్ లో అందించిన లింకును చూడగలరు: (1) https://www.ibapi.in (2) https://eprocure.gov.in/epublish/app లేదా బ్యాంక్ యొక్క వెబ్ సైట్ www.iob.in. తదుపరి వివరాల కొరకు దయచేసి సంప్రదించండి: "ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్., మధురవాడ బ్రాంచ్, డి.నెం. 2-100/8, ప్లాట్ నెం.HIG-282, 100 అ॥ల రోడ్డు, మిధిలాపురి ఉడా కాలనీ, మధురవాడ, విశాఖపట్నం-530041. ఫోన్: 0891-2560055.

తేది : 18.07.2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్



ప్రభాత వార్త
రిపోర్టర్లు కావలెను
విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.
అభ్యర్థులకు కావలసిన అర్హతలు
— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన
రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు
పెందుర్తి, గాజువాక, సబ్బవరం, అనకాపల్లి రూరల్, దేవరాపల్లి, కోటపాడు, బుచ్చియ్యపేట
అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 26-07-2023 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.
'వార్త' కార్యాలయము
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ : 8500297996

## భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సమావేశం



భీమునిపట్నం, జూలై 18, ప్రభాతవార్త

భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజ రాపు అచ్చం నాయుడు ఆదేశాలను సారం భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు అధ్యక్షతన రాష్ట్ర పార్టీ నియమించిన ట్రైనర్లచే ఇంటిగ్రేటెడ్ సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో ఉన్న క్లస్టర్ ఇంచార్జిలు యూనిట్ ఇన్చార్జిలు బూత్ ఇన్‌చార్జులకు ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించి ఓటర్ వెరిఫికేషన్ హౌస్ మ్యాపింగ్ టెలిగ్రామ్ బాట్ ఐటిడిపి ఆర్‌టిఎస్ ప్రోగ్రాంలపై రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నుండి వచ్చిన ట్రైనర్లు మహమ్మద్ గౌస్ తరుణ్ ఆదిత్యల టీం తో ట్రైనింగ్ ఇప్పించి టెలిగ్రామ్ బాట్‌లో రిజిస్ట్రేషన్లు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు భీమిలి నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణ కొరకు నియమించుకున్న బిఎల్ఎ బూత్ లెవెల్ ఏజెంట్లు ఓటర్ వెరిఫికేషన్‌లో నియోజకవర్గ ఎన్నికల అధికారి నియమించిన బిఎల్ఓ బూత్ లెవెల్ ఆఫీసర్‌లతో కలిసి ఓటరు వెరిఫికేషన్‌లో పాల్గొని హౌస్ మ్యాపింగ్ చేసుకొని ఓటర్ వారి ఓటు హక్కును స్వేచ్ఛ స్వతంత్రాలతో వాడుకునే విధంగా ఓటర్ లిస్టులను తయారు చేసుకోవడానికి సహకరించి దొంగ ఓట్లు లేకుండా చేయాలని తెలియజేయడం జరిగింది. అలాగే రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఇచ్చినటువంటి కార్యక్రమాలను తూచా తప్పకుండా ప్రతి ఒక్క కార్యకర్త తమసొంత పనిలా భావించి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు భీమిలి నియోజకవర్గ పరిశీలకులు కొట్ని బాలాజీ, రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు, భీమిలి రూరల్ పార్టీ అధ్యక్షులు డిఏఎన్ రాజు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మొల్లి లక్ష్మణరావు, గొల్లంగి ఆనందబాబు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి, రాష్ట్ర టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ, రాష్ట్ర యువత అధికార ప్రతినిధి సతివాడ శంకర్రావు, విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బోయి వెంకటరమణ, విశాఖ పార్లమెంట్ అధికార ప్రతినిధి దాసరి శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు ఎక్స్ జెడ్పిటిసి సరగడ అప్పారావు, జీవీఎంసీ నాలుగో వార్డ్ అధ్యక్షులు పాసి నర్సింగ్ రావు, 8వ వార్డు అధ్యక్షులు చెట్టుపల్లి గోపి, 98వ వార్డు అధ్యక్షులు పంచదారల శ్రీనివాస్, వానరాసి అప్పలరాజు, విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు గన్రెడ్డి రమేష్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, విశాఖ పార్లమెంట్ సెక్రటరీ నాగోతి సూర్యప్రకాష్, బోడేపూడి దొరబాబు, విశాఖ పార్లమెంట్ మహిళా కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మోటూరి కనకరత్నం తదితర యూనిట్ ఇన్చార్జులు బూత్ ఇన్‌చార్జిలు ముఖ్య నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నం



చింతపల్లి, జూలై 18, ప్రభాతవార్త

సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నం చెస్తున్నాయని, అందుకే అదే పనిగా గత కొన్ని రోజులుగా వాలంటీర్లపై ప్రతి పక్షాలు నిందారోపణలు చేస్తున్నాయని చింతపల్లి వైఎస్ఆర్ పార్టీ మండల అధ్యక్షులు మోరి రవి అన్నారు. మంగళవారం ఆయన స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజల చెంతకు చేర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి వాలంటరీల ద్వారా ప్రభుత్వ సేవలు అందిస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పడక ముందు ప్రజలు తమ అర్జీలను నమోదు చేయించుకునేందుకు మీ సేవ కేంద్రాలకు వెళ్లి అర్జీలను నమోదు చేయించుకుని మరలా వాటిని పట్టుకొని సంబంధిత శాఖ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి ప్రదక్షిణలు చేయవలసి వచ్చేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ వలన ప్రజలు ఆ దుస్థితి నుండి విముక్తి పొందారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు 540 సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు తమకు కావలసిన సేవలను వాలంటీర్ల ద్వారా పొందుతున్నారన్నారు. ఆన్‌లైన్ సమాచారం మేరకు సచివాలయ వ్యవస్థ ఏర్పడి ప్రజలకు వాలంటీర్ల ద్వారా ఇప్పటివరకు మూడు కోట్ల 65 లక్షలకు పైగా ప్రభుత్వ సేవలు అందించబడ్డాయని, వైకాపా పరిపాలనలో ఇది మరువలేని ఘట్టమన్నారు. ప్రజల చెంతకు ప్రభుత్వ సేవలు అందడం ఇష్టం లేని ప్రతిపక్షాలు నేడు సచివాలయ, వాలంటరీ వ్యవస్థపై దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. దీని వెనక సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేసి మరల మీసేవ కేంద్రాలను ప్రోత్సహించాలనే కుట్ర దాగి ఉందన్నారు. అదే జరిగితే ప్రజలకు ప్రభుత్వ సేవలు దూరమవ్వడమే కాక ప్రజల వ్యక్తిగత దుర్వినియోగం అయ్యేందుకు అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఆధార్ లింక్ ప్రక్రియతో ప్రజల బ్యాంక్ అకౌంట్స్, పాన్ కార్డ్, గ్యాస్, భూములు, స్థిరస్తులు, విద్యా ఉద్యోగం వంటి అనేక విషయాలలో ఇప్పటికే ప్రజల వ్యక్తిగత సమాచారం ఆధార్ కార్డుతో అనుసంధానం చేయడం జరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థ రద్దయి మీసేవ కేంద్రాలు తెరుచుకున్నట్లయితే ప్రభుత్వ సేవలు ప్రజలకు దూరం అవడమే కాక, ప్రజలు తమ అర్జీలను నమోదు చేసుకునేందుకు తీసుకువెళ్లిన సంబంధిత పత్రాల సమాచారం దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందన్నారు. ప్రతిపక్షాల నిందారోపణలను ప్రజలు గ్రహిస్తున్నారని, రానున్న ఎన్నికలలో ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెప్పనున్నారని ఆయనన్నారు.



## దేవీపట్నం మండలం వైఎస్సార్సీపి యూత్ అధ్యక్షుడిగా కోసు లక్ష్మణ్

దేవీపట్నం, జూలై 18, ప్రభాతవార్త

దేవీపట్నం మండలం ఇందుకూరు గ్రామానికి చెందిన సర్పంచ్ కోసు లక్ష్మణ్ ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మండల యూత్ అధ్యక్షునిగా నియమించడంపై దేవీపట్నం ఎంపీపీ కుంజం మురళి జెకెపిఎస్ అధ్యక్షుడు కందుల బాబ్జి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.

## కాఫీ పల్పింగ్ యూనిట్ నిర్మాణాలను పరిశీలించిన ఐటిడిఏ పిఓ

### నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు

గూడెంకొత్తవీధి, జూలై 18, ప్రభాతవార్త



మండల కేంద్రంలో సుమారు 40 లక్షల పాడేరు ఐటిడిఏ నిధులతో నిర్మిస్తున్న ఏకో కాఫీ పల్పింగ్ యూనిట్ నిర్మాణ దశను మంగళవారం పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 4 ఎకరాలలో నిర్మిస్తున్న ఏకో కాఫీ పల్పింగ్ యూనిట్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి మిషనరీ ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు. కాఫీ పల్పింగ్ యూనిట్ నిర్మాణాలను మండల తహశీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినులకు తరగతిగదిలో పాఠం బోధించారు. మెను సక్రమంగా అమలుజరుగుతున్నదా అని విద్యార్థినులకు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎల్వీఎస్ ప్రసాద్, డీటీ కుమార స్వామి, ఆర్ఐ మహదేవ్, ప్రధానోపాధ్యాయుడు ముక్కులి గణేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ శాసనసభ్యులు ఎంవివి సత్యనారాయణ వర్ధంతి

### నివాళులర్పించిన టీఎన్టీయుసి పాడేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అని శెట్టి చిరంజీవి



గూడెంకొత్తవీధి, జూలై 18, ప్రభాతవార్త

మండలంలో మాజీ శాసనసభ్యులు స్వర్గీయ ఎంవివి సత్య నారాయణ 16వ వర్ధంతిని స్థానిక తెలుగుదేశం పార్టీ టిఎన్ఎస్ ఎఫ్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిఎన్టి యుసి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అనిశెట్టి చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్ ఆధ్వర్యంలో మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా టిఎన్ ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణ్, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు గుంట బుజ్జిబాబు, బూత్ కన్వీనర్ గెమ్మెలి మల్లేష్, కొర్ర రాంబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ధృవపత్రాలు మంజూరు 1,7353, పంపిణీ 8,928 : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూలై18, ప్రభాతవార్త

మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 8,928 ధృవపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 14 మండలాల పరిధిలోని 23 సచివాలయాల్లో జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. 19,499 గృహాల నుంచి వాలంటీర్ల యాప్‌లో వివిధ సర్టిఫికెట్ల కోసం 20,338 వినతులు రాగా, 21,417 టోకెన్లు నమోదు చేయడం జరిగింది. 17,353 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరిగిందని, అందులో 8,928 సర్టిఫికెట్లు పంపిణీ చేశామని, 27 దరఖాస్తులు తిరస్కరణకు గురి కాగా మిగిలిన సర్టిఫికెట్లు రానున్న రెండు, మూడు రోజుల్లో వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయటం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

## పాదయాత్రకు అనుమతి ఇవ్వండి...

నక్కపల్లి, జూలై 18, ప్రభాతవార్త



ఔషధ పరిశ్రమ వ్యర్ధ జలాలను సముద్రంలోనికి విడిచి పెట్టేందుకు అదనంగా వేస్తున్న పైప్ లైన్లు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన ధర్నా 600 రోజులకు చేరిందని, దాని పురస్కరించుకొని మత్స్యకార గ్రామాల్లో చేపట్టే పాదయాత్రకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ సోమవారం ఆందోళనకారులు మండల స్థాయి అధికారులను కోరారు. మత్స్యకార నాయకులు పిక్కి స్వామి, మాజీ ఎంపీటీసీ తాతీలుతోపాటు పలువురు నక్కపల్లి ఇన్ తహశీల్దార్ సీఐ నారాయణరావు, ఎస్సై సత్యనారాయణ లకు వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. రాజయ్యపేట నుంచి అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు 200 మందితో పాదయాత్ర నిర్వహించనున్నామని ఆ పాదయాత్రకు అనుమతులు మంజూరు చేయాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈనెల 30న పాదయాత్ర మొదలై 31వ తేదీ ఉదయానికి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని స్పందన ద్వారా ఈ ప్రాంతంలో మత్స్యకారులకు జరుగుతున్న అన్యాయాన్ని తెలియజేసేందుకు ఈ పాదయాత్ర చేపట్టనున్నామని వారికి వివరించారు.

## ఘనంగా సత్యనారాయణ వర్ధంతి



గొలుగొండ, జూలై 18, ప్రభాతవార్త

దివంగత మాజీ ఎమ్మెల్యే ఎంవివి సత్యనారాయణ సేవలు మరువలేవని పలువురు పేర్కొన్నారు. ఎంవివి సత్యనారాయణ 16వ వర్ధంతిని మంగళ వారం గొలుగొండ మండలం సిహెచ్.నాగాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఎంవివి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఈ ప్రాంతానికి ఎంవివి చేసిన మేలు చాలా ఉందన్నారు. నాగాపురం గ్రామానికి బ్రిడ్జి తెచ్చిన ఘనత ఆయనదేనని కొనియాడారు. అంతేకాకుండా గ్రామంలో సిసి రోడ్లు, వాటర్ ట్యాంకు కూడా నిర్మించారన్నారు. ఆయన భౌతికంగా లేకపోయినా ఈ ప్రాంతీయుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. నాగాపురం మాజీ సర్పంచ్ కొలగాన రామారావు, టీడీపీ సీనియర్ నాయకులు బప్పన ప్రసాద్, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధ్యాయ ఖాళీల భర్తీలో మైదాన ప్రాంత నిబంధనలు కాకుండా కొంత మినహాయింపు ఇవ్వాలి

ఎటపాక, జూలై 18, ప్రభాతవార్త




మండల పరిధిలోని ఎటపాక గ్రామంలో మంగళవారం మండల అధ్యక్షులు కాకరాజు ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏ.టి.ఏ రాష్ట్ర నాయకులు పూసం శ్రీను ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో విద్యావ్యవస్థ కుంటుపడుతుందని అన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్ ఫ్లెష్ రేఖలైజేషన్ వలన అనేక పోస్టులను కుదించడం జరిగిందని అందువలన అనేక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మిగిలిపోయాయని అన్నారు. 20 నుండి 30 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఒకే ఉపాధ్యాయుడు అంతమందికి అన్ని తరగతులను సబ్జెక్టులను బోధించడం చాలా కష్టమైన పని అని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థుల జీవన విధానం ఆ పరిసరాల ప్రభావాన్ని బట్టి వారి ప్రగతి వారి తల్లిదండ్రుల అక్షరాస్యత స్థితిని బట్టి అనేక విషయాలలో వెనుకబడి ఉంటారు. అంతేకాకుండా భాషాపరంగా కూడా ఆదివాసి విద్యార్థుల ప్రగతిపై ప్రభావం చూపుతుంది. మైదాన ప్రాంతానికి ఏజెన్సీ ప్రాంతానికి ఒకే రకమైన నిబంధనలతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం వలన ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న పాఠశాలల ఉపాధ్యాయ పోస్టులు రద్దు అయి, ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మిగిలిపోయి విద్యా వ్యవస్థకు చాలా నష్టం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాన్ని ప్రత్యేకమైనదిగా గుర్తించి ఏజెన్సీ డీఎస్సీ ద్వారా 20 మంది విద్యార్థులు ఉన్న ప్రతి పాఠశాలకి ఇద్దరు ఉపాధ్యాయులు కచ్చితంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వెదుళ్ళ కొండ గ్రామంలో తాటాకుల ఇల్లు దగ్ధం



అడ్డతీగల, జూలై18, ప్రభాతవార్త

అడ్డతీగల మండలం రాయపల్లి పంచాయితీ పరిధిలోగల వెదుళ్ళకొండ గ్రామంలో సోమవారం సాయంత్రం తాటాకుల ఇల్లు దగ్ధమైంది. వెదుళ్ళ కొండ గ్రామంలో నివాసం ఉంటున్న మడకం మల్లేశ్వరి తాటాకుల ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ చెదల విశ్వనాథం, ఎంపీటీసీ సతీష్, వైఎస్ఆర్సిపి స్టేట్ బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ బత్తుల సత్యనారాయణలు తక్షణమే స్పందించి పంచాయితీ సెక్రెటరీ, వీఆర్వో దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అనంత బాబు ఎమ్మెల్యే ధనలక్ష్మిల ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి ఏపీఆర్‌డిసి డైరెక్టర్ బత్తుల సత్యనారాయణ ఎంపీటీసీ సతీష్ ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం నుండి అన్ని రకాల సహాయం అందేలా చర్యలు తీసుకునేలా అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెదల విశ్వనాథం, ఎంపీటీసీ సతీష్, ఏపీఆర్డిసి డైరెక్టర్ బత్తుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనానికి మరమ్మతులు చేపట్టండి : ఎస్ఎఫ్ఐ డిమాండ్



అరకులోయ, జూలై 18, ప్రభాతవార్త

అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం మరమ్మతులకు గురై స్లాబ్ పెచ్చులు ఊడి పడుతున్నాయని, తక్షణమే కళాశాల భవనానికి మరమ్మత్తులు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ మంగళవారం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎస్. ఐసుబాబు విలేకరులతో మాట్లాడుతూ అరకులోయ డిగ్రీ కళాశాలలో తరగతులు జరుగుతున్న సమయంలోనే స్లాబ్ పెచ్చులు పడ్డాయని తెలిపారు. ఈ సంఘటనలో అదృష్టవశాత్తు విద్యార్థులు ప్రమాదం నుండి బయటపడ్డారన్నారు. మరమతులకు గురైన కళాశాలలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక విద్యార్థులు భయాందోళన చెందుతున్నారని చెప్పారు. అరకలోయలో గత రెండు రోజులు నుంచి భారీ వర్షాలు పడుతున్నాయని, దీని వలన గోడలు తడిసి పోయి క్లాసులు జరుగుతున్న సమయంలో పైచ్చులు ఊడి పడుతున్నాయని తెలిపారు. కళాశాలకు వెళ్లాలంటే విద్యార్థులు భయపడుతున్నారని, వెంటనే సంబంధిత శాఖా అధికారులు స్పందించి, కళాశాల భవనానికి మరమ్మత్తులు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు డిమాండ్ చేశారు. గతంలో అధికారులకు ఈ సమస్యలపై మీద ఫిర్యాదు చేసినప్పటికీ నేటి వరకు స్పందించలేదన్నారు. సుమారు 1600 మంది పైగా విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారని వారంతా కళాశాలలో నెలకొన్న పలు సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. డిగ్రీ కళాశాలలో నెలకొన్న సమస్యలపై పాలకులు ప్రత్యేక దృష్టి సారించి పార్టీ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ, విద్యార్థులు విజ్ఞప్తి చేశారు.

## వారపు సంతలో జనసేన భారీ ర్యాలీ

పాడేరు, జూలై 18, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం భారీ వర్షానికి సైతం చెక్కుచెదరని సంకల్పబలం జన సైనికుల సొంతం పాడేరు నియోజకవర్గ జనసేన పార్టీ తరుపున గిరిజన సమస్యలపై ప్రభుత్వానికి కరపత్రంతో ప్రశ్నించే విదంగా జి.మాడుగుల మండల కేంద్రం నుంచి సంతబయలు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జనసైనికులు, జనసేనపార్టీ నాయకులు గత మూడు రోజుల క్రితం నుంచి అరకు పార్లమెంట్ జనసేనపార్టీ ఇన్‌చార్జ్ డా.వంపూరు గంగులయ్య ఆదేశాల మేరకు మండల నాయకులు గ్రామ పర్యటన చేస్తూ వాస్తవ రాజకీయ ద్వంద విధానాలపై గిరిజన వ్యతిరేక విధానాలపై ప్రజలకు చైతన్య పరుస్తూ ఈ రోజు భారీ ర్యాలీ నిర్వహించారు. ఒక వైపు ఎడతెరిపిలేని వర్షం పడుతుండగా ఇంకోవైపు ఉరకలు వేసే ఉత్సహంతో జై పవన్ కళ్యాణ్, జై గంగులయ్య అంటూ నినాదాలు చేస్తూ ప్రస్తుత రాష్ట్ర పరిస్థితిపై వ్యంగ్యంగా పాలన అంటే ఇదేనా? వైసీపీ ప్రభుత్వ తీరు ఇదేనా అంటూ సూటిగా ప్రశ్నించారు. మండలంలో నుర్మతి జంక్షన్ నుంచి మొదలు కొని సంతబయలు వరకు బైక్స్, ఆటో రిక్షా ర్యాలీ చేస్తూ జగన్ పోవాలి.. పవన్ రావాలి.. వారాహి వచ్చే వైసీపీ పోయే అంటూ నినదిస్తూ సంత ప్రధాన కూడలిలో గిరిజన ప్రజలనుద్దేశించి మండల నాయకులు ప్రసంగించారు. ఈ ర్యాలీలో మాట్లాడిన జనసేనపార్టీ ఇన్‌చార్జ్ వంపూరు గంగులయ్య ప్రభుత్వ విధానాలపై తీవ్రస్థాయిలో విమర్శించారు. యువతలో ఎంత వ్యతిరేకత లేకపోతే ఒక ప్రభుత్వ విధానాలపై ఇంతటి ద్వేషం పెంచుకుంటారు గిరిజన ప్రజాప్రతినిధులు ఈ తరానికి బానిసత్వం సంపదగా ఇద్దామనుకుంటున్నారు. మీ గిరిజన జాతిపైన మీకున్న చిత్తశుద్ధి కారణంగా జివో నెం.3 కోల్పోయాం... గిరిజన హక్కులు కోల్పోయాం.. ఇంకా చివరికి మీ చేతగాని తనం వల్ల ఇవ్వాళ గిరిజన అస్తిత్వం కోల్పోయే పరిస్థితికొచ్చేశాం మీ నాయకత్వ తీరు ఇలావుంది అంటూ ఎద్దేవా చేశారు. ఈ ర్యాలీ విజయవంతానికి శక్తివంచన లేకుండా కృషి చేసిన జి.మాడుగుల మండల అధ్యక్షులు మసాడి భీమన్న,లీగల్ అడ్వైజర్ కిల్లో రాజన్, కార్యనిర్వహణ అధ్యక్షులు తాంగుల రమేష్, తల్లే త్రిమూర్తి, మండల నాయకులు కొర్ర భానుప్రసాద్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ర్యాలీలో ప్రధాన కార్యదర్శి గొంది మురళి, మస్తాన్, పవన్ కళ్యాణ్, పాడేరు మండల అధ్యక్షులు నందోలి మురళీకృష్ణ, అశోక్, చింతపల్లి మండల నాయకులు బుజ్జిబాబు, ఫునిత్, స్వామి తదితర ముఖ్య నాయకులు అశేష సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష

ముంచంగిపుట్టు, జూలై 18, ప్రభాతవార్త




ముంచంగిపుట్టు మండలం, జర్జుల, వనుగుమ్మ, గ్రామ సచివాలయల పరిధిలో జరిగిన జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమంలో మండల ఎంపీడీవో మండల తహశీల్దార్, మండల ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో గతవారం రోజులుగా గ్రామంలో గల ప్రతి ఇంటికి వాలంటీర్లు, గృహ సారథులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు అంతా కలిసి వెళ్లి కుటుంబంలో గల ప్రతి సభ్యుడిని కలిసి వారికి ఏదైనా సమస్యలు ఉంటే అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం అందజేస్తున్న 11 సేవలలో భాగంగా ఆర్జీ పెట్టుకున్న లబ్ధిదారులకు నేడు అధికారులు, ప్రజాప్రతినిధులు సమక్షంలో సంబంధిత ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాంగి మల్లికార్జున, మండల ఉపాధ్యక్షురాలు సిరగం భాగ్యవతి, ఎంపీటీసీ, కమలా, స్థానిక సర్పంచులు, డి.పోర్తిమ, మిల్కీ, వైసిపి సీనియర్ నాయకులు అరబీరు జగబందు, తిరుపతి రావు, అర్జున్, మండల జేసిఎస్ కన్వీనర్ కొండలరావు, యువ నాయకులు, దేవా, దాసు, పద్మా రెడ్డి రాంప్రసాద్, త్రినాధ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గృహసారథులు, కన్వీనర్లు, గ్రామ వాలంటీర్, సచివాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధృవపత్రాల ద్వారా లబ్ధి పొందండి

పాడేరు, జూలై18, ప్రభాతవార్త

అర్హులందరికీ లబ్ధి కల్పించాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయమని, అర్హత కలిగిన ఏ ఒక్కరూ సంక్షేమ ఫలాలకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతోనే అవసరమైన ధృవపత్రాలు జారీకి జగనన్న సురక్ష ప్రారంభించారని మండల ప్రత్యేకాధికారి, డిపిఆర్ఓ గోవింద రాజులు స్పష్టం చేశారు. మంగళవారం జి.మాడుగుల మండలం కె.కోడాపల్లి, జి.మాడుగుల-2 (సాడేకు) సచివాలయాల ఫరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో డిపిఆర్ఓ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న సురక్ష పథకం ద్వారా అవసరమైన ధృవపత్రాలు జారీ చేయాలని, తద్వారా అర్హులందరికీ పథకాల లబ్ధి చేకూర్చాలని కోరారు. ఇదివరకు ధృవపత్రాల కోసం అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి తిరిగేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా వాలంటీర్లే ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని అవసరమైన ధృవపత్రాల జారీకి చర్యలు తీసుకుంటున్నారని, ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**1,749 ధృవపత్రాలు మంజూరు- 1,151 పంపిణీ**

వాలంటీర్ల ఆసక్తి, మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది ప్రత్యేక చొరవ వల్ల జి.మాడుగుల మండలంలో మంగళవారం జరిగిన కె.కోడాపల్లి, జి.మాడుగుల-2 (సాడేకు) సచివాలయాల ఫరిధిలో 1,749 ధృవపత్రాలు జారీ చేయటం జరిగింది. అందులో 1,151 ధృవపత్రాలు పంపిణీ చేయటం జరిగింది. నాలుగు దరఖాస్తులు తిరస్కరణకు గురి కాగా మిగిలిన 594 ధృవపత్రాలు వాలంటీర్ల ద్వారా లబ్దిదారుల ఇంటికే పంపించటం జరుగుతుంది. ఈ కార్యక్రమాలలో తహశీల్దార్ అప్పలస్వామి, ఎంపిడిఓ సిహెచ్.చంద్ర శేఖర్, కె.కోడాపల్లి, సాకేదు సర్పంచ్లు ఎం.చిలకమ్మ, కె.రాం బాబు, వైస్ ఎంపిపి సత్యనారాయణ, ఇతర సర్పంచ్లు కె.కొండబాబు, ఎంపిటిసిలు, సన్యాసిదొర, జేఎస్ఎస్ ఇన్‌చార్జ్ లెంకల కళ్యాణ్, ఐసిడిఎస్, వెలుగు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్లో వికసించిన బ్రహ్మ కమలం



ముంచంగిపుట్టు, జూలై 18, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల ప్రముఖ కిరాణా వ్యాపారి బోనం రవికుమార్ ఇంటి పెరటి ఆవరణలో మంగళవారం రాత్రి బ్రహ్మ కమలం వికసించి కనువిందు చేసింది. ఈ బ్రహ్మ కమలం మొక్కను ఏడాది క్రితం మైదాన ప్రాంతం నుండి తీసుకువచ్చి తమ పెరట్లో వేసా మని ఏడాది తర్వాత మంగళవారం బ్రహ్మ కమలం వికసించడం తమకు ఎంతో ఆనందదాయకమని బోనం రవికుమార్ స్వాతి స్వరూపిణి వారు ఆనందం వ్యక్తం చేశారు.

## అన్నవరంలో వంగవీటి రంగా విగ్రహ ఆవిష్కరణ



చోడవరం, జూలై 18, ప్రభాతవార్త

చోడవరం దారి అన్నవరంలో మంగళవారం సాయంత్రం స్వర్గీయ వంగవీటి మోహన్రంగా విగ్రహాన్ని ప్రభుత్వ విప్పు స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోహన్ రంగ అందించిన సేవలను సామాజిక అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంపలి ఆనందేశ్వరరావు, డేవిడ్, బత్తుల తాతయ్య బాబు, పుల్లేటి వెంకటేష్, దేవరపల్లి సత్య, దాన్నిన వెంకటరావు అధిక సంఖ్యలో కాపు యువ నాయకులు పాల్గొన్నారు.

## వంగవీటి రాధాను కలిసిన పలువురు నాయకులు

నక్కపల్లి, జూలై 18, ప్రభాతవార్త



దివంగత నేత వంగవీటి మోహన్ రంగా తనయుడు రాధా అనకాపల్లి జిల్లా చోడవరంలో జరిగే ఒక కార్యక్రమానికి పాల్గొనందుకు వెళుతుండగా నక్కపల్లి వద్ద కొద్దిసేపు ఆగారు. సోమవారం ఆయన ఈ రహదారి మీదుగా వెళుతున్నట్లు సమాచారం రావడంతో కాపు సంఘం నాయకులు ఆయన కలిశారు. ఆయన కలిసిన వారిలో కోసూరు శ్రీనివాసరావు, కర్రీ వెంకట సత్యనారాయణ, పోలనాటి నానాజీ, మీగడ సత్యనారాయణమూర్తి, దేవవరపు లోవరాజు, అల్లాడ రాము, రాము ముద్ద త్రినాధరావు, మీసాల బాబులు తదితరులు ఉన్నారు.

## సిఐ నారాయణరావును సత్కరించిన టోల్ ప్లాజా సిబ్బంది



### ఆ అధికారి ఎక్కడున్నా గుర్తింపే ఏజీఎం

నక్కపల్లి, జూలై 18, ప్రభాతవార్త

నక్కపల్లి సర్కిల్లో ఉత్తమ సేవలందించి బదిలీపై వెళ్తున్న సిఐ నారాయణరావును వేంపాడు కాగిత టోల్ ప్లాజా సిబ్బంది సోమవారం సిఐ కార్యాలయంలో సత్కరించారు సీఐ నారాయణరావు ఏ ప్రాంతంలో పనిచేసిన ఆ ప్రాంతానికి గుర్తింపు తెచ్చే వ్యక్తిని, అటువంటి వ్యక్తిని సమాజం ఎప్పుడు మర్చిపోదని టోల్ ప్లాజా ఏజీఎం రాజేష్, మేనేజర్ కృష్ణులు సంయుక్తంగా అన్నారు. ఆయనను సత్కరించిన వారిలో ఐఎంటి మేనేజర్ సత్యనారాయణ ఉన్నారు.

## గ్రీన్ మిలీనియం కార్యక్రమం ద్వారా మొక్కల పంపిణీ



ఎస్.రాయవరం, జూలై 18, ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఎస్.రాయవరం వెలుగు కార్యాలయం వద్ద గ్రీన్ మిలీనియం లో భాగంగా డ్వాక్రా మహిళలతో లక్ష మొక్కలు నాటించే కార్యక్రమాన్ని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి అనేది మానవ మనుగడకు ఎంతో ముఖ్యమైనదని పచ్చని పల్లెలు ప్రగతికి సోపానాలుగా అభివర్ధిస్తారని కావున ప్రభుత్వం గ్రీన్ మిలీనియం కార్యక్రమం ద్వారా ప్రతీ గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం రూపొందించినదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలకు సుమారు 5670 మొక్కలను పంపిణీ చేశారు. వెలుగు ఏపిఎం జి.శివ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతీ డ్వాక్రా మహిళా మొక్కలు నాటి పర్యావరణానికి కృషి చేయాలని ప్రతీ ఒక్కరికి కొబ్బరి, మామిడి, జీడి మామిడి, జామ, నిమ్మ మొక్కలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీ నిధి మేనేజర్, ఎల్‌సి, సిసిలు, ప్రజా ప్రతినిధులు విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి సర్కిల్ సీఐగా అప్పన్నబాబు



ఎస్.రాయవరం, జూలై 18, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంటాడ అప్పన్న బాబు నియమితులయ్యారు. అల్లూరి జిల్లా ఎస్పీ కార్యాలయంలో డిసిఆర్బిలో ఉన్న అప్పన బాబును విశాఖపట్నం రేంజ్ డిఐజి నక్కపల్లి సర్కిల్‌కు బదిలీ చేశారు. నక్కపల్లి సిఐగా ఇప్పటివరకు విధులు నిర్వహించిన వంపూరి నారాయణను అల్లూరి జిల్లాకు బదిలీ చేశారు. అప్పన్నబాబు గతంలో నక్కపల్లి సర్కిల్ ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ ఎస్ఐగా పనిచేసిన అనుభవం ఉంది. ఈ మేరకు అప్పన్న బాబు బుధవారం సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టనున్నారు.

## ఉద్దండపురం జంక్షన్‌లో విద్యుత్ కాంతులు



నక్కపల్లి, జూలై 18, ప్రభాతవార్త

తరచు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా మండలంలోని ఉద్దండపురం జంక్షన్ వద్ద విద్యుత్తు లైట్లను ఏర్పాటు చేశారు. నర్సీపట్నం ఏఎస్పి ఆదేశాల మేరకు సోమవారం సిఐ వి.నారాయణరావు ఆధ్వర్యంలో ఎస్సై జి.శిరీష ఉద్దండపురం నాలుగు రోడ్ల సెంటర్ వద్ద విద్యుత్తు లైట్లను ఏర్పాటు చేశారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తే ఎటువంటి పరిస్థితులైన ఎదుర్కోవడానికి అవకాశం ఉంటాదని ఎస్సై శిరీష సోమవారం తెలిపారు.



మండలంలోని పెద్దతీనార్ల గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మొక్కలను పంపిణీ చేస్తున్న ఆ గ్రామ ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు ఉన్న దృశ్యం.... (నక్కపల్లి ప్రభాతవార్త)

# జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ పరిష్కారంలో సత్యసాయి జిల్లాకు ప్రథమ స్థానం

**శ్రీసత్యసాయిజిల్లా, జూలై 18, ప్రభాతవార్త ప్రతినిధి:** జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష కార్యక్రమాలను శ్రీసత్యసాయి జిల్లా నందు చాలా చక్కగా అమలు చేస్తున్నారని, రాష్ట్ర స్థాయిలో కూడా జిల్లా పనితీరు ప్రథమ స్థానంలో ఉండడం హర్షణీయమని జిల్లా స్పెషల్ ఆఫీసర్,



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి కె.వి.ఎన్.చక్రధర్ బాబు

ఏపి జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్ బాబు ప్రశంసించారు. మంగళవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష అమలుపై జిల్లా కలెక్టర్‌తోపాటు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌ఓ కొండయ్యలతో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో క్రింద జిల్లాకు సంబంధించి 2,578 గ్రీవెన్స్‌లు రాగా, 2,280 గ్రీవెన్స్‌లు పరిష్కరించి 88% గ్రీవెన్స్‌లో పరిష్కరించడంతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. గ్రీవెన్స్‌లను మరింత ఎక్కువ నాణ్యతగా పరిష్కరించాలని, ప్రజల సంతృప్తి మరింత పెరిగేలా పురోగతి చూపించాలన్నారు. గ్రీవెన్స్‌లు రిజెక్ట్ కాకుండా ప్రత్యేక దృష్టితో పరిశీలించాలని, అత్యున్నతస్థాయికి తీసుకెళ్ళిన తర్వాత సమస్య పరిష్కారం కాలేదని దరఖాస్తు దారుడు భావించరాదన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులంతా గ్రామాల్లోనూ, హౌస్ హోల్డ్ స్థాయిలో ఈ కార్యక్రమాల అమలుతీరు ఎలా ఉందనేది పరిశీలించాలని, మండల ప్రత్యేక అధికారులు ఫీడ్‌బ్యాక్ ఎలా ఉందో ఖచ్చితంగా తెలుసుకోవాలన్నారు. జగనన్న సురక్ష సంతృప్తికర స్థాయిలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతున్నాయా? లేదా? అనేది పరిశీలనచేయడం జరుగుతోందని, వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ఈ సర్వేలో పూర్తిగా పాల్గొనేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో సీజన్‌కు అనుగుణంగా సమస్యలు వస్తుంటాయని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న సురక్ష పరిధిలో సర్వేనివినియోగించుకొని శాఖలవారీగా యాక్టివిటీలను చేపట్టాలని, అందులో అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలన్నారు. సర్వేలో మన దృష్టికి వచ్చిన వివిధ సర్వేలను పరిష్కారించేందుకు కృషి చేయాలని, టెక్నాలజీ వల్ల చాలా విషయాలు వేగంగా జరుగుతున్నాయని, ఈ విషయాలపై ప్రజలకు క్యాంపెయిన్ మోడ్‌లో అవగాహన కల్పించాలన్నారు. దీనితో పాటు మరింత విసృతంగా ఏం చేయవచ్చో ఆలోచించాలని, గ్రామసభలు పూర్తి కావస్తున్నందున సమాచారాన్ని పూర్తిగా ఆయా శాఖల పనితీరు మెరుగుపరుచుకునేందుకు వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఇంటిని సర్వే చేసి సమాచారన్ని సేకరిస్తున్నామని, వచ్చే యేడాది పాటు ఏం చేయాలి?ఏ శాఖ పరిధిలో ఎలాంటి యాక్టివిటిలుచేపట్టవచ్చు, ఏ ప్రాంతంలో ఎలాంటి ప్రత్యేక అవసరాలు ఉన్నాయి? గ్రామాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకునేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధమైతే వచ్చే 5 నుండి 10 సంవత్సరాల వరకు అది ఉపయోగపడుతుందని, శ్రీ సత్యసాయి జిఆల్ల కొత్తగా ఏర్పడిందని, ఎక్కడ ఏ అవసరం ఉంది అనేది ఇంటింటికి వతిరిగినప్పుడు తెలుస్తుందని, ఆ ప్రాంతం హౌస్‌హోల్డ్ అవసరాలు ఏంటి అనేది తెలుసుకుంటే మంచి పరిపాలన అందించవచ్చున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు మాట్లాడుతూ, జగనన్నకు చెబుదాం, గ్రీవెన్స్‌ల అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్ళకుండా గడువులోపు నాణ్యమైన పరిష్కారం చూపేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి అన్ని సచివాలయాల పరిధిలో షెడ్యూలింగ్ పూర్తి చేయడం జరిగిందని, జిల్లాలో 3.08 టోకెట్లు రైజ్ చేసి 90 శాతంపైగా సర్వీస్ రిక్వెస్ట్ క్రింద నమోదుచేయడం జరిగిందన్నారు. సర్వీస్ రిక్వెస్ట్‌లను నాణ్యతగా, గడువులోపు పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. మంగళవారం 36 సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇప్పటికే 70 శాతంపైగా జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. మిగిలిన సచివాలయాల్లో కూడా పక్కాగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# ఒంగోలులో ఫ్లెక్సీల రగడ

- కాబోయే ముఖ్యమంత్రి జూనియర్ ఎన్టీఆర్ అంటూ ఫ్లెక్సీల ఏర్పాటు
- ఇది వైఎస్సార్సీనాయకుల పనే
టిడిపి ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన్

**ఒంగోలు,ప్రభాతవార్త :** జిల్లా కేంద్రమైన ఒంగోలు టిడిపి ఫ్లెక్సీల రగడ జరిగింది. సోమవారం అర్ధరాత్రి ఒంగోలులోని పలు ప్రాంతాల్లో కాబోయే ముఖ్యమంత్రి జూనియర్ ఎన్టీఆర్ అంటూ ఫ్లెక్సీలను ఏర్పాటుచేశారు. దీంతో రాజకీయంగా చర్చనీయాంశమైంది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ యువగళం పేరుతో జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒంగోలులో జూనియర్ ఎన్టీఆర్ పేరుతో ఫ్లెక్సీలు ఏర్పాటుకావడంపై రాజకీయంగా రచ్చ జరుగుతుంది. ఇదిలా ఉండగా మంగళవారం స్థానిక జిల్లా టిడిపి కార్యాలయంలో ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి వైకాపా నాయకుల తీరును తీవ్రస్థాయిలో తప్పుపట్టారు. ఒంగోలులోని వైకాపాకు చెందిన సాంబశివరావు ప్రమేయంతోనే ఈ ఫ్లెక్సీల ఏర్పాటుజరిగిందని ధ్వజమెత్తారు. అదే విధంగా ఫ్లెక్సీల ఏర్పాటులో వాలెంటీర్ల పాత్ర ఉందని ఆరోపించారు. కొంతమంది పోలీసులు అండ ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అండతోనే ఇలాంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

సాంబశివరావు అనే వ్యక్తి బాలినేని ప్రణీత్‌రెడ్డికి ముఖ్య అనుచరుడని ఆయన ఆరోపించారు. ఈ విషయాలపై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టిసారించి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్‌చేశారు. కనిగిరిలో కూడా ఫ్లెక్సీల ఏర్పాటు విషయంలో కానిస్టేబుల్ పాత్ర ఉందన్నారు.

కాగా తెలుగుతమ్ముళ్ళు వాటిని మంగళవారం తొలగించడంతో ఆ విషయం సద్దుమణిగింది.

# గుంతకల్లు-ధర్మవరం రైల్వే గేటు ఆర్‌యుపి పనులు ప్రారంభం

- రోడ్ మ్యాప్ రూపొందించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- కసాపురం వంతెన విస్తరణ సర్వే ప్రారంభం

**గుంతకల్లు రైల్వే, జులై 18 ప్రభాతవార్త** అనంతపురం జిల్లాలోని, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ ప్రధాన కేంద్రంలోపట్టణ నడిబొడ్డున ఉన్న ధర్మవరం గేట్‌తోపాటు, గుంతకల్లు-పత్తికొండ-కోడుమూరు-కర్నూలు రోడ్ మార్గంలోని కసాపురం రైలు వంతెనల వద్ద నిత్యం పెరుగుతున్న రైళ్లు, రోడ్డు ట్రాఫిక్‌లను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ చర్యలకు శ్రీకారం చుట్టాయి. ముందుగా నిర్ణయించిన కార్యక్రమంలోభాగంగా, రైల్వేనిబంధనల మేరకు వీటిపై రోడ్డు ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబి)లను నిర్మించాల్సి ఉంది. అయితే నిబంధనలు ప్రకారం కేంద్ర రైల్వే, రాష్ట్ర ప్రభుత్వాలు చెరి సగం వ్యయాన్ని భరించి వీటి నిర్మాణం చేపట్టేందుకు రైల్వే శాఖ సిద్ధంగా ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం నిధుల లేమితో మిన్నకుండిపోయింది. దీతో లెవెల్ క్రాసింగ్ గేట్ల వందశాతం ఎత్తివేత లక్ష్యం పూర్తి కాకపోవడంతో రైల్వే బోర్డు ఒత్తిడి తీవ్రంగా ఉండటంతో రైల్వే భద్రతా నిధులతో, పూర్వపు గుంతకల్లు-ఆలూరు రోడ్డు మార్గంలో గుంతకల్లు-గూళ్లపాలేం రైల్వే స్టేషన్‌ల మధ్య కిలోమీటర్ నెంబర్ 278/5-6 వద్ద గల ప్రత్యేక మ్యాన్డ్ లెవెల్ క్రాసింగ్ గేట్ నెంబర్ 157 మీదుగా ప్రతిరజూ 2018 జూలై నాటికి నిత్యం తిరిగే 01,06,560 వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని సుదీర్ఘ చర్యలు, సమావేశాల అనంతరం, జూన్ 27న స్థానిక ఈద్గా ఫంక్షన్ హాలులో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి సమక్షంలో ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, మున్సిపల్, రైల్వే అధికారులు పాల్గొన్న ప్రజాభిప్రాయ సేకరణ సమావేశాన్ని నిర్వహించారు. స్థానికుల అభిప్రాయ సేకరణ దరిమిలా తుదకు స్థానిక ధర్మవరం గేట్‌ను ఆర్‌యుబిగా మార్చాలని నిర్ణయానికి వచ్చారు. ఇందులో భాగంగా రూపొందించిన రోడ్ మ్యాప్ మేరకు (రహదారి విస్తరణ పటం రేఖాచిత్రం) గుంతకల్లు పట్టణం నుంచి ఆలూరు వెళ్లే మార్గంలో పట్టణ ప్రముఖ చిల్డ్రన్స్ స్పెషలిస్టు డాక్టర్ విరేష్ కుమార్ క్లినిక్ ప్రక్కన గల స్టాండర్డ్ బిల్డింగ్ నీడ్స్ హార్డ్ వేర్‌షాపు నుంచి, గేట్ అవతలి భాగంలో టిబి బంగ్లా వెళ్లే మార్గంలో గుడ్ హెల్త్ కేర్ క్లినిక్ వరకు ఆర్‌యుబి నిర్మించేందుకు రైల్వే, మున్సిపల్ అధికారులు నిర్ణయించి తమ ఆమోదాన్ని రోడ్ మ్యాప్‌పై సంతకాలు చేసి మార్కింగ్‌లు సైతం చేశారు. ఇదిలా ఉండగా, ఈ మార్గం మొత్తం నిడివి 60 అడుగులు, వీటిలో ఆర్‌యుబి కోసం కేటాయించింది. రైలు మార్గం ప్రాంతంలో ఇరువైపులా రెండేసి మార్గాలను (టూవే) 20ప్లస్ 20 అడుగులతో కలిపి మొత్తం 40 అడుగులతో రద్దు నిర్మిస్తుండగా, రోడ్డుకు ఇరువైపులా పదేసి అడుగుల చొప్పున వెరసి 20 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. మొత్తం కలిపి 60 అడుగులతో ధర్మవరం గేట్‌ను ఆర్‌యుబి మార్చాలని నిర్ణయించారు. దీంతో ఈ ప్రాంతంలో దాదాపుగా నివసించే 80కిపైగా కుటుంబాల తమ తమ నివాస స్థలాలను ప్రభుత్వానికి త్యాగం చేయాల్సిన తప్పని సరి పరిస్థితి. ఇందుకుగాను మార్కెట్‌లో ప్రభుత్వ నిర్ణీత ధర మేరకు రైల్వే శాఖ నిర్వాసితులకు పరిహారం చెల్లిస్తోంది.

ముంబై-చెన్నై-ముంబై ప్రధాన రైలు మార్గంలో, గుంతకల్లు-తిమ్మణ్ణచెర్ల రైల్వేస్టేషన్‌ల మధ్య గుంతకల్లు-పత్తికొండ-కోడుమూరు-కర్నూలు రోడ్డు మార్గంలోని కసాపురం రైల్వే వంతెన విస్తరణ పనులకై రైల్వే, మున్సిపల్ అధికారులు, సంయుక్తంగా మంగళవారం సర్వే నిర్వహించారు. రాబోయే రోజుల్లో ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే ఇంజినీరింగ్, మున్సిప్ టౌన్ ప్లానింగ్ నియమ నిబంధనల మేరకు రెండు ఆధార స్తంభాలతో (స్పాన్‌లతో) కసాపురం వంతెన విస్తరణ పనులను చేపట్టేందుకు ఈ సర్వేను నిర్వహించారు.

# గుంతకల్లు-రాయచూర్ పాసింజర్ రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, జులై 18 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో జరుగుతున్న నాన్ ఇంటర్‌లాకింగ్‌సాంకేతిక పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పాసింజర్ రైళ్లను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

గుంతకల్లు నుంచి రాయచూరు వెళ్లే నెంబర్ 07799 ప్రత్యేక పాసింజర్ రైలును ఈ నెల 19, 20 తేదీల్లోను, అలాగే రాయచూరు నుంచి గుంతకల్లు రావలసిన ప్రత్యేక ప్యాసింజర్ నెంబర్ 07800 రైలు సర్వీసులను ఈ నెల 20, 21 తేదీల్లో రద్దు చేశారు.

# జగన్‌పాలనలో అవినీతికి తావులేదు: ఎంపి విజయసాయిరెడ్డి

**అమరావతి, జూలై 18, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగేళ్ల ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ఒక్క అవినీతి ఆరోపణ కూడ రాలేదని రాజ్యసభసభ్యుడు, వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన సోషల్‌మీడియాలో పలు అంశాలపై స్పందించారు.. జగన్ పాలనలో నిధులు అత్యంత పారదర్శకంగా వినియోగం జరుగుతోందని అన్నారు.. ఎక్కడా ఎటువంటి ఆరోపణలకు ఆస్కారం లేకుండా సాగుతోందని అన్నారు. రైతులు ఎన్నడూ లేనంత ధీమాగా మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, ఆసరాలేని వారంతా జగన్ ఎప్పటికీ సిఎం గానే ఉండాలని కోరుకుంటున్నారని చెప్పారు. ప్రతిపక్షం ప్రజలకోసం, ప్రజల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు ఉద్యమిస్తాయని ,నిబద్ధతతో నిలబడే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని చెప్పారు. ఆంధ్ర టిడిపిలో మాత్రం విచిత్రమైన వాతావరణ కన్పిస్తోందని అన్నారు.. విఫలనేత చంద్రబాబు కోసం అంతా పోగవుతారని, ఆయన ఊ అనగానే ఉత్తుత్తి ఉద్యమాలు, హాస్యాస్పదన ప్రదర్శనలు చేస్తారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్ని లాబీయింగ్‌లు చేసినా ఎన్డీయే కూటమి సమావేశానికి టిడిపికి ఆహ్వానం రాలేదన్నారు..

ఈ విషయంలో బిజెపిలోకి పంపించిన కోవర్టులు శతవిధాలా ప్రయత్నించి భంగపడ్డారని చెప్పారు. చంద్రబాబు తాను ఏ గట్టున ఉన్నాడో తెలియని పరిస్థితిలో కుమిలిపోతున్నారనిఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ అవకాశవాద రాజకీయాలకు ఎప్పటికైనా మూల్యం చెల్లించక తప్పదని చెప్పారు.

# ఆటో బోల్తా పడి ఇద్దరు మృతి పలువురికి గాయాలు

**పెద్ద అడిశర్లపల్లి, జూన్ 18, ప్రభాతవార్త:** ప్రమాదావశాస్తు ఆటో ఆదుపుతప్పి బోల్తా పడి ఇద్దరు మృతి పలువురికి గాయలు ఆయన సంఘటన మండలంలోని అజ్మాపురం గ్రామ శివార్లులో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది, గుడిపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కొండమల్లేపల్లి నుండి అజ్మాపురం వస్తున్న ఆటో అజ్మాపురం గ్రామ సమీపంలో రోడ్డు వెంబడి ఫైబర్ చాంబర్ ఏర్పాటు కోసం త్రవ్వగా మిలిగిన మట్టిని దిబ్బను చదును చేయకపోవడంతో ఆటో డ్రైవర్ వేగంగా మట్టి కుప్పను ఎక్కడంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడడంతో ఆటో ఉన్న కోట్టాలగడ్డతండాకు చెందిన జటవత్ గాసియా 60సం, అజ్మాపురం గ్రామాన్నికి చెందిన మంగిలిపల్లి మంగమ్మ 55సం, అక్కడిఅక్కడే ఇద్దరు మృతి చెందారు, ఆటోలో ఆరుగురు ప్రయాణీకులు ఉండగా మరో నలుగురికి స్వల్పగాయాలు అయ్యాయి,

మృతి చెందిన గాస్య పడమటి తండా వద్ద కిరిణం షాపు నిర్వహిస్తుండగా మంగమ్మ భర్త గత ఏదు సందత్సరాల క్రితమే మృతి చెందాడు, ఈటో వ్యక్తి మితిమిరిన వేగంతో పాటు అజాగ్రత్త నడపండతో అదుపుతప్పి ఐదు పల్టీలు కొట్టడంతో ప్రమాద తీవ్రత పెరిగిన్నట్లు భావిస్తున్నారు. సంఘటన స్థలాన్ని సీఐ శ్రీనివాస్ ఎస్ఐ ర ంజిత్‌రెడ్డి పరిశీలించారు మృతదేహాలను పోస్టుమార్టమ్ నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గుడిపల్లి ఎస్! రంజిత్‌రెడ్డి తెలిపారు.



లాజ్‌ఏంజిల్స్‌లోజరిగిన కార్యక్రమంలో ఎన్నారైలతోపాటు టిడిపి నేత పరిటాల శ్రీరామ్ తదితరులు

# హైదరాబాద్‌లో ఎన్టీఆర్ 100 అడుగుల విగ్రహం ఏర్పాటు

- లాస్‌ఏంజిల్స్‌లోఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో కమిటీ చైర్మన్ టిడి జనార్ధన్ వెల్లడి

**అమరావతి, జూలై 18, ప్రభాతవార్త ప్రతినిధి:** హైదరాబాద్‌లో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఎన్టీఆర్ 100 అడుగుల విగ్రహాన్నిఏర్పాటు చేసే మహత్ కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని ఎన్టీఆర్ సెంటినరీ సెలబ్రేషన్స్ కమిటీచైర్మన్ టిడి జనార్ధన్ వెల్లడించారు. ఈమేరకు ఆయన లాస్ ఏంజిల్స్ లో నిర్వహించిన ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహనిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.. ఎన్టీఆర్ కీర్తి ఆ చంద్రతారార్కం ఉండాలనే ఉద్దేశ్యంతోనే కమిటీ నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు.. ఎన్టీఆర్ ప్రసంగాలను రెండు సంపుటాలుగా, ఎన్టీఆర్ వ్యక్తిత్వంపై శకపురుషుడు ప్రతే ్యక సంచిక వెలువరించామని తెలిపారు. ఎన్టీఆర్ సినిమా జీవితం రోజుల్లోనే ప్రజల కష్టాలు, కన్నీళ్లు తుడిచారని, ప్రజా సేవే పరమార్థంగా భావించారని అన్నారు.. ఆ సేవాగుణమే ఆయన్ని రాజకీయాల్లోకి వచ్చేలాచేసిందన్నారు. లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో బాలబాలికల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వెయి ్య మంది సామర్థ్యం ఉన్న ఆడిటోరియంకు సుమారు 1350 తెలుగు కుటుంబాలు, ఎన్టీఆర్ అభిమానులు తరలిరావటం ఆనందంగా ఉందన్నారు. తొలుత శరత్‌కామినేని నివాసంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టిడి జనార్ధన్, అట్లూరి అశ్విన్ పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలి విపక్ష కూటమి 'ఇండియా' సంయుక్త తీర్మానం

**బెంగళూరు, జులై 18:** ఇండియాపేరిట ఆవిర్భవించిన విపక్ష పార్టీల ఐక్యకూటమి దేశవ్యాప్తంగా కులగణన జరగాలని డిమాండ్‌చేసింది. మైనార్టీలపై జరుగుతున్న దాడులు, మతవిద్వేషాలను రెచ్చగొట్టేధోరణులను ఆమూలాగ్రం అరి కట్టాలని తీర్మానించింది. మహిళలు, దళితులు, గిరిజనులు, కాశ్మీరీ పండిట్లపై జరుగుతున్న దాడులను ఇండియా నేతలు ఖండించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని గద్దెదించడమే లక్ష్యంగా జరుగుతున్న ఇండియా కూటమి భవిష్యత్ కార్యాచరణకోసం 11 మంద ఇసభ్యులతోకూడిన కమిటీని నియమించినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ప్రకటించారు. భారత రాజ్యాంగ విలువలను పరిరక్షించేందుకు ఐక్యకూటమి సంయుక్తంగా తీర్మానించింది. భారత గణతంత్ర వ్యవస్థను వ్యూహాత్మకంగా బిజెపి దెబ్బతీస్తోందని నేతలు పేర్కొన్నారు. లౌకిక ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమత్వం, సామాజిక న్యాయం, లౌకికవాదం నాలుగు రాజ్యాంగానికి మూల స్తంభాలని వాటిని బిజెపి కూల్చివేస్తోందని నేతలు ఆందోళన వ్యక్తంచేసారు. ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులపై జరుగుతున్న దాడులను ఖండించింది.




బిజెపి ఒక వ్యవస్థీకృత నేరవిభాగంగా తయారయిందని, అణిచివేత కుట్రలను సంయుక్తంగా ఎదుర్కొనాలని, ప్రతిఘటించి ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని తీర్మానించింది. సంప్రదింపులు, ప్రజాస్వామ్య విలువలు, భాగస్వామ్యయుతమైన వైఖరితోనే సుపరిపాలన సాధ్యం అవుతుందని ఇండియా కూటమి తీర్మానించింది.

# కుటుంబ రాజకీయాలే విపక్ష కూటమి : ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జులై 18:** దేశంలోని విపక్షాలన్నీ కూడా కుటుంబ రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తున్నాయని, వారి ఫోకస్ అంతా ఒకే కుటుంబంపై ఉంటుందని, దేశంపై ఎంతమాత్రం ఉండదని, వారికంటూ ముందు కుటుంబం ఆతర్వాతనే దేశం అని ప్రధానిమోడీధ్వజమెత్తారు. అవినీతి వారి లక్ష్యమని, అతిపెద్ద కుంభకోణం, భారీ అవినీతి వ్యక్తి, అలాంటివారే ఉన్నతపదవులకోసం తహతహలాడుతున్నారని ఆయన అన్నారు. అండమాన్‌న్ నికోబార్ దీవుల్లోని వీర్‌సావర్కార్ ఎయిర్‌పోర్టులో కొత్త టెర్మినల్‌ను ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యం అంటేనే ప్రజలకోసం, ప్రజలచేత, ప్రజలమనుగడకోసమని అయితే




విపక్షాల మంత్రం మాత్రం కుటుంబంకోసం, కుటుంబంచేత, కుటుంబప్రయోజనాలకోసం అని అర్థం వస్తుందని ఎద్దేవాచేసారు. 26 విపక్షాలు బెంగళూరులోనిర్వహించిన సమావేశాన్ని పరిగణనలోనికి తీసుకుని మోడీ పైవ్యాఖ్యలుచేసారు. ప్రస్తుతం నిర్వహించిన విపక్ష కూటమి సమావేశం అంటే కరుడుగట్టిన అవినీతిపరుల సమావేశం అని ఎద్దేవాచేసారు. వీరి కలయిక అంతాకూడా అవినీతిని ప్రోత్సహించేందుకేనని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు డిఎంకెకు క్లీన్‌చిట్ ఇచ్చాయని, తమిళనాడులో అవినీతికేసులున్నా ఆపార్టీకి క్లీన్‌చిట్ ఇచ్చారన్నారు. వామపక్షాలు, కాంగ్రెస్‌కూడా పశ్చిమబెంగాల్ ఎన్నికల హింసపై మౌనంగా ఉన్నాయని, వారి కేడర్‌పై దాడులుచేసినా మౌనంగా ఉన్నాయన్నారు. దేశంలో నిరుపేదల సంక్షేమం, చిన్నారుల సంక్షేమం వారికి పట్టదన్నారు. వారి కనీస ఉమ్మడిప్రణాళిక మొత్తం కుటుంబ అవినీతికోసమేనని, ఆయన అన్నారు. ఈ వంశపారంపర్య రాజకీయాలు కొనసాగిస్తున్న పార్టీలు 'కుటుంబ'మంత్రంతోనే ముందుకుపోతున్నాయన్నారు. వారందరికీ కుటుంబమే ప్రాధాన్యమని దేశంపట్టదని మోడీ ఎద్దేవాచేసారు. పోర్టుబ్లయర్‌లో 710 కోట్లతోనిర్మించిన టెర్మినల్‌తో ద్వీపకల్ప రాష్ట్రం ఇతర దేశంలోని నగరాలకు లింక్ ఏర్పాటుతుందన్నారు. మొత్తం 40,800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో టెర్మినల్‌భవనంనిర్మించారు. సాలీనాసుమారు 50 లక్షల ప్రయాణీకులు రాకపోకలకు అనువుగా ఈ టెర్మినల్ ఉంటుంది. మొత్తం టెర్మినల్ 100శాతం లైటింగ్ 12 గంటలపాటు అందిస్తుందని, స్కైలైట్లు ఏర్పాటుచేసినట్లు వివరించారు.

# సీనియర్ అసిస్టెంట్ పోస్టులు విఆర్వోలతో భర్తీ చేయాలి

**విజయవాడ, జులై 18, ప్రభాతువార్త':** ఖాళీగా వున్న సీనియర్ అసిస్టెంట్ పోస్టుల్లో వన్‌టైమ్ సెటిల్మెంట్‌గా (విఆర్‌వో) విలేజి రెవెన్యూ ఆఫీసర్లతో భర్తీ చేయాలని, గత రేషియోను 70శాతానికి పెంచాలని సిఎం వైఎస్ జగనో ్మహన్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం విజ్ఞప్తి చేసింది. మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సిఎం జగన్‌ను సంఘ రాష్ట్ర అధ్యక్షులుగా రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎం.అప్పలనాయుడు, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ చైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇప్పటికే సిఎం ఆదేశాలతో విఆర్వోల సీనియర్ అసిస్టెంట్ పదోన్నతి, సర్వీస్ రూల్స్ అమెండ్‌మెంట్, కారుణ్య నియామకాలు, గ్రేడ్-2 నుండి గ్రేడ్-1 ప్రమోషన్, జాబ్ చార్ట్ తదితర అంశాలపై అనేక ఉత్తర్వుల్ని రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి విజయం సాధించారు. ఆ మేరకు సిఎంను కలిసి ధన్యవాదాలు తెలిపి, శాలువతో సత్కరించారు. ఆ క్రమంలో రెండో విడత అధ్యక్షులుగా ఎన్నికైన భూపతిరాజు రవీంద్ర రాజును, ప్రదాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడును సిఎం అభినందించారు. కార్యక్రమంలో వీరితో పాటు రెవెన్యూ జెఎసి చైర్మన్ వాసా దివాకర్ పాల్గొన్నారు.

# సిఎం జగన్‌తో కె.రహేజా గ్రూపు ప్రెసిడెంట్ నీల్ రహేజా భేటీ

**విజయవాడ,జూలై18,ప్రభాతవార్త ప్రతినిధి:** కె.రహేజా గ్రూపు ప్రెసిడెంట్ నీల్ రహేజా మంగళవారం సీఎం జగన్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. తాడేపల్లి సీఎం వ్యక్తగత కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్‌తో కె.రహేజా గ్రూపు ప్రెసిడెంట్ నీల్ రహేజా కొద్దిద సేపు ముచ్చటించారు. విశాఖలో రూ.6లక్షల చదరపు అడుగుల విస్తీరణంలో ఇనార్బిట్ మాల్ నిర్మించనున్నారు. మూడేళ్ళలో కె.రహేజా గ్రూపు ప్రతినిధులు ఇనారి ్బల్ మాల్స్ సీఈవో రజనీష్ మహజన్, కె,రహేజా



గ్రూప్ ఆంధ్రా, తెలంగాణా చీఫ్ ఆపరేటింగ్ గోనె శ్రావణ్‌కుమార్ తదితర అధికారులతో చర్చించారు. పరిశ్రమల పెట్టుబడికి ఏపీ ప్రభుత్వం అందించే సహకారం రాయితీల గురించి సీఎం జగన్ కె.రహేజా గ్రూపు ప్రతినిధులకు సమగ్రంగా వివరించారు. ఏపీ ప్రభుత్వ విధానాలు నచ్చిందునే ఇక్కడ పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చిన కె.రహేజా గ్రూపు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, ఐటి శాఖా మంత్రి గుడివాడ అమర్నాద్, ఏపీఐఐసీ ఎండీ ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొన్నారు. కె.రహేజా గ్రూపు ప్రెసిడెంట్ నీల్ రహేజాను సీఎం జగన్ ఉచిత రీతిన సత్కరించి, వెంటేశ్వరరస్వామి ప్రతిమను అందించారు.

# సంగమేశ్వరం ప్రాజెక్టు మేమే పూర్తిచేస్తాం

- యువగళం పాదయాత్రలో నారా లోకేష్

**- లోకేష్‌ను కలిసి సమస్యల వినతులు అందించిన పొన్నలూరు మండల ప్రజలు**

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** సంగమేశ్వరం ప్రాజెక్టు మేమే పూర్తిచేస్తామని నారా లోకేష్ పాదయాత్రలో వెల్లడించారు. ప్రకాశం జిల్లాలో రెండో రోజు సాగిన యువగళంలో కొండపి నియోజకవర్గ ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం కె అగ్రహారం బహిరంగ సభలో నారా లోకేష్ మాట్లాడుతూ కొండపి నియోజకవర్గం టిడిపి కంచుకోటన్నారు. కొండపి రూపురేఖలు మార్చిన గొప్పనేత దామచర్ల ఆంజనేయులు అన్నారు. కొండపిలో పొగాకు బోర్డును నాడు స్వర్గీయ ఎన్టీఆర్ ఏర్పాటుచేశారన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు జగన్ చేసింది ఏమిలేదన్నారు. వెలుగొండ పూర్తిచేస్తామని మాటలు చెప్పారే తప్ప నేటికి పూర్తిచేయలేదన్నారు. ఇప్పటికి 6సార్లు తేదీలు మార్చారన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టును నాశనం చేశారన్నారు. కొండపిని అభివృద్ధిని చేసింది టిడిపినేనన్నారు. ప్రశాంతంగా ఉన్న కొండపిని అరాచకాలకు అడ్డాగా వైకాపా నాయకులు మార్చారన్నారు. కొండపిలో వైకాపాకు ఇంచార్జిలను మారుస్తూ ఒకటి, రెండు, త్వరలో మూడో వ్యక్తిని నిమమించే పరిస్థితి ఏర్పడిందన్నారు. దళిత ఎమ్మెల్యే స్వామి నియోజకవర్గ అభివృద్ధికి పోరాడుతుంటే అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో స్వామిని భారీ మెజారిటీ గెలిపించాలని ప్రజలను కోరారు. కొండపి నియోజకవర్గం పొన్నలూరు మండలం బాలిరెడ్డిపాలెం, కోటపాడు, కల్లూరివారిపాలెం, జెడ్‌మేకపాడు, ఒరుగంటివారిపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో సంగమేశ్వరం ప్రాజెక్టు మా ప్రాంతానికి మంజూరు చేశారని, మా గ్రామాలు ముంపు ప్రాంతంలో ఉండటంతో బ్రిడ్జి కూడా మంజూరు చేశారని, 15 ఏళ్లు గడుస్తున్నా ప్రాజెక్టు, బ్రిడ్జి రెండు నిర్మించలేదని అన్నారు. మా గ్రామస్తులంతా బ్రిడ్జి దాటి ఓవి రోడ్డుకు రావాలని, బ్రిడ్జి ప్రాజెక్టుతో ముడిపడి



ఉన్నందున మాకు చాలా సమస్యగా ఉందని అన్నారు. మీరు అధికారంలోకి వచ్చాక ఒవి రోడ్డు వెళ్లడానికి ప్రత్యామ్నాయ దారి ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రాజెక్టును పూర్తి చేసి మా సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

లోకేష్ స్పందిస్తూ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులపై 68.294 కోట్లు ఖర్చు చేస్తే, ఈ ప్రభుత్వం వచ్చాక నాలుగో వంతు కూడా ఖర్చు చేయలేదని అన్నారు. టీటీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సంగమేశ్వరం ప్రాజెక్టు, బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని అన్నారు. ఓవి రోడ్డుకు వెళ్లడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా చెరువుకొమ్ముపాలెంలో లోకేష్‌ను పొగాకు రైతులు కలిసి వినతిపత్రం అందజేశారు. మెట్ట ప్రాంతాల్లో పొగాకు, కంది, మినుము వంటి మెట్ట పంటలపైనే ఆధారపడిన మా సమస్యలు పరిష్కరించాలని కోరారు. 20 ఏళ్ళుగా పొగాకు బ్యారన్లకు కొత్తగా లైసెన్సులు మంజూరు చేయడంలేదని, మంజూరుకు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య, దామచర్ల జనార్ధన్, గొట్టిపాటి రవికుమార్, నూకసాని బాలాజీ తదితర టిడిపి నేతలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు : ఎంపిపి



దత్తిరాజేరు, జూలై 18 ప్రభాతవార్త

అర్హత ప్రామాణికం పార్టీలకతీతంగా కులమతాలు తారతమ్యం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎంపిపి సింహాద్రప్పలనాయుడు అన్నారు. టి.బూర్జవలస, దత్తి సచివాలయం వద్ద జగనన్న కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు 11 రకాల సేవలతో కూడిన ధృవపత్రాలను లబ్ధిదారులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష టీడీపీ ప్రభుత ంలో లంచం లేకుండా ఏ ఒక్క పని కూడా జరిగేది కాదని జన్మభూమి కమిటీ సంతకం పెడితే కానీ లబ్ధిదారునికి ఏ ఒక్క పథకం ఇచ్చేవారు కాదని అలాగే పసుపు చొక్కా వేసుకున్న వారికి పెన్షన్ అయినా పథకమైన అందేదని అరకొరగా పెన్షన్ రేషన్‌కార్డు అరకొరగా తెచ్చి పసుపు చొక్కా వేసుకునే వారికి జన్మభూమి కమిటీ వారికి ఇచ్చేవారిని మిగతావారు మీరెవరికి అందేవి కాదన్నారు. అటువంటిది వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డి వచ్చిన తరువాత పార్టీలు కతీతంగా అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అన్ని వాలంటరీ ద్వారా ఇంటి వద్దకే అందించారన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా పెన్షన్ తెల్లవారి ఐదు గంటలకే మీ తలుపు తట్టి వాలంటీరీలు అందించిన ఘనత దేశంలో ఎక్కడా లేదని ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్రాన్ని ప్రజలకు అన్ని విధాలుగా సహయ సహకారాలు అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మరోసారి ఓటు ద్వారా రుణం తీర్చుకుంటారని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, మాజీ జడ్పీటీసీ మంత్రి అప్పలనాయుడు, ఎ.ఎం.సి వైస్ చైర్మన్ మండల శ్రీనివాసరావు, జెసిఎస్ కన్వీనర్ మహాదేవ్ ఫణేంద్ర, సర్పంచ్‌లు మంత్రి క్రాంతి కుమార్, గురునాయుడు, తహశీల్దార్ గురుమూర్తి, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రతిభా పురస్కారాలు కరపత్రాలు విడుదల

విజయనగరం టౌన్, జూలై 18 ప్రభాతవార్త



పట్టణ ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు సంఘం అధ్యక్షుడు వెత్సా సత్యనారాయణమూర్తి, బలభద్రుని చెన్నయ్య శెట్టి సంఘం భవనంలో విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. ఆగస్టు 15వ తేదీ మంగళవారం సాయంత్రం ఉల్లివీధి వెల్ఫేర్ అసోసియేషన భవనంలో పురస్కారాలు ప్రదానం చేయబడునని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మాచర్ల చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ పదోతరగతిలో 85 శాతం సాధించిన విద్యార్థులు, ఇంటర్, డిగ్రీ పాలిటెక్నిక్ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చనని చెప్పారు. సంఘం భవనంలో అప్లికేషన్ లబిస్తాయని తెలిపారు. ఆగస్టు 5వ తేదీలోగా అప్లికేషన్ సంఘం భవనంలో అందజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కట్టమూరి రత్నారావు, ఉపేంద్ర, వజ్రపు కృష్ణారావు, చెన్నా బుచ్చి జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలను విడుదల చేశారు.

## టీడీపీ పార్టీని బలోపేతం చేయాలి



దత్తిరాజేరు, జూలై 18 ప్రభాతవార్త

మండలంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి కార్యకర్తలందరూ పార్టీకి కష్టపడి టీడీపీ ఎమ్మెల్యేని ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండల పార్టీ కన్వీనర్ చప్ప చంద్రశేఖర్ అన్నారు. చుక్కపేట తాను ఇంటి వద్ద మండల తెలుగుదేశం పార్టీ సాధారణ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ మన గజపతినగరం నియోజకవర్గానికి ఎమ్మెల్యే టిక్కెట్ ఎవరికిచ్చిన పార్టీకి కట్టుబడి ప్రతి ఒక్కరూ పని చేయాలని మరో నాలుగైదు నెలలలో ఎన్నికలు వస్తాయి కాబట్టి వైసిపి ప్రభుత్వం చేసిన ఆరాచక పనులు నిత్యావసర ధరలు పెరుగుదలకు ప్రజలకు తెలియజేసే రాష్ట్రాన్ని ఎంతో అప్పులు పాలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కోసం ప్రజలకు తెలియజేసి గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని తెలుగుదేశం ప్రభుత్వం నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే ప్రజల కష్టాలు తీరుతాయని తెలుగుదేశం మేనిఫెస్టోని ప్రజల వద్దకు చేర్చాలని కార్యకర్తలందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రటరీ మిత్తిరెడ్డి ఈశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యాపరిషత్ అధ్యాపకునిని డాక్టరేట్

విజయనగరం టౌన్, జూలై 18 ప్రభాతవార్త



విశాఖజిల్లా పరిధిలో గాయత్రి విద్యాపరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ, పిజి కోర్సుల విద్యాసంస్థ అద్యాపకునికి ఈ నెల 7వ తేదీ శుక్రవారం డాక్టర్‌రేట్ ప్రదానం చేశారు. మేనేజ్‌మెంటు డిపార్‌మెంట్‌లో అధ్యాపకునిగా పనిచేస్తున్న బొట్టఅశోక్‌కు ఆచార్య కోనేరు లక్ష్మయ్య యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. డిజిటల ఫైనాన్షియల్ లిటరసీకి సంబంధించిన ఫైనాన్స్ మేనేజ్‌మెంటు విషయంలో బొట్ట అశోక్‌కి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతల బాలాజీ మార్గదర్శనం చేశారు. దీనిపై ఆయన 9 అంతర్జాతీయ పరిశోధన పత్రాలను సమర్పించారు. డిజిటల్ ఫైనాన్షియల్ లిటరసీ నీ గ్రామాల్లో పెంచడానికి తన పరిశోధన ఫలితాలు ఉపయోగపడతాయని చెప్పారు. బొట్ట అశోక్‌ను కెల్‌ఎఈఎఫ్ ప్రెసిడెంట్ కోనేరు సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ రాజాహరీస్, ఉపకులపతి డాక్టర్ ఎల్.ఎస్.ఎస్. రెడ్డి, డీన్ ఎం.హెచ్.ఎస్ కిశోర్‌బాబు, మేనేజ్‌మెంటు విభాగాధిపతి హేమ, దివ్య, అధ్యాపకులు అభినందించారు.

## జగనన్న తోడు ఏడో విడత నిధులు జమ




విజయనగరం, జూలై 18 ప్రభాతవార్త

చిరువ్యాపారులకు చేయూతనందించడానికి జగనన్నతోడు ఏడో విడతలో జిల్లాకు చెందిన 19,198 మంది లబ్ధిదారులకు రూ.20.67 కోట్ల రూపాయలను రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. జగనన్నతోడు ఏడవ విడత వడ్డీ రాయితీగా 13,936 మందికి రూ.32.94 కోట్లను జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాస్థాయిలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ నాగలక్ష్మి, ఎం.ఎల్.సి డాక్టర్ సురేష్‌బాబు పాల్గొని వీక్షించారు. అనంతరం లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వేదిక వద్ద చిరు వ్యాపారులు తయారు చేసిన చిరుధాన్యాలతో చేసిన తినుబండరాలు, వస్త్రాలు, చేతి వృత్తులతో చేసిన వస్తువులు తదితర ఉత్పత్తులను ప్రదర్శించారు. వీటిని జిల్లా కలెక్టర్ సందర్శించి మహిళలతో మాట్లాడారు. ప్రభుత్వం జగనన్న తోడు ద్వారా చిరు వ్యాపారులకు ఆర్థిక భరోసా ఇచ్చి క్రమంలో అండగా నిలవడమే కాకుండా, సకాలంలో చెల్లించిన వారికి వడ్డీ రాయితీ సైతం జమ చేయడం జరిగిందన్నారు. చిరువ్యాపారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రు. అయితే తిరిగి చెల్లించే శాతం జిల్లాలో పెరగాలని తెలిపారు. క్రమం తప్పకుండా చెల్లించే వారికి అదనపు రుణం పొందే అవకాశం ఉందని, దీనిని కూడా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, లయాదవ్, డిఆర్‌డిఎ పి.డి కళ్యాణ చక్రవర్తి, మెప్మా పిడి సుధాకర్, జి.ఎస్.డబ్ల్యు కోఆర్డినేటర్ నిర్మలదేవి, డీపీఎం రవి, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## కాలుష్య నివారణకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

పార్వతీపురం, జూలై 18 ప్రభాతవార్త




పర్యావరణాన్ని కాపాడుటకు జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు కాలుష్య నియంత్రణకు జిల్లా పర్యావరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పర్యావరణ ప్రణాళిక సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాలుష్యం ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని, పర్యావరణాన్ని పరిరక్షించుటకు కాలుష్యాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ సూచించిన ప్రమాణాల మేరకు సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఇంటి నుంచి వచ్చే చెత్త, మున్సిపాలిటీలు,పంచాయతీలలో ఘన వ్యర్థాల నిర్వహణ,ప్లాస్టిక్ చెత్త నిర్వహణ, భవన నిర్మాణాలు, పాత ఇళ్ల పడగొట్టుటవల్ల వచ్చే మెటీరియల్, ఆసుపత్రుల నుంచి వచ్చే బయోమెడికల్ వ్యర్థాలు,ఎలక్ట్రానిక్ పరికరాలు, పరిశ్రమలు నుంచి వచ్చే కాలుష్యం, నీటి నాణ్యత కోసం ప్రణాళిక, మురుగునీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు తదితర అంశాలపై శాఖలవారీగా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జూలై నెలాఖరుకు జిల్లా పర్యావరణ ప్రణాళిక తయారు చేసి పంపించాలన్నారు. వాయు, శబ్ద కాలుష్యానికి సంబంధించి మొబైల్ ల్యాబ్ ద్వారా పట్టణంలో డేటా సేకరించాలని తెలిపారు. సేకరించిన నివేదికలను ఈ నెల 25 నాటికి అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఒ.ప్రభాకరరావు, నగర పాలక సంస్థ కమిషనర్ రామ అప్పలనాయుడు, పరిరు రాజు, ఇరిగేషన్ ఎస్.ఈ, డిప్యూటీ డి.ఎం.అండ్‌హెచ్.ఒ, గ్రౌండ్ వాటర్, మైన్స్ అండ్ జియాలజి అధికారులు పాల్గొన్నారు.

## సాగు నీరిచ్చాం -తాగునీరిచ్చాం

### పథకాలకు కులం లేదు...మతం లేదు -టీడీపీ మాయమాటలకు మోసపోవద్దు : డిప్యూటీ సీఎం రాజన్నదొర



పాచిపెంట, జూలై 18 ప్రభాతవార్త

మండల రైతు ప్రజలకు సాగునీరు ఇచ్చాం.. తాగునీరు ఇచ్చాం... పింఛన్లు ఇంటికి ఇస్తున్నామని, ఇచ్చిన హామీలు నిలబెట్టుకుని నెలకు నాలుగు పథకాలు అందిస్తున్నామని డిప్యూటీసీ సిఎం పీడిక రాజన్నదొర అన్నారు. మంగళవారం ఆయన మినీ గుకులల పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. వర్షం పడుతున్నా వెనుకాడకుండా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం లేదు, కులం లేదు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అందరూ సమానమేనన్నారు. ప్రజలకు మేలు చేయాలనే తపన,ఆలోచన, సదుద్దేశంతో రాష్ట్రముఖ్యం త్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రెడ్డి అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి మంచి చేస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ, కుల,మాలు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలియజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వివిధ రకాల ధృవీకరణ పత్రాలు ఉచితంగా ఇస్తున్నారని పేర్కొన్నారు. తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ పథకాల కోసం ఆఫీసుల చుట్టూ రోజూ తిరగాలి. జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగేవారు. పని జరిగేది కాదు. ఒకవేళ పెన్షన్ వస్తే, పెన్షన్ కోసం ఆఫీసుల వద్ద పడిగాపులు కాసి ఆరోగ్యాలు పోగొట్టుకుని ఇబ్బందులు పడుతూ అందుకునేవారు. నేడు అటువంటి దుస్థితి రాకుండా ఒకటవ తేదీ తెల్లవారుజామున ఏడు గంటలకే ఇంటికి పెన్షన్ అందిస్తున్న వాలంటీర్లను కొనియాడారు. ప్రభుత్వ పథకాలకు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా నేరుగా లబ్ధిదారులు బ్యాంకు ఖాతాలో జమ చేయడం గొప్ప విషయమని అదే జగనన్న తీసుకున్న మంచి నిర్ణయమని డిప్యూటీ సీఎం కొనియాడారు. ఇటీవల కాలంలో పవన్ కల్యాణ్, చంద్రబాబునాయుడు వాలంటీర్లపై చేసిన తప్పుడు ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఐదు వేల రూపాయలు తీసుకుని ఐదు లక్షల రూపాయలకు పైగా శ్రమిస్తున్నారని తెలిపారు. వాలంటీర్ వ్యవస్థను చాలా మంచి వ్యవస్థగా ఆయన అభివర్ణించారు. గతంలో టీడీపీపార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. డ్వాక్రా సంఘాల మహిళలకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పిందని ఆరోపణలు చేశారు. పదిహేను వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టని టీడీపీ పార్టీ 60 వేల కోట్ల రూపాయలు ఇవ్వగలదా అని ఎద్దేవా చేశారు. పాచిపెంట గ్రామం విషయానికొస్తే 25 వేల మంది లబ్ధిదారులకు గాను 28 వేల కోట్ల రూపాయల పథకాల రూపంలో అందజేశామని, మనకు ఎవరు మంచి చేస్తే వారే దేవుడని, అటువంటి వ్యక్తులను మళ్ళీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని కోరారు. పాచిపెంట మండలానికి సాగునీరు కోసం పెద్దగెడ్డ జలాశయం నిర్మాణం చేపట్టామని దాని ద్వారా వేలాది మంది రైతులు వ్యవసాయం చేసి అభివృద్ధి చెందారని తెలిపారు. మండలంలో 97 గ్రామాలకు తాగునీరు సరఫరా చేసి వారమని, ప్రస్తుతం 110 గ్రామాల వరకు తాగునీరు సరఫరా చేస్తున్నామని తెలిపారు. సాలూరు నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చేశామన్నారు. ప్రజలకు మేలు జరగాలనేది ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ప్రదాన కార్యదర్శి దోల బాబ్జి, వైస్ ఎంపిపి మీసాల నారాయణమ్మ, ఎంపిటిసి కొండలరావు, పి.శ్రీను, ఎం. వెకంటరావు, పలువురు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా జగనన్న సురక్ష సేవలు



గుర్ల, జూలై 18 ప్రభాతవార్త

పార్టీలకు అతీతంగా గంటల వ్యవధిలోనే అర్హులకు ప్రభుత్వ సేవలందించే ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రదాన కార్యదర్శి కె.వి .సూర్యనారాయణరాజు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు పేర్కొన్నారు. మంగళవారం గుర్ల, గోషాడ, కొండగంద్రేడు గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు పాల్గొని ప్రజలకు ధృవపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ఉండి ఏ కారణం చేతనైనా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా సంక్షేమ పథకాలు అందాలన్న మహోన్నత లక్ష్యంతో సంక్షేమ పథకాలు,ప్రజా సమస్యలు సంతృప్తి స్థాయిలో పరిష్కారమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం తీసుకొచ్చిన జగనన్న సురక్ష అని అన్నారు. కుల,మత, వర్గ, పార్టీలకు అతీతంగా లాంచాలకు తావులేకుండా నూటికి నూరుశాతం సంతృప్తి స్థాయిలో పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందించాలన్నదే ఈ కార్యక్రమం ప్రదాన ఉద్దేశ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డిఎ చైర్మన్ బంగారునాయుడు, వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, గ్రామ సర్పంచ్ గోవింద్, ఎంపిటిసి రామారావు, గుర్ల సర్పంచ్ ప్రసాద్, ఎంపిటిసి సీతారాం, తహశీల్దార్ దార్ సూర్యనారాయణ, ఎంపిడిఒ కల్యాణి తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

శృంగవరపుకోట, జూలై 18 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకాని ్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం మండలంలోని మామిడిపల్లి, దర్మవరం గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సురక్ష పథకం కింద 11 రకాల సేవలు అందిస్తున్నామని ఎమ్మెల్యే కడుబండి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి వెంకటరమణ, మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు ఎం.కుమార్, మండల జెసిఎస్ ఇన్‌చార్జి వాకాడ సతీష్, సర్పంచ్ మంగ పలువురు వైసీపీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలోనే ప్రజలు సురక్షితం : ఎమ్మెల్సీ రఘురాజు



శృంగవరపుకోట, జూలై 18 ప్రభాతవార్త

వైసిపి పాలనలోనే ప్రజలు సురక్షితంగా ఉన్నారని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. మంగళవారం మండలంలోని మామిడిపల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత నాలుగేళ్ళ వైసీపీ పాలనలో సీఎం జగన్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని అదేవిధంగా ఇప్పుడు సురక్ష పథకం ప్రవేశపెట్టి 11 రకాల సేవలను ప్రజలకు అందిస్తున్నామన్నారు. దర్మవరం గ్రామంలో సురక్ష కార్యక్రమం దర్మవరం గ్రామంలో వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాజు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష పథకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, ఎంపిడిఒ శేషుబాబు, మామిడిపల్లి, దర్మవరం సర్పంచ్‌లు సన్యాసయ్య, పలువురు వైసిపి కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న తోడు ఫేస్ -7 లైవ్ టెలికాస్ట్

సాలూరు, జూలై 18 ప్రభాతవార్త



సాలూరు పట్టణ మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో మెప్మా సీఎంఎం పుష్ప ఆధ్వర్యంలో జగనన్నతోడు ఫస్-7 పథకం సీఎం జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లిలో ప్రారంభించే కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ఉదయం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్లు జరజాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. అందులో భాగంగా జగనన్న చేదోడు ద్వారా అర్హులైన లబ్ధిదారులు 818 మందికి 88 లక్షల 10వేల చెక్కును అందిస్తామని సీఎంఎం పుష్ప తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ చిరు వ్యాపారస్తులకు చేదోడుగా జగనన్న తోడు పథకం ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాఘవాచార్య, మెప్మా సిబ ్బంది గణపతి ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాలనతోనే సంక్షేమం సాధ్యం



### ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు

నెల్లిమర్ల, జూలై 18 ప్రభాతవార్త

వైసిపి పాలనతోనే సంక్షేమం సాధ్యమని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణ రాజు (సురేష్‌బాబు) అన్నారు. మండలం లోని రామతీర్థం, తంగుడుబిల్లి గ్రామాల్లో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన పాల్గొని పలువురికి సర్టిఫికేట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం చారిత్రాత్మకమైనదని అన్నారు. సర్టిఫికేట్‌ల కోసం ఇంత కాలం కార్యాలయాల చుట్టూ విద్యార్థులు వారాల తరబడి తిరిగే వారని, తమ ప్రభుత్వం సురక్ష పేరుతో ఇంటింటికి సర్వే చేసి వలంటీర్లు ద్వారా సమాచారాన్ని ముందే సేకరించి వారికి ఈ శిబిరాల్లో గ్రామాల్లోనే సర్టిఫికేట్‌లను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. సిఎం జగన్మోహనరెడ్డి అభివృద్ధిని, సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. ప్రజలు తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి మళ్లీ గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, గ్రామ సర్పంచ్‌లు కంచరాపు సూర్యకళ,పిన్నింటి చిన అప్పలనాయుడు, దన్నానపేట సర్పంచ్ గేదెల రామ చిరంజీవి, ఎంపీటీసీ తర్లాడ జయమ్మ, తర్లాడ దుర్గారావు,కంచరాపు రాము, ఎరకయ్య దొర, తిరుపతిరావు, నారాయణరావు,ఎంపీడీఓ జి.గిరిబాల, హెచ్‌డిటి డి.శైలజ, పంచాయితీ కార్యదర్శిలు సంతోష్‌కుమార్, యశోధ, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకే జగనన్న : ఎంపిపి

లక్కవరపుకోట, జూలై 18 ప్రభాతవార్త



రాష్ట్రంలోని పేద,మద్యతరగతి ప్రజలకు ఇంకా అర్హత ఉండి వెనుకబడిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల అందజేతకు అవసరమైన సర్టిఫికేట్లు అందజేతకోసమే సీఎం జగన్ ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారని ఎల్.కోట ఎంపిపి గేదెల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం గేదెలవాని పాలెం, బీమాలి సచివాలయ పరిధిలో, గ్రామ సచివాలయ కార్యాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంను ఎంపిపి పాల్గొని అర్హులకు ధృవపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలనే సదుద్దేశ్యంతోనే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రభుత్వం జూలై 1 నుంచి జూలై 31 వరకు అమలు చేస్తున్నదని అన్నారు. రేషన్ కార్డులు, పెన్షన్లు గతంలో అర్హులకు అందని ద్రాక్షలా ఉండేవని, అలాంటిది ప్రభుత్వం ఎలాంటి వివక్ష లేకుండా పౌర సేవలు, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలనే సదుద్దేశ్యంతోనే జగనన్న సురక్ష అమలుకు నిర్ణయం తీసుకుందని అన్నారు. ఎక్కడా కరప్షన్‌కు తావులేకుండా పారదర్శకంగా సేవలు అందిస్తూ, వివిధ కారణాలతో మిగిలిన లబ్ధిదారులకు మంచి చేయడమే లక్ష్యంగా జగనన్న సురక్ష ఉద్దేశ్యమని, ఈ సందర్భంగా అర్హత ఉండి కూడా చిన్న చిన్న కారణాల వల్ల మిగిలిపోయిన వారికి లబ్ధి చేకూర్చడమే ముఖ్యమంత్రి అభిమతమన్నారు. ఎక్కడైనా, ఎవరైనా పథకాలు పొందకుండా ఉండి ఏ ఒక్కరూ కూడా పలానా సేవలు కాని, పలానా లబ్ధికాని అందలేదని చెప్పే అవకాశం లేకుండా, జల్లెడ పట్టి మరీ అర్హులను గుర్తించి పథకాలే కాదు వారికి కావాల్సిన డాక్యుమెంట్లును కూడా ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అవాల శ్యామల, ముదునూరి శ్రీనివాస్‌రాజు, జెసిఎస్ కన్వీనర్ యడ్ల కిశోర్, బీమాలి సర్పంచ్ కొయ్యాన కృష్ణ, గేదెల నరసింహనాయుడు కుమారుడు, గేదెల సతీష్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకులు,ఆవాల సత్యనారాయణ, తహశీల్దార్ ఆదిబాబు, ఎంపిడిఒ జ్ఞానేశ్వరరావు, హెచ్‌డిటి, ఎవో దొర, మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం

సీతంపేట, జూలై 18 ప్రభాతవార్త

సీతంపేట, బామిని మండలాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఉదయం 9 గంటలకు సీతంపేట మండలం తెలుగుదశం పార్టీకార్యాలయంలోను అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు బామిని మండల వారికి బామిని తెలుగుదేశం కార్యాలయంలోను పాలకొండ నియోజకవర్గ టీడీపీపార్టీ ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో స్టేట్ పార్టీట్రైనర్స్ వారిచే శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కాబట్టి ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, బూత్ ఏజెంట్లు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### నగర పంచాయితీ చైర్‌పర్సన్ సరోజిని

నెల్లిమర్ల, జూలై 18 ప్రభాతవార్త



జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నగరపంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని గాంధీనగర్ కాలనీ వార్డు సచివాలయం-6లో ఆ వార్డు కౌన్సిలర్ జనా సంధ్యారాణి,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్ ఆద్వర్యంలో మంగళవారం జగనన్న సురక్ష శిబిరం జరిగింది. ఈ శిబిరంలో చైర్‌పర్సన్ సరోజిని,జనా ప్రసాద్, జనా సంధ్యారాణి, చిక్కాల సాంబశివరావుల చేతుల మీదుగా 576మందికి సర్టిఫికేట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సరోజిన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం చారిత్రాత్మకమైనదని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ప్రజలకు అవసరమైన సర్టిపికేట్‌లను సచివాలయం వద్దనే ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సది ్వనియోగం చేసుకోవాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి తిరిగి సిఎంగా జగన్మోహనరెడ్డిని గెలిపించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జనా సంధ్యారాణి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్, వైసిపి నగర పంచాయితీ కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్‌చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారావు,కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్, వైసిపి నాయకురాలు జనా రమణమ్మ, జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, బంగారు శంకరరావు,నగరపంచాయితీ కార్యాలయ మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన పాలకవర్గం

నెల్లిమర్ల,జూలై 18 ప్రభాతవార్త



జగనన్న తోడు కార్యక్రమానికి సంబంధించి మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ జగన్మోహనరెడ్డితో వీడియో కాన్పరెన్స్ జరిగింది. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజినితో పాటు వైస్‌చైర్మన్‌లు సముద్రపు రామారావు,కారుకొండ వెంకటకృష్ణారావు, రాష్ట్ర ఆర్‌అండ్‌బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు,జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, మెప్మా సిఎంఎం దన్నాన గోవిందరావు,మెప్మా సిబ్బంది, పలువురు కౌన్సిలర్లు, కన్వీనర్లు, ఆర్‌పిలు పాల్గొన్నారు. సిఎం ప్రసంగాన్ని ఆలకించారు.

## ఎరువులు అమ్మకంపై ఆకస్మిక తనిఖీలు



బలిజిపేట, జూలై 18 ప్రభాతవార్త

ఎరువులు దుకణాలు, ఆనైదురైజ్‌డ్ నిల్వాలపై జరిపిన తనిఖీలలో భాగంగా శ్రీకాకులం ప్రంతీయ నిఘా ఆర్. అప్పలనాయుడు, బలిజిపేట మండల వ్యవసాయశాఖ అధికారులు పి.రావివలస గ్రామాల్లో తనిఖీ చేయగా 27,0282 రూపాయల స్టాక్‌ను 6ఎ కేసు నమోదు చేయడం జరిగింది. అలాగే బలిజిపేట మంలంలో కొత్తకోట సతీష్‌కుమార్ ఎరువుల షాపులో జిల్లా వ్యవసాయాధికారి వారి ఆదేశాల మేరకు సహాయ వ్యవసాయసంచాలకులు,టి.వెంకటేష్‌ను, పార్వతీపురం సబ్‌డివిజన్,పార్వతీపురం మండలం వ్యవసాయ అధికారి ఎం.అశోక్, బలిజిపేట మండల వ్యవసాయాధికారి వారు తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో నిమిత్తంగా 28994 రూపాయల స్టాకుకుఅమ్మకాలు జరపగకుండా నిలుపుదల చేయడమైంది.

## ఉపాధ్యాయుడు కృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన జనసేననేతలు

తెర్లాం, జూలై 18 ప్రభాతవార్త



మండలలో ఉద్దేవోలు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎగిరెడ్డి కృష్ణ హత్యకు గురికావడం తెలిసిందే. బాధిత కుటుంబాన్ని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాబు పాలూరు, మండల అధ్యక్షులు మరడాన రవి, బొబ్బిలి మంలాధ్యక్షులు సంచాన గంగాధర్ మంగళవారం పరామర్శించారు. విశేష ప్రజల ప్రేమాభిమానాల సంపాదించుకున్న మాస్టర్ నీ ప్రజల నుంచి దూరం చేసిన కిరాతులకి తగిన శిక్ష పడాలని బాధిత కుటుంబ సభ్యులు జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరి కోరారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళతామని తెలిపారు. న్యాయం కోసం ఎంత వరకు అయినా వెళతామని, జనసేన పార్టీ న్యాయం జరిగే వారకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయనతో తెర్లాం జనసేన నాయకులు అక్కివరపు ప్రసాద్, చీమల సతీష్, కిరణ్ సాకేటి, సింబు, ఉద్దోవోలు జనసైనికులు, ఉద్దవోలు గదబవలస గ్రామ జనసైనికులు, సుందరాడ జనసైనికులు, గొలుగువలస జనసైనికులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం సీసాలు పట్టుకున్న ఎస్.ఐ



గుర్ల, జూలై 18 ప్రభాతవార్త

మండలంలోని పెనుబర్తి గ్రామంలో అక్రమ బెల్ట్‌షాపు నడుపుతున్న షాపులో ఎస్.ఐ హరిబాబు నాయుడు సోమవారం రాత్రి దాడి చేసి 28 మద్యం సీసాలు పట్టుకున్నారు. బాదితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా అక్రమ బెల్ట్‌షాపులు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఓటరు జాబితా సవరణలపై సమావేశం

బాడంగి, జూలై 18 ప్రభాతవార్త



మండలంలోని ఎమ్మార్వో అధ్యక్షతన 2004 ఓటరు జాబితా కోసం సవరణలు చేర్పులు, అన్ని పార్టీల నాయకులతో సమావేశం జరిగింది. మండలంలో బూత్ నెంబర్ 1521 నుంచి 202 వరకు బిఎల్ఓ వారి పేర్లు వారి ఫోన్ నెంబర్లు తెలియజేశారు. ఏదైనా ఓటరు జాబితాలో తప్పు, ఒప్పులు సవరణకు వారు ఉపయోగపడతారు. కాబట్టి ఓటరు చేర్చుకోవడానికి 18 సంవత్సరాలు నిండిన వారికి నెల రోజులు బడి ఉంది అభ్యంతరాలకు 2003 డిసెంబర్ 26 వరకు తుది ఓటరు జాబితా 5.1 2024 ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున ఆంధ్రప్రదేశ్ సీపిఎం కార్యవర్గ సభ్యులు ముగడ వెంకటరమణ, వైసిపి తరపున పెద్దింటి రామారావు, జడ్పీటీసీ తెలుగుదేశం తరపున రవిబాబు జనసేన, బిజెపి సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు : ఏఎంసి వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు

వీరఘట్టం, జూలై 18 ప్రభాతవార్త




గాంధీ మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు అవసరమైన సేవలు అన్నింటినీ ఇంటి వద్దనే అందిస్తున్నారని ఎఎంసి వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు తెలిపారు. మంగళవారం మండలంలోని తెట్టంగి గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో 70 శాతం జనాభా పల్లెల్లోనే నివశిస్తున్నారని, వారి చెంతకే పరిపాలన అందించాలని సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారని, ఇప్పుడు ప్రజల సమస్యలను గుర్తించి వారికి అవసరమైన సేవలను నేరుగా ప్రజల వద్దకు అందించుటకు జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు జగనన్న సురక్ష పథకం ద్వారా సేవలను ప్రతి ఒక్కరికి అందించాలని, ప్రతి ఇంటికి వెళ్లి వారి అవసరాలను తెలుసుకోవాలన్నారు. ఏ ఇంటిని కూడా విడిచి పెట్టకుండా ప్రతి ఇల్లు, ప్రతి కుటుంబం సర్వే చేయాలన్నారు. అవసరమైన ధృవపత్రాలు లేకపోవడం వలన ప్రభుత్వ పథకాలకు అర్హులైన ఎవరికైనా పథకాలు అందకపోతే వారికి ధృవపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి.జయంతి ప్రసాద్, ఎంపీటీసీ సతివాడ వరలక్ష్మి చిన్నంనాయుడు, సర్పంచ్ ఆలజంగి విజయమ్మ, వైస్ సర్పంచ్ పొట్నూరు పరిశినాయుడు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# సచివాలయాల భవనాల నిర్మాణం సెప్టెంబర్ నాటికి పూర్తి కావల్సిందే

## పిఆర్ఎస్ఇ ఎం.వి.ఆర్.కృష్ణాజి

వీరఘట్టం, జూలై 18 ప్రభాతవార్త



వీరఘట్టం మండలంలో సెప్టెంబర్ 15 తేదీ నాటికి సచివాలయాల భవనాల నిర్మాణాలను పూర్తి చేయాలని లేదంటే చర్యలు తప్పవని పంచాయతీరాజ్ శాఖ సూపరిటెండెంట్ ఇంజనీర్ ఎం.వి.ఆర్. కృష్ణాజి హెచ్చరించారు. మంగళవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్‌బికె, సచివాలయాల భవనాల నిర్మాణాలు వీరఘట్టం మండలంలో బాగా వెనుకబడి ఉన్నాయని వీటిపై ప్రత్యేక దృష్టి సారించి సెప్టెంబర్ నాటికి 12 సచివాలయాల భవనాల నిర్మాణాలు, 10 ఆర్‌బికె భవనాల నిర్మాణాలు, 7 హెల్త్ క్లీనిక్ భవన నిర్మాణాలను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. దీనిపై ఎవరు నిర్లక్ష్యం వహించిన సహించేది లేదన్నారు. భవన నిర్మాణాల రికార్డింగ్ బాధ్యత ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఉందని, సకాలంలో భవనాల నిర్మాణాలను పూర్తి చేయకుంటే జీతాలు నిలుపుదల చేస్తామని ఆయన హెచ్చరించారు. కాకమ్మ కథలు, ఏవో కుంటిసాకులు చెప్పి తప్పించుకుంటే కుదరదని ఆయన అన్నారు. భవనాల నిర్మాణాలకు నిధులు కొరత లేదని మరి ఎందుకు జాప్యం జరుగుతుందని ఆయన నిలదీశారు. కాంట్రాక్టర్లకు లేదా ప్రజాప్రతినిధులకు ఒత్తిడి తీసుకు వచ్చి అయినా త్వరితగతిన భవనాల నిర్మాణాలు పూర్తి కావల్సిందేనని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సచివాలయాల వారీగా రివ్యూను నిర్వహించి వాటి స్థితిగతులను అడిగి స్వయంగా తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డీఈ లోకనాథం, స్థానిక ఎఇ కళ్యాణదుర్గ తదితరులు ఉన్నారు.

# గురు పౌర్ణమికి ఆరాద్యుడు శ్రీకృష్ణ భగవానుడే త్రినాధరావు

లక్కవరపుకోట, జూలై 18 ప్రభాతవార్త



గురుపౌర్ణమికి ఆరాధ్యుడు శ్రీ కృష్ణ భగవానుడేఅని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి విజయరాంపురం కమిటీ అధ్యక్షుడు త్రినాథరావు అన్నారు. మంగళవారం కొట్యాడ గ్రామంలో హిందూ జ్ఞాన దర్మ ప్రచార (భగద్గీత) ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం త్రైత సిద్ధాంత ప్రబోధ అది కర్త, సాంద్రసిందు వేద ప్రదాత, శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రోదానంద యోగీశ్వరుల వారి దివ్యఆశీస్సులతో హిందూ జ్ఞాన దర్మ ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని త్రినాథరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువు గు ణాతీతుడు అలాగే రూపవర్జితుడు, గుణముల మలినం లేదు అలాగే రూపం లేదు కాబట్టి గురు అన్నారు. ఇవి ఇంకా గుంద్రం అను పదం నుంచి పుట్టిన పదమే గురవు అని చెప్పవచ్చు. అది మద్యాంత రహితుడైన పరమాత్మ భూమిపై భగవంతుడు (శ్రీకృష్ణుడు)గా జన్మిస్తే ఆయనను గురువు అని అంటామన్నారు. గురువు గుండ్రాయి లాంటి వాడు అనే సామెతగా అనేవాడని అది అంతం లేని గుండ్రాయి కూడా మొదలు చివర అనేవి ఉండవు కాబట్టి అలా పోల్చారన్నారు. దేవుడే మనిషిగా జన్మిస్తే ఆయనను మాత్రమే గురువు అని అనాలన్నారు.ఆషాడ మాసంలో చంద్రుడు గుండంగా పెద్దగా ఉండటం వల్ల గురుపౌర్ణమిగా నిర్ణయించి సా క్షాత్తూ శ్రీకృష్ణుడుని మాత్రమే జగద్గురుగా బావించి గురు పూజ చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవసమితి ఇందూ జ్ఞాన వేదిక విజయరాంపురం కమిటీ, సభ్యులు కె.త్రినాథరావు, జి.కృష్ణసూరప్పడు, వి.సురేష్, ఎస్.అచ్చయ్యమ్మ, కె.రావణ్, సురేష్, కె.రాజు, కె.అంకమ్మ, కె.లక్ష్మి పాల్గొన్నారు.

# గిరిజనుల మద్య భూస్థానాల కోసం చిచ్చుపెట్టడం సరికాదు

గుమ్మలక్ష్మీపురం, జూలై 18 ప్రభాతవార్త



మండలంలోని ఎల్విన్ పేట పంచాయతీ పరిధిలో గల భద్రగిరి ఏపిఆర్ కళాశాల సమీపంలో గల ప్రభుత్వ అటవీశాఖకు చెందిన వి.ఎస్.ఎస్ భూములను ఇల్లు స్థలాల కోసం గిరిజనుల మద్య గత కొన్ని రోజులుగా జరుగుతున్న వివాదం నేపథ్యంలో సిపిఐ పార్టీ నాయకులుగా చలామణి అవుతున్న గిరిజ నేత్రులైన సూరయ్య, జీవన్‌లు రెండు వర్గాల గిరిజనుల మధ్య స్థలాల కోసం తగాదాలు సృష్టించడం సరికాదని మండలంలోని జెకెపాడు, ఎస్.కెపాడు గ్రామాలకు చెందిన గిరిజనులతో పాటు ఏపి గిరిజన సంఘం గౌరవ జిల్లా అద్యక్షులు మండంగి రమణ హితవు పలికారు. ఈ మేరకు ఈ గ్రామానికి చెందిన వీఎస్ఎస్ సంఘసభ్యులైన బిడ్డిక అగ్గన్న నీలాంబరం గేదెల ప్రసాద్ ఎస్.కె.పాడు గ్రామానికి చెందిన మండంగి దామోదర్ శరత్ స్థానిక విలేకర్లతో మంగళవారం మాట్లాడారు. గత 1996వ సంత్సరంలో జీవో నెం 173 ప్రకారం జికె.పాడు, సవరకోటపాడు గ్రామాల గిరిజనులకు వన సంరక్షణ సమితి సభ్యులుగా చేరిస్తూ అప్పటి అటవీశాఖాధికారులు 83,33 హెక్టార్ల భూమిని మా రెండు గ్రామాల గిరిజనులకు ఉమ్మడి పట్టా ఇచ్చారని అన్నారు. వి.ఎస్.ఎస్ భూములను తామంతా కాపాడుకుంటూ ఇప్పటివరకు వచ్చామన్నారు. అయితే సిపిఐ నాయకులు వేరే పంచాయతీల నుంచి గిరిజనులు రప్పించి ఈ భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఈ అటవీ శాఖ భూములపై తమ గ్రామాల గిరిజనులకు తపప వేరే ప్రాంతం వారికి హక్కు లేదన్నారు. ఇంటి స్థలాల కోసం పోరాటం చేస్తున్న సిపిఐ నాయకులు కలెక్టర్‌కు వినతులు ఇచ్చి ఇల్లు స్థలాలు పొందాలి తప్ప మా విఎస్ఎస్ ఊములను కబ్జా చేస్తామంటే తీవ్ర పరిణామాలు తప్పవని పై రెండు గ్రామాల గిరిజనులు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా ఏపి గిరిజన సంఘం జిల్లా గౌరవాద్యక్షులు మండంగి రమణ మాట్లాడుతూ పేద గిరిజనుల కోసం పోరాటం చేస్తున్న సిపిఐ నేతలు గిరిజనుల మధ్య చిచ్చు పెట్టడం కమ్యూనిస్టుల సిద్ధాంతం కాదని అన్నారు. తనపై వ్యక్తిగత ఆరోపణలకు దిగడం సరికాదని ఈ ఆరోపణలు నిరూపించేందుకు బహిరంగ సభకు సిద్దమని రమణ సవాల్ విసిరారు. వీరంతా విలేకర్లతో మాట్లాడిన అనంతరం అటవీశాఖ రేంజ్ అధికారిని కలిశారు. ఈ సందర్భంగా ఫారెస్టు రేంజ్ అధికారి స్పందిస్తూ ప్రభుత్వ అటవీ భూములను కబ్జా చేసి విక్రయించేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన తెలియజేశారు. రేంజర్ వెంట బీట్ ఆఫీసర్లు తిరుమలరావు, రామారావు, నీలమణి ఉన్నారు.

# పెయింటింగ్ పోటీలు అవగాహన కార్యక్రమం



విజయనగరం టౌన్, జూలై 18 ప్రభాతవార్త

గ్లాస్గోలో జరిగిన ప్రపంచ నాయకుల శిఖరాగ్ర సమావేశంలో ప్రదానమంత్రి స్థిరమైన జీవనశైలి, అభ్యాసాలను అవలంఇంచడానికి గ్లోబల్ అన్వేషణను పునరుజ్జీవింప జేయడానికి స్పష్టమైన పిలుపునిచ్చి నప్పుడు, పర్యావరణ కోసం జీవనశైలి పరిచయం చేశారు. మిషన్ లైఫ్ ఇతివృత్తాలను పరిష్కరించేందుకు ఎంవిజిఆర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్, ఎఫ్‌వై.ఎఫ్‌పి బృందాలు విజ్ఞాన విహార రెసిడెన్షియల్ స్కూల్, శ్రీ సరస్వతి విద్యావిహార, గుడిలోవలో పెయింటింగ్ పోటీ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిచంఆరు.అవగాహన విషయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.ఆర ?శంచర్ చీలా సుమారు 600 మంది విద్యార్థులకు సాంప్రదాయ జ్ఞాన, ప్రాముఖ్యత, పట్టణ పచ్చదనం, శక్తి, నీటి వినియోగం తదితర వాటిపై శిక్షణ ఇచ్చారు. ఇంటరాక్టివ్ సెషన్‌లో భాగంగా, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ల తగ్గింపు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను పర్యావరణం అనుకూల ప్రత్యామ్నాయాల వాడకం, బాధ్యతాయుతమైన పర్యాటకం, మూలం వద్ద వ్యర్థాలను పేరు చేయడం, జీవవైద్య పరిరక్షనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఎఫ్‌వై.ఎఫ్.పి వాలంటీర్లు, పూర్ణ, భరత్, బాస్కర్,రాజ్‌కుమార్ తదతరులు పాల్గొన్నారు.

# వరినారుకి ఊతమిచ్చిన వర్షం

గరివిడి, జూలై 18 ప్రభాతవార్త



చినుకు చుక్కకోసం పరితపించే రైతుకు గత రెండు రోజులుగా కురిసిన వర్షం ఊతమిచ్చింది రైతన్న మోములో దరహాసం వెల్లివిరిసింది. అన్నదాత మోములో ఆనందం తొణికిలాడింది. వరుణడు కరుణిస్తే గాని పంటలు పండించుకోలేని ఈ ప్రాంత రైతు బిడ్డలు రెండు రోజులుగా కురిసిన వర్షాలతో సంబర పడ్డారు. ప్రదానంగా నారుదశలో ఉన్న వరికి వర్షాలు జీవం పోశాయి. ఎండిపోయే ప్రమాదం నుంచి చినుకు చుక్క కాపాడింది భారీ వర్షాలు కురిస్తే తప్ప చెరువులు, పొలాలు నిండని స్థితి ఇంకా ఉన్నప్పటికీ వరినారుకి కూడా నీరు నోచుకోని స్థితి నుంచి ఉపశనం వర్షాలు కలిగించాయని చెప్పరతప్పదు. ప్రకృతి వంక నిరంతరం చూసే అన్నదాతలకు వాత్కాలిక ఉపశమనం కలిగించిన వర్షం మున్ముందు కూడా కురవాలని ఆశిస్తున్నారు. వరినారుకి ఊతమిచ్చి వరుణడు ఉడుపులుకి అవసరమైన నీటిని అందించే క్రమంలో నిరాటంకగా నిరంతరాయంగా వర్షాలు కురిపించాలని రైతులు కోరుతున్నారు.

# విఆర్ఎల సమస్యలపై దశలవారీ కార్యక్రమం



కురుపాం, జూలై 18 ప్రభాతవార్త

విఆర్ఎల సమస్యల పరిష్కారానికై దశల వారీ ఆందోళనలు జయప్రదం చేయాలని విఆర్ఎల సంఘ జిల్లా అద్యక్షుడు జి.ఈశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్డాడుతూ ఏపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పిలుపు మేరకు విఆర్ఎల ప్రదాన డిమాండ్స్ తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 20,21 తేదీల్లో మండల కేంద్రాలతో దీక్షలు, ఆగస్టు 7,8 తేదీల్లో కలెక్టరేట్ వద్ద దీక్షలు, 23,24 తేదీల్లో విజయవాడలో రాష్ట్రస్థాయి దీక్షలు, ఆగస్టు 25న జగనన్నకు నేరుగా చెబుదాం చలో విజయవాడ కార్యక్రమంలో అందరూ విఆర్ఎలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

# సామాన్యులకు చేరువగా జగనన్న సురక్ష

## -రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు

## -సింగుపురం, నిజామాబాద్ గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం

శ్రీకాకుళం, జూలై 18 ప్రభాతవార్త

పాలనలో గొప్ప మార్పునకు సంకేతం జగనన్న సురక్ష అని రెవెన్యూమంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. సింగుపురం, నిజామాబాద్ గ్రామాల్లో జగనన్న సురక్షకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పౌరుల సౌకర్యార్థం జగనన్న సురక్ష పేరిట కార్యక్రమం ఏర్పాటు చేసింది. పరిపాలనను ఇంటి గుమ్మం దగ్గరకే తీసుకు వచ్చాం. నాలుగేళ్లలో పౌరుల ప్రయోజనం కోసం నిష్పక్షపాత ధోరణిలో పథకాలు అమలు చేసి అందజేశాం. మంచి విద్య అందించాలన్న దృక్పదంతో, పిల్లలను ఉన్నత స్థాయిలో ఉంచాలన్న సదుద్దేశ్యంతో విద్యా వ్యవస్థలో మార్పులు చేశాం. అలానే రైతులకు పెట్టుబడి సాయం కోసం ఏటా రూ.13,500 ఇస్తున్నాం. ఆ రోజు ఎన్నికల ముందు ఏవైతే చెప్పామో అవన్నీ పూర్తి చేశాం. గంతలో మేనిఫెస్టోకు కట్టుబడిన ముఖ్యమంత్రులు ఎవ్వరూ లేరు. టీడీపీ చీఫ్ చంద్రబాబు 2014 ముందు మహిళా సంఘాలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి మోసం చేశారు. అలానే రైతులకు కూడా ఆయన మోసం చేశారు. రుణ మాఫీ పేరిట ఆయన మోసం చేశారు. కానీ ఇవాళ తనకు మరోసారి అధికారం ఇస్తే ఒక్కొక్కరికీ బంగారం ముక్క ఇస్తానంటూ మీ ముందుకు విపక్ష నేత చంద్రబాబు వస్తారు జాగ్రత్త ఆయన్ను నమ్మితే గుండు సున్నా మిగులుతుంది. ఇవాళ సుమారు 1000 మందికి వివిధ ధృవీకరణపత్రాలను సింగుపురం పంచాయతీలో ఇస్తున్నాం. ఒకప్పుడు వీటిని అందుకోవాలంటే మీరంతా కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు మీ దగ్గరకే పాలన అందించే కార్యక్రమం మీ సమస్యలు వెను వెంటనే పరిష్కరించేందుకు వీలున్న కార్యక్రమం ఈ జగనన్న సురక్ష. ఈ జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సేవలను వినియోగించుకునే వీలుంది. ముఖ్య విభాగాల అధికారులు మీకు ఈ కార్యక్రమం ద్వారా అందుబాటులోకి వస్తున్నారు. కనుక ఈ కార్యక్రమంలో మీరు భాగం అయి సుధీర్ఘ కాలంగా పొందని, పొందలేని వివిధ ధృవీకరణ పత్రాలు అందుకోండి. ఇందుకు మీరు పైసా చెల్లించాల్సిన అవసరం లేదు. గ్రామాల్లో ఇవాళ పాలనను మరింత స్థానికం చేసేందుకు మేం గ్రామ సచివాలయాలు తీసుకుని వచ్చాం. మీకు ప్రభుత్వ పథకాలను కానీ లేదా సంబంధిత పౌర సేవలను కానీ సునాయాసంగా అందించేందుకే వలంటీర్ల నియామకం. ఈ వ్యవస్థలో వచ్చిన పాలన సంస్కరణలు మీరు గమనించండి. అసైన్డ్ భూముల విషయంలో రాష్ట్రం మొత్తం మీద 27 లక్షల ఎకరాల భూమిపై హక్కు ఇచ్చాము. వీటి ద్వారా సంబంధిత లబ్ధిదారుల గౌరవం సమాజంలో మరింత పెరిగింది. ఇక సంక్షేమ పథకాలన్నింటినీ ఇల్లాలి పేరిట అందిస్తున్నాం. అనేక సానుకూల చర్యల ద్వారా పథకాల అమలు ద్వారా ఆర్థిక ప్రగతిని అందించడం ద్వారా ఇవాళ మహిళల గౌరవం పెంచింది మన జగన్ ప్రభుత్వం. ఇంటి గౌరవం అన్నది మహిళల హోదా పెరిగినప్పుడు లేదా వారంతా సామాజిక ఉన్నతి పొందినప్పుడే సాధ్యం అవుతుందని నమ్మి ఇవాళ సంక్షేమ పథకాలు మహిళల పేరిట ఇస్తున్నాం. ఆ రోజు నుంచి ఈ రోజు వరకూ మాటకు కట్టుబడి ఉన్నాం. మాటకు కట్టుబడి ఉండే నాయకుడు అధికారంలో ఉన్నప్పుడే పౌరులకు మంచి జరుగుతుందన్నది ఇప్పటికే నిరూపణ అయ్యింది. ఇవాళ నిత్యావసర ధరలపై విపక్షాలు ఉద్దేశపూర్వకంగా అసత్య ప్రచారం చేస్తున్నాయి. ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే కాదు, దేశం మొత్తం మీద ధరలు పెరిగాయి. ముఖ్యంగా పెట్రోలు, డీజిలు, గ్యాస్, వంట నూనె ధరల విషయమై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. మీరు ఇవన్నీ తెలుసుకోవాలి. తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం, కందిపప్పు అందించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టాం. వీటిని మీరు గుర్తించాలి. ప్రభుత్వం పై విష ప్రచారం చేసే వారిని నమ్మకండి. ఆ విధంగా టీడీపీని నమ్మితే కూర్చున్న కొమ్మను నరుక్కున్న వారవుతారు. ఇవాళ వైద్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నాం. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను తీసుకు వచ్చాం. అందరినీ ఆరోగ్యం ఉండేలా చర్యలు తీసుకున్నాం. మీ గ్రామాల్లో వస్తున్న మార్పులను గమనించండి. మీ మేలుకోరే ప్రభుత్వానికి మరోసారిమ ద్ధతు ఇవ్వండని మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. నియోజకవర్గం పరిశీలకులు ఎస్టీ కమీషన్ చైర్మన్ డివిజీ శంకరరావు, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు, ఎంపిపి గొండు రఘురాం, అంబటి నిర్మల, ఎఎంసి చైర్మన్ ముకళ్ల తాతబాబు, సర్పంచ్ గొండు ఆదిత్యానాయుడు, మాజీ సర్పంచ్ గుండ మోహన్, మ్మార్వోలు వెంకటరావు, రామారావు, ఈఓపిఆర్‌డి ప్రకాశరావు, ముంజేటి కృష్ణ, మాజీ డీసీఎంఎస్ గొండు కృష్ణ, కొయ్యాన నాగభూషణం, పీస గోపి, బగ్గు అప్పారావు, రంది రాజారావు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

## రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి -జిల్లాలో 22,794 లబ్ధిదారులకు 24.55 కోట్లు -రుణాలు తీసుక్కు 25,794 ల్ధిదారులకు 24.55 కోట్లు -రుణాలు తీసుకున్న 25,614 లబ్ధిదారులకు రూ.68.20 లక్షలు వడ్డీ జమ : జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్



శ్రీకాకుళం, జూలై 18 ప్రభాతవార్త

అర్హులందరికీ ప్రభు త్వ పథకాలు అందు తాయని రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి వెల్లడించారు. మంగళవారం జగనన్న తోడు ఫేస్7 రుణాలు పంపిణీ మరియు లబ్ధిదారులకు వడ్డీ జమ కార్యక్రమాన్ని ఆయన వర్చువల్ విధారంలో లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేశారు. జిల్లాస్థాయిలో కార్యక్రమం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చిరు వ్యాపారులు రుణాలు తీసుకుని సకాలంలో రుణాలు చెల్లించిన వారికి తిరిగి జగనన్న తోడు పథకాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏ ఒక్కరి మీద ఆధారపడకుండా జగనన్న తోడు లబ్ధిదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్వయం ఉపాధిగా ఉపయోగ పడుతుందని తెలిపారు. ఏ ఒక్కరికి సెక్యూరిటీ లేకుండా ప్రభుత్వమే హామీ ఉంటుందని వివరించారు. లబ్ధిదారులు బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. అట్టడుగున ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ తదితర అక్క చెల్లెమ్మలకు అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. చిరు వ్యాపారం చేసుకుంటున్న అక్క చెల్లెమ్మలలో ఎవరైనా అర్హత ఉండీ జగనన్న తోడు అందకపోతే అధికారులను సంప్రదించి తిరిగి పొందవచ్చన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తోపుడుబళ్లు, సాంప్రదాయ వృత్తి కళాకారులు, ఫుట్‌ఫాత్‌లపైన ప్రజా, ప్రైవేట్ స్థలాల్లో తోపుడుబండ్లుపై వ్యాపారాలు చేసుకుంటున్న వారు తలమీద గంపలో వస్తువులు మోస్తూ అమ్ముకునే వారు సైకిల్, మోటార్ సైకిల్, ఆటోలపై వెళ్లి వ్యాపారం చేసుకుంటున్న వారు చేతి వృత్తిదారులు, కళాకారులు, తదితర వ్యాపారులు తమ రోజువారీ వ్యాపార మూలధనం కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారులపైఆధారపడకుండా వారి ఆదాయాలను మెరుగుపర్చడానికి రూ.10వేలు సున్నా వడ్డీ రుణాలు అందిస్తున్నట్లు వివరించారు. ఈ పథకం అమలుకు ప్రధాన కారణం నేను చేసిన పాదయాత్రేనని పాదయాత్రలో చూసిన పలు సంఘటనలు నుండే ఈ పథకం పుట్టిన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ జగనన్న తోడు 2022-23 ఆర్థిక సంవత్సరం ఫేస్ 7 రుణాల పంపిణీ, లబ్ధిదారులకు వడ్డీ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని చెప్పారు. జిల్లాలో 22వేల 794 లబ్ధిదారులకు 24.55 కోట్ల రూపాయలు, అలాగే రుణాలు తీసుకున్న 25,614 లబ్ధిదారులకు రూ.68.20 లక్షల వడ్డీ జమ చేయనున్నట్లు వివరించారు.

### జగనన్న తోడు మాకుటుంబానికి అండగా నిలిచింది....

నాపేరు పి.తులసి, మాది జలుమూరు మండలం తలతరిమ గ్రామం. నేను శ్రీలక్ష్మి స్వయం సహాయక బృందంలో సభ్యురాలిగా ఉంటున్నాను. జగనన్న ప్రవేశపెట్టిన జగనన్న తోడు పథకం కింద తొలిసారిగా రూ.10వేలు తీసుకోవడం జరిగింది. ఆడబ్బుతో కట్ పీసెస్ బిజినెస్ ప్రారంభించాను. దానిలో నెలకు రూ.4వేలు రావడం జరిగింది. ఈ జీవనోపాధి సరిపోదని, రెండోసారి తోడు పథకం కింద పొందిన రూ.10వేలతో సీజనల్ ఫ్లవర్స్ వ్యాపారం చేయడం జరిగింది. ఈసీజనల్ ఫ్లవర్స్ వ్యాపారంలో నాతో పాటు నా కుటుంబ సభ్యులు కూడా భాగస్వాములు అయ్యారు. నేను రెండు ఎరాల్లో బంతిపూలను పండిస్తే ఈ పూలతో పాటు విశాఖపట్నం నుంచి కూడా పూలను కొనుగోలు చేసి వాటిని రీసేల్ చేయడం ప్రారంభించాం. ఇందులో నాకు రూ.6వేలు వరకు నా కుటుంబ సభ్యులకు రూ.10వేల వరకు డబ్బులు వచ్చేవి. ఒక జగనన్న తోడు కార్యక్రమం ద్వారానే ఇంతటి జీవనోపాధిని సంపాదించగలిగాం. అక్కడితో ఆగక మూడవ సారి కూడా తోడు కింద రూ.10వేలు ఆదాయం లభిస్తుందని ఈ మూడుసార్లు నేనుపొందిన తోడు ద్వారా నెలకు రూ.15వేలు సంపాదించుకోగలుతున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి వివరించారు. ఒక్క మాకుటుంబంలోనే రూ.15వేలు వరకు సంపాదన ఆర్జిస్తుంటే ఇలా కొన్ని లక్షల మంది ఈ తోడును సద్వినియోగంచేసుకుని ఎంతగా జీవనోపాధిని అభివృద్ధి పర్చుకున్నారో ఊహించలేమని కితాబిచ్చారు. మేనిఫెస్టోలో లేకపోయినప్పటికీ తోడును చిరు వ్యాపారులకు అందించాలనే నూతన ఆలోచన చేసినందుకు తమ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి బృహత్తర ఆలోచనలు నిత్య నూతనంగా కలిగి, మాలాంటి వారికి అండగా నిలవాలని ఇటువంటి ముఖ్యమంత్రికి ఆ దేవుడు తోడుగా నిలిచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు నమూనా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, డీసీసీబి అధ్యక్షులు కరిమి రాజేశ్వరరావు, కళింగ కోమటి కార్పోరేషన్ అధ్యక్షులు అందవరపు సూరిబాబు, పొందర కురాకుల కార్పోరేషన్ చైర్‌పర్సన్ రాజపుహైమావతి, సూడా చైర్‌పర్సన్ ఆశాలత, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్, ఎల్‌డిఎం ఎం.సూర్యకిరణ్, మెప్మా పీడీ కిరణ్‌కుమార్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీదే విజయం

కోటబొమ్మాళి, జూలై 18 ప్రభాతవార్త




రానున్న శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీదే విజయం అని అందుకు కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలని టెక్కలి శాసన సభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం తనక్యాంపు కార్యాలయం నిమ్మాడలో పలువురు టీడీపీ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టోను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఆయన కోరారు. కలిసిన వారిలో సంతబొమ్మాళి మండలానికి చెందిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎల్.ఎల్.నాయుడు, రెడ్డి అప్పన్న, నందిగాం మండలం పెంటూరుకు చెందిన నాయకులు, కార్యకర్తలు కలుసుకున్న వారిలో ఉన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కోటబొమ్మాళి, జూలై 18 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. మంగళవారం మండలం కురుడు గ్రామంలో చేపట్టిన జగనన్నసురక్ష కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించడంలో మధ్యవర్తులు, దళారులు ప్రమేయం లేకుండా నేరుగా ప్రజలందరికీ అందజేస్తున్న ఘనతమన ముఖ్యమంత్రిదేనన్నారు. ప్రభుత్వ పథకాలు నగదు నేరుగా తమ ఖాతాల్లో జమ అవుతున్నాయని మహిళలు ప్రభుత్వ పాలన పట్లహర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. లబ్ధిదారులకు వివిధ ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రీవెన్స్ సెల్ ప్రతినిధి రొక్కం సూర్యప్రకాశరావు, సర్పంచ్ కోతి చిన్నారావు, సీనియర్ వైసీపీ నాయకులు పొన్నాన మోహనరావు, 3వ వార్డు మెంబర్ ప్రతినిధి దండాసి సింహాచలం, తహాశీల్దార్ జామి ఈశ్వరమ్మ, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంద లోకనాథం, గృహనిర్మాణశాఖ ఎఇ ఆర్.పాపినాయుడు, సచివాలయ సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# శంబర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విచారణ



మక్కువ, జూలై 18 ప్రభాతవార్త

శంబర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లైంగిక వేదింపుల ఫిర్యాదుపై విచారణ చేపట్టారు. 10వ తేదీన జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా మంగళవారం లైంగిక వేదింపులు ఫిర్యాదుపై విచారణ చేయటానికి జిల్లా ఆర్బీఎస్కే పిఒడి బాస్కరరావు విచారణ చేపట్టారు. విచారణ అధికారి ఇరువురి వద్ద విచారణ చేసే రాతపూర్వకంగా ఇరువురు అభిప్రాయాలను స్వీకరించారు. ఆరోగ్యకేంద్ర సిబ్బందితో కూడా వైద్యాధికారిపై రెండవ ఎఎన్ఎంపై అభిప్రాయాలను రాతపూర్వకంగా అభిప్రాయాలు స్వీకరించారు. చర్యల నిమిత్తం జిల్లా అధికారులకు నివేదిక అందజేస్తామని విలేకర్లకు తెలిపారు.

19-7Pg 9cheli :Layout 1 1/1/02 6:05 AM Page 1



# వర్షాకాలంలో.. ఈ జాగ్రత్తలు తప్పనిసరి !



వర్షాకాలం మొదలైంది. అయితే ఈ కాలంలో గాలిలోని అధిక తేమ వల్ల హానికారక బ్యాక్టీరియా వృద్ధి చెందే అవకాశం ఎక్కువ. ఇది మన రోగనిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం చూపి వివిధ రకాల వ్యాధుల బారిన పడేలా చేస్తుంది. అందుకే ఈ కాలంలో ఆరోగ్యం విషయంలో మరింత శ్రద్ధ వహించాలంటున్నారు నిపుణులు.

**విటమిన్-డి లోపం లేకుండా...** ఎముకల దృఢత్వానికి విటమిన్'డి' చాలా అవసరం. మరి, ఈ విటమిన్ పొందాలంటే ఉదయాన్నే లేలేత ఎండలో కాసేపు నిలబడాలి. అయితే ఈ కాలంలో ఆకాశం మబ్బులు పట్టడం వల్ల ఎండ వచ్చే రోజులు తక్కువ ఫలితంగా శరీరానికి సరిపడా విటమిన్ 'డి' అందక పోవడం వల్ల కూడా వివిధ రకాల వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నట్లు ఓ అధ్యయనంలో తేలింది. అందుకే ఈ కాలంలో సూర్యరశ్మి లేకపోయినా విటమిన్-డి కోసం ప్రత్యామ్నాయ మార్గాల్ని ఎంచుకోవాలి. ఈ విటమిన్ అధికంగా లభించే చేపలు, గుడ్లలోని పచ్చసొన, పుట్ట గొడుగులు, ఛీజ్, కమలాఫలం.. వంటి ఆహార పదార్థాలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. మరీ అత్య వసరమైతే నిపుణుల సలహా మేరకు విటమిన్-డి సప్లిమెంట్స్ కూడా వాడచ్చు.





**దోమల నుంచి రక్షణకు...** వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువ! ఇవి ఇంట్లోకి రాకుండా సాయంత్రం కాగానే కిటికీలు, తలుపులు, మూసేసినా, ఇంటిని పరిశుభ్రంగా ఉంచినా సరే.. ఏలాగోలా అవి ఇంట్లోకి దూరిపోతాయి. మలేరియా, డెంగ్యూ, చికన్‌గున్యా.. వంటి వ్యాధుల్ని కలుగజేస్తాయి. వీటిబారిన పడకూడదంటే దోమల బెడద లేకుండా చూసుకోవాలి. ఈ క్రమంలో ఇంట్లోని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడం, ఆరుబయట నీళ్లు నిలవకుండా జాగ్రత్తపడడం. ఇంటి చుట్టూ క్రిమి సంహారకాలను స్ప్రే చేయడం, తులసి-బంతి-లావెండర్.. వంటి మొక్కలను ఇంటి చుట్టూ కుండీల్లో పెంచుకోవడం. ఇంట్లో అక్కడక్కడా కొన్ని ఆత్యవసర నూనెలు, కర్పూరం.. వంటివి ఏర్పాటుచేయడం వల్ల దోమల బెడదను తప్పించుకోవచ్చు.



**ఆహారం విషయంలో అజాత్ర వద్దు !** ఇక ఈ వర్షాకాలంలో వేడివేడిగా మిరపకాయ బజ్జీలు, పకోడీలు, స్వీట్‌కార్న్ వంటి వాటికిపైకి మనసు లాగడం సహజం. అయితే వీటిని మరీ ఎక్కువగా తినడం, బయట తయారుచేసే వాటికి ప్రాధాన్యమివ్వడం వల్ల అజీర్తి, జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి ఇలాంటివి ఇంట్లోనే పరిశుభ్రంగా తయారుచేసుకొని తినడం మంచిది. అది కూడా మితంగానే వీటితో పాటు మరిగించి చల్లార్చిన నీళ్లు తాగడం, తాజా కాయగూరలు పండ్లు ఆకుకూరల్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. తద్వారా ఆరోగ్యంగా ఉండచ్చు.

**ఇవి గుర్తుంచుకోండి !....**

- చాలామంది కాయగూరలు, పండ్లను ముందే కట్ చేసుకొని ఫ్రిజ్‌లో నిల్వ చేసుకుంటుటారు. ఫలితంగా గాలిలలోని బ్యాక్టీరియా, వైరస్‌లు కట్ చేసిన ఆహారంపైకి చేరతాయి. మనం వాటిని మళ్లీ కడగకుండా తినేయడం వల్ల అవి మన కడుపులోకి చేరి లేనిపోని అనారోగ్యాలకు కారణమవుతాయి. కాబట్టి ఎప్పటికప్పుడే తాజాగా వాటిని కట్ చేసుకోవడం ఉత్తమం.
- వండుకునే ఆహారం విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలి. ఉదయం వండిని రాత్రి, రాత్రి మిగిపోయినవి మరునాడు ఉదయం తినడం అస్సలు మంచిది కాదు. ఏ పూటకాపూటే వేడివేడిగా వండుకొని తీసుకోవాలి.
- దాహం వేయట్లేదని నీళ్లు తాగకపోతే డీహైడ్రేషన్ బారిన పడతాం. కాబట్టి ఏ కాలంలోనైనా సరైన మోతాదులో నీళ్లు తాగాలి. అవి కూడా మరిగించి కాస్త గోరువెచ్చగా తీసుకోవాలి.
- రోజులో ఏడెనిమిది గంటలు నిద్ర తప్పనిసరి. లేదంటే మానసిక ఒత్తిడి, ఆందోళనలకు గురై.. దీని ప్రభావం రోగనిరోధక వ్యవస్థపై పడుతుంది.
- ఇక ఈ సీజన్‌లో నూనె పదార్థాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఎందకంటే నూనెలు, కొవ్వులు ఎక్కువగా ఉండే పదార్థాలు సులభంగా జీర్ణం కావు. పైగా వర్షాకాలంలో మన జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. అందుకే తేల్లిగా జీర్ణమయ్యే కాయగూరలు, సూప్స్, బ్రెడ్, పెరుగన్నం వంటివి తీసుకోవడం మంచిది. వర్షాకాలం అంటేనే వ్యాధుల కాలం. మనం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అప్పుడప్పుడూ పలు అనారోగ్యాలు తలెత్తుతూనే ఉంటాయి. అలాగని వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుల్ని సంప్రదిస్తే తీవ్రత తక్కువగా ఉన్నప్పుడే ఆయా అనారోగ్యాల్ని నయం చేసుకోవచ్చు. ❑

# వృత్తి, ప్రవృత్తుని ఒంటి చేత్తో..



ఆధునిక పోకడలు ఎన్నో సంప్రదాయ కళల్ని కనుమరుగు చేస్తున్నాయి. ఎంతోమంది కొత్త మోజులో పడిపోయి. పాతను నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇదే తరంలో పుట్టిపెరిగిన టెంజిన్ అందరిలా ఆలోచించలేదు. క్రమంగా అంత రించిపోతోన్న ఓ తెగ సంప్రదాయ వస్త్రధారణకు పునర్వైభవం తేవాలనుకుంది. వాటికి సమకాలీన హంగు లద్దుతూ ఈ తరం వారినీ ఆకట్టుకోవాలనుకుంది. ఈ ఆశ యంతోనే దుస్తుల వ్యాపారాన్ని ప్రారంభించిందామె. అప్పటికే వృత్తిరీత్యా ప్రభుత్వ ఉద్యోగి అయిన ఆమె.. బైక్ రైడింగ్‌లోనూ దిట్ట. ఇలా వృత్తిప్రవృత్తుల్లో బిజీగా ఉన్నప్ప టికీ.. తన వ్యాపారాన్నీ సమర్థంగా నిర్వర్తిస్తూ దేశవ్యాప్త గుర్తింపు తెచ్చుకుందామె. ప్రస్తుత బిజీ లైఫ్‌స్టైల్‌లో మహిళలు ఉద్యోగం చేయడమే గొప్ప విషయం అనుకుంటే.. ఇటు వృత్తినీ, అటు ప్రవృత్తుల్నీ ఒంటి చేత్తో నిర్వర్తిస్తోన్న టెంజిన్ స్ఫూర్తి తెలుసుకుందాం..

టెంజిన్‌ది అరుణాచల్ ప్రదేశ్‌లోని బొమ్‌డిలా అనే కొండ ప్రాంతం. ప్రకృతి రమణీయతకు అద్దం పట్టే ఈ ప్రాంతంలో పుట్టిపెరిగిన ఆమె. చిన్న వయసు నుంచే పచ్చదనం అంటే ప్రేమ పెంచుకుంది. పై చదువుల కోసం ఢిల్లీ వెళ్లి టెంజిన్.. అక్కడి 'మిరండా హౌస్ కాలేజీలో'లో సోషియాలజీలో మాస్టర్స్ పూర్తి చేసింది. అపై అక్కడే యూపిఎస్సీ పరీక్షలకు సిద్ధమవుతూ.. వివిధ ప్రభుత్వ పరీక్షలు రాసేది.

**బైక్ రైడింగ్ అంటే ప్రాణం ....** ఈ ప్రయత్నాల్లో భాగంగానే.. అరుణాచల్ ప్రదేశ్ ఆరోగ్య శాఖలో ప్రభుత్వ ఆరోగ్య-ఇంజినీరింగ్ కన్సల్టెంట్‌గా ఉద్యోగం సంపాదించింది టెంజిన్. ఇలా కెరీర్‌లో స్థిరపడ్డాక తన అభిరుచులపై దృష్టి పెట్టాలనుకుందామె. నిజానికి ఆమెకు చిన్న వయసు నుంచి బైక్ రైడింగ్ అంటే ప్రాణం. సాధారణంగా బైక్‌లు, కార్ల గురించి ఎక్కువగా అబ్బాయిలే మాట్లాడుకోవడం చూస్తుంటాం. కానీ నాకూ చిన్న వయసు నుంచి వీటి గురించి మాట్లాడాలని, కొత్త విషయాలు తెలుసుకోవాలని అనిపించేది. అందుకే మా సోదరులు ఈ విషయాలు చర్చించినప్పుడల్లా నేనూ మధ్యలో కలగజేసుకునేదాన్ని. అలా తొలిసారి బైక్ నడిపిన నేను ఎప్పటికైనా నా కంటూ సొంత బైక్ ఉండాలని నిర్ణయించుకున్నా. అటు చదువుకుంటూనే, ఇటు బైక్ నడపడం నేర్చుకున్నా.. అంటోన్న టెంజిన్ బుల్లెట్ వంటి భారీ బైకులు, వేగంగా దూసుకెళ్లే స్పోర్ట్ బైక్‌లు నడవడంలో ప్రావీణ్యం సంపాదించుకుంది. ఆ రాష్ట్రంలోని దుకాటీ స్పోర్ట్స్ బైక్ నడపడంలో అనుభవజ్ఞురాలైన ఏకైక మహిళా బైకర్‌గా పేరు తెచ్చుకుంది. ప్రస్తుతం గంటకు 150 కిలోమీటర్ల వేగంతో బైక్ నడపగలదు టెంజిన్.

**వ్యాపార ఆలోచన అలా....** ఇటలీ తన బైక్ రైడింగ్ నైపుణ్యాలతో మహిళా సాధికారతను చాటేలా పలు రేసుల్లోనూ పాల్గొన్న టెంజిన్.. గతేడాది మరో బైక్ యాత్రలో పాల్గొంది. ఇలా అనుభవజ్ఞులైన బైక్ రైడర్లతో పోటీ పడడం ఓ అద్భుతమైన అనుభూతి అని, ఫలితంగా వాళ్ల నుంచి మరిన్ని నైపుణ్యాలు నేర్చుకోగలుగుతున్నానని చెబుతోంది యువ బైకర్. అయితే తన బైక్ యాత్రల్లో భాగంగా ఓసారి అక్కడి గిరిజన గ్రామాల్ని సందర్శించింది టెంజిన్. ఈ క్రమంలో 'మోన్పా' తెగ ప్రజల్ని కలిసిన ఆమె.. వారి ఆచార వ్యవహారాల గురించి అడిగి తెలుసు కుంది. అంతేకాదు..వారి ఆహార్యాన్నీ దగ్గర్నుంచి గమనించింది. ఈ సమయంలోనే తన వ్యాపార ఆలోచనకు బీజం పడిందంటోంది టెంజిన్. 'మా రాష్ట్రంలోని ప్రముఖ గిరిజన తెగల్లో మోన్పా తెగ ఒకటి. వారి నిత్యం మెరూన్ రంగులో ఉండే సంప్రదాయ దుస్తులే ధరిస్తారు. అది చూసి నాకు విచిత్రంగా అనిపించడంతో.. అసలు ఎందుకిలా? అని మా అమ్మను అడిగాను. కానీ ప్రాచీన కాలంలో ఆ తెగలో నీలం రంగు దుస్తులు ధరించే వారని అమ్మ చెప్పింది. అప్పుడు అనిపించింది. మోన్పా తెగ వారికీ వారు ధరించే సంప్రదాయ దుస్తుల్ని విభిన్న రంగుల్లో అందించాలని! ఈ స్ఫూర్తి తోనే 2017లో 'ఒరోబూర్' పేరుతో దుస్తుల వ్యాపారం ప్రారంభించా.' అంటూ చెప్పుకొచ్చింది టెంజిన్.



**రంగులతో హంగులు...** షింకా అనే గౌన్, తో-డంగ్ అనే ఫ్రంట్ ఓపెన్ సిల్క్ స్కర్ట్, ఛుబా అనే వదులైన అవుట్‌ఫిట్.. ఇదీ మోన్పా తెగ మహిళల సంప్రదాయ వస్త్రధారణ. అయితే గత కొన్ని దశాబ్దాలుగా మెరూన్ కలర్‌నే ఎంచుకుంటోన్న ఆ తెగ మహిళల కోసం తన సంస్థ ద్వారా విభిన్న రంగుల్లో దుస్తులు రూపొందించడం మొదలుపెట్టింది టెంజిన్.

**యువతే.. మా లక్ష్యం .....** ఇలా దుస్తులే కాదు. కాలక్రమేణా హ్యాండ్‌బ్యాగ్స్, బెల్టులు, జ్యుయలరీ, ఇతర యాక్సెసరీస్‌కూ తన వ్యాపారాన్ని విస్తరించింది టెంజిన్. మా దుస్తుల తయారీలో ఆర్గానిక్ డైలు వాడుతున్నాం. స్థానికంగా ఉండే మహిళా నేత కార్మికులకు మా సంస్థ ద్వారా ఉపాధి కల్పిస్తున్నాం. కొంతమంది యువతులూ మా వద్ద డ్రస్ డిజైనింగ్ నేర్చుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. వారికీ నైపుణ్యాలు నేర్పిస్తున్నాం. ఒక మా సంప్రదాయ దుస్తుల్ని మరింత విస్తరించడానికి వీటిని ఎగ్జిబిషన్లలో ప్రదర్శించడం, స్థానిక ఎన్జీవోలతో భాగస్వామ్యం కుదుర్చుకోవడం.. వంటి చేస్తున్నాం. త్వరలోనే మోన్పా సంప్రదాయ దుస్తులకు డిజిటల్ డిజైన్స్ ఎంబ్రాయిడరీతో హంగులద్దే ఆలోచనలో ఉన్నాం. ఇలా ఈ ఆధునిక హంగుల్ని జోడిస్తూ నేటి యువతను ఆకర్షించే ప్రయత్నం చేయాలన్నదే మా ఆశయం అంటూ చెప్పుకొచ్చిందీ ఫ్యాషన్ డిజైనర్. ❑

# గోళ్లనిలా కాపాడుకోండి !

**అమ్మాయిలు తమ చేతులూ, గోళ్లూ.. కోమలంగా కనిపించాలని భావించినా, వాటిపై ఎలా శ్రద్ధ పెట్టాలో తెలియక సతమతమవుతుంటారు.**



- నీళ్లల్లో ఎక్కువ సేపు నానినా, కఠిన రసాయనాలు, అధికవేడి వంటిచోట్ల పనిచేసినా త్వరగా విరిగిపోతుంటాయి. అందుకే ఈ పరిస్థితుల్లో కచ్చితంగా గ్లవుజులు వాడండి. గోళ్లు కొరికే అలవాటు ఉంటే మానుకోండి.
- గోరువెచ్చని నీళ్లల్లో కాస్త బేకింగ్ సోడా వేసి వేళ్లు తడిచేలా మునగనిస్తే.. మట్టితో పాటూ సూక్ష్మక్రిములూ పోతాయి.
- బేస్ కోట్ వేసి నెయిల్‌పాలిష్ వేసుకోవడం వల్ల రసాయనాల ప్రభావంతో మరకలు పడకుండా ఉంటాయి. రంగూ ఎక్కువకాలం మన్నికగా ఉంటుంది. మెరుపునీ ఇస్తుంది.
- చాలామంది నెయిల్‌పాలిష్‌ని పెచ్చులు పెచ్చులు కింద పీకుతుంటారు. దీనివల్ల గోళ్ల పైపొర దెబ్బతిని పాడవుతుంటాయి. రంగు పూర్తిగా తీశాకే.. మరో కోట్ వేయాలి తప్ప.. దానిమీదే మళ్లీ వేయొద్దు. ❑

# టమాటాలకు ప్రత్యామ్నాయంగా..



◆ టమాటా వేయగానే కాస్త పులుపు తీపి మిక్సర్లతో కూర రుచి అదిరిపోతుంది కదా. దాని ప్లేస్‌లో చింతపండును చక్కగా ఉపయోగించవచ్చు. అది కూడా కూరకు సరిపడగా పులుపు ఎక్కువ కాకుండా జాగ్రత్త పడితే ఆ కూర రుచి అదర్స్ అనే చెప్పాలి.

◆ మార్కెట్లో దొరికే టొమాటో పేస్ట్‌తో కూడా ఆలోటును సులభంగా భర్తి చేసుకోవచ్చు. తాజా టమాటాలు అందుబాటులో లేనప్పుడూ, కొనలేని స్థితిలో ఇది మంచి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడతాయి. ఇవి మార్కెట్లో కూడా సరసమైన ధరలోనే అందుబాటులో ఉంటాయి.

◆ ఇక రెడ్ బెల్ పెప్పర్ కూడా టమాటా మాదిరిగా కూరకు రుచిని ఇవ్వగలదు. పైగా కూడ మంచి కలర్‌ఫుల్‌గా కూడా ఉంటుంది.

◆ ఇంకోకటి ఆలివ్‌లు వీటిని ఉడికించి లేదా నేరుగా ఉపయోగించవచ్చు. పండిన ఆలివ్‌లు అయితే టమాటకు బెస్ట్ ప్రత్యా మ్నాయం అని చెప్పవచ్చు.

◆ అలాగే ఉసిరి కూడా మంచి పులుపు వగరుతో కూడిన స్వీట్‌ని అందిస్తుంది. దీనిలో ఫైబర్, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. అంతేగాదు దీనిలో ఉండే ఎల్లాజిక్ యాసిడ్ కారణంగా క్యాన్సర్-నిరోధక లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. ఈ చిన్న ఆకుపచ్చ ఉసిరికాయ ఆకుపచ్చ టమాటాలను గుర్తుకు తెచ్చే పుల్లని రుచిని అందిస్తుంది. గృహిణులు ఇలాంటి ప్రత్యామ్నాయ చిట్కాలతో టమాటాకు ప్రత్యామ్నాయంగా వాడటంతో పాటు

# ముల్లంగి రోటీ

**నోటికి రుచిగా ఉండే ఆహారం కాకుండా పోషకాలు పుష్కలంగా ఉన్న ఆహారం ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది.** క్యాల్షియం శరీరానికి చాలా అవసరం, క్యాలరీలు కూడా అవసరమే, అయితే అవసరమైన దానికన్నా ఎక్కువైతే బరువు పెరుగుతారు. అందువల్ల క్యాల్షియం సమృద్ధిగా, క్యాలరీలు తక్కువగా ఉండే వంటకాలు ఎలా వండుకోవచ్చో చూద్దాం.

**ముల్లంగా నాచిన్ రోటీ : కావలసినవి :** ముల్లంగి తురుము- అరకప్పు, ముల్లంగి ఆకుల తురుము- అరకప్పు, రాగిపిండి-అరకప్పు, గోధుమపిండి- అరకప్పు, నువ్వులు-రెండు టీస్పూన్లు, వేయించిన జీలకర్ర - అరటీస్పూను, పచ్చిమిర్చి పేస్టు- టీస్పూను ఉప్పు-రుచికి తగినంత, నూనె-రోటీ వేయించడానికి సరిపడా.

**తయారీ :**
- నూనె తప్పించి మిగతా వాటన్నింటిని ఒక గిన్నె వేసి చపాతీ పిండిలా కలిపేసి పదినిమిషాలపాటు నానబెట్టుకోవాలి.
- నానిన పిండిని ఉండలు చేసుకుని రోటీల్లా వత్తుకోవాలి.
- బాగా వేడెక్కిన పెనం మీద పావు టీస్పూను నూనె వేసుకుంటూ రెండు వైపులా చక్కగా కాల్చుకోవాలి.
- .లైట్ బ్రౌన్ కలర్‌లోకి కాలిన తరువాత వెంటనే సర్వ్ చేసుకోవాలి.
- ఇవి వేడిమీదే బావుంటాయి. చల్లారితే గట్టిబడతాయి. ❑



**చెలి చిట్కా**

పంచ దార పాకం పట్టాక అయిదారు చుక్కల నిమ్మరసం కలపండి .


# నిరుపమాన గురుభక్తి

**ఆధ్యాత్మికం**

వేద ధర్ముడనే ముని ఉండే వాడు. ఆయనకు ఎందరో శిష్యులుండేవారు. వారి గురుభక్తిని పరీక్షించాలని వేదధర్ముడు వారితో నా పూర్వ పాప ఫలంగా నేనొక కుష్టురోగిగా, కుంటివానిగా, గుడ్డివానిగా 21 సంవత్సరాలు జీవించాల్సి ఉంది. నేను కాశీలో ఆ కర్మను అనుభవించాలనుకొన్నాను. మీలో ఎవరు నాతోపాటు కాశీకి వచ్చి ఆ 21 సంవత్సరాలు నాతో ఉండి నాకు సేవచేయగలరు? అని ప్రశ్నించాడు. ఎవ్వరూ ధైర్యం చేయలేకపోయారు. దీపకుడనే ఒక శిష్యుడు మాత్రం సిద్ధమై ఆయన వెంట కాశీకి వెళ్ళాడు. వేద ధర్ముడు మణికర్ణికా ఘట్టంలో స్నానం చేసి కంబలాశ్వతర అను ప్రాంతంలో దీపకుడు నిర్మించిన కుటీరంలో నివశించసాగాడు. కుష్టురోగము, కుంటితనము, గుడ్డితనము ఆయనకు వచ్చాయి. శరీరమంతా పురుగులుపడి, కుళ్ళిపోయి కంపుకొట్టటం ప్రారంభించింది. దీపకుడు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆయనను శరీరాన్ని శుభ్రంచేసి, ఔషదాలను రాసేవాడు. భిక్షచేసి గురువుగార్కి ఆహారాన్ని తెచ్చి పెట్టేవాడు. ఎంతో ఆకలిగా ఉంది, ఎందుకురా ఇంత తక్కువ తెచ్చావు? అని గురువు విసుక్కొనేవాడు. ఎంత శ్రద్ధగా సేవలు చేసినా 'దుర్మార్గుడా! నీవు నన్ను నిర్లక్ష్యం చేస్తున్నావు. పీడిస్తున్నావు, వెళ్లిపో, అని కేకలు వేసేవాడు. అయినా దీపకుడు ఆ మాటల్ని లెక్కించక రెట్టింపయిన భక్తితో గురువును సేవించేవాడు. అతని గురుభక్తికి మెచ్చికాశీ విశ్వనాథుడే ప్రత్యక్షమై ఏదైనా వరం కోరుకో అన్నాడు. గురువుగార్ని సంప్రదించి కోరుతానన్నాడు దీపకుడు. గురువుగారూ! మీ వ్యాధి నయమయ్యేట్టు చేయమని కోరుదునా? అని గురువును అడిగాడు. వేదధర్ముడు కోపంతో, ఏమిరా నా సేవ చేయటం నీకు అంత కష్టంగా ఉందా? అని ప్రశ్నించాడు. అంతే దీపకుడు తన ప్రయత్నాన్ని విరమించుకొన్నాడు, విష్ణుమూర్తి ప్రత్యక్షమై నీ గురుభక్తికి మెచ్చాను. ఏదైనా వరం కోరుకో అన్నాడు. దీపకుడు ఆయనకు నమస్కరించి స్వామీ నా గురుభక్తి నిరంతరమూ వృద్ధి చెందేలా అనుగ్రహించు, అని కోరాడు, విషయం తెలిసి వేదధర్ముడు మెచ్చి చిరంజీవ నీవు కాశీలోనే నివశించు అష్టసిద్ధులు నీకు వశమవుతాయి అని దీవించాడు. 'గురుర్బ్రహ్మ గుర్విష్ణు' అని శ్లోకాలు చెప్పి స్తుతించటం కాదు గురువుకు కావలసింది, నిజమైన సేవ. అదే నిజమైన గురుభక్తి.

-రాచమడుగు శ్రీనివాసులు.

# పెద్దవాళ్లతో అనుబంధాన్ని పెంచాలి..



**కొంతమంది మహిళలు ఇంట్లో** అత్తామామలతో మాట్లాడటానికి ఆసక్తి చూపించరు. తాను నిర్వర్తించాల్సి న బాధ్యతలను మాత్రం పూర్తి చేస్తారు. దీంతో పిల్లలు కూడా నాన్నమ్మ, తాతయ్యల దగ్గరకు వెళ్లడానికి ఇష్టపడరు. ఇది సరైన పద్ధతి కాదంటున్నారు నిపుణులు. పెద్దవాళ్లతో పిల్లల అనుబంధాన్ని పెంచాలంటున్నారు.

ఉదయం నుంచి సాయంత్రం వరకు హోంవర్క్, ట్యూషన్ అంటూ పిల్లలకు కనీసం ఆడుకోవడానికి సమయం దొరకడం లేదు. దీంతో నానమ్మ, తాతయ్యలతో ఎక్కువసేపు గడపడానికి ఆసక్తి చూపంచడం లేదు. ఇంట్లో అమ్మానాన్న పెద్దవారితో కలివిడిగా ఉండకపోవడంతో పిల్లలకూ ఆ అలవాటు రాదు. దీంతో పెద్దవాళ్లకు చేరువ కాలేరు.

**అనుబంధాన్ని..** పిల్లలకు ప్రతి రోజు ప్రత్యేకంగా ఉండేలా చూడాలంటే అమ్మానాన్నలు వారితో ఎక్కువ సమయం గడపాలి. అలాగే ఇంట్లో నాన్నమ్మ, తాతయ్యతో మాట్లాడటం అలవాటు చేయాలి. వయసుపైబడినవారి నుంచి పిల్లలకు ఎన్నో కొత్త విషయాలు తెలిసే అవకాశం ఉంది. వారి బాల్యంలోని విశేషాలు, జీవితానుభవాలను పిల్లలకు చెప్పించాలి. అవన్నీ వారికి వింతగా ఉన్నాకూడా సరదాగా అనిపిస్తుంది. వాళ్ల బిజీ రోజుల్లో పిల్లలకు పెద్దవాళ్ల ప్రేమ నుంచి దొరికే సాంత్వన మరెక్కడా లభించదు. అంతేకాదు, చిన్నారులు వారిని తమ స్నేహితులుగా భావించడం మొదలుపెడితే సమస్యలను స్వేచ్ఛగా నానమ్మతో పంచుకుంటారు. తాతయ్యకు తమ స్నేహితుల గురించి చెబుతారు. ఇవన్నీ పెద్దవాళ్లకి, పిల్లలకు మధ్య అనుబంధాన్ని పెంచుతాయి. దీంతో పిల్లల మానసికా రోగ్యం మెరుగ్గా ఉంటుంది.

**వారెందుట..** తల్లిదండ్రులు తమ పెద్దవాళ్లతో ప్రేమగా నడుచుకోవాలి. వారి అవసరాలను తీర్చడంతోనే బాధ్యత తీరిందని భావించకుండా కాసేపైనా వారితో మాట్లాడటం అలవాటు చేసుకోవాలి. అలా వారిపట్ల అమ్మానాన్న వ్యవహరించే తీరుని పిల్లలు ఎప్పటికప్పుడు గుర్తిస్తుంటారు. దాంతో నానమ్మ, తాతయ్యలకు గౌరవమర్యాదలివ్వడం, ప్రేమించడం వంటివన్నీ నేర్చుకోవడం మొదలుపెడతారు. పెద్దవాళ్ల చిన్నచిన్న అవసరాలను పిల్లలకు అప్పజెప్పాలి. వారికి సమయానికి మందుల్విడం పిల్లల పనిగా అప్పజెప్పాలి. అలాగే అందరూ కలిసి కాసేపైనా మాట్లాడుకోవడం, ఇండోర్ గేమ్స్ ఆడుకోవడం వంటి ప్రోత్సాహపూరితమైన వాతావరణాన్ని పెద్దవాళ్లతో కల్పిస్తే చాలు. పిల్లలు వారితో కలిసిపోయి స్నేహంగా ఉంటారు. నాన్నమ్మ, తాతయ్యలపై ప్రేమనే కాదు, వారి మంచిచెడ్డల గురించి ఆలోచించడం మొదలుపెడతారు. ❑

## ప్రతిపక్ష నాయకులను నిలదీయండి : తిలక్



నందిగాం, జూలై 18 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామాల్లో తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తున్న ప్రతిపక్ష నాయకులను నిలదీయాలని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ పిలుపునిచ్చారు. మంగళవారం బెజ్జిపల్లి గ్రామంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు తమిరి ఫల్గుణరావు అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో తిలక్ పాల్గొని మాట్లాడారు. ప్రజల్లో జగన్మోహన్‌రెడ్డికి వస్తున ఆదరణ చూసి తట్టుకోలేక తెలుగుదేశం, జనసేన నాయకులు గ్రామాల్లో యాత్రల పేరిట తప్పుడు ప్రచారాలు చేస్తూ జగన్మోహన్‌రెడ్డిని కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని ఇలాంటి వారిని మహిళలు, ప్రజలు గ్రామాల్లో నిలదీయాలని పిలుపునిచ్చారు. నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేంగా జగన్మోహన్‌రెడ్డి పథకాలు అమలు చేస్తున్నారి ప్రతి ఒక్కరు పథకాలను వినియోగించుకుని మళ్లీ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. లబ్ధిదారులకు 11 రకాల సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. కర్లపూడి సర్పంచ్ తమిరి రాజు, ఎంపీటీసీ సభ్యులు బార్నాన బాలకృష్ణ, అంబోడి విష్ణు, దిమిలాడ పిఏసి ఎస్ అధ్యక్షులు బాలక మధుసూదనరావు, మండల జెసిఎస్ కన్వీనర్ జద్యాడ జయరాం, మాజీ జెడ్పీటీసీ సభ్యులు మాదిన గోపాలకృష్ణ, సర్పంచ్ ప్రతినిధి కూను సత్యం, తహాశీల్దార్ వై.పద్మావతి, ఈఓపిఆర్‌డి రాజారావు, దీనబందుపురం సర్పంచ్ మడపాల సంజీవరావు, మాజీ సర్పంచ్ లోళ్ల వైకుంఠరావు, ఎం.రమణ, సనపల రమేష్, టి.సత్యన్నారాయణ, పలువురు మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికే జగనన్న సురక్ష

ఆమదాలవలస, జూలై 18 ప్రభాతవార్త



ప్రజా సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించే మార్గమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. మండలంలో వంజంగి గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా 11 రకాల సేవలను ప్రజలకు అందజేస్తుందని తెలిపారు. రైతులు, విద్యార్థులు, మహిళలు తమ ధరఖాస్తులు అందజేస్తే ఉచితంగా సిటిజన్ సర్వీసులను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. అనంతరం ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వివిధ రకాల ధృవపత్రాలు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు, సర్పంచ్ బెండి సత్యవతి, ఎంపిడిఓ ఎస్.వాసుదేవరావు, తహాశీల్దార్ గణపతిరావు, పంచాయతీ కార్యదర్శి స్టాలిన్, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## కౌలు రైతులందరికీ సిసిఆర్‌సి కార్డులు మంజూరు చేయాలి



పలాస, జూలై 18 ప్రభాతవార్త

కైలు రైతులందరికీ సిసిఆర్‌సి కార్డులు జారీ చేయాలని కౌలు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు డిమాండ్ చేశారు. నేడు పలాస సిఐటియు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 32 లక్షలు కౌలు రైతులు వుంటే కేవలం ఐదు లక్షల కార్డులు మాత్రమే పెట్టుకుని మంజూరు చేస్తున్నారని వారు అన్నారు. ఇదేనా రైతు ప్రభుత్వమని ఆయన ప్రశ్నించారు. రైతుకు గిట్టుబాటు ధర లేక పెట్టుబడులు పెరిగి అప్పులు పెరిగి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు ఆత్మహత్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చలించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేవాదాయ భూములు సాగు చేస్తున్న రైతు సిసిఆర్‌సి మంజూరు చేయాలని కోరారు. ప్రతి కౌలు రైతుకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం మద్ధతు ధర చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. వీటిని అమలు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈయనతోపాటు జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి పి.ప్రసాద్, కౌలు సంఘం ఉపాధ్యక్షుడు బి.ఆనందరావులు పాల్గొన్నారు.

## సాధన చేసి పోటీలో పాల్గొన్న ప్రతిఒక్కరూ విజేతలే

పాతపట్నం, జూలై 18 ప్రభాతవార్త



విజయనగరం జిల్లా తైక్వాండో అసోసియేషన్ వారు నిర్వహించిన తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీలకు అతిథిగా పారిశ్రామికవేత్త సిరిపురం తేజేశ్వరరావు ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ హాజయ్యారు. ఆమె గౌరవప్రదంగా సిరిపురం తేజేశ్వరరావుకు మెమెంటో అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సాధన చేసి పోటీలో పాల్గొనలేని వారే ఓడినవారు అన్నారు. విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండాలన్నారు. నేడు సమాజంలో జరుగుతున్న నేరాలు చూస్తుంటే శత్రువు నుంచి తమను తాము రక్షించుకోవడంలో ఇతరులను రక్షించడంలో తైక్వాండో విద్య ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఒలింపిక్స్ స్థాయికి చేరుకోవాలన్నారు.

## గుణుపూర్ మార్గంలో డిఆర్‌ఎం పర్యటన



పాతపట్నం, జూలై 18 ప్రభాతవార్త

నౌపడ గుణుపూర్ రైలు మార్గంలో తూర్పుకోస్తా రైల్వేలోని వాల్తేరు డిఆర్‌ఎం అనూప్‌కుమార్ శత్పతి పర్యటించారు. ముందుగా ఉదయం విశాఖపట్నం నుంచి గుణుపూర్ చేరుకున్నారు. గుణుపూర్‌లో రెండు గంటల పాటు తనిఖీ చేశారు. అనంతరం పర్లాఖిమిడి రైల్వేస్టేషన్‌కు చేరుకుని అక్కడ జరుగుతున్న ప్లాట్‌ఫామ్ పనులను, స్టేషన్ పనులను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పర్లాకిమిడి నుంచి పాతపట్నం, టెక్కలి చేరుకుని స్టేషన్‌లలో జరుగుతున్న ప్లాట్‌ఫామ్ పనులను పరిశీలించారు.

## చిన్నతుంగాంలో జగనన్న సురక్ష

సంతబొమ్మాళి, జూలై 18 ప్రభాతవార్త



మండలంలోని చిన్న తుంగాం సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి జెడ్పీటీసీ సభ్యులు పాల వసంతరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఇంటిలో సమస్యలు లేకుండా చేయడమే లక్ష్యంగా సురక్ష కార్యక్రమం పెట్టారన్నారు. ఈ సందర్భంగా 198 మంది లబ్ధిదారులకి ధృవపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గున్న జానకమ్మ, శిమ్మ గోవిందరావు, తహశీల్దార్ చలమయ్య, పంచాయతీ విస్తరణాధికారి శశిభూషణరావు, సచివాలయం డిడిఓ శ్రీనివాస్, స్థానిక ఎంపిటిసి, మూడు పంచాయతీల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, సచివాలయం కన్వీనర్లు, సచివాలయం పరిధిలో గల గృహసారధులు, వివిధ స్థాయిలో గల వైఎస్సార్ సీపీ పార్టీ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.


## జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ



సోంపేట, జూలై 18 ప్రభాతవార్త

మండలం మామిడిపల్లి గ్రామ సచివాలయ ప్రాంగణంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పాల్గొన్నారు. ఎంపీపీ దాసు మాట్లాడుతూ గతంలో చెప్పులు అరిగేలా తిరిగినా లభించని వివిధ ధృవీకరణపత్రాలు ఇప్పుడు గంటల వ్యవధిలోనే చేతిలో ఉంటున్నాయని, సంక్షేమ పథకాలు ప్రభుత్వ సేవలకు సంబంధించి వ్యక్తిగత స్థాయిలో మీ సమస్యలకు మెరుగైన, నాణ్యమైన పరిష్కారం చూపుతూ, ప్రభుత్వ పథకాలు అందక ఇబ్బంది పడకూడదని జగనన్న సురక్ష ద్వారా ప్రజలందరికీ మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మాధవరావు, సర్పంచ్ పాతిన శేషగిరి, తహశీల్దార్ సత్యన్నారాయణ, ఎపిఎం రమణమ్మ, ఇఓపిఆర్‌డి తెంబ వాసు, జెసిఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, హౌసింగ్ ఎఇ శివరాం, ఎపిఓ ప్రమీల, లింగరాజు, దున్న దుర్యోధన, తాతారావు, సింహాచలం, పాతిన నాని, అప్పలస్వామి, వాలంటీర్లు, కన్వీనర్లు, గృహసారధులు, సచివాలయ సిబ్బంది, ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ సంక్షేమం సురక్ష లక్ష్యం : ఎమ్మెల్యే శాంతి



హిరమండలం, జూలై 18 ప్రభాతవార్త

ప్రజలందరికీ సంక్షేమం అందాలన్నదే జగనన్న సురక్ష లక్ష్యమని పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం హిరమండలం 1, 2 సచివాలయాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రజలందరికీ అందజేస్తున్న ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డిదేనని అన్నారు. అనంతరం అవసరమైన సర్టిఫికేట్లును 1056 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి అందజేశారు. ఎంపిడిఓ బి.శైలజ, తహశీల్దార్ మురళిమోహన్, ఈఓపిఆర్ ఎస్.వెంకటేశ్వరరావు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, జెఎస్‌సి కన్వీనర్ అందవరం వెంకట్‌సురేష్, సర్పంచ్ దేవుదల సుందరమ్మ, వైస్ ఎంపీపీ ప్రతినిధి చిన్నారావు, సచివాలయ కన్వీనర్లు బూర శ్రీనివాసరావు, పుల్లారమణ, నక్క ఆనంద్, గృహసారధులు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ఈఓ నర్సింగరావు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి



పలాస, జూలై 18 ప్రభాతవార్త

ఐటిఐ విద్యార్థి ద్వితీయ సంవత్సరం పరీక్షకు హాజరయ్యేందుకు బైక్‌పై పలాస వెళ్తున్న క్రమంలో మందస మండలం మకరజోల గ్రామ సమీప జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బైక్‌పై వెళ్తున్న క్రమంలో సడన్ బ్రేక్ వేయడంతో స్కిడ్ అయి ప్రమాదం చోటు చేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. హుటాహుటిన క్షతగాత్రుడైన గణేష్ బెహరాను శ్రీకాకుళం జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో తలకు తీవ్ర గాయం కావడంతో మృతి చెందినట్లు పోలీసులు చెబుతున్నారు. మృతుడు కంచిలి మండలం గుండు శాసనాం గ్రామానికి చెందిన వాడని, అతి వేగమే ప్రమాదానికి కారణంగా భావిస్తున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 24 గంటల జీడి దీక్షలు... రైతు సంఘం హెచ్చరిక



పలాస, జూలై 18 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం జీడికి మద్ధతు ప్రకటించి ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేయాలని లేకపోతే జూలై 28న 24 గంటల జీడి దీక్షలు చేస్తామని రైతు సంఘం రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.తులసీదాస్ హెచ్చరించారు. జీడి పంటకు మద్ధతు ధర కల్పించాలని రైతుభరోసా కేంద్రాల ద్వారా జీడి పంటకు కొనుగోలు చేయాలని జూలై 14 నుంచి 17 వరకు ఆంధ్రప్రదేశ్ సంఘం ఆధ్వర్యంలో జీడి గ్రామాల్లో పర్యటించి అనంతరం జీడి రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామాల్లో పర్యటించి జీడి రైతు సంఘం శ్రీకాకుళం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ అధ్యక్షతన కాశీబుగ్గ సంత మైదానంలో జరిగిన మహాధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీడి యాజమాన్యాలు రైతన్నను తీవ్రంగా దోచుకుంటున్నాయని ఆరోపించారు. 2019 నుంచి అన్ని వస్తువులు ధరలు 100 నుంచి 150 శాతం పెరిగితే జీడిపిక్కల ధర 100 శాంత తగ్గిందని ఆరోపించారు. జీడిపప్పు ధర ఆకాశాన్ని అంటుతుంటే జీడి పిక్క ధర పాతాళంకి వెళ్లిపోయిందని విమర్శించారు. స్థానిక మంత్రి సీదిరి అప్పలరాజు, జిల్లా మంత్రులకు, స్పీకర్‌కు ఈ సమస్య పట్టదా అని ప్రశ్నించారు. ఈ మహాధర్నాలో కళాకారులు ఆటపాటలతో ఆహుతుల్ని ఆకట్టుకున్నారు. ఈ మహాధర్నాకు మెట్టూరు ఎంపీటీసీ కొండప్ప సురేఖ, ఇచ్ఛాపురం జనసేన నాయకులు దాసరి రాజు, మందస నాయకులు మట్ట ఖగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.లక్ష్మీనారాయణ, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.ప్రసాదరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, కార్యదర్శి ఎన్.గణపతి, రైతు కూలీ సంఘం నాయకులు ఎం.రామారావు, వి.మాధవరావు, టెక్కలి రైతాంగ సాధన సమితి నాయకులు దాసరి శ్రీరాములు, రైతు సంఘం నాయకులు సిహెచ్ వెంకటరమణ, జీడి రైతు సంఘ నాయకులు రామారావు, భీమారావు, వెంకన్న, ఎస్.కాంతారావు, బి.రమాదేవి, కె.వినోద్, వి.రామకృష్ణనాయుడు, కె.హేమారావుచౌదరి, జె.ప్రసాద్, మాజీ సర్పంచ్‌లు అంబటి రామకృష్ణ, మహిళా సంఘం నాయకులు కుసుమ, మాజీ జెడ్పీటీసీలు సంఘీభావం తెలిపారు.

## మధ్యాహ్న భోజన పథకం పరిశీలన

నందిగాం, జూలై 18 ప్రభాతవార్త



మండలం బెజ్జిపల్లి ప్రాథమిక పాఠశాలలో అమలు జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ పరిశీలించారు. మంగళవారం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తితో కలిసి బెజ్జిపల్లి ప్రాథమిక పాఠశాల సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం పూర్తిస్థాయిలో మధ్యాహ్నం భోజనాలు అమలు చేయాలని నిర్వాహకులకు తిలక్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తమిరి ఫల్గుణరావు, సర్పంచ్‌లు తమిరి రాజు, మడపాల సంజీవరావు, పిఏసిఎస్ అధ్యక్షులు బాలక మధుసూదనరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు మాదిన గోపాలకృష్ణ, మండల జెసిఎస్ కన్వీనర్ జద్యాడ జయరాం, ఎంపీటీసీ సభ్యులు బార్నాన బాలకృష్ణ, అంబోడి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న జగనన్న సంస్కరణలు

### వైసీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్

ఆమదాలవలస, జూలై 18 ప్రభాతవార్త



భవిష్యత్ తరాలకు అందజేయగలిగే గొప్ప ఆస్తి విద్య మాత్రమే అని నమ్మి విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి ఎన్నో ప్రోత్సాహకాలు కల్పించిన గొప్ప దార్శనికుడు జగనన్న అని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. స్థానిక జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చింతాడ రవికుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వ విద్య పట్ల తన ప్రతికూల వైఖరితో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్‌లో విద్యకు-1.1 శాతం తక్కువ నిధులు కేటాయింపులతో లక్షల మంది పిల్లల డ్రాపౌట్స్‌కు కారణమయ్యారని, అలాగే 2014 నుంచి 2019 మధ్య కాలంలో సుమారు 5000 ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని, తన హయాంలో ప్రతి ఆరుగురు విద్యార్థులలో ఒకరు ప్రాథమిక విద్యకు ప్రతి ఆరుగురు బాలికలలో ఒకరు మాధ్యమిక విద్యకు దూరమయ్యారని రవికుమార్ అన్నారు. చంద్రబాబు ఆలోచన ఎప్పుడూ నారాయణ, శ్రీచైతన్య వంటి కార్పోరేట్ సంస్థలను ప్రోత్సహించి ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసేవిగా ఉండేవని, అలాగే 2019లో ఆయన పదవి నుంచి దిగేటప్పటికి ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు 188850 కోట్లు ఉంచారని అలాంటి పరిస్థితుల్లో అధికారం చేపట్టిన మన జగనన్న విద్య పట్ల ఎంతో ముందుచూపుతో ప్రభుత్వ విద్యను ప్రోత్సహించే దిశగా నాడు-నేడు, అమ్మఒడి, వసతి దీవెన, విద్యాదీవెన వంటి మొదలగు పథకాలు తీసుకొచ్చి 37లక్షలకు చేర్చి కొత్తగా 7లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు మరలే విధంగా చేశారని, అమ్మఒడి పథకం ద్వారా 52,60,000 మంది తల్లుల ఖాతాల్లో 26వేల కోట్లు, విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా 44 లక్షల మంది విద్యార్థుల ఖాతాల్లో 14వేల కోట్లు జమ చేశారని, నాడు-నేడు ద్వారా 7వేల కోట్లతో 37వేలు ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దారని రవికుమార్ అన్నారు. తనతో పాటు కుప్పల ఈశ్వరరావు, ముద్దాడ ఈశ్వరరావు, గురుగుబెల్లి భాస్కరరావు, రుప్ప దుర్గారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రాణాప్రతాప్‌కి ఎన్‌టిఆర్ పురస్కారం

పాతపట్నం, జూలై 18 ప్రభాతవార్త



హిరమండలం రుగడ గ్రామానికి చెందిన రాణాప్రతాప్‌కి నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌కు చెందిన సర్వేజనా సుఖినో భవంతు సంస్థ వారు ఎన్‌టిఆర్ సేవారత్న పురస్కారంను ప్రధానం చేశారు. ఈ పురస్కారానికి జాతీయస్థాయిలో 2500 మంది కవులు ధరఖాస్తులు చేయగా అందులో రాణాప్రతాప్ ఎంపిక కావడం విశేషం. రాణాప్రతాప్ యువ కవిగా సాహిత్య రంగంలో చేస్తున్నసేవను గుర్తించి వారు ఈ పురస్కారం ప్రదానం చేయడం జరిగింది. ఈ పురస్కారంను హైకోర్టు విశ్రాంతి న్యాయవాది జస్టిస్ చంద్రకుమార్, జాతీయ వినియోగదారుల మండలి, ఎల్డర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మండడి కృష్ణారెడ్డి, సరస్వతి ఉపాసకులు, ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞశర్మ, కూచిపూడి నాట్య గురువులు, కేంద్ర సంగీత నాటక అకాడమీ మెంబర్ లయన్ డాక్టర్ ఎస్.పి.భారతి, కేంద్ర ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్ పెంటపాటి కృపాదిశేషు చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. రాణాప్రతాప్‌కి ఈ సంవత్సరంలో హైదరాబాద్‌కు చెందిన తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక వారు జాతీయ సాహిత్య పురస్కారంతో సత్కరించి కవిశ్రేష్ఠ బిరుదుని ప్రధానం చేశారు. అదేవిధంగా హైదరాబాద్‌కు చెందిన ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ వారు లెజెండరీ అవార్డుతో సత్కరించడం జరిగింది. తెలుగు భాష, సాహితి, సాంస్కృతిక సేవా సంస్థ వారు సేవ అక్ష తోరణం ప్రతిభా పురస్కారం ప్రధానం చేశారు. ఈయన కవితలు తెలుగు బుక్ ఆఫ్ ది రికార్డులో చోటు సంపాదించుకున్నాయి.

## ఆదాయ అభివృద్ధికే అధిక ప్రాధాన్యం : ఏపిఎం పైడి కూర్మారావు

ఆమదాలవలస, జూలై 18 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతంలో స్వయంశక్తి సంఘాల మహిళలకు అందిస్తున్న రుణాలలో ఆదాయ అభివృద్ధికే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని వైఎస్సార్ క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మండల పరిధిలో గల జొన్నవలస క్లస్టర్‌స్థాయిలో ఏర్పాటు చేసిన శిక్షణ మరియు సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మహిళా సంఘాలతో పాటు రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళలు తాము తయారు చేస్తున్న ఆహార ఉత్పత్తులతో పాటు ఇతర ఉత్పత్తులను కూడా మార్కెటింగ్ చేయడానికి మంచి ప్యాకింగ్‌తో పాటు మన ద్వారా బ్రాండింగ్ తప్పనిసరి అని తెలిపారు. మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను పెంచుకోవడానికి అవసరమైన మిషనరీస్ కొనుగోలు నిమిత్తం బ్యాంకుల అనుందానంతో పాటు పిఎంఈజిపి స్కీమ్ ద్వారా బ్యాక్ అండ్ సబ్సిడీతో కూడిన రుణ సౌకర్యం కల్పించబడుతున్నట్లు వివరించారు. ప్రతి సంఘం కూడా తమ సొంత నిధులను ముందుగా వినియోగించుకుని పంచసూత్రాలు పాటిస్తూ ఏ గ్రేడ్‌లో ఉండాలన్నారు. సొంత నిధులు అందరికీ సరిపోవు కాబట్టి గ్రామ సంఘం ద్వారా తక్కువ వడ్డీకి లభిస్తున్న శ్రీనిధి రుణాలను బయోమెట్రిక్ విధానంలో పొందాలని తెలిపారు. ప్రతి ఆర్థిక లావాదేవీలకు సభ్యులు తీసుకున్న అప్పులకు సంబంధించి ఖచ్చితమైన డాక్యుమెంటేషన్ ఉండాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను సక్రమంగా వినియోగించుకునేటట్లు వైఎస్సార్ చేయూత లబ్ధిదారులంతా కావల్సినంత రుణం పొంది వారికి నచ్చిన కుటీర పరిశ్రమలో చిన్న తరహా ఉత్పత్తులు చేసుకుని మార్కెటింగ్ జరుపుకునేటట్లు ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల సిసి రామప్పడు, క్లస్టర్ సిసి ఉమాలక్ష్మి, జొన్నవలస క్లస్టర్ పరిధిలో గల అన్ని గ్రామ సంఘాల విఓఎలు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం వార్త

25 Glorious years



## అర్హులను వెతికి మరి పథకాలు అందిస్తున్నారు



ఇచ్ఛాపురం, జూలై 18 ప్రభాతవార్త

వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో అర్హులైన వారు మిగిలి ఉంటే ఇంటింటికి వెళ్లి పథకాలు అదిస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అన్నారు. 21, 22 వార్డుల సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో వంద మంది ధరఖాస్తు చేసుకుంటే పది మందికి మాత్రమే పథకాలు అందేవని అన్నారు. సిక్స్ స్టెప్ వెరిఫికేషన్‌లో అర్హులను గుర్తిస్తున్నట్లు చెప్పారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో వార్డులో మౌళిక వసతులు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్‌లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, కమిషనర్ ఎన్.రమేష్, కౌన్సిలర్లు కాళ్ల దిలీప్‌యాదవ్, బచ్చు జగన్, మధుమూర్తి, సాలిన గాంధీ, కాళ్ల జయదేవ్ యాదవ్, సాలిన ఢిల్లీ, నీలాపు ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సన్మానం



ఇచ్ఛాపురం, జూలై 18 ప్రభాతవార్త

స్థానిక జెసిఐ క్లబ్ ఆధ్వర్యంలో రైతులను సన్మానించారు. సెల్యూట్ ది సైలెంట్ స్టార్ కార్యక్రమంలో భాగంగా అన్నం పెట్టే అన్నదాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెసిఐ అధ్యక్షులు స్వరూప్‌కుమార్, కార్యదర్శి షన్ముఖరావు, మాజీ అధ్యక్షులు జి.ఢిల్లేష్, ఫరీద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రైఫిల్ అసోసియేషన్ సభ్యునికి సన్మానం

ఇచ్ఛాపురం, జూలై 18 ప్రభాతవార్త



ఇండియన్ 23వ రైఫిల్ అసోసియేషన్ సభ్యుడిగా అనేక పతకాలు సాధించిన స్వర్ణభారతి విద్యార్థి ఆశి మణికంఠను విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ నీలిమ, మాజీ ఎఎంసి చైర్మన్ చాట్ల సుజాత, ప్రిన్సిపాల్ గౌరీశంకర్‌రెడ్డి, వాణి, లీలాలక్ష్మి, సందీప్, విజయలక్ష్మి, శ్వేతారాణి, మోహిని, అస్మిత, అనిల్, సుశీల్, తదితరులు పాల్గొన్నారు.

## దర్గా భూమి స్వాధీనం



ఇచ్ఛాపురం, జూలై 18 ప్రభాతవార్త

లాలాపేటకు చెందిన అజరత్ యూసెఫ్ షాటకియా దర్గాకు చెందిన బెల్లుపడలో గల 3.75 ఎకరాల భూమిని స్వాధీన పర్చుకుని జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు. వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ ఆడిటర్ అబ్దుల్ సిదిక్ షేక్, వక్ఫ్‌బోర్డు సభ్యుడు రియాజ్‌ఖాన్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు హెచ్‌ఎం అబ్దుల్లా, అబ్దుల్ మన్నన్, ఇర్ఫాన్, షరీఫ్, అలీంఖాన్, హుస్సేన్, జోహార్‌ఖాన్, ఫర్వేజ్, సోయబ్, జాకీర్, సర్తాత్, మస్తాన్ పాల్గొన్నారు.

## జగనన్న తోడుతో ఉపాధి



ఇచ్ఛాపురం, జూలై 18 ప్రభాతవార్త

జగనన్న తోడు పథకం ద్వారా ఉపాధి లభిస్తుందని 6వ వార్డు కౌన్సిలర్ పరపటి మంజులత అన్నారు. 7వ విడత జగన్నతోడు కార్యక్రమాన్ని సచివాలయం పరిధిలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఎ షఫీ, కిరణ్ బెహారా, అడ్మిన్ జీనత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పురుషోత్తపురం సచివాలయం పరిధిలో 1వ వార్డు కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్, 2వ వార్డు ప్రతినిధి చాట్ల తిరుపతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది దయాకర్, ఆర్‌పిలు, వలంటీర్లు పాల్గొన్నారు.

## భిర్లంగి సచివాలయంలో చోరీ



ఇచ్ఛాపురం, జూలై 18 ప్రభాతవార్త

మండలం భిర్లంగి సచివాలయంలో చోరీ జరిగింది. సచివాలయం మరియు రైతు భరోసా కేంద్రం ఉన్న కార్యాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి తాళాలు విరగ్గొట్టి టీవీని చోరీ చేశారు. లోపల సామాగ్రిని ధ్వంసం చేశారు. ఈ విషయమై రూరల్ ఎస్సై వి.రమేష్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి పథకం మీ గడపకు ... రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి



పలాస, జూలై 18 ప్రభాతవార్త

గుడ్‌మార్నింగ్ పలాస కార్యక్రమంలో భాగంగా పలాస మండలం గురుదాసుపురంగ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి వారి గడప వద్దకే ప్రభుత్వ పథకం అందించేలా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలన ఉందని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస మండలం గురుదాసుపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నది లేనిది ఆరా తీసారు. ప్రజలకు అవసరమైన పరిస్థితులు ఏవైనా ఉంటే చెప్పాలని కోరారు. సచివాలయం ద్వారా పరిపాలన, వలంటీర్ల ద్వారా ప్రభుత్వ పథకాలు మీ గడప ధ్గరకి తెస్తున్నామని అన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం వారికి అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరాలు చదివి వినిపించారు. వాటి ద్వారా ఆ కుటుంబానికి ఆర్థికంగా ఎంత లబ్ధి పొందుతున్నారో తెలిపారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని ప్రజలను మంత్రి డాక్టర్‌సీదిరి అప్పలరాజు కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అందరికీ సంక్షేమ సురక్ష లక్ష్యం

### మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్



సారవకోట, జూలై 18 ప్రభాతవార్త

అందరికీ సంక్షేమం అందాలన్నదే జగనన్న సురక్ష లక్ష్యమని మాజీ డిప్యూటీసిఎం వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మంగళవారం సారవకోట మండలంలోని కేలవలస, మాలువా పంచాయతీల్లో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. రూ.30లక్షలతో నిర్మించిన సిసి రహదారిని, అక్కడే నిర్మించిన బస్‌షెల్టర్‌ను కూడా ప్రారంభించారు. రూ.25లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. తర్వాత జగనన్న సురక్షకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో మధ్యవర్తులు, దళారులు ప్రమేయం లేకుండా నేరుగా ప్రజలందరికీ అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిదేనని అన్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి పార్టీ, మతం, కులం చూడకుండా అర్హతే కొలమానంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ప్రతి కుటుంబానికి లక్ష నుంచి 5 లక్షల వరకు లబ్ధి కలుగుతుందని, ఈ సంక్షేమ పథకాలు మరింత మెరుగ్గా అమలు జరగాలంటే మళ్లీ జగన్మోహన్‌రెడ్డి సిఎంగా ఉండాల్సిందేనని కృష్ణదాస్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో వరుదు వంశీకృష్ణ, నక్క రామరాజు, నక్క తులసీదాస్, యల్ల శ్యామ్, తేజ, రావాడ శ్రీను, పల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చెత్తతో సంపద తయారీ కేంద్రంను సందర్శన

కోటబొమ్మాళి, జూలై 18 ప్రభాతవార్త



మండలంలోని రేగులపాడు గ్రామ చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని టెక్కలి డివిజనల్ పంచాయతీ అధికారి ఐ.వి.రమణ మంగళవారం సందర్శించారు. అక్కడ నిర్వహణ గూర్చి పంచాయతీ కార్యదర్శి రెడ్డి భాస్కరరావును అడిగి తెలుసుకుని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కేంద్రం ఆవరణలో కొబ్బరి మొక్కలు నాటారు.




E-BOOK* TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP

**AUTHORISED DEALERS:** NORTH ANDHRA: **SATTI BABU:** (KAKINADA) CALL: 0883-2442410. **JAYABHERI:** (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. **VARUN:** (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. **S.B. MOTORS:** (RAJAHMUNDRY) CALL: 0883-2442410. E-OUTLETS: **VARUN:** (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. **JAYABHERI:** (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. **SATTI BABU:** (TUNI) CALL: 0883-2442410. **S. B. MOTORS:** (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only. **Fuel efficiency as certified by test agency under Rule 115 of CMVR 1989. For details on functioning of safety features, including air bag, kindly refer to the Owner's Manual. All Loans & schemes are under the sole discretion of the Finance Partner.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.